Sri A. Sriramulu :—While answering (c) the Minister said that the Sub-Inspector incharge of this work at the Range level is there. How many toddy shops are normally under the control of the Sub-Inspector and is the Sub-Inspector entitled to visit every shop atleast once in a month or atleast once in a quarter ?

Sri N. Ramachandra Reddy :—Not only there is one Circle Inspector for each taluk, there are about 4 or 5 Circles in a taluk. As and when possible they are looking into it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, [illegible] జరుగుతున్నవని క్రొత్తగా చెప్పడం కాదు. దాదాపు [illegible] మంది చచ్చిపోయినారు. పోలీసులు కరప్టు. కాన్‌స్టేబుల్‌నుంచి [illegible] వరకు అంతా కరప్టు. వారికి మామూళ్ళు ఉన్నాయని ఎం. ఎల్. ఏలకు మంత్రులకు అందరికి తెలుసును కదా. ఎందుకు చెక్ చేయడం లేదు? [illegible] సస్పెండ్ చేయడం లేదు? వారికి అక్షన్సును ఎందుకు [illegible] లేదు? ఏటి గురించి ఎంత మంది ఎక్సయిజు డిపార్టుమెంటు ఉద్యోగులను పోలీసు ఉద్యోగులను 72-73 లోను 73-74 లోను సస్పెండు చేశారో వివరాలు చెబుతారా?

Sri N. Ramachandra Reddy :— That is a separate question. It does not relate to that as to how many officers are placed under suspension and what action is being taken. If a separate question is put, I will certainly answer.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఐ యాం వెరీ సారీ, సార్. దీనిలో ఉందా లేదా? సెపరేటు క్వశ్చను ఎందుకు కావాలి? అడల్టిరేషను నడుస్తున్న సంగతి నిజమా కాదా? మామూళ్లు తీసుకుంటున్న సంగతి నిజమా కాదా? ఎంత మంది చచ్చిపోయినా ప్రభుత్వం పట్టించుకోకుండా వారికి ఆదాయ వస్తే సరిపోతుందనుకోవడం న్యాయమా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— అదే మనవి చేశాను. అడల్టిరేషను చేసినవారిపైన 858 మంది పైన కేసులు పెట్టడం జరిగింది. కొంతమంది పైన చార్జిషీటు పెట్టడం జరిగింది. కొన్ని యిన్వెస్టిగేషనులో ఉన్నాయి ఎంతమంది ఆఫీసర్సు మీద యాక్షను తీసుకున్నారనేది That information will be obtained if a separate question is put.

### VIOLENCE DURING EXCISE RAIDS

574—

*3848 Q.–Sri C. V. K. Rao:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is not a fact that complaints were made to Collector and Excise Department in East Godavari District in the months of November, December, 1973 that during raids by the Excise Department the raiding staff was resorting to violence by beating with sticks and large scale assault on workers in poor localities; and

(b) if so, whether such practice of voilence was stopped?

*Sri N. Ramachandra Reddy (Deputised for the Chief Minister):- (a) only one complaint was made to the Collector, East Godavari from Rajahmundry. The complaint was enquired into and it was found to be a false one.

(b) does not arise.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, గత ఎక్సయిజు అమెండుమెంటు ఆక్టు చర్చకు వచ్చినప్పుడు ఎన్ని కంప్లయింట్సు వచ్చినవో నా వద్దర ఉన్నవి. చీఫ్ మినిష్టరుగారికి పంపిన కాపీలు ఉన్నవి, వాటిని విచారణ చేస్తామన్నారు. ఇప్పుడు

పన్ కంప్లయింటు ఆన్నారు. నేను డైరెక్టుగా విట్‌నెస్ చేసినవి ఉన్నాయి. ఎక్సయిజు డిపార్టుమెంటు కలెక్టరుతో కలిసి కలెక్టరు యిన్‌స్ట్రక్షన్సుపైన ఒక ప్రయివేటు ఆర్మీ తీసుకుని దాడి చేశారు. ఎక్సయిజు డిపార్టుమెంటు కంట్రాక్టరు ఏకమై యిల్లీగల పనులు చేస్తూ ఈనాడు ప్రజలపైన దాడిచేసి తద్వారా ఉద్యోగాలు సంపాదిస్తున్నారా? చాలా ఋజువు లున్నాయి. ఏ చర్య తీసుకుంటారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అవన్నీ ఉంటే పంపించండి.

Sri C. V. K. Rao :— hat is the complaint that is now raised? If this is the attitude of the Government, how can I believe it is impartial? I witnessed the petas being raided by private armies. He says there is no complaint At this rate how can I trust the Government? Will the Government appoint an impartial body to go into it?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—కంప్లయింటు రేదని ఎక్కడ చెప్పాను. ఉన్నది కాని, that has been proved to be false, I said?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, సి వి కె.రావు గారు చెప్పినది తూర్పు గోదావరి జిల్లాలో ప్రొహిబిషను డిపార్టుమెంటు అట్రాసిటీస్ గురించి చెప్పినది నూటికి 110 పాళ్ళు కరెక్టు ఆ డిస్ట్రిక్టులో ప్రొహిబిషను డిపార్టుమెంటు ప్రయివేటు గుండాలను ఎంగేజి చేసి అమాయకులైనవారి ఇండ్లమీద పడి నానా అఘాయిత్యాలు చేయడం గురించి నేను కూడా సి వి.కె. రావుగారితో పాటు కలెక్టరుగారికి చెప్పాను. ఎక్సెస్ చేస్తున్నారు. ప్రొహిబిషను డిపార్టుమెంటువారిని పోలీసువారిని కాకుండా సివిలియన్సును తీసుకుని సంసారుల కొంపల మీద రెయిడ్ చేస్తున్నారు. It is an encroachment on the personal liberties of common man. దానిని తేలికగా తీసుకోకుండా సీరియస్‌గా ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— తేలికగా తీసుకోవడం లేదు. As per the present enquiry, it is proved to be false. If the Hon'ble Member wants further enquiry, certainly I have no objection and the matter will be gone into.

* శ్రీ కె. లక్ష్మణబాపూజీ —అధ్యక్షా, టాపర్సు ఆంధ్ర ప్రదేశ్‌లో లక్షల కొలది ఉన్నారు. చాల బాధలు పడుతున్నారు. కరీంనగర్‌లో ముఖ్యమంత్రి గారు టాపర్సును అడ్రెసు చేశారు. టాపింగ్ ప్రొఫెషనులో, గవర్నమెంటు ఆదాయంలో చాల సమస్యలు ఇమిడి ఉన్నందున ముఖ్యమంత్రిగారు గవర్నమెంటు లెవెలులో ఒక కమిటీని ఏర్పరచి టాపింగ్ ప్రొఫెషనులో టాపర్సు ప్రాబ్లెమ్సు గురించి పరిశీలన చేయడానికి అడ్ల రేషనుగాని యితరంగా గాని జరుగుతున్న అన్యాయాల విషయంలో సమగ్రమైన రిపోర్టు తెప్పించి టాపర్సుకి న్యాయం కలిగేటట్లు చేస్తారా?

Sri N. Ramachandra Reddy :—Already, Sir, there is Tapper's Co-operative Federation which is functioning. In addition to this if the Hon'ble Member wants any Committee, that will be examined, Sir.

Sri A. Sriramulu:--What are the allegations raised in the complaint? Who enquired in to them and What are the findings? Is the Minister prepared to to place on the Table, Sir. 9-20 a.m.

*Sri N. Ramachandra Reddy:--The raiding staff is resorting to violence and beating with sticks. That is the complaint.

శ్రీ పి. సత్యనారాయణ :— ధ్యక్షా, ఏ జిల్లాలో అయినప్పటికీ పోలీసు డిపార్టుమెంటుకు, ఎక్సైజు డిపార్టుమెంటుకు వారు హెవీ అమౌంట్సు యిస్తారు. ప్రైవేటు ఆర్గనైజేషన్స్‌తోపాటు పోలీసు వారు, ఎక్సైజు వారు మిలిటరీ వెళ్ళినట్లు వెళ్ళి గ్రామాలమీదపడి కొడుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 3 కేసులు రిజిష్టర్ అయి వున్నవి. ప్రైవేటు ఆర్గనైజేషన్సు డిస్‌బాండ్ చేయక పోతే చేసేది ఒకరు, దెబ్బలు తినేది ఇంకొకరు అవుతున్నారు. వాటిని డిస్‌బాండ్ చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రైవేటు ఆర్మిని మెయిన్‌టెయిన్ చేసే అధికారము ఎవరికీ లేదు. ఉంటే తప్పకుండా చర్య తీసుకొంటాము. ఇదివరకు ఇటువంటివి ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు స్ట్రిక్టు ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చాము. ఎవ్వరూ మెయిన్‌టెయిన్ చేయడానికి వీలులేదు.

## RURAL DISPENSARIES IN RAPUR & PODALAKUR PANCHAYAT SAMITHIS

575—

* 241-(Y). Q.- Sri N. Venkatratnam Naidu (Rapur) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Collector, Nellore District has issued orders to close down the rural dispensaries in Rapur and Podalakur Panchayat Samithis and asking the said Panchayat Samithis to send resolutions to that effect;

(b) whether it is also a fact that there is only one such dispensary in each Firka of nearly 20 villages in the area of the said Panchayat Samithi which at one time was a malaria infested area; and

(c) whether the Government will take steps to continue those dispensaries which are located at the rate of one in each firka which is a minimum necessity for the public of those firkas?

The Chief Minister (Sri J. Vengal Rao) :—(a) No sir.

(b) At present 3 subsidised Rural Ayurvedic dispensaries are functioning in each Panchayat Samithi.

(c) Does not arise.

శ్రీ యన్. వెంకటరత్నం నాయుడు :—సమితిలో తీర్మానము ప్రవేశపెట్టినపుడు నేను సమితి సమావేశానికి హాజరు అయ్యాను. ఈ డిస్పెన్సరీస్ నడిపేదానికి ఆర్థిక స్తోమతు సరిగా లేనందువల్ల ఎత్తివేయడము తప్పనిసరి అయినదని

కలెక్టరు స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు. తీర్మానము పాస్ చేసి పంపించాలని కలెక్టరు ఆర్డరు పంపించారు. రెండు మాత్రమే నడుస్తున్నవి. వాటిని కొనసాగించడానికి చర్య తీసుకొంటారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడున్న వాటిని కొనసాగిస్తున్నారు. ఫైనాన్సియల్ పొజిషన్ బాగా లేదని కలెక్టరు సూచన చేశారు. తీసివేయాలని ఆర్డరు చేయలేదు. తీసివేయాలని ఆర్డరు యివ్వడము లేదు.

MISAPPROPRIATION BY THE SARPANCH OF GANAPAVARAM IN MYLAVARAM SAMITHI

576—

* 3654—Sri V. Srikrishna :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Sarpanch of Ganapavaram village in Mylavaram Samithi, Krishna Dist was found guilty of serious irregularities and misappropriation ,

(b) whether the Dist. Panchayat Officer inspected the Panchayat and sent a report to the Government ,

(c) whether the Deputy Secretary, Panchayat Raj paid a visit to the village and investigate the matter ;

(d) if so, the findings of the two inspectiors and the action taken thereon ?

Sri J. Vengal Rao :—(a) Yes sir,

(b) Yes sir,

(c) Yes sir,

(d) The District Panchayat Officer and the Deputy Secretary (Pts·) found the Sarpanch guilty of certain serious irregularities He was removed from his office.

CHAMBER OF PANCHAYAT RAJ

577—

* 3468 Q.- Sri Ch Parasuram Naidu :—Will hon. the Chief Minister be pleased to state .

(a) whether the Chamber of Panchayat Raj was reconstituted for the State ,

(b) if so, the names of members of the said Chamber ; and

(c) whether any opposition M L. A. is included in the said Chamber ?

Sri J. Vengal Rao :—(a) No Sir,

(b) Does not arise.

(c) Does not arise.

### PAY COMMISSION FOR PENSIONERS

578—

* 3570 Q.—Sri Vanka Satyanarayana:—Will the hon. Minister for Finance be pleased to state:

whether the State Conference of Pensioners held in 1973 urged the Government to appoint a Pension Commission on the lines of the Pay Commission to go in to the grievances of pensioners and suggest measures to improve their lot?

*Sri N. Ramachandra Reddy:— Yes Sir, Government have received the resolution which among other things, has urged the Govt. to appoint a Pension Commission to go into the grievances of pensioners and suggest measures to improve their lot.

శ్రీ వి. సత్యనారాయణ - దీనిమీద ఏమిచర్య తీసుకొంటున్నారు?

Sri N. Ramachandra Reddy:— It is under consideration, Sir.

Sri A· Sri Ramulu:— What are the recommendations of the Third Central Pay Commission in regard to pensioners? Neighbouring States like Madras have already taken certain decisions. Is the Government considering any proposal to give them some minimum cash relief because they are suffering on account of the rise in prices?

Sri N. Ramachandra Reddy:— The entire matter will be taken into consideraion by taking into consideration what is being done in the neighbouring States and the Centre.

శ్రీ వి. సత్యనారాయణ:— గవర్నమెంటు ఏమైనా పెంచిస్తారా? అందరికీ పెంచించారు. వీరు చాలకాలము సర్వీస్ చేసినవారు కాబట్టి ఆలోచిస్తారా?

శ్రీ జె. వెంగళ రావు:— ఆర్థిక పరిస్థితులు బాగాలేవు పెన్షన్ ఎన్‌హాన్స్‌మెంట్ అయితే పోయేటట్లువుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఇంటెరిమ్ రిలీఫ్ గురించి ఆలోచిస్తారా?

శ్రీ జె. వెంగళరావు:— ప్రస్తుతము ఏమీలేదు.

Sri Kona Prabhakara Rao:— What is the total number of pensioners now on the Pension Rolls?

Sri N. Ramachandra Reddy:—It is a separate question, Sir.

### MISAPPROPRIATION IN SUB-TREASURY HYDERABAD

579—

* 3889-Q·— Sri A. Sriramulu:—Will the hon. Minister for Finance be pleased to state:

(a) whether a case of misappropriation to the tune of Rs. 3.76 lakhs has been detected in the Sub-Treasury, Hyderabad; and

(b) if so, the action taken against the persons responsible?

Sri N. Ramachandra Reddy :—(a) Yes.

(b) The then Sub-Treasury Officer and U.D. Accountant in the Sub-Treasury, Hyderabad who are mainly responsible have been placed under suspension and criminal case in this regard is pending against them in the City Civil Court, Hyderabad, after due investigation by the Police.

Departmental enquiry against others who are also involved is being conducted.

Sri A. Sriramulu :— It is a very serious matter because Government money to the tune of Rs. 3,76,000 has been misappropriated. When lakhs and lakhs has been misappropriated or swindled or misused at various levels–just now the Finance Minister pleaded the inability to give small rise in the case of the pensioners What is the nature of the case that has been filed in the Court? What are the precautions the Government has taken either for recovery of the amount or for pushing it through the Court.

Sri N. Ramachandra Reddy:— The above misappropriation occured during the period 1-10-1969 to 6-1-1970. That has been brought to the notice of the D. T. A, in February 1971.

శ్రీ వి. సత్యనారాయణ:— అధ్యక్షా ! ఈ అమౌంట్ చాలా ఎక్కువ అమౌంట్. 3 లక్షల 76 వేలు ఎవరినుంచి అయినా రికవరీ చేశారా? చేస్తే ఎంత చేశారు? క్రిమినల్ కేసు పెట్టి జైలుకి పంపిస్తే లాభము లేదు. రికవరీ చేశారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— రికవరీ ఏమీ చేయలేదు. కేసు పెట్టారు. ఇదిగాక అక్కడనే 73 లో 36 వేల రూ ల మిస్ అప్రోప్రియేషను వేరే జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ:— 1971 లో డిటెక్టు చేశారన్నారు. 3 లక్షల 76 వేల రూ.లు మిస్ అప్రాప్రియేట్ చేయడానికి సబ్ ట్రెజరీలో ఎట్లా అవకాశము కలిగినది? వారిపైన చర్య తీసుకొన్నారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— జరిగినమాట వాస్తవమే. సబ్ ట్రెజరీ యు డి సి ని, అక్కౌంటెంటును సస్పెండ్ చేసి ప్రాసిక్యూట్ చేశారు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—మిస్ అప్రాప్రియేషనుకు అవకాశము ఎట్లా కలిగినది? పెన్షనర్స్ కి హెచ్చు భత్యము యివ్వాలంటే డబ్బు లేదంటున్నారు. మిస్ అప్రాప్రియేషన్ కి ఏట్లా అవకాశము కల్గించారు. చెక్ వుందా లేదా ?

Sri N. Ramachandra Reddy :—We are going to integrate the procedure in both the issues. There is a separate procedure in Andhra and a separate procedure in Telengana. We are going to amalgamate and streamline the Department and have a uniform procedure.

Sri A. Sriramulu :—The Minister has been good enough to give additional information also that there has been another case of misappropriation to the tune of Rs. 36,000 in 1973. How long the

Government go on countenancing this ? What exactly is the speedy action that is going to be taken ? Because loss of one Rupee in the Treasury is a disgrace to the Government. No Government can tolerate misappropriation of Rs. 36,000. What are ths effective steps taken by the Government at least to prevent fraud and misappropriation in future.

Sri N. Ramachandra Reddy :—Certainly action will be taken to prevent such things in future. డిస్ట్రిక్టు గవర్నమెంటు అంటే సొసైటీలో అట్లా వుండేవారు వుంటారు. Action will be taken by the Government.

### SALARJUNG MUSEUM IN HYDERABAD

580--

*3643 Q.—Sri D. Krishna Reddy (Narasaraopet) :--Will the hon. Minister for Information and Public Relations be pleased to state:

(a) whether it is a fact that the Govt. have now closed half of the rooms of Salarjung Museum in Hyderabad ;

(b) if so, the reasons therefor ;

(c) whether it is a fact that the Govt. are collecting Rs. 1.50 per ticket inspite of closing half of the room ;

(d) whether it is also a fact that Rs. 1.50 per ticket was fixed on the basis of opening of all the rooms; and

(e) if so, the reasons for not reducing the entrance fees ?

The Minister for Information & Public Relations ( Sri Mohd. Ibrahim Ali Ansari):—(a) No Sir.

(b) Does not arise.

(c) An amount of Rs 1.50 per ticket is being collected by the Salarjung Museum Board but not by the Government.

(d) No Sir. The fee of Rs. 1.50 is collected as an entrance fee.

(e) Does not arise.

శ్రీ డి. కృష్ణారెడ్డి:— బోర్డువారు వసూలు చేస్తున్నారని అంటున్నారు 9-30 a.m.
అక్కడ పనిచేసే ఉద్యోగుల జీతభత్యాలు బోర్డు భరిస్తున్నదా లేక ప్రభుత్వం భరిస్తున్నదా ? రూమ్స్ మూసేసిన మాట వాస్తవం కాదంటున్నారు. కాని రూమ్స్ మూసేసిన మాట నిజం.

Sri Mohd. Ibrahim Ali Ansari : — Sir, an amount of Rs. 1-50 is collected only as an entrance fee. The position is we have in all 49 improvised rooms out of which 37 are used for exhibition purpose 6 for stores and 6 for office. Only a few are closed for the shows.

Smt. J. Eswari Bai : —Very few of the rooms are closed......

شریمتی جے۔ ایشوری بائی۔ وہ تھوڑے رومس کیوں کلوز کئے گئے ہیں۔

Sri Mohd. Ibrahim Ali Ansari:— In other museums 1/3 rd of the rooms are being used for Stores.

## Service Cards to the Temporary Workers in Industries

581—

* 3283 Q —Sri V. Sri Krishna :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether a scheme of issuing service cards to the temporary and casual workers in all the industries and projects is under the consideration of the Government ; and

(b) if so, when the scheme is expected to be introduced?

The Minister for Labour (Sri L. Lakshmana Dass):-(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వారిపై ఎందుకింత దయతలచారు ? లేదని ఎందుకు అంటున్నారు ? వారికి సర్వీస్ కార్డ్సు ఇచ్చి ఎంప్లాయ్‌మెంట్ అవకాశం వచ్చినప్పుడు ఎందుకు తీసుకోకూడదు ?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఇంతవరకూ ఇటువంటి ఆలోచన రాలేదు. ఈ ప్రశ్న వచ్చిన తరువాత డిపార్టుమెంటువారితో ఆలోచించినప్పుడు యాక్టులో మార్పు చేయాలన్నారు. అటువంటి సలహా ఆంధ్రా యూనివర్శిటిలో పెట్టిన సెమినార్‌లో వచ్చింది. కన్సల్టేటివ్ కమిటీని కొద్ది రోజుల్లో వేసి ఆ సభ్యుల సలహా తీసుకొని అటువంటిది చేయవలసి వుంటే చేస్తాము.

శ్రీ పి సన్యాసిరావు :—యాక్టును మార్పు చేసేవరకూ టెంపొరరీగా వున్నవారికి తాత్కాలికంగా సర్వీస్ కార్డ్సు ఇచ్చే ఏర్పాటు చేస్తారా ? అలా చేయకపోతే వారికి నష్టం చేసినవారు అవుతారా కాదా ?

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ :—ప్రస్తుతం వున్న యాక్టు ప్రకారం ఇటువంటి కార్యక్రమం చేయడానికి అవకాశం లేదు. అందుచేత సర్వీస్ కార్డ్సు ప్రవేశ పెట్టాలంటే యాక్టుకు ఎమెండ్‌మెంట్ తీసుకురావాలి. కన్సల్టేటివ్ కమిటి పెట్టి ఈ విషయంలో మార్పు చేయాలని అనుకుంటున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—కన్సల్టేటివ్ కమిటి సలహాలు, క్యాబినెట్ నిర్ణయాలు ఇవన్నీ అయ్యేటప్పటికి ప్రమాద పరిస్థితి వస్తుంది. నిడదవోలులోని మోడరన్ రూఫింగ్ కంపెనీలో పది సంవత్సరాల నుండి వున్నవారికి కార్డ్సు లేవు. ఇటువంటి విషయాలలోనైనా వెంటనే చేయటానికి గవర్నమెంటు ఎమెండ్‌మెంట్ మూవ్ చేయవచ్చుకదా.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—లేబర్ యాక్టు ఎమెండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందాలి. వారే బిల్లు తీసుకువస్తామని అంటున్నారు. ఢిల్లీ ప్రభుత్వం మనకు పర్మిషన్ ఇస్తే ఇక్కడ తీసుకురావడానికి అవకాశం వుంటుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ లేబర్ మినిస్టరుగారితో సంప్రదిస్తున్నాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కంట్రాక్ట్ లేబర్, టెంపరరి ఉద్యోగుల గురించి చాలాసార్లు చర్చ జరుగుతున్నది. ఏదైనా పన్నులు వేయడానికి బిల్లు తీసుకు

రావటానికి ప్రభుత్వానికి నిముషాలు కూడా పట్టదు. కార్మికుల విషయంలో బిల్లు ప్రవేశపెట్టటానికి ఎందుకంత ఆలస్యం ? ఇక్కడ ఎవరూ అభ్యంతరం పెట్టరు కదా.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఈ బిల్లు మనం తెచ్చే అవకాశం లేదు. దానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి కావాలి. ఇండస్ట్రియల్ రిలేషన్స్ బిల్లు మేము తెస్తున్నాము, మీరు ఆగండి అన్నారు. వారి పర్మిషన్ తీసుకుని వెంటనే పెట్టాలని నేను కూడా ఆలోచిస్తున్నాను.

Filling of Vacancies in F.C.I.

582—

* 3452-(S.) Q.—Smt. D. Indira (Tenali):- Will the hon. Minister for Labour be pleased to state :

(a) it is a fact that the Food Corporation of India had conducted interviews and selected candidates for clerical posts in the state ;

(b) is it also a fact that as and when the vacancies arise, the F.C.I. is filling up the same by candidates from the other states and not from the penel of selected candidates belonging to this state; and

(c) if so, what steps do the Govt. propose to take to avert this injustice to the residents of this state?

Sri L. Lakshmana Das .—(a) Yes.

(b) In the year 1973-74, 21 vacancies in this State were filled up by the Food Corporation of India by transferring employees of Madhya Pradesh State:

(c) The matter is under correspondence with the Food Corporation of India.

శ్రీమతి డి. ఇందిర :—గత జూన్ మాసంలో ఇంటర్‌వ్యూలు జరిపి కొంత మందికి ఇచ్చారు. మిగిలినవారిని పేనల్‌లో వుంచారు. 21 మందిని మధ్యప్రదేశ్‌నుండి తీసుకువచ్చామని మంత్రిగారు చెప్పారు, ఇకముందు అట్లా ఎక్కడ్నుంచో తీసుకురాకుండా ఫుడ్ కార్పొరేషన్‌వారితో మాట్లాడి మన రాష్ట్రం వారితోనే ఆ వేకెన్సీలు భర్తీ చేయించేట్లు చూస్తారా ?

శ్రీ ఎల్, లక్ష్మణదాస్ ;— మధ్యప్రదేశ్‌నుండి ఎందుకు తీసుకు వచ్చారు అని ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ వారిని అడిగింది. వారినుండి జవాబు వచ్చిన వెంటనే చర్య తీసుకొనటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి ;—ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి యాక్టు ఫుడ్ కార్పొరేషన్‌కు వర్తిస్తుంది. వారిని సంప్రదించకుండా ఎట్లా ఎపాయింట్ చేశారు ?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ యాక్టు ఫుడ్ కార్పొరేషన్‌కు అప్లయి అవుతుంది అంతకుముందు 850 మంది కాండిడేట్స్‌ను మనం పంపడం జరిగింది. 168 మందిని వారు తీసుకొని మిగిలిన వారిని

మళ్ళీ తీసుకుంటాము అని చెప్పి అలా తీసుకోకుండా మధ్యప్రదేశ్ నుండి 21 మందిని తీసుకువచ్చి వేశారు ఇలా ఎందుకు చేశారని రెండు మూడు సార్లు అడిగినా జవాబు రాలేదు. నిన్న ఒక టెలిగ్రాం పంపాను, ఫుడ్ కార్పొరేషన్‌లో ఎక్కువ వుద్యోగాలు లోకల్ పీపుల్‌కు ఇవ్వకుండా ఎవాయిడ్ చేయడానికి వారు ప్రయత్నించినప్పుడు ఏమి చర్య తీసుకోవాలనేది ఆలోచిస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—మంత్రిగారు వ్రాసినా వారినుండి సమాధానం రాలేదంటే మంత్రియొక్క ఎఫిషియన్సీ ఎంత వున్నదో తెలుస్తున్నది. మధ్యప్రదేశ్ నుండి తీసుకువచ్చిన వారిని తిరిగి అక్కడకు పంపించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఇది 73-74 లో జరిగిన వ్యవహారం. వెంటనే మేము అడిగాము. మూడు రిమైండర్స్ ఇచ్చాము. ఫుడ్ కార్పొరేషన్‌వారు లెక్కలు రాలేదు, వచ్చినవెంటనే పంపిస్తామని అన్నారు. ఇక్కడ ప్రభుత్వము, మంత్రుల ఎఫిషియన్సీ ప్రశ్నలేదు.

శ్రీ సి.హెచ్. పరశురామానాయుడు :— ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజ్ యాక్టు ఫుడ్ కార్పొరేషన్‌కు వర్తిస్తుంది ఇక్కడ వయిలేషన్ ఆఫ్ లా జరిగింది. ఇక్కడ వారికి ఇవ్వకుండా మధ్యప్రదేశ్ నుండి తీసుకువచ్చారు గవర్నమెంటు అడిగినా వారు సమాధానం ఇవ్వకపోతే ప్రాసిక్యూట్ చేయవచ్చుకదా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—అదికూడా పరిశీలన చేశాము. ప్రాసిక్యూట్ చేసే అవకాశం యాక్టులో లేదు. వుంటే తప్పక చర్య తీసుకునేవారమే.

శ్రీ ఎ వెంకటరెడ్డి :—అలా రిక్రూట్ చేసిన అధికారి ఏ ప్రాంతానికి చెందినవాడు ?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—ఇక్కడ 168 మందిని రిక్రూట్ చేశారు, మధ్యప్రదేశ్ నుండి 21 మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు.

శ్రీ పి సన్యాసిరావు:—మంత్రిగారు రెండు రకాల సమాధానంచెప్పారు. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజ్ ద్వారా గాక మధ్యప్రదేశ్ నుండి రప్పించారన్నారు. ఇప్పుడు అక్కడ ఎక్సెస్‌గా వున్నారు గనుక రప్పించుకున్నారని అంటున్నారు. సగం నిజం, సగం అబద్ధం చెప్పే పద్ధతి ఏమిటి ? అధ్యక్షా, మీకు బాధగా లేదా ?

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారు ఈ విషయంలో సరిగానే సమాధానం చెప్పారు.

9-40 a.m. శ్రీ వి. శ్రీకృష్ణ .—ఫ్రెష్ రిక్రూట్‌మెంటు అన్నపుడు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజ్ ప్రాబ్లమ్ వస్తుంది. ట్రాన్స్‌ఫర్ అన్నప్పుడు ఆ సమస్యరాదు. ఇంటర్ స్టేటు ట్రాన్స్‌ఫర్ అయితే ప్రాసిక్యూషన్‌దాకా ఆలోచించామంటే, రిప్లయిలోనే యిర్రెలవన్స్ వుంది.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :—వారు కొంత మందిని తీసుకుంటామంటే 354 మందిని పంపించాము. 168 మందిని తీసుకున్నారు. ఉన్న వారిని వెయిటింగ్ లిస్టులో

వుంచుతామన్నారు, అది వుంటూ వుండగా అక్కడి నుండి 21 మందిని ట్రాన్సఫర్ చేశారు. లిస్టు వుండగా ట్రాన్సఫర్ చేయవలసిన అవసరము ఏమి వచ్చింది అని అడిగాము. ఇంతవరకు జవాబు రాలేదు. మన స్టేటుకే యిటువంటి ట్రాన్సఫర్స్ చేస్తున్నారా యితర స్టేట్సుకు కూడా చేస్తున్నారా, అని భోగట్టా అడిగాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈ సందర్భములో ప్రాసిక్యూషన్ అనే సమస్య ఎట్లా వచ్చింది ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—మాకు యింతమంది కావాలన్నప్పుడు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి పంపించింది, కొంతమందిని మళ్ళీ తీసుకుంటామని చెబుతూ అక్కడి నుండి ఎందుకు ట్రాన్సఫర్ చేయవలసివచ్చింది అనే విషయము అడిగాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :—గౌరవనీయులైన మంత్రిగారు ప్రాసిక్యూషన్‌కు ప్రొవిజన్ లేదని చెప్పారు యాక్టులో ప్రొవిజన్ వుంది, కన్‌సరన్డ్ ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజ్ ఆఫీసరు, కన్‌సరన్డ్ ఆఫీసరును ప్రాసిక్యూట్ చేయగలుగుతాడు.

Mr. Speaker : —They were transferred from Madhya Pradesh to these posts.

Sri P. Ramachandra Reddy :—Each State has got branches of Food Corporation of India and the concerned Employment Exchanges must address them.

శ్రీ జె. వెంగళరావు :—ట్రాన్సఫర్‌కు అక్కరలేదు, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్‌లో స్టేటు రిక్రూట్‌మెంటు ఎవాయిడ్ చేయడానికి యితర స్టేటుల నుండి ట్రాన్సఫర్ చేస్తున్నారు, దానికి లీగల్‌గా అయితే ఏమీ లేదు, కాని అట్లా ట్రాన్సఫర్ చేసి యిక్కడ వేకెన్సీలు లేకుండా చేయడమూ మంచిదిగాదని వ్రాయడం జరిగింది. ట్రాన్సఫర్ చేసే రైటు వారికి వుంది. దాని మీద ప్రాసిక్యూషన్‌క వెళ్ళడానికి వీలు లేదు

Sri P. Ramachandra Reddy :—For clerical jobs and for low class jobs, local candidates must be taken into service, in all Public Sector undertakings, Corporation, etc. The Central Government never asked to retrench. It is a directive from the Government of India that local people must be taken for all the Class IV and Clerical posts. There is a directive from the Government, Sir,

శ్రీ జె. వెంగళరావు :—రామచంద్రారెడ్డిగారు చెప్పింది నిజమే, కాని వారి యూనిట్‌లో వున్నవారిని అక్కడి నుండి ట్రాన్సఫర్ చేస్తున్నారు, దానికి ఆటంకం పెట్టడానికి వీలు లేదు, అది మంచిది గాదని చెబుతున్నాను. ట్రాన్సఫర్ చేసే రైటు లేదని చెప్పడానికి అవకాశము లేదు.

Sri A. Sreeramulu :—The Minister is unnecessarily confusing the issue. Firstly he said that these 21 employees were transferred from Madhya Pradesh. Later answering to supplementaries, he said that question of resorting to prosecution was also considered and found not feasible. Who considered this issue and on what ground they considered that prosecution was not feasible, if at all it was considered ? Let the Hon'ble Minister reply the correct position.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—నేను క్లియర్ గా చెప్పాను ఇంతమంది కావాలని అడిగితే పంపించినప్పుడు కొంత మందిని తీసుకొని యింకా వున్నవారిని ఎవాయిడ్ చేసి అక్కడినుండి ట్రాన్స్‌ఫర్ చేశారు. దానిలో ఏమైనా మిస్టేక్ వుందేమో వారికి ట్రాన్స్‌ఫర్ చేసే అధికారము వున్నప్పటికి, ఖాళీలు వున్నాయని మనలను అడిగి కొంత మందిని తీసుకొని మిగతా వున్నవారిని తీసుకోకపోవడానికి కారణము ఏమిటి ? ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారని మేము అడిగాము.

మిస్టర్ స్పీకర్ :—ప్రాసిక్యూషన్ పాయింటు మేము ఎగ్జామిన్ చేస్తున్నామన్నారు చేవికొరకు

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ :—వయిలేట్ చేస్తే... ఫుడ్ కార్పొరేషనే కాదు, చాలాచోట్ల వయిలేషన్స్ జరుగుతున్నాయి ప్రాసిక్యూషన్‌కొరకు ఎంతవరకు అవకాశం వున్నదినేది పరిశీలన చేశాము. కాని యాక్టులో అటువంటి ప్రొవిజన్ లేదు. అందుగురించి ఆ విషయం చెప్పాను.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఇది వయిలేట్ చేశారనే అభిప్రాయం ప్రభుత్వానికి వచ్చితీరాలి అట్లు వచ్చినతరువాత మీరు ఎగ్జామిన్ చేస్తే, అందులో ప్రొవిజన్ వుంది, ప్రాసిక్యూట్ చేయడానికి ఎందుకు చేయలేదు ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—వారి దగ్గరనుండి జవాబు వచ్చిన తరువాత ఆ విషయం కావాలంటే సభాముందు పెడతాను. ఎందుకు యీ విధంగా చేశారని వారిని అడిగి నాలుగు మాసాలు అయింది, జవాబు రాలేదు, దాని గురించి పరిశీలన చేస్తాము

శ్రీ బి. శ్రీకృష్ణ :—వారు మధ్యప్రదేశ్‌నుండి 21 మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ ట్రాన్స్‌ఫర్ చేసింది మేము ఎగ్జామిన్ చేశాము, ప్రాసిక్యూషన్‌కు ఏమైనా అవకాశం వుంటుందేమో అన్నారు, ఎవరు ఎగ్జామిన్ చేశారు, ఏ ఇష్యూ మీద ప్రాసిక్యూషన్ చేయదలచుకున్నారు ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—ట్రాన్స్‌ఫర్ చేయడం అంటే, కేవలం లోకల్ పీపుల్సును ఎవాయిడ్ చేయడానికి ప్రయత్నం చేశారేమోనని వారిని అడగడం జరిగింది. వారినుండి జవాబు వచ్చిన తరువాత చర్య తీసుకుంటాము

## Central University Under Six Point Formula

583—

* 3328 Q.—Smt J Eshwari Bai :— Will the hon. Minister for Education be pleased to state

(a) whether the proposed Central University under the Six Point Formula will begin functioning from the next academic year;

(b) if so, under what charter,

(c) whether this University will be located in Hyder abad cit or in some District area; and

(d) the criteria adopted for admission into the above University and what percentage of seats will be provided to students of Andhra Pradesh?

The Minister for Education (Sri M.V. Krishna Rao): —(a) (b) (c) and (d) : The matter is under consideration of the Government of India. Ministry of Education.

ఎ.బి.సి డి - హైదరాబాదులో కేంద్రవిశ్వవిద్యాలయము ఏర్పాటుచేయు విషయము దానికి సంబంధించిన వివిధ సమస్యలగురించి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—దానికి ఏమైనా కమిటీ వేశారా? ల్యాండు ఎక్కడైనా చూశారా? ఆ ల్యాండుని యీ కమిటీ ఒప్పుకున్నదా? ఈ కమిటీ మెంబర్సు ఎవరు? Who is going to bear the expenditure.

శ్రీ జె. వెంగళరావు :—ముందు కానిస్టిట్యూషన్ అమెండుమెంటు పాసు అయితేనేగాని అది రావడానికి లేదు. రెండవది, యు.జి.సి. వారి నుండి జాయింట్ అధ్యక్షతలో కమిటీ వచ్చింది. వారు అన్నీ చూశారు. ఆ రిపోర్టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సబ్మిట్ చేశారు. కానిస్టిట్యూషన్ అమెండుమెంటు అయితేగాని యిది రాదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇంతవరకు యిచ్చిన ఎస్యూరెన్సు ఏమంటే నెక్స్ట్ ఎకాడమిక్ యియర్‌లో ప్రారంభము అవుతుందని. మీరు చెప్పినదానిని బట్టి చూస్తే కానిస్టిట్యూషన్ అమెండుమెంటు జరగాలి. ఆ కమిటీ ఏదో రిపోర్టు పంపించారు అంటున్నారు దానిని పరస్యూచేసి ఫాలోఆఫ్ యాక్షన్ తీసుకొని వెంటనేఅయ్యేట్లు చూస్తారా? డౌట్ వస్తుంది.

శ్రీ జె. వెంగళరావు :—డౌట్ అనే క్వశ్చన్ లేదు. గవర్నమెంటు ఆఫ్ యిండియాకు వ్రాశాము. మనము ఆ అమెండుమెంటును రాటిఫై చేశాము. మిగతా స్టేట్సువారు చేస్తున్నారు. అది అయితేనేగాని పార్లమెంటు ఎప్రూవ్ చేయడానికి లేదు.

Sri Jaipal Reddi (Kalwakurthi) .- As far as the 6 Point Formula is concerned, employment opportunities to local candidates are there. As far as the Planning Board is concerned there is no provision. With regard to the Constitutional Bill, that has still to be passed. I would like to know as to when this 6 Point Formula come in to operation? 9-50 a. m.

శ్రీ జె. వెంగళరావు :—అన్నీ అపరేషనులోకి వస్తాయి. కొంచెం ఓపిక ఉండాలి.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు ఆరుసూత్రాల పథకంగురించి చాలా ప్రచారం చేస్తున్నారు. శాసనసభాసమావేశం అయినప్పటికి ఇంకా ఆరుసూత్రాల పథకం అమలుకావడంలేదు. సెంట్రల్ యూనివర్శిటీకూడ వచ్చే విద్యా సంవత్సరంలో ఇస్తామన్నారు. ఇప్పుడు ఇంకా కానిస్టిట్యూషను అమెండుకావాలి రాటిఫికేషన్సు రావాలి అంటున్నారు. ఇందులో ఏదయినా లిటిగేషను ఉందా? అయితే ఈ హవుస్‌ను కాన్ఫిడెన్సులోకి తీసుకుని ఎందుకని యీ హవుస్ ముందు అవన్నీ తీసుకునిరాకూడదు ?

శ్రీ జె. వెంగళరావు :—రహస్యం ఏమీలేదు ఇందులో, తొందరలో చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరినాము.

శ్రీ విజయశిఖామణి (తిరుపతి) :— కేంద్ర యూనివర్సిటి హైదరాబాదులో లొకేట్ చేస్తామన్నారు. నాలుగయిదువందలమంది ప్రాణాలు బలికొన్న ఫలితంగా యీ యూనివర్సిటీ వచ్చింది. సరయిన ప్రాంతంలో ఈ యూనివర్సిటి లొకేట్ చేయాలి. ఈ యూనివర్సిటి ఏర్పాటుచేసేటప్పుడు త్రిలాంగ్వేజి ఫార్ములా ఒప్పుకున్నారు. అది ఇప్పుడు ఇంట్రడ్యూస్ చేస్తారా? అంటే యీ యూనివర్సిటీని ఆంధ్రలోకానీ సెంట్రల్ జోనులోకానీ లొకేట్ చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు:—ఆంధ్రప్రదేశ్ కాపిటల్ హైద్రాబాదులో లొకేట్ చేస్తారు సెంట్రల్ జోను కాదు.

Sri A. Sreeramulu :—The Constitutional amendment Bill has been passed by the Parliament and that has been ratified by more than 50 percent of the Legislatures and it has become a valid law.

శ్రీ జె. వెంగళరావు :—ఇంకా 50 శాతం స్టేట్సు రాటిఫై చేయలేదు రాటిఫికేషను అవాలి.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, ఈ ఆరుసూత్రాల ముద్దుబిడ్డలలో ఈ సెంట్రల్ యూనివర్సిటి ఒక ముద్దుబిడ్డ. ప్రయిమినిస్టరుగారు ఏప్రిల్ నెలలో వస్తున్నారు ఈ యూనివర్సిటికి వారిచేత ఏ రాయో రప్పో వేయిస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—శాంక్షను కావాలి. అప్పుడు రాయిరప్పా సంగతి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—50 శాతం రాష్ట్రాలు ఆమోదించడానికి టైము పడుతుంది. అది జరగాలంటే ఇంకా ఒకటి రెండు నెలలు పడుతుంది. ఈలోగా యూనివర్సిటికి కావలసిన ఏర్పాట్లు స్పీడ్ అప్ చేసి కేంద్రప్రభుత్వంతో గట్టిగా మాట్లాడాలి. ఇది ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలవారికి సంబంధించిన ప్రాబ్లెము. ఆంధ్ర తెలంగాణావారిని ఇరిటేట్ చేసే ప్రాబ్లము ఇది. కాబట్టి స్పీడ్ అప్ చేయాలి.

శ్రీ జె. వెంగళరావు :—శ్రీకృష్ణగారుకూడా అలాగఅంటె ఎలాగ? అక్టు పాస్ కాకుండా, స్పెషల్ ఆఫీసరు అపాయింటు కాకుండా ఎలాగ ప్రారంభిస్తారు? సగం రాష్ట్రాలు రాటిఫై చేయాలి.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—గవర్నర్‌గారి ప్రసంగంలో వచ్చే విద్యాసంవత్సరంలో ఈ యూనివర్సిటీ ఫంక్షన్ చేస్తుందని చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కాన్‌స్టిట్యూషను అమెండు కావాలి, రాటిఫై కావాలి అని ఏదో అంటున్నారు. వారి సమాధానం కాంట్రడిక్టుగా ఉంది. విద్యాసంవత్సరం నుంచి అంటే జూను నుంచి సెంట్రల్ యూనివర్సిటి ప్రారంభం కావాలికదా.

శ్రీ జె. వెంగళరావు :—ప్రయత్నం చేస్తున్నాము రాటిఫికేషను కావాలి. ఇదేమీ మన జేబులోవున్నది కాదుకదా.

శ్రీ యస్. జయపాలరెడ్డి :—జూన్ నుంచి ప్రారంభించాలంటె ఏప్రిలు, మే రెండు నెలలు టైముఉంది. ఎలాగవస్తుంది? ప్రభుత్వం ఆ యూనివర్సిటి ఇప్పట్లో ఎలాగూ రాదని నిర్ణయించుకుని ఇప్పుడు సిటి కాలేజిలలో ఓవర్ క్రౌడ్ ఉంది కాబట్టి మన రాష్ట్రం తరఫున ఒకకొత్త కాలేజి ఒకటి ఏర్పాటుచేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— సెంట్రల్ యూనివర్శిటికి సిటిలో కాలెజెస్‌లో ఓవర్ క్రౌడ్‌కు సంబంధములేదు. సెంట్రల్ యూనివర్శిటీ రాకపోయినా ఈ ఓవర్ క్రౌడ్ ఉంటె వేరే ఏర్పాట్లు చేస్తారు. సత్తెమ్మ కాలేజి క్లోజుచేస్తే అందులో ఉన్నవారికి వేరేచోట ప్రొవైడ్ చేశాముకదా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కేంద్రప్రభుత్వంతో ఇప్పటినుంచి చర్చించాలి. వారు చెబితే వింటాము అంటారు. మీ ఎగిలిటి చూయించుకోవాలి. గవర్నరుగారి ప్రసంగంలో చెప్పినవిషయమైనా దృష్టిలో ఉంచుకుని వారిమాట నిలపాలి. సంవత్సరాలు అయినప్పటికి ఏమీకాదు. దీనిగురించి లాండు సెలెక్టు చేశారా ? మేము స్పెసిఫిక్‌గా చెబితే చూస్తామంటారు. ఇప్పుడు స్పెసిఫిక్‌గా చెబుతున్నాము. మీరు స్పెసిఫిక్‌గా చర్య వెంటనే తీసుకుంటారా ?

శ్రీ జె. వెంగళరావు :— మేము గట్టిగానే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ సి. వి. కె. రావు :—ఫార్మాలిటీస్ అవి ఉన్నాయి. సెంట్రల్ యూనివర్శిటీలో ఏ ఏ కోర్సులు చెబుతారు, ఏ ఏ ప్రాంతాలవారికి అడ్మిషన్సు ఉంటాయి రిక్రుట్‌మెంట్ ఏవిధంగా జరుగుతుంది వాటిగురించి ప్రభుత్వం బుర్రలో ఏమయినా ఉందా ?

శ్రీ జె. వెంగళరావు :—పిల్ల పుట్టగానే పేరు ఎలాగఉంటుంది.

శ్రీ సి. వి. కె. రావు :—ఆ పిల్లకు రెండుకాళ్లు, రెండు చేతులూ ఉంటాయాఅని.

(జవాబులేదు)

## Construction of Nadikudi Bibinagar Railway Line

584—

*3365 Q.—Sri M· Nagi Reddy (Gurujala) :—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether it is a fact that the Central Government has now sactioned the Construction of Nadikudi Bibinagar Railway Line and conversion of Guntur Macherla Metre Guage line into Broad Guage;

(b) if so, the estimated cost of each scheme ; and

(c) when the work will be commenced ?

The Minister for Public Works (Sri Ch. Venkat Rao) :—
(a) Sanction of Government of India to the scheme is still awaited,

(b) Nadikudi-Bibinagar new B.G. line — Rs. 12.5 crores
Guntur-Macherla conversion to B.G. — Rs. 7.6 crores

(c) The work will start as soon as the sanction of the Railway Board is received.

(a) పార్లమెంటులో కూడా శాంక్షను అయింది. ప్రభుత్వముకు ఇంకా ఆర్డరు రాలేదు. రైల్వే జనరల్ మానేజరుగారు వచ్చి చెక్అప్ చేశారు. స్కీము శాంక్షను అయింది ఏప్రిల్ ఎడవ తేదీన ప్రైమ్ మినిస్టరు గారు ప్రారంభిస్తారు.

(b) Nadikudi—Bibinagar new B. G. Line Rs. 12.5 crores Guntur-Macherla conversion to B. G. Rs. 7.6 crores.

(c) The work will start immediately after the inauguration.

*శ్రీ కొండా లక్ష్మణబాపూజి :—నిన్న నేను వెళ్ళిచూచాను. ఆ స్థలము గోరి దగ్గరగా ఉంది ఆ ప్లేసు పబ్లిక్‌కు ఇన్‌కన్‌వినియంటుగా ఉంది. ప్రభుత్వం వారు స్థలము సరైన చోట సెలక్టు చేసేట్లుగా చూస్తారా ?

శ్రీ సి హెచ్. వెంకట్రావు :— రైల్వే బోర్డు చైర్మనుగారు మంత్రి గారు వస్తారు. వారు ఫౌండేషను స్టోను వేస్తారు. తమ అభిప్రాయం వారికి కన్‌వే చేస్తాను.

Sri A Sreeramulu :—I want to know whether the Central Government has made any allotment in the recent Railway Budget. I feel it has not made any allotment. The concrete example is in respect of electrification of Vijayawada to Madras. So, I want to know the amount set apart for this in the Railway Budget for 1974-75.

10-00 a.m. శ్రీ సి. హెచ్. వెంకట్రావు :—1974-75 బడ్జెటులో నడికూడి బీబీనగర్ బ్రాడ్ గేజ్ లైనుకు ప్రోవిజను 15 లక్షలు పెట్టారు. గుంటూరు మాచెర్ల లైనుకు ప్రోవిజను 25 లక్షలు పెట్టారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ప్రధానమంత్రిగారు ఏప్రిల్‌లో ప్రారంభోత్సవం చేస్తారని అన్నారు. ప్రభుత్వం అంచనాల ప్రకారం ఈ లైను ఎప్పుడు పూర్తి అవుతుంది ? ప్రభుత్వ అంచనాల ప్రకారం మొదటి రైలు ఎప్పుడు బయలుదేరుతుంది ?

శ్రీ జె. వెంగళరావు :—అంచనాల ప్రకారం 5వ పంచవర్ష ప్రణాళికలో పూర్తి అవుతుంది. ఇది తొందరా అవుతుందని ఆశిద్దాము.

శ్రీ బి. బసప్ప :—మీటర్ గేజ్‌ను బ్రాడ్ గేజ్‌గా చేసేదానికి ప్రతిపాదనలు ఎన్నో వస్తూ ఉంటాయి. అసలు రైల్వే మార్గాలు లేనిచోట్ల రైలు మార్గాన్ని వేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రస్తుతం ఉరవకొండకు వేయడానికి ఆలోచన లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—బీబీనగర్—నడికూడి రైలుమార్గాన్ని ప్రారంభోత్సవం చేయడానికి ఇందిరాగాంధీగారు వస్తున్నారు. ఆమెకు దీనిమీద ఎందుకు దయపుట్టింది ?

శ్రీ జె. వెంగళరావు :—ఆమె ఫౌండేషను స్టోను వేయడానికి వస్తున్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. మన రాష్ట్రానికి అదృష్టకరమైనది. మీరు కూడా దానిని ఆహ్వానిస్తారని అనుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ఆమె ఉత్తరప్రదేశ్‌లో చాలా ఫౌండేషను స్టోన్స్ వేసారు. ఇది కూడా అలాగే ఉంటుందా ?

శ్రీ జె. వెంగళరావు :—నమ్మకం లేనివాళ్ళకు నేను ఏమి చెబితే నమ్మకం కలుగుతుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—5 వ పంచవర్ష ప్రణాళికలో పూర్తి అవుతుందని ఎస్యూరెన్సు ఇచ్చారు. కాని దీనికి సంబంధించిన మినిస్టరుగారు ఈ బడ్జెటులో 15 లక్షలు ప్రొవిజను పెట్టారని అన్నారు.

శ్రీ జె. వెంగళరావు :—5 వ పంచవర్ష ప్రణాళికలో పూర్తి చేయాలని సెంట్రల్ గవర్నమెంటువారు అనుకున్నారు. అందుచేత నేను ఎస్యూరెన్సు ఇవ్వడంకాదు

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇది మన స్టేట్ గవర్నమెంటు టేక్ అప్ చేయవలసినటువంటి ఇస్యూ దానికి కొన్ని కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టవలసినప్పుడు 15, 16 లక్షలు ఇచ్చారని అంటున్నారు. ఈ రకంగా అయితే పూర్తికాదు. దీనికి ప్రొవిజను ఎక్కువగా వచ్చేట్లు స్టేట్ గవర్నమెంటు టేక్ అప్ చేస్తుందా ?

శ్రీ జె. వెంగళరావు :—సింబాలిక్‌గా బడ్జెట్ ప్రొవిజను లేకపోతే ఫౌండేషను స్టోన్ వేయడానికి వీలులేదు. ప్రధానమంత్రిగారితో ఫౌండేషను స్టోన్ వేయిస్తే తొందరగా రావడానికి అవకాశం ఉంటుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Non-Regularisation of Andhra Employees working in the Subordinate Offices in Twin Cities.

584-A—

*4?40Q.—Sri A. Sriramulu :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the services of 'Andhra' employees working in the subordinate offices in twin cities on emergency tenure have not been regularised by the Collector, Hyderabad only on the ground that they are non-mulkis ;

(b) whether it is a fact that they are not eligible for appearing for the special qualifying test proposed to be held by the Andhra Pradesh Public Service Commission as they are not working in the Directorates and Secratariat ; and

(c) the steps proposed to be taken by the Government to safeguard their interests ?

Sri J. Vengal Rao :—Sir, (a) Andhra employees working in subordinate offices in the twin cities who applied for selection in the Special Qualifying Test were admitted to the Test by the Collector, Hyderabad, but the results have not yet been released.

(b) The Special Qualifying Test proposed to be held by the Andhra Pradesh Public Service Commission is meant for the regularisation of the services of the temporary employees working in the Departments of Secretariat and Directorates and for those working in the subordinate Offices. Such of the temporary employees of the Secretariat and the Directorates as fulfil the conditions are eligible to sit for the proposed special qulifying test irrespective of the fact whether they are domiciles or non-domiciles.

(c) Instructions have been issued to the Collectors in Telangana area to relese the results of such of those non-domicile candidates who sat for the Special Qualifying Test and came out successfull therein, and to take action to regularise their services.

Sri A. Sriramulu :—Sir, this is an important question which has to be considered with sympathy and understanding apart from its reasonal angularities. I don't want to go into those things. About 56 Andhra Employees are working in the subordinate offices in the twin cities. They have put in three years of service. The Collector had selected all the Telangana employees i.e. Mulkies, on the ground that the Andhra employees did not satisfy the Mulki qualification. That is why he did not select the Andhra employees. I want to know from the Chief Minister about it. The Mulki Act itself is very clear. Section 4 of the Mulki Act says: "No appointment of any person made during that period to any such post or reserved vacancy and no action taken or thing done by or before such person shall be deemed to be illegal or void or ever to have become illegal or void merely on the ground that such appointment was not made in accordance with the Mulki Rules." This is a special provision As such, I want the answer why the Collector again brought in the Mulki Rules and denied the opportunities and got those Telangana employees selected.

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు అది అంతా అయిపోయింది. గవర్నమెంటు ఆర్డర్సు కూడా ఇచ్చింది ముల్కీ రూల్సు లేవు. అది అయిపోయింది. 2 సంవత్సరాల ప్రిస్క్రైబ్డు టైము ఉండి ఆ టెస్టులు పాస్ అయిన వాళ్లందరినీ రెగ్యులరైజు చేయాలని కలెక్టర్సుకు ఆర్డర్సు ఇచ్చాము.

శ్రీ ఎ. శ్రీరాములు :—వీళ్ళందరకూ ఆ క్వాలిఫికేషన్సు ఉన్నాయి. ఆ టెస్టులు పాస్ అయ్యారు.

శ్రీ జె. వెంగళరావు :—ఆర్డర్సు ఇచ్చాము. రెగ్యులరైజు చేస్తున్నారు.

Sri A. Sriramulu :—Thank you very much.

శ్రీ సి. వి. కె రావు :—ఆర్డర్సు ఎప్పుడు ఇచ్చారు ?

Sri J. Vengala Rao :—Yesterday it self we have issued orders.

## Limiting the Discharge of water in the Right Canal of Nagarjunasagar Project.

584 B—

* 4240-(V) Q.—Sri D. Krishna Reddy:—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal with the Government now to limit the discharge of the present main canal of the Nagarjunasagar Right Canal to 11,000 cusecs only instead of 17,000 cusecs as was originally contemplated ;

(b) whether it is a fact that the structures to be constructed beyond 86th mile have been ordered to be reduced to suit the above proposal ;

(c) whether any orders have been issued in this regard ; and

(d) the reasons for limiting the discharge of the present main canal ?

Sri V. Krishnamurti Naidu :—(a); (b); (c) & (d) No, Sir.

శ్రీ డి. కృష్ణారెడ్డి :—అధ్యక్షా, నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలు సెకండ్ ఫేజును దృష్టిలో పెట్టుకొని జరిగినాయి. 79 మైలు వరకు కట్టుబడి అయిపోయింది. 86 వ మైలు వరకు రైట్ కెనాల్ త్రవ్వకం అయిపోయింది. ఇక ముందు కట్టబోయే కట్టడానికి ఫస్టు ఫేజు వరకే 11 వేల క్యూసెక్కు లిమిట్ చేసి డిజైన్ చేయమని ఆర్డర్సు యిచ్చినట్లు తెలుస్తున్నది. అది ఎంతవరకు యదార్థము ? అలాంటి జి. ఒ. యిష్యూ చేశారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—అధ్యక్షా, రిస్ట్రిక్టు చేయడం కాని డిస్‌చార్జి చేసే కెపాసిటీ తగ్గించడం కాని జరగలేదు. Originally the discharge was not 17,000 cusecs. కాని సబ్సిక్వెంటుగా ఫార్మర్ యిరిగేషన్, పవర్ మినిస్టరు, మొదలైన వారు అంత వెళ్ళి యినస్పెక్షను చేసినప్పుడు 12 వేల క్యూసెక్కులకు డిజైను చేయమని వారు సలహా యిచ్చారు. కాని మన ఇంజనీర్సు దానివల్ల ఎక్కువ ఎకనామికల్‌గా బెనిఫిట్ లేదని అన్నారు అందుచేత 17 వేల క్యూసెక్కులకు 72 వ మైలు వరకు కట్టడం జరిగిపోయింది. 86 వ మైలు వరకు డిజైన్సు అప్రూవ్ చేయడం కూడా జరిగిపోయింది. దానివల్ల ఒరిజినల్ ఎలైన్‌మెంటు, ఒరిజినల్ డిస్‌చార్జి మీద మేము కంటిన్యూ చేస్తామని చెప్పారు.

శ్రీ వి శ్రీకృష్ణ :—ఈ ప్రోజక్టు క్రింద గుండ్లకమ్మ ఆయకట్టులో అనావృష్టి ప్రాంతాలు చేరవలసినవి ఉన్నాయి అసలు తగ్గించే ఆలోచన వారికి ఎందుకు వచ్చింది ?

శ్రీ వి. కష్ణమూర్తి నాయుడు :—వాళ్ళు వచ్చి యినస్పెక్షను చేసిన తరువాత డిస్‌చార్జి తగ్గిస్తే కొంతవరకు ఎకానమీ మెయిన్‌టెయిన్ చేయవచ్చని సజస్టు చేయడం జరిగింది. ఎందుకు చేశారనేది That is a techenical point. There is no need to reduce the discharge capacity, because there is no financial benefit.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అక్కడ వాటర్ ఎవైలబిలిటీ తగ్గదు కదా.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఆయకట్టు తగ్గించడానికి ఏమి లేదు సరిపోతుందని సలహాయిచ్చారు. అయినప్పటికి డిజైయినుచేయడం జరిగిపోయింది. ఎగ్జిక్యూషను జరిగిపోయింది. Works are in progress and now it is dropped అని వ్రాయడం జరిగింది. It is now in circulation.

10-10 a.m. శ్రీ డి. కృష్ణారెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు 17,000 క్యూసెక్కు నీరు పారడానికి ఒక డిజైన్ చేసిన మీదట తరువాత ఒక డైవర్షన్ ఛానల్, ఇంకొక కొత్త కాలవ త్రవ్వవచ్చు ఎకానమి మెజరుగా కొంత తగ్గిస్తాము అనే ఉద్దేశముతో, ఇప్పుడు లెఫ్ట్ కెనాల్ కూడ అలాంటిది చేస్తున్నప్పుడు రైట్ కెనాల్ ఒకటి ఒక డైవర్షన్ ఛానల్ అంటే 110 అడుగులు డీప్ కట్ త్రవ్వడం అది అసాధ్యమైన విషయము. అందువల్ల అలాంటిది కాకుండా ఇప్పుడు అలాగునే కట్టబడినటువంటిది మూడు వంతులు భాగము అయిపోయింది మిగతాది కూడ తక్కువే, డీప్ కట్స్ ముఖ్యమైన పని అవన్నీ కూడ అయిపోయినాయి కాబట్టి అలాంటిది తగ్గించకుండా చేయమని కోరుతున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—నేను చెప్పాను కదా, అధ్యక్షా.

## WEIR GODAGARAPALLI PROJECT

584 C–

* 4240(J)Q.—Shri M. Baga Reddy (Zaheerabad) :—Will hon. the Chief Minister be pleased to state ;

(a) whether it is a fact that the weir Godagarapalli project in Zahirabad taluk of Medak district has been breached during the month of October, 1973 ;

(b) whether it is also a fact that an estimate worth rupees about three lakhs has been submitted to Chief Engineer, Minor Irrigation by the Superintending Engineer, Nizamabad Circle long back; and

(c) whether it is also fact that if the weir is not reconstituted before the starting of rainy season, the breach will become deeper and more widen and as the result of the delay by the Chief Engineers office this may cost three to four lakhs ruppees more or even the project will go waste as it will be un-repairable ?

The Minister for Minor Irrigation (Sri V. Krishnamurthi Naidu):—(a) Yes, Sir.

(b) An estimate for Rs. 2.95 lakhs was submitted by the Superintending Engineer only on 31-12-1973 to the Chief Engineer. It could not be finalised for want of further particulars and field data. The Superintending Engineering has been instructed to resubmit the estimate with required particulars on top priority.

(c) The matter is being dealt with on top priority and the Executive Engineer has been instructed by Chief Engineer to see that work is completed before the rainy season.

Sri C. V. K. Rao:—The Hon'ble Minister has said that the Superintendent Engineer has to look into this on top priority. That was on 31-12-1973. It is three months now. Is it the way to take up the things on a 'Top Priority Basis'!

Sri V. Krishnamurthy Naidu:—The estimate was submitted by the Superintending Engineer on 31-12-1973, and action is being taken. దానిమీద కొన్ని ఫీల్డు పర్టిక్యులర్స్ కావలసివస్తే, వాటిని కాల్ ఫర్ చేశారు. అయినప్పటికీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు వెంటనే ఈ డిఫెక్ట్సు రెక్టిఫైచేసి కావలసిన పర్టికులర్సు పంపించాలి. ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చినారు. ఎందుకంటే దీనిని టాప్ ప్రయారిటీ మీద రెయినీ సీజనుకు ముందే కంప్లీట్ చేయాలనే ఉద్దేశముతో చెప్పారు.

శ్రీ ఎం. బాగారెడ్డి:—బ్రీచ్ అక్టోబరులో అయింది. రెయినీ సీజను స్టార్ట్ కాకముందే కంప్లీట్ చేయకపోతే బహుశా 2 లక్షలు ఎస్టిమేటు 10 లక్షలైనా రెయినీ సీజను స్టార్టు అయిపోతే ఆ ప్రాజెక్టు పనికిరాకుండా పోతుంది. ఇది ప్రభుత్వానికి తెలుసుననుకొంటాను. కనుక రెయినీ సీజను స్టార్టుకాకముందే దానిని కంప్లీట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:—రెయినీ సీజన్ స్టార్ట్ కాకముందే కంప్లీట్ చేయమని వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re*: Demolition of South Indian Club Building Vijayawada by the Revenue Authorities.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—అధ్యక్షా, బ్రిటిష్‌వాళ్లతోటి మన దేశములోకి వచ్చినటువంటి మిషనరీ ఎక్కడ చూచినా కూడ వందలు వేలు ఎకరాలు ఆక్రమణ చేసుకొంటున్నటువంటి విషయము అందరికి తెలుసును. బ్రిటిష్‌వాళ్లు పోయినప్పటికి కూడ, మనకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కూడ ఇది సాగుతున్నది. దీనికి కారణము, మనవాళ్లకు వెనుక వచ్చిన ఆ బానిసత్వము పోని కారణమున యీ మిషనరీను ఏ రకంగా చెప్పుతారో ఆ రకంగా చేసే అలవాటు మన ఆఫీసర్సుకు ఇంకా వుంటూనే ఉన్నది. ఒక ఉదహరణ చెప్పాలంటే గుంటూరులో పబ్లిక్ పర్పసస్ క్రింద ట్రీట్ చేసి ఇచ్చారు. అంతే కాకుండా, 80 ఎకరాలు వాళ్లు ఊరికే దానం చేయడం జరిగింది. అంతేకాకుండా రైతులు నడిచేటటువంటి ఒక డొంకను కూడ ఈ పబ్లిక్ స్కూలుకు దానం చేయడం జరిగింది. ఇంత చేసినా, అది పబ్లిక్ పర్పసా అంటే, ఈ పబ్లిక్ స్కూలులో చదివేవాళ్లు అంతా రిచ్ పీపుల్ తప్ప మామూలు వాళ్లకు అది అందుబాటులో ఉండదు. ఆ రకంగా ఇప్పుడు ఈ బెజవాడలో జగిగిన ఉదంతం, ఈ మదర్ థెరిసా ఇన్‌స్టిట్యూషన్ కలకత్తాకు సంబంధించిన వాళ్లతో శరణాలయం పెట్టడానికి, కాన్వెంట్ పెట్టడానికి మన ప్రాంతానికి వచ్చి మనవాళ్లను అడగడం, అక్కడ సౌత్ ఇండియన్ క్లబ్ వాళ్లు

ఒక 75 వేల రూపాయలు ఖర్చుపెట్టి అక్కడ బిల్డింగు వేసుకొని అందులో అనాదిగా ఉంటూ ఉంటే దానిని డెమాలిష్ చేయడం జరిగింది. ఒకవేళ మన ప్రభుత్వము పబ్లిక్ పర్పస్ అనుకొని వాళ్లకు సహాయం చేయాలనే ఉద్దేశము ఉన్నట్లయితే అక్వైయిర్ చేసి వాళ్లకు ఇవ్వవచ్చు. ఆ రకంగా కాకుండా మన పేపర్లలో వచ్చిన న్యూస్ ప్రకారం మునిసిపాలిటీవాళ్లు దానికి ఒప్పుకోకపోతే రివిన్యూ అథారిటీసు స్వయముగా అది చేసినట్లు కన్పడుతుంది. ఆర్ డి.ఒ., డి.ఎస్.పి. సమక్షమున దానిని డెమాలిష్ చేశారు అప్పుడు ఈ క్లబ్‌కు సంబంధించిన మెంబర్సు అందులో ఉన్నారు. అందులో డి. బాబూ, ఐ.టి.ఐ. సూపరింటెండెంటు ఉన్నారు. అతనికి దెబ్బలు తగిలి తరువాత చనిపోవడం జరిగింది. ఇంత దారుణంగా ఈ డిమాలిషన్ జరిగింది. పైగా, తమరు పేపర్లలో చూచిఉంటారు, ఈ మదర్ టెరిసా, ఈ తెల్ల దుస్తులు వేసుకొనే టటువంటివారు ఒక బ్యానర్ పెట్టి, ఫోటో కూడ తీసుకొని ఆ ఫోటో పేపర్‌లో రావడం జరిగింది. ఇటువంటి దారుణమైన పనిని మన ప్రభుత్వాధికారులు దగ్గర ఉండి చేయించడం జరుగుతున్నది. ఇది చాలా తీవ్రమైన విషయము. ఈ విషయమై ఒక్క విజయవాడలోనే కాకుండా చుట్టు ప్రక్కల కూడ చాల అలజడి రేకెత్తు తున్నది. కనుక ఈ గవర్నమెంటు ఉద్యోగస్థులమీద ప్రభుత్వం ఏ రకమైన చర్య తీసుకొంటారో మనవి చేయవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ డి. రామారావు (విజయవాడ–ఈస్ట్) :—అధ్యక్షా, విజయవాడలో పి.డబ్ల్యు.డి. గ్రౌండ్సులో పి.డబ్లు.డి. వాళ్ల అధీనములో ఈ క్లబ్ ఉన్నది. ఇది సుమారు లక్ష రూపాయలుతో ఇది కన్‌స్ట్రక్ట్ చేయబడింది ఈ విషయంయొక్క సరియైన క్యారెక్టర్ ప్రభుత్వ దృష్టికి వచ్చినదో లేదో. ఆ క్లబ్ బిల్డింగు లక్ష రూపాయలు కిమ్మత్తు చేస్తుంది. అటువంటి దానిని పడగొట్టినారు. పైగా, దాంట్లో ఉన్నటువంటి ఆ కాలేజి లెక్చరర్‌ను చూడకుండా వాళ్లు దానిని పడగొట్టినందువలన అతను చనిపోయినాడు. దానిపైన గవర్నమెంటు సరియైన చర్య తీసుకుని ఎన్‌క్వయిరీ చేయిస్తారా? అలాంటి క్లబ్బు అనేకం విజయవాడలో రన్ అవుతున్నాయి. గవర్నమెంటు పై అఫీషియల్సు ఆ క్లబ్‌లో చీట్లపేకలు అడుకునేటటువంటి పరిస్థితులు ఉన్నాయి. అవన్నీ కూడ వదలివేసి ప్రత్యేకంగా దీనిని ఏదో కక్షతోటి చేసినట్లు కనబడుతున్నది. కనుక దీనిమీద సరియైన చర్య తీసుకొంటారా?

Sri V. Krishnamurthy Naidu:—Sir, It was brought to the notice of the Government that the premises in question was being used by the South Indian Association mostly for gambling though occasionally the Association might be conducting competitions in chess, Badminton etc. and that the premises was attracting a large number of gamblers. It was also stated that on the night of 15-10-73, the premises of the Association was raided by the police and as many as 62 persons were arrested in the premises and an amount of Rs. 8,225/- and gambling materials were seized. On the report of the Collector, Krishna the Government directed him to evict the South Indian Association from the site and demolish the

unauthorised constructions and not with a view to lease out to Rev. Mother Teresa. But it has since been reported that structures in the site were demolished and the Association was evicted from the site on 17-3-74 and the site was handed over to the Public Works Department and that the Superintending Engineer leased out the site to Rev. Mother Teresa for carrying out their humanitarian work, viz. taking care of the sick, disabled destitute and dying persons in the streets etc.

The South Indian Association had already filed a Writ Petition No. 1500/74 in the High Court on 18-3-74. The matter is, therefore, subjudice pending final decision in the High Court.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—ఒక క్లారిఫికేషన్, అధ్యక్షా. ఇప్పుడు సిక్, డిసేబిల్డ్ వాళ్లందరికి కలకత్తానుంచి వచ్చి సహాయము చేస్తున్నారని అంటున్నారు. అది ప్రభుత్వ స్థలములో ఉన్నటువంటి బిల్డింగు. మరొక కారణము ఏమంటున్నారంటే అక్కడ చాలమంది గాంబ్లర్సు రోజూ చేరుతున్నారని చెప్పుతున్నారు. ఆ విషయంలో క్రిమినల్ యాక్షన్ తీసుకోవచ్చు లేక వాళ్లు చేసేపని పబ్లిక్ పర్పసన్ కొరకు అని అంటే వేరే అక్వయిర్ చేయవచ్చు లక్ష రూపాయలు చేసే టటువంటి బిల్డింగును డెమాలిష్ చేసి వాళ్లకు హ్యాండ్ ఓవర్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—అక్కడ జరుగుతున్నటువంటి వ్యవహారమంతా పోలీసు రెయిడ్ చేసి రిపోర్టు ఇచ్చిన తరువాత, ఆ రిపోర్టుపైన ఆధారపడి, కలెక్టరు రిపోర్టుపైన ఆధారపడి గవర్నమెంటు ఆర్డరు యిచ్చింది. దాని ప్రకారము తరువాత ఆ బిల్డింగు పి.డబ్ల్యు డి. వారికి హ్యాండ్ ఓవర్ చేయడం అదంతా జరిగింది. ఆ తరువాత వాళ్లు కోర్టుకు వెళ్లినారుగనుక యిప్పుడు యీ మ్యాటర్ డిస్కస్ చేయడం సబ్జుడిస్ అవుతుంది.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—ప్రభుత్వమువారు కావాలంటే అక్వయిర్ చేసి ఇవ్వవచ్చు. ఉన్నదానిని పడగొట్టి స్వాధీనము చేసుకోవలసిన అవసరము ఏమి వచ్చింది ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—గవర్నమెంటు ఆర్డర్సు ఇచ్చారు. అంతకంటే చెప్పగలిగింది ఏమి ఉన్నది. కోర్టు అది డిస్పోజ్ చేసినతరువాత కావాలంటే దానిపైన డిస్కస్ చేస్తాము.

శ్రీ డి. వెంకటేశం :—మీరు కావాలంటే అక్వయిర్ చేసుకోవచ్చుగదా? లక్ష రూపాయలు కిమ్మత్తు చేసేటటువంటి బిల్డింగును డెమాలిష్ చేసి దానిని తీసుకోవలసిన అవసరం ఏమి వచ్చిందని ? కలెక్టరు సమక్షములో దానిని డెమాలిష్ చేయడం ఎందుకు జరిగిందని అడిగితే దానికి సరియైన సమాధానము రాలేదు. మంత్రిగారు దానికి సమాధానం ఇవ్వాలి.

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు :—నేను ఇప్పుడే మనవిచేశాను. కలెక్టరు రిపోర్టుపైన ఆధారపడి గవర్నమెంటు ఆర్డర్సు ఇచ్చింది. దానిప్రకారంగా వాళ్లు చేశారు. దానిపైన వారు కోర్టుకు వెళ్ళితే అది కోర్టులో పెండింగుగా ఉన్నది కనుక ఇప్పుడు దానిమీద డిస్కస్ చేయడానికి వీలులేదు, అది సబ్జుడిస్ అని మనవి చేస్తున్నాను.

Mr. Speaker;—The matter is sub-judice; it is in the Court.

10-20 a m. శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, మంత్రిగారు ఇది సబ్ జుడిస్ అంటున్నారు వారిని వెకేట్ చేయించటం విషయంలో సబ్ జుడిస్ కావచ్చును కాని, నేషనల్ వెల్తును డిమాలిష్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఈ రోజు లక్ష రూపాయల విలువగల బిల్డింగ్ కట్టాలంటే, ఎంత సిమెంట్ అవుతుంది? ఎంత డబ్బు అవుతుంది? Why should we demolish national property, You seize the building, but where is the necessity to demolish the national wealth? ఆ విషయంగురించి చెప్పవలసివుంటుంది ఆ బిల్డింగ్ డిమాలిష్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? కావలసివస్తే—ఆ బిల్డింగ్ ఎక్వయిర్ చేయవచ్చును కదా? ఆ విషయం అడుగుతుంటే మంత్రిగారు యీ మేటర్ సబ్ జుడిస్ అంటారేమిటి?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—దానిపైన సెపరేట్ క్వశ్చన్ వేస్తే ఇన్ఫర్మేషన్ తెప్పిస్తాను.

శ్రీ కుడువూడి ప్రభాకరరావు :—మంత్రిగారు యీ ప్రశ్నకు సరయిన ఇన్ఫర్మేషన్‌తో రావాలికదా. గౌ. సభ్యులు క్వశ్చన్స్ వేసినపుడు ఒక్కొక్క క్వశ్చన్‌కు రూ. 25 లు ఖర్చవుతుంది. మంత్రిగారు ఖచ్చితమైన ఇన్ఫర్మేషన్ తీసుకురాకుండా వస్తే ఎట్లా?

శ్రీ జె వెంగళరావు :—అధ్యక్షా, ఇది క్వశ్చన్ కాదు. ఇది కాల్ ఎటెన్షన్.

శ్రీ డి. రామారావు :—ఈ విధంగా అనాథరైజ్డ్‌గా కన్‌స్ట్రక్షన్ చేసినవి చాలా వుంటాయి. వాటి లిస్ట్ తెప్పిస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అది సెపరేట్ క్వశ్చన్.

re: Supply of water for Rabi crop under Nagarjuna Sagar Left canal in Miryalaguda and Huzurnagar Taluks.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమ కాలవక్రింద రబ్బీ సీజన్‌లో వరి, వేరుసెనగకు నీరు ఇచ్చారు మార్చి 15 వరకు యిస్తామని వారి ఆర్డర్ ఉంది. జిల్లా ఇరిగేషన్ బోర్డు ఏప్రియల్ 7 వరకు ఇవ్వటానికి ఒక తీర్మానం చేసినట్లు తెలుస్తున్నది. ఏప్రిల్ 7 వరకు పంటలు పూర్తిగా వచ్చేటట్లు లేదు. వేరుసెనగ కొద్దోగొప్పో వచ్చినప్పటికీ వరి పంట వారు నిర్ణయించిన తేదీకి వచ్చేస్థితిలో లేదు. వరి పంట కొంచెం ఆలస్యంగా వేయటం జరిగింది. ఏప్రియల్

అఖరు వరకు నీరు ఇవ్వకపోతే పంట దెబ్బతినే పరిస్థితి ఉంది. కనీసం ఏప్రియల్ అఖరువరకు నీరు అందజేస్తే మొత్తం పంట రావటానికి అవకాశం ఉంటుంది. రైతాంగానికి నష్టం జరగదు. కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి ఏప్రియల్ అఖరువరకు నీరు ఇచ్చే ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఇదివరకు రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ విషయం చర్చించినపుడు ముఖ్యమంత్రిగారు ఒక ఎస్యూరెన్స్ ఇచ్చారు. స్టాండింగ్ క్రాప్ నష్టపడకుండా యీ సంవత్సరం చూస్తాము, ముందు రెగ్యులేషన్స్ చేసినా, యీ సంవత్సరం పంటలు నష్టపడకుండా చేస్తామని ఆ విధంగా నీరు ఇస్తామని ఎస్యూరెన్స్ ఇచ్చారు. 10 రోజులు, 5 రోజులు అని టైమ్ చూడకుండా యీ కెనాల్స్ క్రింద యీ సంవత్సరం పంట నష్టపడకుండా నీరు ఇచ్చే పరిస్థితి చూడాలని కోరుతున్నాను.

శ్రీ జె వెంగళరావు :—ఇదివరకు ఏమి చెప్పామో దాని ప్రకారం ఇన్‌స్ట్రిక్షన్స్ ఇవ్వబడినవి. స్టాండింగ్ క్రాప్ నష్టపడకుండా ఉండేటట్లు నీరు ఇవ్వమని చెప్పటం జరిగింది.

re : Decisions taken at the Cónference of Bankers convened by the Minister for Finance on 14-2-1974.

Sri M. Narayana Reddy :—Sir, On 14th February, a very useful conference has been held by our Finance Minister to discuss credit needs and the difficulties faced by the agriculturists as well as small industrialists. But the nature of the decisions taken in this conference and follow-up action, is not fully known. Sir, as you know that the credit needs of our agricultural sector alone in the State are assessed to be more than Rs. 1000 crores, as against which not even 10 per cent of the real needs are provided by different Credit Financing Institutions and Banks in our State. With the result, the small farmers and the agriculaturists in the rural areas are not getting any financial help and credit for agricultural purposes. Therefore, in view of the difficulties faced by the Agriculture Department; this year, it is necessary to reorganise or reorient the policies of Credit Organisations, particularly Co-operative Banks and the Nationalised Banks. During the last 2 to 3 years many Credit Societies at the village level have become defaulters and as such there was not much progress in repayment position. Even though they are eligible to draw loans, on account of this non-payment, they are not getting the loans. It would be necessary and desirable to convert this short term loans into medium term loans so that the eligibility of the farmers is not affected this year and particularly for the next year.

The second point is, after the meeting, a Sub-Committee of Bankers is reported to have been constituted. Whether this Sub-Committee has met and taken any decision to relax and streamline the procedure to help the farmers and the small scale industrial units

as well as self-employment schemes is also not clearly known. I request the Finance Minister to make a statement in this regard.

*Sri N. Ramachandra Reddi :—Sir, the meeting of the Legislators and the Members of Parliament from Andhra Pradesh, the representatives of the Commercial Banks and Government Officials convened by the State Government on 14-2-1974 at Jubilee Hall presided over by the Chief Minister and addressed by the Minister for Finance brought out the difficulties encountered in the State as a result of the Bank credit squeeze recently ordered by the Reserve Bank of India and stressed the need to solve them. It was pointed out that the credit squeeze in the way in which it was being operated, had affected the priority sectors and the schemes of Small Farmers and entrepreneurs such as Small Farmers Development Agency, Marginal Farmers and Agricultural Labourers Agency and Self Employment schemes and the new Small Scale Industries. It was also brought to light that rice procurement in the State was hardhit by the restriction of credit. The peoples' representatives participating at the meeting called for speedy implementation of Talwar Committee's Recommendations by the State Government. They urged the Commercial Banks to give up competition in opening all their branches in urban areas and to adopt the policy of opening branches in interior villages and to delegate more powers to Branch Managers with regard to sanction of loans. It was also pleaded that the Reserve Bank of India should allow sugar factories to receive deposits and utilise them for their working capital purpose. Creation of service institutions to supply credit to the farmers in kind was also suggested. It was generally urged that the agricultural credit requirements should be properly assessed. It was also suggested that a cell in the Finance and Planning Department should be constituted to deal with problems relating to institutional Finance. With regard to the difficulties created by the credit squeeze it was suggested at the meeting that selective relaxations of credit control should be made, keeping in view of the priority sectors, the special schemes for the weaker sections etc. and the backwardness of the State in Banking Industry. No decisions as such were taken at the meeting.

Subsequent to the meeting the State Government have written to the Union Finance Minister, conveying the concern expressed by the said meeting on the effects of the credit sqeeze and urging for exemption of high priority schemes like Self Employment scheme, Small Farmers Development Agency and Marginal Farmers Agriculturral Labourers Agency schemes from the credit squeeze and selective relaxation of credit control for procurement purposes. It was also generally pointed out that though the tight money policy of the Centre is aimed at cubing inflationary tendencies and at holding the price level, it may become counter productive if productive schemes are made to suffer.

3. The State Government have also created a special Cell in the Finance & Planning Department to deal with problems relating to Institutional Finance. The Government have also decided to constitute a State Level Committee on Institutional Finance, with

Chief Minister as the Chairman to review and coordinate the flow of finances from the various financing agencies to the different departments and organisations in the State and also Sub-Committees thereof one for Agricultural credit and the other for non-Agricultural credit, orders regarding this will issue shortly.

4. As a follow up of the meeting convened by the State Government on 14-2-1974 the Director of Industries has discussed individually with almost all the Heads of Banking institutions to implement the concensus that was arrived at the meeting i.e, to clear all the pending cases relating to Industries Department before the end of March 1974. The Officers to the Industries Department have also discussed with the Chief Officer, Reserve Bank of India and requested him to accommodate Banking institutions with the quantum of amount that would be required to assist the Self Employment Scheme from the limit indicated in the Bank credit squeeze. The main Banks involved in the Self Employment programme are State Bank of India, State Bank of Hyderabad, Syndicate Bank and Andhra Bank. The State Bank of Hyderabad and State Bank of India have issued necessary instructions to their branches and are adopting time bound programme for getting the pending cases cleared expeditiously.

5. With regard to the Agricultural Credit, the Banks have assured that the credit squeeze will not affect the priority sectors like Agriculture. The Collectors have already been requested to report on the working of Lead Bank scheme in the Districts, with particular reference to the functioning of the District consultative Committees and the simplification of procedures for obtaining Agricultural credit under the Scheme. In the light of the reports to be received from the Collectors, the matter will be pursued by the Government with commercial banks and expeditious action taken. As regards the Talwar Committee's recommendations on Agricultural credit, they are under the active examination of the Government and the State Government hope to take a decision thereon soon.

Sri M. Narayan Reddy :—The Union Finance Minicter has promised to take favourable aetion on the decisions taken by this conference. May I know whether these decisions were communicated to the Union Finance Minister or any talks were held with him with a view to see that these decisions are implemented by the Government of India also wherever it is necessary? Secondly, whether the proposed cell in the Finance Ministry examine the present credit needs of agriculture in the entire State and also the needless forms and certificates that are to be obtained and submitted to the bank before obtaining short term, medium term or long term loans and after that whether they would recommend or advise the bank to dispense with such certificates and several forms which are absolutely not necessary? Thirdly, whether the Finance Ministry would immediately take up with the Reserve Bank to relax the restrictions on the co-operative sector banks in lending credit to the farmers during the next year in view of the difficult conditions faced by the farmers during the last two years.

10-30 a.m.

Sri N. Ramachandra Reddy ;—Soon after the meeting, a detailed letter was Written to the Union Finance Minister and I had a personal talk with him also. In addition to this, regarding simplification of procedure etc. We had a talk with the bankers also as to how the procedures can be simplified, and the credit needs of the agriculturists in the entire State have been already worked out and we are requesting the bankers and the financing institutions and other organisations and co-operative societies also to see that facilities are extended.

Sri Syed Hasan (Charminar) :—This is an interesting and useful document. I wish it could be circulated amongst the members.

Sri N. Ramachandra Reddy ;—I will get it circulated.

re : Plight of Pensioners.

Sri G. V. Anjaneya Sarma (Sattenapalli) ;—Mr. Deputy Speaker, Sir, I should like to draw the attention of the hon. Minister for Finance to the sad plight of the pensioners spread over the entire State. These pensioners are the most neglected lot. It is true they do not have an organisation of a trade union type to pressurise the Government to make them concede even their minimum demands nor have they any organisation of public opinion. But it is the elementary duty of every civilised state to look to the welfare of its own employees those in service as well as those who are dead or retired or disabled during their service and this aspect of the matter has not been recognised by our state Government 'I am sorry to say. Repeated representations have been made to the Government from time to time pointing out their plight and even the Third Pay Commission which has been recently appointed has submitted its report which has been accepted by the Government of India and they have done a lot for the pensioners of the Central Government ; even our neighbouring States like Mysore and Madras are for more advanced than our Government in this matter. A very well reasoned brochure containing the case of the pensioners has been prepared by the Guntur District Retired Officials Association and they have supplied copies of the same to all the hon. Members of this House and the hon. Finance Minister must have received a copy of the same. Without repeating anything contained I submit that their request is that the Government may follow the recommendation of the Central Pay Commission that whenever the cost of living index registers a minimum of 16 points rise, relief should be given at the rate of 5% of their pension amount subject to a minimum of Rs. 5 and a maximum of Rs. 25. The benifits of the family pension scheme which was made applicable by this Government to the pensioners who have retired from 1-4-64 may also be applied to those who had retired earlier. Regarding the minimum pension also, it has been fixed by the Government of India as Rs. 80 and the Madras and Mysore Governments have fixed it Rs. 50 but our Government has not fixed at anything.

So without going into details I request the Finance Minister to take a lenient view of the matter and if there is no specific budget provision, at least in the appropriation of accounts some adjustment

may be made and I hope he would announce a certain amount of definite relief to the pensioners and save an explosive situation.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :-అధ్యక్షా, పెన్షనర్స్ సమస్య చాలా సార్లు వచ్చిందిక్కడ. కౌన్సిల్‌లో కూడా దీనిని గురించి ప్రస్తావించడం జరిగింది. ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో కూడా వచ్చింది. ఇదంతా చూస్తే ఏమని పిస్తున్నదంటే—పెన్షనర్స్‌కు గవర్నమెంటుపై వత్తిడి తీసుకువచ్చే సావకాశం లేదు కాబట్టి, వారిగురించి మనం ఆలోచించవలసిన అవసరం లేదనే భావంలో గవర్నమెంటు వున్నట్లుగా కనబడుతున్నదితప్ప యింకొకటి కాదనిపిస్తున్నది. నేను ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్న అడిగాను—అసలు యీ పెన్షనర్స్ సంఖ్య ఎంత ? అని ప్రభుత్వం గనుక ఒకవేళ ఎడ్‌హాక్‌గా కొంత పెంచితే ఎంత ఖర్చు అవుతుందో నిర్ణయించడానికని నేను అడిగాను. కనీసం సంఖ్య అయినా వారిదగ్గర వుండివుండాలనే అనుకున్నాను కాని ఫైనాన్స్‌మినిస్టర్‌గారు వారి వద్ద లేదన్నారు. అంటే, ఇంతవరకూ యీ విషయం వారు ఆలోచించే ప్రశ్నే లేదన్నమాట. ఇది చాలా ఘోరమైన విషయం. అధ్యక్షా, మన రాష్ట్రంలో పెన్షనర్స్—తీసుకుంటున్నది, మినిమమ్ అయిదు రూపాయలు, ఏడురూపాయలు కూడా వున్నది. ఈ అయిదు రూపాయలు, ఏడు రూపాయలు తీసుకోవడానికి వారు వెళ్ళడానికి ఒక రూపాయి, అక్కడ లంచం ఒక రూపాయి, పోతే మూడు రూపాయిలు, నాలుగు రూపాయిలు వస్తుంది. ఇంత దుస్థితిలో వారున్నారు. ఇంకోవిధంగా సంపాదించుకోవడానికి తాహతులేదు, శక్తి లేదు. ఇటువంటిస్థితిలో ప్రభుత్వం ఏదో విధంగా సహాయం చేయవలసిన అవసరం వుందా, లేదా ? చాలా ఇన్‌సిగ్నిఫికెంట్ నంబర్ వీరు, వీరికి పది, పదిహేను, ఇరవై వరకూ పెంచినా, ఖర్చు లక్షలలోనే ఉంటుందితప్ప కోట్లలో ఏమీ వుండదు. ఇవాళ ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు బడ్జెటు తీసుకుని, పనిచేస్తున్నప్పుడు, ఇంత ఇన్‌సిగ్నిఫికెంట్ ఎమౌంట్, పెన్షనర్స్ గురించి యివ్వడానికి ఎందుకు సందేహిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. ప్రక్క రాష్ట్రాలు మినిమమ్ పెంచారు. ఏడు రూపాయలతో మనిషి ఎట్లా బ్రతుకుతాడు ? కనీసం యాభై రూపాయలైనా వుండవలసిన అవసరం వుందా, లేదా ? అని అడుగుతున్నాను. వీరు అడిగినట్లు, ప్రైసెస్ విపరీతంగా పెరుగుతున్న యీ సమయంలో ఆ ఇండెక్సు ప్రకారం 5 పర్సెంట్ పెన్షన్ పెంచమని అడుగుతున్నారు; ఇదిచాలా రీజనబుల్‌గావున్న రిక్వెస్టు. దీనిని తప్పనిసరిగా ప్రభుత్వం పునరాలోచించి, ఇది ఎక్కువగా అవుతుందని అనుకోకుండా వారికి కొంత రిలీఫ్ కలుగజేయవలసినదిగా ముఖ్యమంత్రిగారిని, ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. నా మిత్రులు ఆంజనేయశర్మగారు చెప్పినట్లుగా గుంటూరు జిల్లా పెన్షనర్స్ ఎసోసియేషన్‌వారు క్లియర్‌గా పిక్చర్ యిచ్చిన సందర్భాలు వున్నవి. ఎడ్వయిజర్ గవర్నమెంటునుంచి యీ రోజు వరకూ వారు ఎన్నో మెమొరాండములు సబ్మిట్ చేశారు. కనీసం ఎకనాలడ్జిమెంటు కూడా చేయలేదు. ఈ దుస్థితినుంచి వారిని రక్షించవలసినదిగా ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. 10-40 a m

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఈ సమస్య, నా మిత్రులు, ట్రెజరీ బెంచెస్‌కు చెందిన శాసనసభ్యులు, స్పష్టంగా ప్రభుత్వం ముందు పెట్టారు, మంత్రి గారివద్దకు కూడా కొన్ని వందలమంది పెన్షనర్సు వచ్చి వివరించి ఉంటారు. ప్రభుత్వం వద్దకు ప్రజలువచ్చి రిప్రజెంట్ చేసినప్పుడు, ప్రభుత్వం సకాలంలో దానిని పరిష్కరించని పరిస్థితిలో అది హౌస్ ముందుకు వస్తుంది. గవర్నమెంటు పెన్షనర్సు తమ జీవితమంతా కూడా గవర్నమెంటు సర్వీసుకు ధారపోసి, యింకా బ్రతికివుండి, వృద్ధాప్యంలో వున్నవారు, వారికి ఎందుకు దిక్కు-లేకుండా ప్రభుత్వం చేస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. ఇది మేము యిక్కడ రెయిజ్ చేయడం అట్లావుండగా, చాలసార్లు ప్రభుత్వానికి వివిధ జిల్లాలనుంచి పెన్షనర్సు మహజర్లు పంపుతున్నారు. చాలా పాథటిక్‌గా రిప్రజెంట్ చేసి వుంటారు పెన్షనర్ తన జీవితాకాలమంతా సర్వీసు చేసిన తరువాత, అసలు బ్రతకకూడదని ప్రభుత్వ ఉద్దేశమా? బ్రతకాలంటే, కనీస అధారమైన వేతనం యివ్వగలదా, జీవించ డానికి ఆధారం కలిగించడం లేదంటే, పెన్షనర్సు వాస్తవంగా, ప్రభుత్వానికి దాసులైపోయివుండాలనా? వృద్ధాప్యంలో ప్రభుత్వానికి, ప్రభుత్వ యంత్రాం గానికి దాసులై భిక్షాటన చేయాలనా? ఇదిచాలా విషాదకరమైన పరిస్థితి, చాలా సార్లు నా దృష్టికి వచ్చిన తరువాత, నాకు ఉత్తరాలు వచ్చిన మీదట ప్రభుత్వానికి పంపించిన కాఫీస్ వచ్చిన మీదట, యిక్కడ యీ సమస్య వస్తున్నది. ప్రభుత్వానికి పంపిస్తే ప్రభుత్వం ఏమీ సమాధానం చెప్పలేదు నాకు పంపించకపోయినప్పటికి పెన్షనరకు యీ సమస్యపై ప్రస్తుతం యిలా పరిష్కరిస్తున్నాం, చెయ్యము అని సమాధానం యివ్వాలిగదా, కాని యివ్వడం లేదు. ఓల్డుఏజ్‌లో మావెంటబడి ఎంతో బాధతో వారి విషయాలు చెప్పుకుంటున్నారు. వారుకోరుతున్న దేమిటి? ఇందాక కాంగ్రెసు సభ్యులేచెప్పారు. అయిదు రూపాయలతో, ఏడు రూపాయ లతో యీనాడు ఒక మనిషి బ్రతకగలడా? దేశమంతా ఆర్థిక సంక్షోభంలో పడి పోయి, పెన్షనరు ఏ కొడుకు దగ్గరో, అల్లుడి దగ్గరో, వారు త్రోసివేస్తే చచ్చి పోమని యీ ప్రభుత్వ ఉద్దేశమా? సెంట్రల్ గవర్నమెంటు యాభై రూపాయలు యిస్తున్న, ప్రక్కన వున్న, కాంగ్రెసు ప్రభుత్వాలు యాభై రూపాయలు యిస్తు న్నప్పుడు మన ప్రభుత్వానికే డబ్బు లేదా? వారు కోరుతున్నది న్యాయమైనది, సబబైనది. సర్వీసులోవున్నంతకాలం వారి రక్తమాంసాలు పిండినది యీ ప్రభుత్వం. తరువాత, వారికి దిక్కు-లేకుండా చేయడం న్యాయంకాదు మానవతా దృక్పథంతో యీ సమస్యను ఆలోచించాలి. వారు పోషించేవారులేక, ఏమి చేసుకుని బ్రతకడానికి శక్తిలేక కన్నీరు కారుస్తున్నారు. 76 సంవత్సరాలవృద్ధుడు నా వద్దకు వచ్చి కన్నీరు కార్చి తన పరిస్థితి చెప్పుకున్నాడు. రామచంద్రారెడ్డి గారు మంచివారు. వారు బ్రతుకే కొద్ది రోజులు విచారసాగరంలో లేకుండా చేయవలసినదిగా కోరుతూ ముగిస్తున్నాను.

Sri N. Ramachandra Reddy :— Sir, The Government have from time to time taken several measures to liberalise the various pension rules so that greater benefits may accrue to pensioners and the families of retired or deceased Government employees. The adoption of the Andhra Pradesh Liberalised Pension Rules, 1961 and the Family

Pension Rules, 1964 were steps in this direction. Similarly, the family pensions of those governed by the Revised Pension Rules, 1951 and extraordinary pensions under the old rules, which were stopped for a limited period were received. Government also raised the rates of the extraordinary pension for the benefit cf the survivors of pensioners' families. A portion of the dearness allowance drawn on the pay has been allowed to be counted towards pension, so that the quantum of pension, gratuity as well as family pension increases considerably. In respect of pensioners receiving upto Rs. 200 p. m. Government gave an additional temporary increase of Rs. 10 p. m. in 1969.

Recently, the State Government have also libaralised the pension rules on the lines done by the Government of India for enhancing the rekonable qualifying service from 30 to 33 years for increasing the rates of invalid pension and family pension and allowing full dearness allowance to count towards pension. The monetary benefit of these measures will be allowed from 1-1-1974 in respect of those who retired on or after 1-1-73.

Thus, it will be seen that the Government have within their limited resources tried to do their utmost for improving the lot of the pensioners and their families. Recenlly, several represesentations in regard to the problems of pensioners have been received by Government, including one from the Guntur District Pensioners' Association which drew attention to the hardship caused by the recent increase in prices. These representations are being examined. I may assure the House that Government also are fully aware of the difficulties of the pensioners and will continue to deal with their problems with the utmost sympathy and will try to ameliorate their conditions to the extent the resources of the State permit.

Sir, I may add in this connection in reply to the quiry of Sri Kona Prabhakarrao that there are 68,000 pensioners who draw pension upto Rs. 200 and if a tax-rupee increment is granted it will work out to Rs. 81,60,000 perannum.

Sri A. Sriramulu:—Sir, now the Finance Minister has been pleased to state that the representations are under consideration. It is not a question of revising the pension rules or liberalising the pention rules. It is a question of protecting the value of the rupee that constitutes the pension which has been granted. The value of the rupee has come down to 36 paise, and some compensation has to be provided. It is a matter of giving some relief for the price rise and I requested the hon. Minister for Finance to tell us what steps the Government is taking to protect the value of the pension that has been given to them. Because of the steep rise in prices, the purchasing power of the rupee has come down and some form of D. A. will have to be given to the Pensioners. That is a very emergent question and I request the Finance Minister to do something atleast by the end of this month or next month and announce some D. A. to the Pensinors also. 10-50 a.m.

శ్రీ కోన ప్రభాకరరావు :—200 రూపాయలలోపు డ్రా చేసేవారు 68 వేల మంది ఉన్నారనీ, వారికి పెంచినట్లయితే 81 లక్షల రూపాయలు అవుతుందనీ

అన్నారు. 81 లక్షలు అనేది డిస్ప్యూటబుల్ పాయింటు. ఈ పెన్షనర్సుకు అదనంగా పది రూపాయలిస్తే ప్రభుత్వానికి 81 లక్షల రూపాయలు ఖర్చు అయినా ఫరవాలేదు. ఈనాడు వారు పడే అవస్థ, కార్చే కన్నీరు చూసి యీ ప్రభుత్వం ఏమీ సహాయము చేయలేకపోవడం చాలా శోచనీయమనిపిస్తుంది. అందువల్ల వారికి తప్పనిసరిగా సహాయం చేయవలసిన అవసరమున్నదని మరీమరీ మనవిచేస్తున్నాను ఏడు రూపాయలు, మినిమం 5 రూపాయలుకూడా ఉందని చెప్పాను. 5, 7 రూపాయలతో వారు ఎట్లా బ్రతకగలుగుతారు? వారిని గురించి ఏమి ఆలోచిస్తారు?

Sri C· V. K. Rao:—Sir, I would like to draw the attetion of the hon Minister for Finance to this fact. I am not satisfied with the reply that he has given. It is most mechanical and is not viewed from the human angle Well, he has just said what had already been prepared. He has not heard my appeal. He tells me that Rs. 10 has been given sometime back and 68,000 people are there and than Rs. 200 is the pention. Has not the Government created some sort of political pensioners all of a sudden. Very well, I do welcome that thing. But, these are the men, 68,000 men who served the Government generation after generation and ministry after ministry. Should not the Minister have a sympathetic attitude and appoint a Commission to go into that and suggest a reasonable thing? That could be done to them to much so in their last days they can live and atleast lead a comfortable life. I am unable to understand why he is so indifferent and mechanical. Let him tell us that he straight-away puts them on the same line as that of the neighbouring State or he appoints a Commission to go into the thing and to report within a month's time. This question has to be viewed from a human angle and I hope, he will listen to my appeal.

Sri G. V. Anjaneya Sarma:—Sir, I once more request the Finance Minister to treat this matter sympathetically. It is not a question of resources at all. It is some sort of first charge on the Government's revenues. The pension amounts were fixed some decades back and the protection of the value of that rupee is now in question. The Third Pay Commission has specifically recommended that whenever the cost of living index rises by 16 points, 5% relief should be afforded to pensions so that the original value of the rupee is protected atleast to the extent of 6%. So, there are two questions—Whether the Government is prepared to accept the minimum pension of Rs. 50 as in Madras and also to protect the interest of the rupee value of the pension amount. The Hon. Finance Minister can not plead lack of resources because a Parlimentary Committee has already said that it is not a question of resources and the Government must find some resources for this fundamental task of theirs.

Sri N. Ramachandra Reddy:—Sir, I am not indifferent to the points raised by the hon. Members and I have already dealt with all the points raised by hon. Members.

Sri C. V. K. Rao:—Mr. Finance Minister, I am not asking for a debate. Look at it from the humanitarian angle and consider that. They are in distress and they are with one leg in the grave. That is the position.

* Sri N. Ramachandra Reddy :—The Government is alive to the situation. The Government understands the difficulties of various sectors and the matter, of-course, is under consideration.

## RE: LETTING OUT DRAIN AND FILTH WATER FROM THE MODERN ROOFINGS FACTORY INTO THE FRESH WATER TANK IN TADIMALLA.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా నిడదవోలు ప్రక్కనవున్న తాడిమళ్ల గ్రామంలో మోడరన్ రూఫింగ్స్ అనే ఫాక్టరీ ఉన్నది. అందులో 350 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీలో తయారై వచ్చే మురుగునీటినంతా కూడా ఆ తాడిమళ్ళ చెరువులోకి విడిచేస్తున్నారు. వేసవి కాలంలో 12 గ్రామాలవారు ఆ చెరువు నీటిని త్రాగుతారు. ఆ నీటిని త్రాగడంవల్ల పశువులకు జబ్బులు రావడమేకాకుండా, ఆయా గ్రామాల ప్రజలందరికి కూడా రోగాలు వస్తున్నాయి. ఆ ప్రజలు యీ దుస్థితిని గురించి ఎన్నిసార్లు అప్లికేషనులు పెట్టుకున్నప్పటికి కూడా ప్రభుత్వ యంత్రాంగం ఏమీ కదలలేదు. ప్రస్తుతం ఆరోగ్యశాఖామంత్రిగావున్న శ్రీ రాజమల్లుగారు యిదివరకు 1962 ఆ ప్రాంతంనుంచి కూడా సభ్యులుగా ఉండినవారే. అప్పటినుంచి కూడా పశ్చిమ గోదావరి జిల్లాలో ఫ్యాక్టరీలున్నచోట మంచి నీరులేక, దుర్వాసనవచ్చి ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగే విధంగా మురుగు నీటిని చెరువులలోకి విడిచి పెట్టడం జరుగుతున్నది అనేక సందర్భాలలో యీ విషయం వారి దృష్టికితేవడం జరిగింది. ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాదుగారు ఆంధ్ర షుగర్స్ ఫ్యాక్టరీనుంచి వచ్చే మురుగు నీటిని గోస్థనీ నదిలోకి విడిచి పెట్టేస్తున్నారు. వారి మీద ప్రభుత్వంవారు ఏమిచర్య తీసుకోలేక పోయారు. ఆనాడు సెంట్రల్ గవర్నమెంట్‌లో డిప్యూటి ప్రధానమంత్రిగావున్న మురార్జి దేశాయిగారు వచ్చినప్పుడు వారికి చెప్పడం జరిగింది. వారు యిది దుర్మార్గమే, దీనిమీద తక్షణ చర్య తీసుకుంటాము అన్నారు. కానీ ఏమీ చేయలేకపోయారు. ఆయన కోటీశ్వరుడు—ఆంధ్ర బిర్లా కాబట్టి ప్రభుత్వమే లొంగిపోయింది అనుకున్నాము. కానీ యిక్కడ యింకొక చిన్న బిర్లాగారు తయారవుతున్నారు. తాడిమళ్ళ ఫ్యాక్టరీలో 50 శాతం షేర్సు ప్రభుత్వానికి కూడా ఉన్నాయి. అయినా, వారు మురుగునీటిని మంచినీటి చెరువులో కలిపేస్తుంటే ప్రభుత్వం ఏమీచేయలేక పోతున్నది. ఆ ఫ్యాక్టరీ యజమానులు ఒక ఎయిర్ కండిషన్డు గెస్ట్ హౌస్ కట్టారు. అందులో ఫారిన్ లిక్కర్సు తయారుగా ఉంటాయి. ఎవరైనా కంప్లయింటు చేస్తే వచ్చే అధికారులు వచ్చి ఆ గెస్ట్ హౌస్‌లో కూర్చుంటారు తప్ప అసలు తాడిమళ్ళ వెళ్ళనేవెళ్ళరు. భోజనం, మద్యం వంటివి చూసుకొని ఫ్యాక్టరీ విజిట్ చేసినట్లుగానే అనుకొని అక్కడనుంచే వెళ్ళిపోతున్నారు. ఆ ఫ్యాక్టరీ కూడా ఏ అడవులలోనో లేదు. వారు ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తుంటే చూస్తూ ఊరుకునేది ప్రభుత్వమేనా? ప్రజల ఆరోగ్యం పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకుని పెట్టుబడిదారులకు సహాయం చేసేది ప్రభుత్వమా? తణుకు పంచదార మిల్లు విషయం, తాడిమళ్ళ ఫ్యాక్టరీ విషయం - ఈ రెండూ

ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ప్రజలు ఆ చెరువు నీరు త్రాగి జబ్బులకు గురి కావాలా లేక ఆ గ్రామాలు విడిచిపెట్టి పోవాలా? ఆంధ్ర షుగర్సు నుంచి మురుగునీటిని విడిచిపెడుతున్న విషయం కాంగ్రెసు శాసనసభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే కూడా ఆ పెట్టుబడుదారును ఏమీ చేయలేకపోతున్నారు. అసెంబ్లిలో ఈ పెట్టుబడుదారులను గురించి యిటువంటి ప్రశ్నలు వేయకండి అని ఒకసారి చెప్పేస్తే యిక్కడ కైము కలిసివస్తుంది అని చెబుతూ, దీనిమీద ఏమిచర్య తీసుకోబోతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

Sri K. Rajamallu :--Sir, The Modern Roofing Private Limited, Tadimalla has been manufacturing Asphaltic Doria Sheets from Waste paper. In the munufacturing process, no chemicals are used and only water is used for making pulp and then for forming the Boards. Water used in the process is re-cycled. The everflow back water is sent through an earthern drain, then collected in an earthern soaking tank where the water is settled. The overflow water from the seaking tank is led through earthern drain and fed to the coconut gardens in the premises of the factory and to the plantain garden for irrigation purposes. Further excess water if any was led to some of the fields on the other side of the Public Highway. Any left over water after being fed to the cultivating lands is then led to the Ava Lake and this quantity is almost negligible, the lake being of such huge size spread over some miles covering about 3 Villages and this small quantity of left over water led into the lake could not pollute the lake.

The above factory is a seasonal one which works with its normal capacity only during the months from January to June. Hence the plant is not working even to half of its capacity and consequently of water used and let out is propotionately much less.

There are two tanks for drinking purpose and also 6 Public Wells in Tadimell Village. The general public either in Tadimella Village or in the nearby villages do not use the water of Ava lake for drinking purpose as it is very for away from Tadimella Village. The lake water is used mostly for irrigation purposes.

The Executive Engineer (P.H.) Rajamundry after inspection of the site has reported that no waste water is flowing into this tank at present and that there are no septic conditions in the tank.

This is the report, I have received. Anyway, I am going to visit the District soon and I particularly visit this place also and if really any thing is serious there, I will certainly do my best.

(శ్రీమతి డి. ఇందిర అధ్యక్ష స్థానంలో కూర్చున్నారు.)

11-00 a.m. శ్రీ వంకా సత్యనారాయణ :—మంత్రిగారు చదివిన మొదటిభాగంవల్ల అక్కడకు వచ్చే అఫీసర్లు ఫ్యాక్టరీకి వెళ్లకుండా నిడదవోలు గెస్ట్ హౌస్లో

కూర్చుని వ్రాస్తున్నారనే మా ఎలిగేషన్ బుజువైనది. కొబ్బరిచెట్లు ఉన్నాయని అన్నారు. ఎన్నిచెట్లు ఉన్నాయి, ఎన్ని ఎకరాలలో ఉన్నాయో విచారణ చేయించండి. ఫాక్టరీ సీజనల్ అంటున్నారు, అది సంవత్సరం పొడుగునా 12 మాసాలలో పనిచేసే ఫ్యాక్టరీ. ప్రక్కనే ఉన్న లేబరు మంత్రిగారిని అడిగి తెలుసుకోండి. ఇదంతా ఫాబ్రికేటేడ్ రిపోర్టు. మంత్రిగారు మాజిల్లాకు వస్తున్నారు కనుక చూపిస్తాము. ఏమిచర్య తీసుకుంటారో హామీఇవ్వాలని కోరుతున్నాను.

Sri K. Rajamallu :—I have already stated that I am going to visit the district and I will visit that place also and if anything wrong is found there, I will certainly do my best.

శ్రీ ఎ. హనుమంతరావు (కొవ్వూరు):—ఈఫ్యాక్టరీ నా నియోజవర్గంలో ఉంది. అది 365 రోజులు పనిచేసే ఫ్యాక్టరీ అన్నమాటనిజం. కార్మిక శాఖా మంత్రిగారికి కూడాతెలుసు. అక్కడ ఫ్యాక్టరీ కార్మికులమధ్య తగాదా ఉంటే నిడదవోలులో దిగి వెడతానంటే మేము నిడదవోలువద్ద వెయిట్ చేస్తున్నాం. వారు రాజమండ్రినుంచి వెళ్ళిపోయారు. అట్లాకాకుండా ఆరోగ్య శాఖామంత్రిగారు వచ్చినప్పుడు ఆ నియోజకవర్గ శాసన సభ్యుడనైన నాకు తెలియచేసి విషయం పరిశీలించాలని కోరుతున్నాను.

## re : Strike threat by Textile Workers.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, మన రాష్ట్రంలో 30 టెక్స్ టైల్ మిల్లులున్నవి. వాటిలో 21 ప్రవేటు వారి చేతులలో ఉన్నవి. ఐదు ప్రస్తుతం కోఅపరేటివ్ మిల్సుగా ఉంటున్నవి. నాలుగు ఎన్. టి. సి. ఆధ్వరంలో సిక్‌మిల్స్‌గా ఉంటున్నాయి. మొత్తం మిల్సులో 30 వేల మంది కార్మికులున్నారు. ఈ సంవత్సరం టెక్స్‌టైల్ మిల్లు యజమానులకు గోల్డెన్ యుగం అని చెప్పవలసిఉంది. కోట్లు రూపాయల లాభం మింట్ చేసార్లు. ఎకౌంట్స్‌లో కొద్దిగానే లాభం చూపిస్తారనుకోండి. మార్కెటు రేటుకు వారు చూపించే దానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. బొంబాయిలోను మద్రాసులోను ఈ మధ్యనే సమ్మెలు జరిగాయి. మన రాష్ట్రంలో క్రొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కలుగచేసుకుని న్యాయం కలుగచేస్తుందని సమ్మె లేకుండా న్యాయసమ్మతమైన హక్కులు కాపాడుతుందని కార్మికులు ఆశతో ఉన్నారు. వారు అన్ని పార్టీలకు సంబంధించిన కార్మికులు ఒక ఫెడరేషనుగా ఏర్పడి ఇంటీరిం రిలీఫ్ ప్రకటించాలని పే పాకెట్‌ను పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం కలుగచేసుకుని తమకు న్యాయం కలుగచేస్తుందని ఆశిస్తున్నాను ప్రభుత్వం తాత్సారం చేయడంవల్ల అన్నిపాక్టరీలలోని కార్మికులు సమ్మెకు దిగే ప్రమాదం ఉంది. దానివల్ల ఆర్థిక పరిస్థితికి నష్టం వస్తుంది, సూపర్ స్పిన్నింగ్ మిల్స్, హిందూపూర్ వారు నెలకు రు. 299—48 లు ఇస్తున్నారు. ఇది అన్ని పాక్టరీలలో కంటె ఎక్కువ. హేమలత టెక్స్‌టైల్ మిల్స్, పెదకాకాని వారు రు. 250 లు ఇస్తున్నారు. తణుకులో ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రహ్లాదుగారికి చెందిన సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్

వారు రు. 156 లు ఇస్తున్నారు. చేసేది ఒకే పని ఐనా వేర్వేరు మిల్స్ వారు మధ్య జీతం తేడా రు. 135 ల వరకు ఉంది. ఆంధ్ర ప్రదేశ్ లోని మిల్స్ చాలా మోడరన్ మెషినరీ కనుక కార్మికులనుంచి పని బాగా ఎక్స్‌టార్ట్ చేస్తున్నారు. ఇటువంటప్పుడు కార్మికులలో ఎన్ని గొడవలు, అలజడులు వస్తాయో ఆలోచించండి. బొంబాయిలోను మద్రాసులోను సమ్మెలు చేసి రావలసింది రాబట్టుకున్నారు. ప్రభుత్వం తాత్సారం చేస్తే మన ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినే ప్రమాదం ఉంది. తణుకులో ఒకే యాజమాన్యం క్రింద రెండు మిల్సు ఉన్నాయి — అన్నపూర్ణ టెక్స్‌టైల్స్, సత్యనారాయణ టెక్స్‌టైల్స్. ఒక చోట రు. 209 లు జీతమైతే మరొక చోట రు. 150 లు జీతం. తేడా రు. 44 లు ఒకే చోట ఒకే యాజమాన్యం క్రిందవుండె రెండు మిల్సులో. ప్రభుత్వం పూనుకొని పరిష్కారం చేయకపోతే కార్మిక లోకంలో దారుణమైన అశాంతి వస్తుందని మంత్రిగారు గ్రహించాలి. కార్మికులు చాలా ఓపిక పట్టారు. యజమానులు ప్రభుత్వంపై విపరీతమైన ప్రెషర్ తీసుకువస్తున్నారు. ఇంటిరిం రిలీఫ్ ప్రకటించకుండా పే పాకెట్ పెంచకుండా సమ్మెకు వారే ప్రోద్బలం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను ఆ పెట్టుబడిదారులు ఆమోదించనియెడల కార్మికుల సమ్మెకు దిగినట్లయితే వారి రక్షణకు మీ పోలీసులను పంపకండి. వారికి వచ్చిన కోటానుకోట్ల లాభాలలో కార్మికవర్గానికి వాటా వుంది. కార్మిక శక్తి చూపించే రోజు వచ్చింది. ప్రభుత్వానికి శక్తి లేదని అనుకున్నప్పుడు కార్మికులను జైళ్లకు పంపకుండా పెట్టుబడిదారుల ఏజెంట్లుగా ప్రవర్తించకుండా పోలీసులన ఆపుచేయండి. యజమానులు వచ్చిన లాభాలలో వాటా ఎందుకు యివ్వరో తేల్చుకుంటాము. ప్రభుత్వ పాలసీ ఏమిటో చెప్పి మంత్రిగారు ప్రమాదకరమైన పరిస్థితి రాకుండా కాపాడుతారని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, యిది కార్మిక వర్గానికి సంబంధించిన విషయం. ఆధునికమైన టెక్స్‌టైల్ పరిశ్రమకు సంబంధించిన విషయం. భారత దేశంలో పురాతనమైన పరిశ్రమకు సంబంధించిన విషయం. ఈ సభలో గత 7 సంవ
11-10 a.m. త్సరాలుగా టెక్స్‌టైల్ కార్మికులు కాపిటలిస్ట్ కం పొలిటికల్ లీడర్‌షిప్ ఏ విధంగా దోపిడీ చేస్తున్నదో గమనించాను ఈ పరిస్థితులు తీవ్రం అయిపోతున్నవి కాని తగ్గడం లేనే లేదు. ఒకమూల అనేకమైనవి వివరించాను. వాటిలోకి పోదలుచుకోలేదు, నూతన ప్రభుత్వం వచ్చింది. వచ్చిన తరువాత కనీసమైన కర్తవ్యం 30 వేలమంది శ్రామికులను నిలువునా దోపిడీచేస్తే అణగద్రొక్కుతూంటే నివారించని పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందనేది సమస్య. కార్మికులు సమ్మె చేస్తున్నారంటే సమ్మె ప్రోత్సహిస్తున్నారనేటటువంటి నినాదం వస్తున్నది. ఈ సమ్మె మంచిది ఔనా కాదా, ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ ఆక్టు యొక్క నైపిటీస్ ఎట్లా అప్లయి చేయాలని చూస్తారు. నియమాలున్నాయి. నియమాలను లెక్కలోకి తీసుకుని ఏ విధముగా శ్రామికవర్గానికి మేలు కలుగచేయాలని చూడాలి. పోయిన శాసనసభ సమావేశంలో ప్రతినిధులందరూ సమావేశం అయినారు. 30 వేల శ్రామికుల ప్రతినిధులు వచ్చినప్పుడు అవతల యజమానుల తరపున హాజరు

కావడం లేనే లేదు. మంత్రిగారు అధ్యక్షులుగా వుండాలంటే వుండనక్కరలేదనే దన్నుతో వచ్చారంటే ఎంత సాహసమో అర్థం కావడంలేదు. శ్రామికులు సమ్మె చేస్తే ప్రభుత్వం శ్రామికవర్గాన్ని బలపరచవలసి వుంటుంది. వారికి రావలసినది అడిగే హక్కు వారికి వున్నది. కనుక శ్రామికులను బలపరచవలసి వుంటుంది. శ్రామికులు తమ హక్కులకోసం పోరాటం సాగిస్తున్నప్పుడు ప్రజాస్వామిక ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటి ? కార్మికుల హక్కులను కాపాడడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో 10 మంది కీలకమైన పెట్టుబడిదారులు గైరుహాజరు అయ్యారు. శ్రామికుల ప్రతినిధులను శ్రామికుహక్కులను నొక్కివేయడానికి ప్రభుత్వాన్ని ఖాడా లక్ష్యపెట్టకుండా వున్నారు. ఈ పరిస్థితిని ఎంతకాలం సహిస్తారు? ప్రతి విషయంలో కూడా దానిని ఎట్లా స్కటల్ చేయాలని ఎట్లా ఓవర్-రూల్ చేయాలని, ఎట్లా కార్మికులను పీడించాలనే విధానంవుంది. ఒకచోట అదే పనిచేసేవారికి 290 రూపాయలు మరొకచోట 150 రూపాయలు యిస్తున్నారు. వాటిని యూనిఫారం చేయవలసిన అవసరం లేదా? దొంగ యూనియన్లను మాయదారి యూనియన్లను పెడతారు, లేబరు డిపార్టుమెంటును తమ జేబులో ఉంచుకునే వస్తువుగా చూసి లీగల్ నైసిటీస్ తీసుకువచ్చి వాదన చేసేటటువంటి విధానం లిటిగేషనుకు సంబంధించిన విధానం ఉంది. అందుచేత మంత్రిగారిని హెచ్చరించుతున్నాను. సంప్రదింపులు లాభం లేనే లేదు. సంప్రదింపులతో కాలయాపన చేయడం వృధా. వర్కర్సుతో విభాగం చేసే ప్రయత్నం వృధా. ఒకే పనిచేసే అన్ని మిల్లులలో వర్కర్సుకు యూనిఫారంగా 279 రూపాయలు ఉండాలి. తదుపరి ఏ విధముగా మేలు కలుగచేయాలంటే యాడ్ హాక్ యింక్రిమెంటు ఏమి చేయాలనేది మంత్రిగారి ముందు పెడతాను. ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించి నిజాయితీతో వ్యవహరించాలి అని కోరుతున్నాను. ఇటువంటి క్లియర్ కట్ రియలిస్టిక్ సమస్య ప్రభుత్వం ముందు పెట్టినప్పుడు తక్షణం కనీస కర్తవ్యాన్ని నెరవేర్చడానికి లేబరుమినిస్టరుగారు గట్టి చర్యలుతీసుకోవాలి. వారి నిజాయితీని నిరూపించుకోవాలి. లేబరు మినిస్టరు గారు క్రొత్తగా వచ్చారు కనుక ఒకటి చెప్పదలచుకొన్నాను. లేబరు వ్యవహారాలు చాలా క్లిష్టమైనవి. శ్రామిక వర్గాన్ని దోపిడి చేయాలని పెట్టుబడిదారులు రకరకాలుగా చూస్తారు. మెళకువతో వ్యవహరించాలి. గట్టిచర్య తీసుకుని వెంటనే 279 రూపాయలు యూనిఫారంగా అందరికి వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను. దానిపైన యాడ్ హాక్ యింక్రిమెంటు యివ్వవలసి ఉంటుంది. దీని గురించి అర్డినెన్సు చేయవలసిందని కోరుతున్నాను. కనీసం యిటువంటి హక్కు ప్రభుత్వానికి యివ్వకపోతే ప్రభుత్వాన్ని తప్పుదారిన పెట్టినవాడను ఔతాను. దీనిని ఎంత త్వరగా పరిష్కారం చేస్తే అంత మంచిది. వర్కర్సుకు సమ్మె తప్ప యింకొక మార్గం లేదనీ హెచ్చరిస్తున్నాను. రెండవది వర్కర్సు సమ్మె పోరాటానికి దిగినప్పుడు మన గవర్నమెంటు వర్కరు తరఫున నిలబడి బలపరచాలని, అట్లా అయితే గాని యజమానివర్గం లొంగదని చెప్పదలచుకున్నాను.

**Sri L. Lakshmanadas**:—Sir, There are thirty Cotton Textile factories in Andhra Pradesh. Of these 21 Mills are under private

sector, 5 Mills are under co-operative sector and 4 sick mills are run by the National Textile Corporation of India. Due to historical reasons and as a result of unit level bipartite discussions, etc., the wage structure of the Textile labour differs from one mill to the other,

The wage rates in the Textile Industry are determined by bipartite settlements, awards, etc. Even though the Central Government constituted two Wage Boards successively during the past decade, neither of the Wage Boards has determined the wage structure for all categories of workmen in the industry except for a few clerical categories. The Wage Boards however, linked the Dearness Allowance to the cost of living index. The period of operation of the agreements entered into by the Textile Industry with their Trade Unions has come to a close during 1973. The Andhra Pradesh Textile Workers Federation, a Federation of Trade Unions recently constituted, has submitted a Memorandum to Government requesting the revision of pay scales of various categories of workers of the Industry on the need based minimum, and to bring about a uniformity of wage structure in the entire industry. The minimum wage at present in this industry is Rs. 100 in Ramachandra Spinning Mills, Pandalapaka, while the maximum wage is Rs. 300 in Super Spinning Mills, Hindupur.

I have convened meetings of the employers and employees of the Industry on 20-1-1974 and subsequently. It has been decided to constitute a sub-Committee with eight representatives each of employers and Trade Unions with me as Chairman. This Committee will visit the Mills wherever necessary; will go into the demands submitted by the workmen; will also examine and fix up the work loads in the Industry on a standardised basis and will also in view, comparable factors of production and productivity in the Industry and paying capacity of each unit while suggesting revision of wages. This Committee may also consider payment of interim relief.

The Committee is expected to finalise its report within four months from 1-3-74.

The agreements of the managements of as many as ten private sector textile mills to the terms of reference has not been secured so far. It is hoped that their agreements will be forth-coming soon. It is also hoped that these mills will implement the final recommendation of the Committee.

The Committee held its first meeting on 1-3-74 and decided that certain information including statistical data relating to the Textile Mills has to be collected and accordingly information is being collected from the employers. On 2-3-1974 I had separate meetings with the employers and Employees representatives on the Committee on the question of quantum of interim relief. Another meeting was held inconclusively on 7-3-1974 to further discuss the interim relief.

Sri Vanka Satyanarayana, M.L A. is aslo a Member of the Committee and is aware of the situation. As I have fixed the next

meeting of the Committee on 2-4-1974, I consider that it is premature for me to make any statement about the interim relief at this stage.

శ్రీ వంకా సత్యనారాయణ :—కనీసం రెండో తారీఖున మీటింగులో నైనా ఫైనలైజు చేస్తారని హామీ యిస్తారా? కార్మికులు సమ్మె చేయకుండా ఆపు చేయించాము యింతవరకు. తొందరగా పరిష్కరించకపోతే మా మీద తిరగబడతారు. మా నాయకత్వం పోతుంది.

Sri C. V. K. Rao :—That is never the question.

Sri Vanka Satyanarayana :—Please sit down. I am on my legs. నా పాయింటు ఏమిటంటే కార్మికుల న్యాయమైన కోర్కెలను మన్నించాలి. అందరికి యూనిఫారం జీతాలుండాలి. లేకపోతే అశాంతి క్రియేటు అవుతుంది. పెట్టుబడిదారుల ప్రెషరు ప్రభుత్వంమీద హెచ్చుగా ఉన్నట్లు అర్థం అవుతుంది. రెండవ తారీఖున అగ్రిమెంటు చేస్తామని కమిట్ అయినాము. పరిష్కారం కాకపోతే చాలా సమస్యలు ఉద్భవించుతాయి. రెండవ తారీఖున ఫైనలుగా పరిష్కరిస్తారని హామీ యివ్వడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉందా?

Sri C. V. K. Rao :—A little correction, Sir. There is no question of leadership. The Government can take the leadership and solve. My collegue and myself agree with it.

I would like to clarify certain things. The hon. Minister himself had admitted that. The lowest is 100. It is the same yarn, the same cloth, only the managements were different. If that is the position, what a callous situation that exist for the 30,000 workers. Why there should be this kind of delay? I am not able to understand. What is the reference that the labour Department has made? The production and the paying capacity—the whole thing lies here. Who is responsible for the production? Is it the worker that is responsible? Now, they want to bringforth an argument stating that the payment should be based on production. Then, let them quit. As a matter of fact, it is the worker that produces. This kind of nicety will not help. The men that are owning these things are not paying. These are the snags that are put. I want the hon. Minister to decide It can't go at the mercy of the employee-class. Already the proprietor of Akkamamba Mills is creating such problems. As far as Kakinada affairs are concerned, there is no point in myself repeating them. So, this cannot be delayed any longer. I hope the hon. Minister does not go by this kind of niceties of argument as propounded by the Labour Department or the way in which the employer would try to escape his responsibility. That cannot be permitted. I hope, he will act quickly. Regarding Committees, we know what they are. Therefore, a very strict clear-cut decision is needed. I hope the hon. Minister will take necessary steps in that direction before we are forced to raise it in the next Session, Sir.

శ్రీ యల్. లక్ష్మణదాసు :—ఈ తగువులలో కమిటీ కూర్చొని నిర్ణయం 11.20 a.m.
చేయడం కాకుండా యూనిఫార్మిటీ తీసుకురావాలనే ఆతృతతో ప్రభుత్వముఉన్నది. దురదృష్టవశాత్తు కొంతమంది మిల్లర్స్ కోఆపరేట్ చేయకపోవడంవల్ల వారికి

కొంత వ్యవధి యివ్వడం జరిగింది. 2 ఏప్రిల్‌న నిర్ణయాలు చేయాలనే భావముతో మీటింగుపెట్టి, ఈ లోగా మేనేజిమెంటుతోను, లేబరు లీడర్సుతోను మాట్లాడాలని, అంగీకారానికి వస్తుందనే సంపూర్ణమైన విశ్వాసముతో వున్నాము. ముఖ్యమంత్రిగారిపట్ల ఆంధ్రదేశంలోని లేబరు లీడర్సు, లేబరు చూపిస్తున్న ఆదరాభిమానాలకు నా ప్రత్యేకమైన అభినందనలు అర్పిస్తున్నాను. మేనేజిమెంటు ఎంతబలమైనది అయినాసరే చట్టరీత్యా లేబరుకు రావలసిన న్యాయమును చేకూరుస్తాము. లేబరుకు అన్యాయము చేస్తున్నప్పుడు, చట్టరీత్యా వారికి సౌకర్యాలు లభించనప్పుడు వాటిని చేకూర్చడానిని ప్రభుత్వము ఎప్పుడూ వెనుకాడదు. చాలమంది మేనేజిమెంట్సు సహకరిస్తున్నారు. కొద్దిమంది సహకరించకపోయినా కమిటీ చేసే నిర్ణయాలను వారిపైనకూడ అమలుచేయడానికి వెనుకాడదని మనవిచేస్తున్నాను.

*re* : Non-sanction of scholarships, etc. to economically backward classes.

శ్రీ యస్. వెంకటరత్నం :—అధ్యక్షా, మన ప్రభుత్వ విధానము ప్రకారం షెడ్యూల్ కాస్ట్, షెడ్యూల్ ట్రైబ్స్, వెనుకబడిన తరగతులవారందరికికూడ ఎడ్యుకేషనల్ గ్రాంట్సు యిస్తున్నారు. షెడ్యూల్ కాస్ట్, షెడ్యూల్ ట్రైబ్స్ ఒకవేళ లక్షాధికారులు ఉన్నప్పటికి సహాయముచేయడానికి ప్రభుత్వం వెనుకాడడము లేదు. లక్ష రూపాయల ఇన్‌కమ్ టాక్స్ కట్టకుండా మరచిపోయామని చెప్పినవారు వున్నారు. హరిజన హాస్టల్స్, వేరే పరిశ్రమలను కలిగివున్నవారు వెనుకబడిన తరగతులలోను, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లోను వున్నప్పటికి ప్రభుత్వ సహాయము అందుతున్నది. వీరే కాకుండా నోరు లేని మూగజీవులు కొంతమంది వున్నారు. ఎకనిమికల్లీ బేక్‌వర్డ్ క్లాస్ వారికి చట్టరీత్యా ఏమీ రక్షణ లేదు. అటువంటి వారు కొన్ని వేలమంది హైస్కూల్స్‌లోను, కాలేజీలలోను వున్నారు. వారికి కూడ ప్రభుత్వము సహాయము చేస్తామంటున్నది కాని ఇంతవరకు ప్రాక్టికల్‌గా ఏమీ అందడము లేదు. దాదాపు 4,5 సం.లుగా హాస్టల్సులోను, బయట వున్న ఎకనిమికల్లీ బేక్‌వర్డ్ క్లాస్ వారికి ఏ రకమైన సహాయము చేయడము కాని, రెన్యూయల్స్ చేయుట కాని జరగడము లేదు. చాల దైన్యస్థితి వున్నది. ఇక డైరెక్టరేట్ చాల కేయాటిక్ కండిషన్‌లో వుంది. డైరెక్టరును హేండిల్ చేస్తే తప్ప ఇక్కడ నుంచి గ్రాంట్స్ రిలీజ్ కావడము లేదు. స్థానికులు కొంత మంది డైరెక్టరుగారి రూమ్‌లోకి ప్రవేశించేటప్పటికి వారు పోలీసు సహాయమును తీసుకొనవలసిన అవసరము ఏర్పడినది. ఇది కూడ స్థానికముగా వున్నవారు చేయగలరు కాని దూరముగా వుండేవారు ఏమి చేయగలుగుతారు? అందువల్ల వారికి ఏమీ లేకుండా పోతోంది. రెండు రోజులలో ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి అయిపోతుంది. ఇంతవరకు గ్రాంట్స్ రిలీజ్ చేయలేదు. లక్షల కొద్ది విద్యార్థులు బలి కావలసి వస్తున్నది. అందువల్ల ఇవాల్టికయినా ప్రభుత్వము నిద్రనుంచి

మేర్కొని ఎకనమికల్లీ బేక్‌వర్డు క్లాసెస్ విద్యార్థులకు కూడ గ్రాంట్సు రిలీజ్ చేం రఢిస్తారని మనవిచేస్తున్నాను.

Sri B. Sriramamurthy :—Sir, the Government have been sanctioning scholarships to the students belonging to Economically Backward Classes, that is, those whose parents' or Guardians' income does not exceed Rs. 1,500 per annum irrespective of Caste or Community. An amount of Rs. 85·30 lakhs has been provided for sanction of scholarships for all Backward Classes in the budget estimate for 1973-74. Out of this a sum of Rs. 25.30 lakhs has been set apart for the Harijan Christians and the balance of Rs. 60 lakhs has been allocated between the Listed Backward Classes and Economically Backward Classes in the ratio of 7:3. Thus, the amount of Rs. 85.30 lakhs has been allocated as follows :

| | | |
|---|---|---|
| Listed Backward Classes | .. | Rs 42.00 lakhs |
| Economically Backward Classes | .. | Rs. 18.00 lakhs |
| Harijan Christians | .. | Rs. 25.30 lakhs |
| Total | .. | Rs. 85.30 lakhs |

The region-wise allocation of the amount earmarked for the Economically Backward Classes for Andhra and Telangana areas is in the ratio of 2:1, that is Rs. 12 lakhs for the Andhra area and Rs. 6 lakhs for the Telangana area.

During 1972-73, an amount of Rs. 57·50 lakhs was provided for sanction of scholarships for all the Backward Classes, and there wat no aportionment of funds between Economically Backward Classes and Listed Backward Classes as the list of Backward Classes was revived only at the fag end of the year after the judgement of Supreme Court was received. Out of Rs. 57 50 lakhs, an amount of Rs. 36.50 lakhs was allocated for the Andhra area and Rs. 21.00 lakhs for Telangana area. Due to agitation in Andhra and N.G.Os strike, an amount of Rs. 9·64 lakhs sanctioned for the Economically Backward Classes students in Andhra area during 1972-73 could not be drawn by Heads of Institutions before 31-3-73. Similarly, an amount of Rs. 7.29 lakhs sanctioned for the Listed Backward Classes for that year could not be drawn by the Heads of Institutions. Therefore an amount of Rs. 9.64 lakhs and Rs. 7.29 lakhs have been revalidated from the current year's provision for Economically Backward Classes and Listed Backward Classes respectively in Andhra area. An amount of Rs. 2.79 lakhs was sonctioned toward renewals for Economically Backward Classes during 1973-74 to the extent of availability of funds. No fresh scholarships could be sanctioned for the Economically Backward Classes in the Andhra area for want of adequate provision.

In Telangana area an amount of Rs. 4.08 lakhs was sanctioned for renewals and Rs. 1.95 lakhs for fresh scholarships for the Econo-

mically Backward Classes during 1973-74. It is not therefore correct to say that renewals were not sanctioned for the Economically Backward Classes during 1973-74. The allegation that the Directorate of Social Welfare is in confusion and in chaotic condition is not correct. The scholarships are being sanctioned for the Economically Backward Classes and Listed Backward Classes as per allocation of funds.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—మంత్రిగారు మనకు వున్న ఆర్థిక ఇబ్బందుల
10-30 a m వల్ల అందరకూ ఇవ్వటానికి వీలులేకపోయిందని అంటున్నారు. ఎకనమికల్లీ బ్యాక్‌వర్డు క్లాస్‌కు ఇవ్వాలనేది ఒక ప్రిన్సిపుల్. అది గవర్నమెంటు డ్యూటీ. క్రిందటి సంవత్సరం, అంతకంటె క్రిందటి సంవత్సరం తీసుకున్నవారు రెన్యూవల్ కాని వారు మాకు రిప్రజెంట్ చేశారు. దాదాపు 9 లక్షల చిల్లర లాప్స అయింది, రిఎలకేట్ చేస్తామన్నారు. అది అయినా ఈ సంవత్సరం ఇచ్చి, ఇంకా కొంతమందికి సదుపాయం కలుగచేయడం ప్రభుత్వ విధి. రేపు ఎల్లుండి లోపల చేస్తారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి :—అధ్యక్షా, పొజిషన్ కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. ఈ సంవత్సరం ఎకనమికల్లీ బ్యాక్‌వర్డు క్లాసుల నిమిత్తం మొత్తం 18 లక్షలు అంటే ఆంధ్ర ప్రాంతంలో 12 లక్షలు, తెలంగాణా ప్రాంతంలో 6 లక్షలు ఖర్చు చేయాలి. వున్న ప్రొవిజన్ ఇది 12 లక్షలు ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు అయింది. కొత్తవారికి ఇవ్వలేదు కనుక ఆందోళన వచ్చింది దురదృష్ట వశాత్తూ క్రిందటి సంవత్సరం రావలసింది రాలేదు. మనకు వున్న 12 లక్షలను రివాలిడేషన్‌కు, రెన్యూవల్‌కే సరిపోయింది కాబట్టి కొత్తవారికి ఇవ్వటానికి అవకాశం లేకుండా పోయింది మనదగ్గర ప్రొవిజన్ 12 లక్షల కంటె ఎక్కువ లేదు. అందువల్ల కొత్తవారికి ఇవ్వటానికి అవకాశం లేకుండా పోయింది. రెన్యూవల్‌కు, కొత్తవారికి ఇవ్వటానికి వీలుగా తగినంత ప్రొవిజన్ పెట్టటానికి ఏర్పాట్లు చేయాలి. తిరిగి ప్రయత్నిస్తాము. వచ్చే సంవత్సరంలో ఈ రకమైన లోపం రాకుండా శ్రద్ధ చేయుడానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

(1) Notification issued under sub-section (2) of Sec. 60-A of the A.P. Revenue Recovery Act, 1964.

1. Sri N. Ramachandra Reddy :—Sir, on behalf of Chief Minister, I beg to lay on the Table a copy of the Notification issued with G. O. Ms. No. 538, Revenue, Dated 15-5-1972 and published at page 101 of the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette Dated 17-8-1972 as required under sub-section (2) of Section 60-A of the Andhra Pradesh Revenue Recovery Act, 1964.

Mr. Speaker :—Paper laid on the Table.

(2) Notification issued under sub-section (5) of Sec. 217 of the A.P. Gram Panchayat Act, 1964.

Sri N. Ramachandra Reddy :—Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table a copy of the Notification issued

in G.O.Ms. No. 505 PR (SI) Department, Dated 26-12-1972 with which certain rule has been made under Section 72, 217 (1) and 217 (2) (xii) of the said Act and which has been published at pages 5-6 of the Rules supplement to Part VII of the Andhra Pradesh Gazette, Dated 7-2-1074, as required under sub-section (5) of Section 217 of the Andhra Pradesh Gram Panchayat Act, 1964.

Mr. Speaker :—Paper laid on the Table.

(3) Amendments to the A. P. Buildings (Lease, Rent and Evicition) Control Rules 1961.

Sri N. Ramachandara Reddy :—Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table, a copy of the amendment made to the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control Rules, 1961, and published at page 38 and page 303 of the Rules Supplement to the Andhra Pradesh Gazette, dated 8-2-1973, and 6-12-1973 respectively, as required under sub-section (4) of Section 30 of the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control Act, 1960.

Mr. Speaker :—Paper laid on the Table.

(4) Amendment to the A. P. Housing Board Rules 1959 G. O. Ms. No. 767 P & C dt. 18-12-1973.

Sri N. Ramachandra Reddy :—Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table, a copy of the amendment to the Andhra Pradesh Housing Board Rules 1959 issued with G. O. Ms. No. 767, P & C Dated 18-12-1973 and published in the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette Dated 24-1-1974, as required under sub-section (3) of Section 70 of the Andhra Pradesh Housing Board Act. 1956.

Mr. Speaker :—Paper laid on the Table.

(5) Amendment to the A. P. Housing Board Rules 1959 G. O. Ms. No. 463 P & C dt. 13-8-1973.

Sri N. Ramachandara Reddy :—Sir, on behalf of the Cheif Minister I beg to lay on the Table a copy of the Amendment to the Andhra Pradesh Housing Board Rules, 1959 issued with G.O.Ms. No. 463, P & C dated 13-8 1973 and published at pages 241-243 in Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette, Dated 6-9-1973 as required under sub-section (3) of Section 70 of the Andhra Pradesh Housing Board Act, 1956.

Mr. Speaker :—Paper laid on the Table.

(6) Amendments to Rules framed under the A. P. Panchayat Samithis and Zilla Parishads Act. 1959.

Sri N. Ramachandra Reddy :—Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table Copies of the following Notifications with which certain Rules or enactments to rules have been made as required under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959:

| S.No. | G.O Number & date | | Reference to the Gazette and date |
|---|---|---|---|
| 1. | G. O. Ms. No. 801, Dated 19-12-1973 | .. | Published at pages 3-4 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette, dt. 24-1-1974. |
| 2. | G. O. Ms. No 20, dated 9-1-19.. | .. | Published at page 4 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette, dt. 24-1-74. |
| 3. | G O. Ms. No 35, dated 28-1-1974. | .. | Published at page 11 of the rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette, dt. 14-2-74. |
| 4. | G. O. Ms, No 65, dated 28-1-1974. | .. | Published at page 23 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette, dt. 21-2-74. |

Mr. Speaker :— Papers laid on the Table.

(7) Amendment to the A. P. General Sales Tax Rules, 1957.

Sri N. Ramachandra Reddy: —Sir, I beg to lay on the Table a copy of the amendment issued to the Andhra Pradesh General Sales Tax Rules 1957 in G. O. Ms. No. 9, Revenue, dated 3-1-74 and published at page 39 of the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette, Dated 3 1-74, as required under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act 1957.

Mr. Speaker :—Paper laid on the Table.

(8) Notifications issued under the Industrial Disputes Act, 1974 making 'Nitro Cellulose Parts Industry' as Public Utility Service.

Sri L. Lakshmanadas : Sir, I beg to lay on the Table under sub-section (3) of Section 40 of the Industrial Disputes Act, 1947 copies of the notifications issued in G.O. Ms. No. 1768, Home (Lab. I) Department dated 28 12-1973, adding the "Nitro Cellulose Parts Industry", to the first schedule to the Industrial Disputes Act, 1947, for purposes of declaring it as Public Utility Service.

Mr. Speaker :— Paper laid on the Table.

(9) Notifications issued under the A. P. Official Languages Act, 1966.

Sri M. V. Krishna Rao :—Sir. I beg to lay on the Table four notifications issued through:

(1) G. O. Ms. No. 344, General Administration (SR) Department, dated 3-7-1973;

(2) G. O. Ms. No. 451, General Administration (OL & RC) Department, dated 18-8-1973;

(3) G. O. Ms. No. 199, General Administration (OL) Department, dated 19-3-1974;

(4) G. O. Ms. No 200, General Administration (OL) Department dated 20-3-1974;
under the Andhra Pradesh Official Language Act, 1966.

Mr. Speaker: Notification laid on the Table.

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH GENERAL SALES TAX (THIRD AMENDMENT) BILL, 1974.

Sri N. Ramachandra Reddy :—Sir I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1974 be taken into consideration."*

Mr. Speaker :—Motion moved.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, ఈ సేల్స్‌టాక్స్ అమెండుమెంటు బిల్లు 11 40
మీద ఎక్కువగా మాట్లాడటానికి లేదు కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి p. m.
తెస్తున్నాను. సేల్స్‌టాక్సు అమెండుమెంటు బిల్లు లాస్ట్ సెషన్‌లో తెచ్చినప్పుడు చాలా హాజిల్ చేసి పాసు చేసుకోవడం జరిగింది, 108 ఐటమ్స్‌మీద టాక్సెస్ పెంచారు. నిత్య అవసర వస్తువులను, లేనివాటిని యింక్లూడ్ చేసి వాటిపైన సేల్స్‌టాక్సును పెంచారు, కాంగ్రెసు తరపున వున్న కొంతమంది సభ్యులుకూడా మాట్లాడుతూ, యీ టాక్సును చాలా హెవీగా వేశారని, చాలా అక్రమము అని, నిత్యం వాడుకునే వస్తువులు, చింతపండు, మిర్చి మొదలగువాటి మీద వేశారని చెప్పారు ఈ సందర్భంగా చెప్పవలసిందేమంటే, ఆ ఐటమ్స్‌ను కొన్నింటిని, మరొక అమెండుమెంటు బిల్లును తీసుకువచ్చి తొలగించాలని చెబుతున్నాను. ధరల పెరుగుదలకు అది ప్రధాన పాత్రను వహిస్తున్నది. రెండవది బెల్లం విషయంలో కొంతమంది చెప్పారు ఇది రైతు అమ్ముకున్నప్పుడు పన్ను కట్టనక్కరలేదని. అయితే వ్యాపారస్థులు యితర రాష్ట్రాలకు పంపించి దానికి రైతు అమ్ముకున్నట్టు ప్రొడ్యూస్ చేసి దానివల్ల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. దానికి బదులు పర్చేజ్ టాక్సుగా మారిస్తే. ఆ డబ్బు రాబట్టుకోడానికి వీలు వుంటుంది. కాని అది మాత్రం చేయలేకపోతున్నారు. ఇప్పుడున్నటువంటి మిషనరీని బందోబస్తు చేసి సక్రమంగా ఎకౌంట్సు మేంటేన్ చేసేట్లు చూసి, టాక్స్ కలక్టు చేస్తే బాగుంటుంది. అదనంగా పన్నులు వేయడం మంచిది కాదు పోతే కార్పెట్లను తయారుచేసే పరిశ్రమ రాష్ట్రంలో రెండుచోట్ల వున్నది. కోటి రూపాయలవరకు ఎగుమతి చేయడం జరుగుతోంది. దానిమీద కూడా పన్ను వేయడం అంటే అది యిప్పటికే క్రైసెస్‌లో వుంది. దీనివల్ల పరిశ్రమ దెబ్బ తినే పరిస్థితి వుంది. సెండర్ కోకనెట్స్‌ను, పెరిషబుల్ కమొడిటీ గాదని ఎట్లా యింక్లూడ్ చేశారో తెలియడంలేదు అలాంటి ఐటమ్స్‌ను అన్నింటిని పరిశీలించి ఎసెన్షియల్ కమొడిటీస్ మీద వేయకుండావుంటే బాగుంటుంది. టాక్స్‌లో ఎవేజన్ వుంటున్నది. సరైన బందోబస్తు చేసి కలక్షన్స్ సరిగా చేస్తే ఆదాయం రాబట్టుకోటానికి అవకాశాలు వున్నాయి. ఈ అమెండుమెంటుకంటే, నా దృష్టిలో ఆ అమెండుమెంటును తీసుకువచ్చి కొంత రిలీఫ్ యిచ్చి చేయాలని, నెక్స్ట్ సెషన్‌లో తప్పకుండా అలాంటి అమెండుమెంటును తీసుకురావాలని కోరుతున్నాను.

(Smt. D. Indira in the Chair.)

*Published in the A.P. Gazette, part IV-A Extraordinary dt. 27-3-1974

శ్రీ జె. వెంగళరావు :— ఈ అమెండుమెంటును ఒప్పుకున్నారా ?

శ్రీ వి. కృష్ణ :— దీనిమీద పెద్దగా పట్టుదల లేదు.

Sri Ch. Parasuramanaidu:— Madam, in so far as this measure is calculated to render the machinery of collection of Sales Tax efficient, I support the measure. In so far as the measure is to impose a punitive punishment and particularly the punishment of the owner apart from the driver and the other persons incharge of the transport vehicle, it seems to be beyond the principles of natural justice, In the law of Jurisprudence, there is what is known as transferred liability" and this liability is very rare and only under extraordinary circumstances invoked. A person who is not in possession of certain documents, while the vehicle is on the road, is made liable for punishment to the extent of 6 months imprisonment. It may be to evade the tax. It may be a mere feeling for various reasons. Yet it is made punishable for the reasons that very many attempts have been made to evade the taxation. So in order to prevent and in order to impose certain restrictions, this measure is sought to be brought in. But Sir, a owner of a vehicle who is not in possession of these documents, (in the transport, he goes to a coffee hotel and forgets the documents in the hotel) was penalised for non-possession of the necessary papers at the time when he was moving the vehicle,

Nationalisation of lorry transport is the only sure and certain method whereby the evils of the taxation can be avoided. In the year 1937 Sri C. Rajagopalachari has invented this taxtion. From this taxation, there is more benefit to the owner than the treasury. If one Rupee is collected from a merchant, only half a rupee is paid to the treasury.

The Sales Tax Officers at the end of their service, will become multi-millionaries. The only sure method is to na ionalise the lorry transport.

11-50 a.m. శ్రీ ఎ. అప్పన్నదొర (విజయనగరం) :—అధ్యక్షా, ఈ బిల్లులోని విషయాలన్నీ సమర్థిస్తున్నాను. కొన్ని ఇబ్బందులు తమదృష్టికి తెస్తాను. లారీలలోని సరుకులు లారీనుంచి అన్‌లోడుచేసి అజమాయిషి చేస్తారు. కాని ఆ సిబ్బంది లారిలోకి తిరిగి సరుకును లోడుచేసే ప్రయత్నం చేయకుండా లారి డ్రయివరునే లోడు చేసుకోమంటున్నారు. ఆ పద్ధతివలన చాలా ఇబ్బంది కలుగుతోంది. అనుమానంఉన్న లారీలను తప్పకుండా సోదా చేయవలసిందే. కాని తిరిగి ఆ లారీని లోడుచేయవలసిన బాధ్యత సిబ్బంది తీసుకోవాలి. లంచగొండితనం కూడా ఎక్కువగానే వుంది. తృణమో పణమో ముట్టచెప్పితే త్వరగా చెకింగు జరుగుతోంది. లారిని ఎన్ని నిమిషములలో అన్‌లోడుచేసి చెక్ చేస్తారో తిరిగి అంతే కాలములో లారీని లోడుచేసి లారీ డ్రయివరుకు అప్పగించాలి కాని లారి డ్రయివరును లోడుచేసుకోమనడం మంచిదికాదు. మా శ్రీకాకుళం ప్రాంతంనుంచి గడ్డి లారీలు వస్తున్నప్పుడుకూడా ఆ లారీలను అపుచేసి చెక్‌చేస్తున్నారు. రైతులకు

ఇబ్బందిగా వుంది కాబట్టి అన్‌లోడు చేసినవారే తిరగి లారీలను లోడుచేసే బాధ్యత తీసుకునేట్లు చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

Sri A. Sriramulu :—Madam Chairman, this is a routine Bill in ended to plug certain loop-holes in the princip-l Act. As such it does not need much of a big discussion.

I would like to take this opportunity to suggest a few measures to stream-line the working of the Department. Just a few minutes back a friend of mine from this side stated that the Tax Officers are becoming multi-millionaires I have not come across any Tax Officer in the State-why in the State-in the country, or a Sales-tax Officer who has become a mul i-millionaire. Every time I hear a comment or observation made in the House-a blanket generalisation that everybody is corrupt. I submit to the House this is not correct. This is not in keeping with the dignity of the administration. Some people may be corrupt. It is absolutely our duty to root out corruption but to say that everybody in the Department is corrupt would be to discourage some honest officers working in the department I cannot say that everybody is honest.

Sri J. Vengal Rao :—That is also what we say.

Sri A. Sriramulu :—I am very happy you are supporting my view. I am also supporting you. You are the head of the administration and it is certainly not a credit for you if everybody goes on saying that the entire administration is corrupt. There are some cases; let us be honest and faithful Let us not generalise. Corruption in our coutry is something like a hill-stream flowing from the top down the hill; it is not flowing from bottom to top. A great statesman and a reputed writer Upton Sinclair in his book "The Way Out" dealt with this problem of corruption and the conclusion he has given is this-it is impossible to check the human behaviour patterns-whaterver be the Society-whether it is in America or India or any place. So long as the value of money continues to be what it is to-day, that is if money should have exploitation value, it is bound to result in corruption That is why Upton Sinclair said that the role of money must change: money should have only a utility value and not exploitation value. It is well to remember the fundamental truth that so long as the social structure continues what it is there is no point in bemoaning or complaining that there has been rampant corruption. I have that aspect.

Coming to the working of the Department, there are several posts of Commercial Tax Officers kept vacant for nearly 1 1/2 years and several posts of Deputy Commercial Tax Officers have also been kept vacant and if the department continues to keep such important posts vacant for such long periods how can you ensure an effective implementation of the Act. In the last session I have pointed out that the sales-tax revenue should automatically increase along with the increase in the State income. While the increase in the neighbouring States like Mysore and Madras has been of the order of 2 and odd per cent for every 1% of State income unfortunately it is only 1.7% in our State. This particular aspect needs thorough examination and the department will have to be thoroughly stream-lined.

Vacant posts have to be filled and even with regard to procedures, a change has to be brought about; assessment and collection are two independent aspects and have to be separated and unless something is done, mere legislative enactment is not going to bring any benefit to the State, much less would it contribute for an effective enforcement. Thank you.

శ్రీ పి. కిషన్ రావు (చేవేళ్ల):—అధ్యక్ష మహాశయా. ఈ సేల్సుటాక్సు సవరణబిల్లు సందర్భంలో కొన్ని విషయాలు మనవిచేస్తాను. రైతులు ప్రొడ్యూసర్సు హైద్రాబాదు మార్కెటుకు తెచ్చే సరుకుకు ముఖ్యంగా చిల్లిస్ కు రిఫండు ఇస్తున్నారు. ఆ డబ్బు ప్రొడ్యూసర్సుకు రావడంలేదు. కొన్ని లక్షల రూపాయలు రిఫండు వస్తున్నప్పటికీ ఆ డబ్బు ప్రొడ్యూసర్సుకు రాకుండా కమిషను ఏజంట్సుకు పోతున్నది. ఇది కట్టుదిట్టంచేయాలి. పంచాయితివారు ఈ సరుకు రైతుల సరుకు అనేసర్టిఫికేటు ఒకటి ఇస్తున్నారు. ఇది కమీషను ఏజంట్సుకు స్లిప్ పయిన ప్రింటు చేసి రైతుకు సరుకు అని నిర్ధారణ చేస్తున్నారు. కాని ఈ సరుకు ఫలానా విలేజి రైతు సరుకు అని నిర్ధారణచేసి సర్టిఫికేటు ప్రభుత్వ ఫారములపైనే ప్రింటుచేసి వారికి ఇప్పించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

Sri C. V. K. Rao:--Madam Chairman : Now the Government is under a misapprehension that from this side we are opposing every thing. What this side demands is that the Government should adopt a minimum standard and a rational outlook. Here is a Bill which is placed before this House. Is it not the responsibility of the Government to furnish complete informaion as to the necessity of this amendment ? The Governmant is facing certain hurdles, no doubt. because there has been a tax evader. Tax is an essential thing. The rich man has got to pay the taxes and the welfare of the poor man is to be looked after by the Government and as such we believe that the Sales Tax Act is a necessity. But are we able to implement the spirit and the letter of it? We are not doing it. It is only the middle man that makes a profit on the sales-tax and he has to share his profit with the State so much so that the State may use that for beneficial purposes and now we feel that here is a piece of legislation which is supposed to have emanacted on the recommendations of the National Council of Applied Economic Research in its review on the system of sales-tax in Andhra Pradesh. The object of this piece of legislation has been brought out with a minor amendment as to what is goods vehicle and what is not a goods vehicle. That is a thing on which the National Council of Applied Economic Research in its review on the system of sales-tax of Andhra Pradesh has made certain recommendations. With respect to the recommendations, with regard to the collection of sales-tax and functioning of the sales-tax department, with regard to the policies of the Government regarding sales-tax, with regard to the view-points as to the need or otherwise of sales-tax why is it that the Government has not placed those recommendations on the Table of the House. Perhaps the Government feels this is a matter between it and the bureaucracy

to bring in a piece of legislation. It is not so. While talking 12-00 noon on this Bill, Madam, I would like to say that the Government should place before the House the recommendations that the National Council of Applied Economic Research has made with regard to the sales-tax administration and the principles adopted in Andhra Pradesh. It is not open to the Government alone to bring in a few amendments. It is for opposition as well. It is for everybody.

As far as the word 'vehicle' is concerned, the definition of it has been defined here. Previously it is not done so. But I do not know and I have not gone through it because so many Bills have been placed. At the same time, there has been Supreme Court judgment in Check Post Officer Vs. K.P. Botley and Brothers. What was the import of that judgment with regard to checkposts and powers, etc. Here is an amendment. In view of the Supreme Court decision, how is it that the decision is not placed on the Table of the House? Therefore, what is happenning in bringing thorough legislation? New thought is not bestowed on it. On the other hand new discussion is not being invited about it. The legislation cannot be brought about in air-conditioned rooms. Legislation cannot emanate from files, Madam. Therefore, legislation is a matter which effects the citizens. Legislation is a matter which is intended for the welfare of the people. As such, when a piece of legislation has been there and when the High Court and the Supreme Court struck down that thing-on what basis? Perhaps, there may be a man in the High Court and Supreme Court who takes a view point, the view point of the middleman who profits himself. In the Supreme Court the learned Judges may view that the rich must be richer. Therefore, here when the matter like this has been there, we would like to know the entire import of it. Therefore, my suggestion, Madam, is while bringing in a piece of legislation like this in order to plug the loopholes in the sales-tax administration, the Government should have taken greater steps to bring in a really good, really effective legislation.

As far as this is concerned, this is a 'minor thing. We support it. There is no doubt about that thing. Let the Chief Minister be under no illusion of political gambling. It is intended to enhance the income of the State, so much so that the middleman cannot squeez the poor man. Definitely this is our bounden duty to support that thing when it is there.

On points, the definition on goods, with regard to sections 26 and 27 amended, well, I think there should not be two opinions. With these observations, Madam, I take my seat.

(Mr. Speaker in the Chair.)

శ్రీ కె. రంగాదాసు :—అధ్యక్షా, ఫైనాన్సు మినిస్టరుగారు తెచ్చినటువంటి అమెండుమెంటు చాలా దారుణంగా ఉంది. ఇప్పుడు ప్రభుత్వం ఒక పాలసీని అవలంభించినట్లు ఉన్నది. ఏ చిన్న విషయానికైనా 6 నెలలకు తగ్గని శిక్ష 2 వేల రూపాయలు జరిమానా అంటున్నారు. ఈ శిక్షలనేది శ్రీ నరసింహారావుగారి లాండ్ సీలింగుబిల్లులో పెట్టి పోయారు. ఇప్పుడు శిక్ష శిక్ష అని మీరు అలవాటు పడ్డారు. మీరు ఇచ్చిన పుస్తకము 4వ పేజీలో 5,6 క్లాజుల క్రింద చూపించిన ప్రకారంగా

ఏమైనా రశీదులు తేనప్పుడు తెచ్చి ప్రొడ్యూసు చేసేదానికి అవకాశం ఇచ్చి వివరాలు తెలుసుకొని కన్సిడర్ చేయవలసిన బాధ్యత అధికారులకు కలుగజేసారు పేజి 5లోకి వస్తే 30వ విభాగములో(4)వ ఉప విభాగము తరువాత ఈక్రింది ఉప విభాగములను ఉంచవలెను. ఆవేవనగా—పడవను లేదా సరుకుల వాహనమును అజమాయిషీలో వుంచుకున్న ఎవరేని యజమాని లేదా ఇతర వ్యక్తి, 26 లేదా 27వ విభాగములో నిర్దేశించబడిన ఏవేని రికార్డులను లేదా పత్రములను తనతో పాటు తీసుకపోని పక్షములో, సందర్భాను సారము ఆరు నెలల వరకు విస్తరించగల సాధారణ ఖైదుతోగాని లేదా రెండు వేల రూపాయలవరకు విస్తరించగల జరిమానాతోగాని లేదా ఆ రెంటింతోగాని శిక్షింపబడవలెను, అని ఉంది ఒక వేళ అటువంటి కాగితాలు లేకపోతే ఆ పడవను కాని లేదా వాహానాన్ని కాని జప్తులో ఉంచి అవి తెచ్చి మీ దగ్గర ప్రొడ్యూస్ చేసే అవకాశం ఇవ్వాలి. అవి ప్రొడ్యూసు చేయకపోతే ఏదైనా లీగల్‌గా యాక్షను తీసుకోవాలి. అవి ఏ కారణం చేతనైనా ఎక్కడైనా పడిపోయినా ఇంత ఆయిదాన్ని ప్రయోగించి 6 మాసాల శిక్ష అంటే సబబుగా లేదు అధికారం మా చేతుల్లో ఉంది మేము ఏమి చేసినా చెల్లుబడి అవుతుందనే ఉద్దేశంతో పెట్టారు. కాని ఇది ఏ మాత్రమూ సమర్థించేది కాదని మనవి చేస్తున్నాను. అందుచేత ఈ శిక్ష ఉండకూడదని మనవి చేస్తున్నాను బోటు కాని మరే వాహానం కాని సరుకులు తెచ్చేటప్పుడు మీరు నిర్ణయించిన ప్రకారం ఒకవేళ పత్రాలు తేనప్పుడు వాటిని జప్తు చేసి ఉంచండి. టైము ఇవ్వండి, తెచ్చి చూపించిన తరువాత సక్రమమైనది అయితే మీరు వాటిని విడుదల చేయవచ్చు లేకపోతే లీగల్ యాక్షను తీసుకోవచ్చు, లేకపోతే వేలం వేయవచ్చు. అట్లాకాకుండా తేనంతమాత్రాన ఇన్ని అధికారాలు పెడితే మీరు మొండి చేతులవానికి నువ్వులు తినిపించినట్లు అవుతుంది. ఏ అధికారాలు అయితే ఆ చెక్ పోస్టుల మీద ఉంచారో వాళ్ళు ఒకవేళ కోరిన ప్రకారంగా లంచం ఇవ్వనప్పుడు, కాగితాలు తీసుకొని కూడా ఇవ్వలేదని అన్నప్పుడు ఈ శిక్షకో, జరిమానాకో బాధ్యుడు కావలసివస్తుంది ఎక్కడైతే కరప్షను బాగా ఉందని తెలుస్తున్నదో, వేలకువేలు గడిస్తున్నారని తెలుస్తున్నదో—ఆ శాఖను గురించి మీ చెవులలో దూరడం లేదా అని ప్రశ్నిస్తున్నాను. అటువంటివాళ్లకు ఇంకా ఎక్కువ అవకాశం కలిగించే మార్గాలు మీరు అన్వేషిస్తున్నారు. వారిని కుబేరులు కండని మీరు చూపిస్తున్నారా అని అడుగుతున్నాను ఇటువంటి చట్టాలు చేయడములో కేవలం అధికారుల ఉద్దేశాన్ని తు. చ. తప్పకుండా పాటించే ప్రభుత్వం యిది అని ఋజువు చేయడానికి మాత్రం పనికి వస్తుందని చెబుతున్నాను. నిజంగా సాధక బాధకాలను అర్థంచేసుకొని ఈ అమెండుమెంటును తీసుకొని రాలేదని మనవి చేస్తున్నాను. ఇలాంటి శిక్షలు యజమానులకు పెట్టాలని పెట్టడం సమంజసం కాదు. దీనిని తీసివేయాలి వారికి ప్రొడ్యూస్ చేయడానికి అవకాశం ఇవ్వాలి. వారు ప్రొడ్యూస్ చేయకపోతే మీరు లీగల్‌గా యాక్షను తీసుకొనడానికి ప్రయత్నము

12-10 p.m. చేయాలి. అక్కడ ఉన్నటువంటి అధికారులకు ఇటువంటి అవకాశాలు కలిగించడము అన్యాయమని మనవి చేస్తున్నాను. మోరి నిరుద్యోగము పెంచడమే ప్రభుత్వానికి అలవాటేమో వారి ఉద్దేశము కాకు

తెలియదు. చాలామంది ప్రయివేటుగా కొన్ని వాహనాలు పెట్టుకొని కిరాయి మీద నడిపించుకొంటూ జీవించే అలవాటు ఉన్నది. అవికూడ వారు మానుకొని నిరుద్యోగులు కావాలని మీ ఉద్దేశమా? ఇప్పటికే వాళ్లు కొన్ని ఇబ్బందులకు లోనవుతున్నప్పుడు. ఈ వాహనాలను ఇంకా నలిపి పారేసి ప్రభుత్వం ఈ విధంగా చేయడం మంచిదికాదు అసలు ప్రభుత్వం వాళ్ళకు ఏమీ సౌకర్యాలు ఇవ్వడము లేదు, ఆయిల్ సప్లయి చేయడం లేదు. వారికి సదుపాయాలు ఏమీఇవ్వకుండా, టాక్సెస్ పెంచుతూ చిట్టచివరకు మీరు ఇంటిలో హాయిగా కూర్చొనిఉంటే, మీ ఇంటిదగ్గరకే ఆహారపదార్థాలను అందించేటటువంటి ఆ పాపాత్ములను శిక్షించడానికి చేస్తున్నటువంటిదా ఇది? శాంక్షను అయినప్పటికి లారీవాళ్ళకు గిట్టుబాటుకాక పోవడంచేత వాళ్ళు రావడం లేదు అంటే ఈ విధంగా చేస్తే ఇంకా మానుకోవలసిన అవసరము ఉంటుంది. దారుణమైన పరిస్థితులు ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో ఇంకా దారుణంగాచేసి వాళ్ళను ఈ వృత్తిలో ప్రవేశించకుండా వాళ్లు దానిని వదులుకొనే టట్లు చేస్తున్నారు. అని మీ శిక్షలు, మీ బెదరింపులు ద్వారా అర్థం అవుతుంది. దయచేసి ఈ 'శిక్ష' అనే పదాన్ని తీసివేయాలని కోరుచున్నాను.

*శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా! గౌరవసభ్యులు ఈ బిల్లుపైన తమ ఉద్దేశాలను చెప్పడము జరిగింది. ఇది ఒక టాక్సేషన్ మెజర్ కూడ కాదు. వారు ఏ అభిప్రాయాలు చెప్పారో ఆ అభిప్రాయాలను ఇందులో రూపొందించడం జరిగింది. రేషనలైజేషన్ కావాలని లూప్—హోల్సు ప్లక్ చేయాలని, మిషినరీ గేరప్ చేయాలని, అడ్మినిస్ట్రేషన్‌ను టోనప్ చేయాలని, కరప్షన్ శిక్షించాలని గౌరవ సభ్యులు సూచనలు ఇచ్చినారు దానికొరకు ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రయత్నంలో ఇప్పుడు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది కోయంబత్తూరు చెక్‌పోస్టు ఆఫీసర్ వర్సస్ కె పి. అబ్దుల్లా అండ్ బ్రదర్స్ కేసు సందర్భంలో సుప్రీంకోర్టు అబ్జర్వేషన్ వల్ల, హైకోర్టు ఇచ్చిన డిసిషన్ మూలంగా ఈ చెక్‌పోస్టుల దగ్గర వెయ్‌బిల్సు లేకుండా ట్రాన్స్‌పోర్టు చేసినప్పుడు, ఆ గూడ్సును కాన్‌ఫిస్కేట్ చేయడానికిగాని, వాటిపైన పెనాల్టీస్ వేయడానికిగాని అవకాశము లేకుండా పోయింది. దానిని అనుసరించి ఈ సవరణ తీసుకురావడం జరిగింది. అదీగాక గూడ్స్ వెహికల్ అనేదానికి డెఫినిషన్ ఇదివరకు సక్రమంగాలేదు ఆ గూడ్స్ వెహికల్‌ను డిఫైన్ చేయడానికి, ముఖ్యంగా రోడ్డు ద్వారాగాని లేక వాటర్ వేస్ ద్వారాగాని ట్రాన్సుపోర్టు జరిగితే అక్కడక్కడ ఎవేషన్ జరుగుతున్నందు వల్ల చెక్‌పోస్టులు ఉండడం తప్పనిసరి అయిపోయింది. ఆ చెక్‌పోస్టులను ఇంకా స్ట్రెంగ్తెన్ చేయవలెనని గౌరవ సభ్యులు చెప్పుతూ వచ్చారు. దానిని అనుసరించి ఈ రీజనబుల్ రిస్ట్రిక్షన్సు పెట్టడానికి ఈ ఎవేషన్ తగ్గించడానికి అవకాశంఉంటుంది గనుక ప్రత్యేకంగా ఈ చెక్‌పోస్టుల స్ట్రెంగ్తెన్ చేయాలి. ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్సుకు ఇటువంటి పవర్సు ఇస్తే ఎవేషన్ ఉండదు వెయ్ బిల్సు అవన్నీ చూస్తూ ఉంటారు. వాటిని చెక్ చేయడానికి పర్యవేక్షణ ఉండడానికి వాళ్లు లాగ్ బుక్ కూడ మయిన్‌టెయిన్ చేయాలి. ఇదివరకు అదిచేయలేదు. దానిని అనుసరించికూడ, అదిగాక ఈ రికార్డ్సు అవన్నీ కూడ సక్రమంగా ఉంచ

వలసిన అవసరం ఉంటుంది. వాళ్లు ట్రిప్ షీట్సు కూడ మెయిన్ టెయిన్ చేయాలి లేకపోతే చర్య తీసుకోవాలి. పరశురామనాయుడుగారు సూచన చేశారు ఈ విధముగా వారు ఎవేషన్ చేస్తున్నారు గనుక ఈ లారీసర్వీసన్ను, బోట్ సర్వీసన్నుకూడ తీసుకొంటే బాగుంటుందని. అది ఇప్పుడు త్వరలో సాధ్యముకాదు. లారీసర్వీసెస్ బోట్ సర్వీసెస్ యజమానులు ఎవరైతే పెడమార్గంతో ఎవేషన్కు ప్రయత్నించేస్తున్నారో, దానిని సిల్ఫుల్గా చేస్తున్నారో వారిని శిక్షించవలసి యుంటుంది. రంగదాసుగారుసెలవిస్తూ ఎవరైనా పొరబాటుగాచేస్తే, వారినికూడశిక్షించడంన్యాయం కాదు. మరి దానికి డబుల్ కలెక్షన్ చేసుకొని ఆ లారీని పోనివ్వవచ్చు అన్నారు దానికి ఎనేబిలింగ్ ప్రొవిజన్ ఉన్నది, కనుక అది ఇప్పుడు ఉపయోగము చేయరు. డబుల్ పెనాల్టి వేయడానికి నిర్దేశింపబడిందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. అదేవిధంగా శ్రీరాములుగారు న్యాయంగాచెప్పారు, డిపార్టుమెంటులో మంచివాళ్లు లేరా, ఉండరా, కనుక డిస్క్రిమినేషన్ చేయాలని అన్నారు. వారిసూచన ఎంతో నిర్మాణాత్మకముగా ఉన్నది కనుక మంచివాళ్లను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉన్నది మంచివాళ్లకు నిరుత్సాహము కలగకుండా, మంచివాళ్లను మంచిగాను చెడ్డవాళ్లను చెడ్డగాను చూడవలసిన అవసరం ఉన్నది చెడ్డవాళ్లమీద చర్య తీసుకొని లూప్-హోల్సు ప్లక్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము

I may assure the House in this connection, Sir. మన బడ్జెట్ ఎస్టిమేట్సులో ఈ సేల్సు టాక్సు డిపార్టుమెంటువల్ల హెచ్చుగా, వచ్చే సంవత్సరం మరి చాలా హెచ్చుగా కలెక్ట్చేసి చూపెడతారని, నేను ఈ కరప్షన్ పూర్తిగా తుడిచిపారేయ గలుగుతామని చెప్పడంలేదు, కాని చాలావరకు తగ్గించడానికి, లూప్ హోల్సు పక్ చేయడానికి, రిసోర్సెస్ను హెచ్చుచేయడానికి ప్రయత్నం చేస్తాము. తరువాత ఈ ప్రొసీజరులో ఆంధ్ర ప్రాంతములోను, తెలంగాణా ప్రాంతములోను ఒక యూనిఫారం ప్రొసీజరు ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాము ఇదిగాక, టెండర్ కోకనట్ విషయము చెప్పారు, అది కూడ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వము యొక్క చట్టము ననుసరించి కొంత సవరణ తీసుకురావడం జరిగింది కేంద్ర ప్రభుత్వము దానికి క్లారిఫికేషన్ తీసుకు వచ్చింది. ఆ యాక్టులో వచ్చిన నిర్వచన విషయం భేదము కన్పడుతున్నది. దాని విషయంలో ఆలోచన చేయవలసియున్నది ఉద్దేశాలలో మాత్రము అందరు కూడ దీనితో ఏకీభవిస్తున్నారు గనుక ఈ బిల్లును సమర్థించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—I shall now put the motion to vote.

The question is :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1974 be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker :—I shall now put the clauses to vote.

శ్రీ కె. రంగదాస్ :— అధ్యక్షా, నా అమెండ్మెంటుకు అవకాశము ఇవ్వలేదు. నా అమెండ్మెంట్లో 'శిక్ష' అనే దానిని తీసివేయాలని కోరాను.

Sri N. Ramachandra Reddy : -Normally that is not being enhanced. అదే నేను చెప్పాను. అది నార్మల్‌గా చేయరు పెనాల్టి డబుల్ గా చేయడానికి అవకాశము ఉన్నది ఆ విధంగా చేస్తారు.

శ్రీ కె. రంగదాస్ :—చేయనిదానికి చట్టములో పెట్టవలసిన అవసరం ఏమున్నది ?

Mr. Speaker :—The question is :

"That Clauses 2 to 5, Clause 1, Enacting formula and long title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting formula and long Title were added to the Bill.

Sri N. Ramachandra Reddy : Sir, I beg to move :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1974 be passed.

Mr. Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1974 be passed."

The motion was adopted.

## THE ANDHRA PRADESH MINOR FOREST PRODUCE (REGULATION OF TRADE) AMENDMENT BILL, 1974.

The Minister for Endowments (Sri Raja Sagi Suryanarayana Raju) —Sir, on behalf of the Chief Minister, I beg to move :

"That the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade) Amendment Bill, 1974 be taken into consideration."*

Mr. Speaker : -Motion moved.

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, యీ బిల్లుపైన వివరాలు మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. 12-20 p.m.

శ్రీ జె. వెంగళరావు :—హైకోర్టు డెసిషన్ వచ్చింది. ఆ డిఫెక్టు రెక్టిఫై చేయటానికి అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము. కేవలం తెలియనివారికి చెప్పవచ్చునుగాని రంగదాస్‌గారిలాంటి తెలిసిన వారికి చెప్పటం కష్టము. స్టేట్‌మెంట్ అఫ్ ఆబ్‌జక్ట్సు అండ్ రీజన్స్‌లో వ్రాయటం జరిగింది. క్యూరింగ్‌ను ప్రొహిబిట్ చేయటానికి, హైకోర్టు జడ్జిమెంట్‌లో చెప్పిన డిఫెక్టును రెక్టిఫై చేయటానికి— ఈ టిడీలీవ్స్‌కు సంబంధించి—ఈ అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము.

---

*Published in the A. P. Gazette, Part IV-A Extraordinary Dated 26-3-1974.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— నేను అనువాయితీగా యీ ప్రభుత్వాన్ని విమర్శించటంలేదు ప్రభుత్వానికి లాభదాయకమైన సూచన చేయడానికి నేను మనవి చేస్తున్నాను

I will read Clause 2, Explanation (iv) (4) for ready reference. (4) No grower, shall carry on—(a) any trade or business in any industry with the use of, the minor forest produce to which this Act applies except in accordance with the provisions of this Act or the rules made thereunder.'' అని ఉంది. దీనికి ఒక ఎక్స్‌ప్లెనేషన్ చేర్చాలని నేను అమెండ్‌మెంట్ ఇచ్చాను. I move :

''After'' Clause 2 (iv) (b, add the following Explanation.

''Explanation — Minor Forest Produce includes Pippali'' పిప్పలి అన్నది ఒక ధాతువు క్రింద లాభదాయకమైన ఫారెస్టు ప్రొడ్యూస్. దీనిని గర్భిణి స్త్రీలకు ఎక్కువగా వాడతారు అది మాడుగుల, అరకు వేలీ ప్రాంతాలలో విపరీతంగా పండుతుంది దానిని అగ్రికల్చర్ ప్రొడ్యూస్‌గా ట్రీట్ చేస్తున్నారు. దానిని ఫారెస్టు ప్రొడ్యూస్‌గా డిక్లేర్ చేయటంలేదు. దానివల్ల ప్రభుత్వానికి నష్టం వస్తున్నది. అమాయకులైన కోయవారి దగ్గర బయటనుండి వచ్చిన వర్తకులు పిప్పలి కిలో 2 రు ల చొప్పున కొని, గుజరాత్ మొదలైన ప్రాంతాలలో కిలో 125 రు. ల దాకా అమ్ముతున్నారు దానివల్ల మన రాష్ట్రానికి విపరీతమైన నష్టం వస్తున్నది దానిని కంట్రోలు చేయవలసిన అవసరం ప్రభుత్వానికిఉంది ఇదివరకు వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఎం ఎల్. ఏ గా ఉండగా వారు ఇది ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు. ఈ విధంగా ప్రభుత్వానికి నష్టం వస్తున్నదని ఫైనాన్స్ కమీషన్‌కు సూచించటం కూడ జరిగింది. దీనిని ఫారెస్ట్ ప్రొడ్యూస్‌గా డిక్లేర్ చేసి, దీనియొక్క బిజినెస్ ప్రభుత్వం కంట్రోలు చేయవలసిందిగా కోరుతున్నాను. అది చేస్తే ప్రభుత్వానికే లాభము. కాబట్టి యీ ఎక్స్‌ప్లెనేషన్ ఆమోదించినట్లయితే అది ప్రభుత్వ కంట్రోలు క్రిందకు వస్తుంది.

శ్రీ జె. వెంగళరావు :— దీనిలో సెక్షన్ 22 క్రింద మనం వాటిని నోటిఫై చేయవచ్చును, మనం ఏది కావలసివస్తే దానిని డిక్లేర్ చేయవచ్చును. సెక్షన్ 22 లో గవర్నమెంట్‌కు ఆ పవర్ ఉంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఆ విధంగా నోటిఫై చేసి ఆ ప్రొడ్యూస్‌ను డిక్లేర్ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఆర్. డీన్ (విశాఖపట్టణం-1) :— అధ్యక్షా, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఇందులో in Clause 2 (ii) (a), it is said ''a registered grower may collect any minor forest produce from any land belonging to him .'' అని వ్రాసి తర్వాత అమెండ్‌మెంట్ ఆఫ్ సెక్షన్ 9 లో Clause 4—''(1) The Government or authorised Officer or agent shall be bound to purchase the minor forest produce '' అని వ్రాశారు. అంటే గవర్నమెంట్ నిర్ణయించే ధర ఇవాళ ఉన్న ధరకంటె ఎక్కువఉండవచ్చును. లేదా గ్రోయర్స్‌నుండి అప్పుడుఉన్న ధరకంటేతక్కువ ధరకు గవర్నమెంట్ కొనవచ్చును.

ఇపుడు మైనర్ ప్రొడ్యూస్ గురించి బిల్లు పెట్టినపుడు-ప్రభుత్వం అక్కడ ఉన్న మేజర్ ప్రొడ్యూస్ గురించి కూడ ఆలోచించవలసిఉంది. విశాఖ జిల్లా ఏజన్సీ ఏరియాలో కొన్ని మినరల్స్ ఉన్నవి. ఆ మినరల్స్—మైకా, బాక్సైట్, గ్రాఫైట్, రాక్ బాక్సైట్—ఇటువంటివి ఫర్టిలైజర్స్‌కు ఉపయోగపడేవి ఉన్నవి. వాటికి కూడ ఇటువంటి బిల్లు ఉంటే చాలా బాగుంటుంది అనుకొంటున్నాను. ధనిక వర్గాల వారు ఆ మైన్స్ తమ కంట్రోలులో పెట్టుకొని ఎన్నో లక్షలకోట్ల రూపాయలు గడిస్తున్నారు. అటువంటి ప్రొడ్యూస్‌ను గవర్నమెంట్ కంట్రోలు చేసి, వాటిపై అవకాశం గిరిజనులకు కల్పిస్తే గిరిజనుల పరిస్థితి బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ నాడు గిరిజనుల పరిస్థితి చాలా హీనస్థితిలో ఉండటంవల్ల దానిని నక్సలైట్స్ అవకాశంగా తీసుకొన్న విషయం మనకు తెలుసు. కాబట్టి గిరిజనుల పరిస్థితి బాగుచేయటానికి యీ మేజర్ ప్రొడ్యూస్‌కు కూడ వారికి అవకాశం కలుగజేయాలి. అరకు వేలిని ఒక నగరం చేద్దామని 20 సంవత్సరముల క్రిందట విశాఖజిల్లా వారు అక్కడ భూములు కొనుక్కొన్నారు, ఇంతవరకు అక్కడ పట్టణం డెవలప్ చేయలేకపోయారు. అక్కడ పట్టణము డెవలప్ చేయడానికి అవసరమైన కట్టడాలు ఏర్పాటు చేయాలి.

శ్రీ జె. వెంగళరావు :—ఇది మినరల్స్‌కు, బాక్సైటుకు ఎట్లా అప్లయి అవుతుంది ? ఇది బీడీ లీవ్స్‌కు సంబంధించింది.

శ్రీ ఎం. ఆర్. డీన్ :—నేను ఈ బిల్లును సపోర్ట్ చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఈ తునికాకు మైనర్ ప్రొడ్యూస్ క్రిందకు లెక్క. ఇదివరకు ప్రయివేటు కంట్రాక్టర్స్ దీంట్లో అధిక లాభాలు పొందుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యముతో దానిని జాతీయం చేయటం జరిగింది. కాని దానిని జాతీయం చేసిన తరువాత తునికాకు తెంపే కార్మికులకు ఇచ్చే కూలి రేటు చాలా దారుణంగా ఉంది. ప్రయివేటు కాంట్రాక్టర్స్‌తో వారు పోరాడి సాధించుకొన్న రేటు కంటె తక్కువ రేటు ఇస్తున్నారు. భద్రాచలం ఏరియాలో కాంట్రాక్టర్స్, కార్మికుల మధ్య కుదుర్చుకొన్న ఒడంబడిక ప్రకారం 100 ఆకుల కట్టకు 10 పైసలు అని నిర్ధారణ చేశారు. ఆ రకంగా రెండు సంవత్సరాలు ఇచ్చారు. ఇపుడు గవర్నమెంటు రేటు 6 పైసలు ఉంది. వరంగల్ జిల్లాలో అన్ని ప్రాంతాలలో 6 పైసలుఇదివరకు సంపాదించుకొంటే ఇపుడు 4 పైసలు, 5 పైసలు ఇస్తున్నారు. మేక్సిమమ్ రేటు 6 పైసలు మాత్రమే ఉంచారు. ఇదివరకు ప్రయివేటు కంట్రాక్టర్స్ ఏ దోపిడి అయితే సాగించినారో అదే దోపిడి ఇంకో రూపంలో యీ నాడు ప్రభుత్వం సాగిస్తున్నది. కూలీలకు కూలీ రేటు నిర్ణయించడానికి ఒక బోర్డు ప్రతి సంవత్సరం పెడతారు. ఆ బోర్డులో మెంబర్స్‌గా కంట్రాక్టర్స్ ఉంటారు, గవర్నమెంట్ ప్రతినిధులు ఉంటారు కాని కూలి పని చేసే కార్మికుల తరఫున ఒక ప్రతినిధి కూడా ఉండరు. ఇది దారుణమైన విషయము. మీరు కూలి రేటు నిర్ణయించటానికి ఏర్పాటు చేసే కమిటీలో కూలీ పని చేసే కార్మికుల ప్రతినిధులు ఉండేటట్లు చేయాలని, కూలి రేటు 100 ఆకులు కలిగిన కట్టకు 12 పైసలు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఈ బిల్లు గ్రోయర్స్‌ను రిజిష్టర్ చేయటానికి, గ్రోయర్స్ దగ్గర నుండి ప్రభుత్వం ఈ బీడీ ఆకులు కొనటానికి క్యూరింగ్ వగైరా నిషేధించటానికి ఉద్దేశించబడింది. ఈ బిల్లు పైకి చాలా ఇన్నొసెంట్‌గా కనబడుతుంది. గ్రోయర్స్ ఎక్కువ మంది చిన్నవారు. ఈ ప్రోడక్ట్‌ను వారు పెంచటం చేసేటపుడు వారికి తగిన రక్షణ కలుగజేసేటట్లుగా ఈ బిల్లు ఉండాలి మధ్య ఉన్నటువంటి భూస్వాములు, కాంట్రాక్టర్స్ గ్రోయర్స్‌గా రిజిష్టర్ చేసుకొని వారు ప్రభుత్వంతో లావాదేవీలు పెట్టుకోవటమును వేలిడేట్ చేస్తున్నటువంటి బిల్లుగా ఇది ఉంది ఫారెస్టులో జీవించి నాగరికతకు దూరమైపోయి బ్రతుకుతున్నటువంటి యీ పేద జనాన్ని గ్రోయర్స్ చేసేటటువంటి అక్రమాల నుండి రక్షించే బదులు గ్రోయర్స్‌కు ఇంకా పెత్తనం ఇవ్వటానికి, గ్రోయర్స్ గవర్నమెంట్ ఏజెంట్స్‌గా వ్యవహరించటానికి ఈ బిల్లు ఉద్దేశింపబడిందికనుక యిది
12-30 p.m. న్యాయం కలుగచేయదు ఎందుచేతనో మనకు తెలిసినటువంటిదే. బహుజనం ఈనాడు వన ప్రజలు దున్ని వ్యవసాయం చేసేటప్పుడు నాగరికత అనుకొన్న ప్రాంతాలలో భూస్వాములు ఏ విధంగా దోపిడి చేస్తున్నారో తెలిసినటువంటిదే. ఇది అనాగరిక ప్రాంతం, అడవి ప్రాంతమునకు సంబంధించినది ఈ ఆకుకు ప్రత్యేకత యున్నది బీడి వ్యాపారం కొద్దిమంది పెద్ద పెద్ద వారి చేతులలో యున్నది. కాంట్రాక్టర్స్ ప్రొడ్యూస్ చేసే వారిదగ్గర నుంచి కొనుక్కొని విపరీత లాభాలు అర్జించే అవకాశం యున్నది. ఎక్కువ మొత్తాలు కొనుక్కొని విపరీత లాభాలు ఆర్జించే పరిస్థితులు ఉన్నప్పుడు, పూర్వం అయోమయ పరిస్థితిలో ఉన్న మాట వాస్తవం. ఈ అయోమయ పరిస్థితి తొలగించి గ్రోయర్స్, పెద్ద పెద్ద కంట్రాక్టర్స్ వ్యాపారస్థులను రిజిష్టర్ చేయడానికి ప్రభుత్వం ఒక వరాన్ని యిస్తూ యున్నది ఒక విధమైనటువంటి అడ్మినిస్ట్రేటివ్ ఫెసిలిటి చేసుకోవాలని, లీగలైజ్ చేసుకోవాలని ఈ మధ్య కంట్రాక్టర్స్ అడవి జాతిని దోపిడి చేసే వారికి అవకాశం కలిగిస్తున్నది ఏ ధరకు అమ్మాలో ఆ ధర నిర్ణయిస్తూ యున్నది ఎవరైతే కష్టపడి పని చేసే వారు ఉన్నారో వారిని యిగ్నోర్ చేస్తున్నారు. వారి యొక్క వృత్తికి దెబ్బతగలకుండా, వారి జీవనోపాధికి దెబ్బతగలకుండా చేయాలి. ఫారెస్ట్ ప్రొడ్యూసర్‌ను పీడించి కాంట్రాక్టర్ చేతులలో పెట్టేవారిని లీగలైజ్ చేసి వారిని ప్రభుత్వ ఏజెంట్స్ క్రింద తయారు చేయడం మంచిది కాదు. అడవులలో నివసించి, మైనర్ ప్రొడ్యూస్ తయారు చేసే పేదరైతాంగానికి ఈ లాభాన్ని చేకూర్చి దాని నుండి తగిన లబ్ధిని ముట్ట చెప్పడం బాగా ఉంటుంది ఈ ధోరణిలో ఈ బిల్లును తయారు చేస్తే బాగా ఉంటుందని సూచిస్తూ యున్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :—అధ్యక్షా, ఇందులో రెండు విషయాలు ఉన్నాయి, ప్రొడ్యూసర్ దగ్గర ఆకు తీసుకోడానికి ఎక్కువగా ఏజెంట్స్ నియమించబడుతున్నారు. ప్రభుత్వం తరఫున ప్రభుత్వ అధికారులు తీసుకోవడం అనేది తక్కువ యున్నది. ఏజెంట్స్ ఎక్కువ తీసుకోవడం జరుగుతున్నది. అక్కడ తుని సరుకుకు సరైన ధర ప్రభుత్వం నిర్ణయించినది యివ్వడం లేదు కూలీలకు కూడ సరైన రేట్స్ యివ్వడంలేదు. ఆ రెండు విషయాలు దీనిలో లేవు. కూలీలకు రక్షణ. రైతులకు, పట్టాదారులకు రక్షణ, ఈ రెండు విషయాలులేవు,

ఇది ఎక్కువగా ఏజెంట్స్‌కే రక్షణ యిచ్చేటట్లుగా కనబడుతున్నది. రైతులకు, భూముల యజమానులకు కూలీలకు ఏమిరక్షణ దీనిలో కల్పించబడలేదు భూముల యజమానులు, పట్టాదారులు ఎక్కువ మంది పేదవారు పెద్దవారు ఉన్నారు. చిన్నవారు ఉన్నారు కాని చిన్నవారే చాల ఎక్కువ సంఖ్యలో ఉన్నారు దీనివల్ల అక్కడక్కడ ఘర్షణలు జరిగినాయి గత సంవత్సరం కొన్ని చోట్ల ఘర్షణలు జరిగినాయి. సరైన రేటు యివ్వడానికి వారు నిరాకరించడం, ఆకు యివ్వడానికి వీరు నిరాకరించడం కొన్ని ఘర్షణలు జరిగినాయి ఇట్లాంటి ఘర్షణలు జరుగకుండా ఉండడానికి రైతులకు న్యాయం కలుగజేయడానికి రేటు నిర్ణయించే విధంగా చూడాలని కోరుతున్నాను.

బీడి కార్మికుల సమస్య. ఈ బిల్లులో లేకున్నప్పటికి ఆ విషయం నేను మనవి చేయదలచుకొన్నాను. బీడి కార్మికులకు వరంగల్‌లో నిజామాబాద్‌లో కొన్ని యిండ్లు కట్టించారు. వాటిని సెంట్రల్ గవర్నమెంటు వారు యిది యిండస్ట్రియల్ లేబర్ కాదు కాబట్టి యిండస్ట్రియల్ లేబర్ కానివారికి యివ్వడానికి వీలు లేదని క్లారిఫికేషన్ యిచ్చారు వారిని ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు వారే ఒక అభిప్రాయం వెలిబుచ్చారు ఇక్కడ లేబర్ కమిషనర్ కూడ ఒక అభిప్రాయం సూచించారు. వాటికి ధరలు నిర్ణయించి స్వల్పవాయిదాలపైన దానిలో ఉన్న కార్మికులకే ఆ యిళ్లు యివ్వాలని సిఫార్సు చేసినారు. ఆ సిఫార్సు దృష్టిలో పెట్టుకొని త్వరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వారిని తొలగించకుండా ఉండే పద్ధతి చూడాలని మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇది చాల సింపుల్ బిల్లు. ఎల్లారెడ్డి గారు మాట్లాడిన కార్మికుల గృహావసతికి సంబంధించినది కాదు. సభ్యులు చెప్పినట్లు బీడి ఆకు కోయడానికి కూలి నాలి విషయం గవర్నమెంటు రీజనబుల్‌గా రేట్ నిర్ణయిస్తుంది. నేషనలైజ్ చేసినతరువాత గవర్నమెంటు సంవత్సరానికి సేకరించేది 2,80,000 బాగ్స్. 20 వేల బాగ్స్‌మాత్రమే ప్రైవేటు పట్టేదారులు తీసుకుంటే— అదికూడ గవర్నమెంటుకే అమ్మాలి ఈ సిస్టమ్‌ను నేషనలైజ్ చేసినందువల్ల యింకం మిడిల్‌మాన్ కు కాకుండా గవర్నమెంటుకే డైరక్టుగా ఉండాలని పెడితే హైకోర్టు జడ్జిమెంటువల్ల వచ్చిన యిబ్బందివల్ల దీనికి అమెండ్‌మెంటు తీసుకురావడం జరిగింది. కూలి విషయంలోకూడ న్యాయంగాయిచ్చి మిడిల్‌మాన్‌ను తీసివేయాలనే ఉద్దేశంతో యిది తీసివేయబడింది. ఫారెస్ట్ ప్రొడ్యూసర్‌ను ఈ యాక్టులో సెక్షన్ 22 క్రింద తీసుకువచ్చే అధికారం గవర్నమెంటుకు యున్నది. ఇది చాల సింపిల్ బిల్లు. దీనిని ఆమోదించవలసిందని కోరుతున్నాను.

ఎల్లారెడ్డిగారు అడిగిన యిండ్ల విషయం యిప్పుడు సబ్జక్టులేదు గనుకన్న అడిగితే చెప్పలేను.

శ్రీ బి ఎల్లారెడ్డి :—డబ్బు యివ్వనక్కరలేదు వారికి ఎలాట్ అయిన ఇళ్లనే ఇవ్వమంటున్నారు

శ్రీ జె. వెంగళరావు :—అది వేరే ఆలోచిస్తాము.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—కాంట్రాక్టర్స్‌కు యిస్తారు స్థానికులకు ఇస్తే బాగా ఉంటుంది షెడ్యూల్ కాస్ట్స్, షెడ్యూల్ ట్రైబ్స్, బాక్‌వర్డ్ క్లాసెస్‌కు ఒక సొసైటీద్వారా ఇస్తే బాగా వుంటుంది కంట్రాక్టర్ అంటే డబ్బు గలవాడు వస్తాడు పేదవారు ఎవరూ రారు సొసైటీద్వారం యిచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ జె వెంగళరావు —ఆక్షన్ పెడుతున్నాం. ఆక్షన్‌లో ఎక్కువ రేట్ ఎవరు యిస్తే వారికి యిస్తాము.

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఆక్షన్‌లో డబ్బు వున్నవాడు వస్తాడు పేద వాడు రాలేడు.

శ్రీ జె. వెంగళరావు —పేదవారికి కూలి రావాలి

Mr. Speaker :—The question is:

"The Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade) Amendment Bill, 1974" be taken into consideration

The motion was adopted.

Clause 2.

Sri N Venkata Ratnam :—I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by the leave of the House, withdrawn.

Mr. Speaker —The question is

That Clause 2 do stand part of the Bill.

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clauses 3 to 5.

Mr. Speaker :—The question is :

"That Clauses 3 to 5 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 3 to 5 were added to the Bill.

Mr. Speaker :—The question is

"That Clause 1, Enacting Formula and long title do stand part of the Bill

The motion was adopted.

Clause 1 Enacting Formula and long title were added to the Bill.

Sri J. Ven_al Rao —I move

"That the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade) Amendment Bill, 1974 be passed."

Mr. Speaker:—Motion moved.
(Pause)

The question is:

"That the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade) Amendment Bill, 1974 be passed."

The motion was adopted.

(3) The A. P. Hackney carriage and the public conveyances (Amendment) Bill 1974.

Sri J. Vengal Rao: –Sir, I beg to move "That the A.P. Hackney Carriage and the public conveyances (Amendment) Bill, 1974 be taken into consideration."*

Mr. Speaker :—Montion moved.

శ్రీ జె. వెంగళరావు .—అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్లు. బహుశః అందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను ఎందుకంటే—ఇప్పుడు ఎక్కువ మంది రిక్షా పుల్లర్స్‌కు లైసెన్సెస్ యివ్వడానికి గవర్నమెంటుకు అధికారం లేదు. గవర్నమెంటుగనుక ఆ అధికారం తీసుకున్నట్లయితే, ఆ విధంగా చేయడానికి వీలవుతుందని, రిక్షా పుల్లర్స్‌కు ఎక్కువ అవకాశం యివ్వడానికి వీలవుతుందని అమెండు మెంటు తీసుకు రాబడింది. ఇది ఒకమంచిఉద్దేశంతోతీసురాబడిందని మనవి జేస్తున్నాను. 12-40 p.m.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, ఈ అమెండుమెంటు యీ ప్రభుత్వం చాలా మంచి ఉద్దేశంతో తీసుకువస్తున్నారనేది అంగీకరించవలసిన విషయమేగాని, ఒక సూచన ఏమిటంటే—పీస్‌మీల్‌గా అమెండు మెంట్సు తీసుకువస్తున్నారు. ఇది 1911 లో పాస్ చేసిన యాక్టు—ఆ రోజున, హాక్ని కారేజెస్ అంటే గుర్రాలు, గాడిదలతో లాగే వాహనాలు వుండేవి గౌరవనీయులైన రాజుగారు తప్ప ఇంకొకరు చూడలేదేమో.

శ్రీ జె. వెంగళరావు :—సమగ్రమైన బిల్లు తీసుకువస్తున్నాం, ఆంధ్ర—తెలంగాణా ప్రాంతాల, పాత బిల్లు క్రోడీకరించి, ఇప్పుడు అమెండుమెంటు తీసుకువస్తున్నాం

శ్రీ ఎన్. వెంకటరత్నం :—నా సూచనకూడా ఒక సమగ్రమైన యాక్టును వెనువెంటనే రూపొందించవలసిన అవసరమున్నదనే ఉదాహరణకు చెప్పాలంటే-గుంటూరులోవున్న హాక్ని కారేజెస్ కమీషనర్ డిక్టేటర్‌లాగా ప్రవర్తిస్తున్నాడు. అందువలన, యిది రావలసిన అవసరం చాలా వున్నది. ఇంకొక విషయం కూడా వున్నది. వీటికి రెన్యూవల్ ఎండ్ ఆఫ్ మార్చి వరకు వుంది. ఫస్టునుంచి ఎఫెక్టు లోకి వస్తుంది. చాలా పట్టణాలలో—గుంటూరు, విజయవాడ మొదలయిన పట్టణాలలో ఒకటి నుంచి రెన్యూవల్స్ మొదలుపెట్టారు. వారి యిష్టంవచ్చినట్లుగా డిక్టేటర్‌గా చేస్తున్నారు. కనుక, అటువంటి రెన్యూవల్స్‌కూడ ఆపించి, పవర్స

* Published in the A. P. Gazette, part IV A Extraordinary, Dated 26-3-1974.

తీసుకుని, యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చేవరకు, డైరెక్షన్స్ యిచ్చేవరకు అన్ని పట్టణాలలో వున్న రెన్యువల్స్ ఆపి, ఒకేసారి డైరెక్షన్ యివ్వవలసినదిగా మనవి చేస్తున్నాను. మరొక సూచన ఇప్పుడు, ట్రాన్స్‌ఫర్స్‌కి చెప్పరాని యిబ్బందులు పడడం జరుగుతున్నది క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ లేకపోవడంవలన, కమిషనర్స్ చెప్పరాని ఇబ్బందులు పెడుతున్నారు గవర్నమెంటు యిచ్చే డైరెక్షన్స్‌లో ట్రాన్స్‌ఫర్స్‌కు సంబంధించికూడా యివ్వవలసిన అవసరమున్నదని కోరుతున్నాను ఇందులో, అక్కడ యాక్చువల్‌గా వున్న యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని డైరెక్షన్స్ యివ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వి శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ బిల్లు రావడం కొంత ఆలస్యం అయినప్పటికి, యిప్పుడు తీసుకువస్తున్నారు, అయితే బిల్లు పాస్ అయినతరువాత తక్షణమే తీసుకోవలసిన చర్యలు చాలా వున్నాయి. ఒకటి—యీ బినామీ ట్రాన్స్‌ఫర్స్ రద్దు చేయాలి. ఈ ట్రాన్స్‌ఫర్స్ అన్నీ యివే, దీనికి వాల్యూ పెరిగింది. వెయ్యి, పదిహేను వందల రూపాయలు, అమ్మకోవడం, యిది ఒక పెద్ద వ్యాపారంగా జరుగుతున్నది. ముందు అదిలేకుండా చేయాలి రెండవది-ఒక యజమానికి చాలా రిక్షాలు వున్నాయి భార్యపేర, పిల్లలపేర ఎన్నో రిక్షాలు వుంటున్నాయి. అందుచేత, యీ బిల్లు పాస్ అయినతరువాత ఆ మనిషికివున్న ఆ ఒక్క రిక్షా తప్ప తక్కినవి రద్దు అయ్యేట్లు చూడాలి. ఇప్పుడు చచ్చిపోయినవారి పేరుతోకూడా రిక్షాలు వున్నాయి. హాక్ని డ్రైవర్స్ ఎసోసియేషన్ వారు సబ్మిట్ చేసిన మెమోరాండములో వారు అనేక విషయాలు తెలియజేశారు, చచ్చిపోయిన వారిపేర్లతో వున్నవి రద్దుచేసి, రిక్షా పుల్లర్స్‌కు యివ్వడం అవసరం. అయితే ఇండివిడ్యుయల్‌గా రిక్షాపుల్లర్స్‌కు యివ్వడంలోకూడా చాలా ఫ్రాడ్ జరుగుతున్నది. అతను అంత డబ్బు పెట్టుకోలేడు. అతని పేరుమీదనే నడుపుతూ లాభాలు ఆర్జించేవారు ఆర్జిస్తున్నారు వాడు ఎక్కడ వున్నవాడు అక్కడనే వుంటున్నాడు. అందువలన గవర్నమెంటు పెద్దఎత్తున ఆర్గనైజు చేసి, బ్యాంకుల ద్వారా. యితర యినిస్టిట్యూషన్స్‌ద్వారా వారికి యిప్పించి, వారు ఓన్ చేసుకునే పరిస్థితి ఏర్పాటు చేయాలి. ఈ బిల్లు పాస్ అయినవెంటనే. గవర్నమెంటు తక్షణమే రూల్సు ఫ్రేమ్‌చేసి, పాలసీ నిర్ధారణచేసి, రిక్షా డ్రైవర్స్‌కు వుపయోగకరంగా వుండేట్లు, యిప్పుడు యిందులో వస్తున్న అడ్డంకులను చిక్కులను పరిష్కారం చేయవలసినదిగా చెబుతూ, యీ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి సాంబశివరాజు (గజపతినగరం) :—అధ్యక్షా, ఆలస్యం అయినప్పటికి ముఖ్యమంత్రిగారు యిప్పుడు యీ బిల్లు తీసుకువస్తున్నందుకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.ఇందులో చాలా అవకతవకలు జరుగుతున్నవి డిప్యూటీ యస్.పి.గారికి యీ డిపార్టుమెంటు యివ్వడంవలన, అక్కడపోలీసు. కానిస్టేబుల్ రిజర్వు కానిస్టేబిల్సు, వారి బంధువులు వారికి సంబంధించిన వారు పారితోషికాలు తీసుకుంటూ యిందులో ఎన్ని అవకతవకలు జరగాలో అన్నీ జరుగుతున్నవి.నిజంగా, రిజర్వు అయిన వారికి యివ్వడంలేదు. ఎక్సెస్ వున్నచోట్ల యివ్వడానికి

వీలులేదనే నియమంతో కొన్నిచోట్ల, నిజంగా, డిజర్వింగ్ కేసెస్‌లో కూడా ఇవ్వడం లేదు. మా విజయనగరం, నెల్లిమర్ల వద్ద హరిజన కాలనీస్ కట్టారు. అక్కడ ఆర్గనైజ్ చేసి యివ్వమంటే, అక్కడ ఎక్సెస్ అయినవని యివ్వడంలేదు. అటువంటి నియమం లేకుండా, ప్రభుత్వమే యిప్పుడు యీ అధికారం తీసుకుంటున్నందుకు చాలా సంతోషం. తరువాత, ఒకరికే చాలా రిక్షాలు వుంటున్నాయి. అది లిమిట్ చేయాలి. ఫస్టు ప్రయారిటీ రిక్షా తొక్కేవారికే యివ్వాలి. తరువాత, కోఆపరేటివ్ సొసైటీస్ ఏర్పాటుచేసి, రూల్సు కట్టుదిట్టంగా పెట్టి, అవసరమైన వారికి వీటిని యివ్వవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, ప్రస్తుత సమాజములోనున్న పెట్టుబడిదారీ విధానం, ఆ విధానాన్ని క్రమక్రమంగా తగ్గించాలని మనం ప్రయత్నం చేస్తున్నాం. ఈ బిల్లు ఉద్దేశం చాలా సంతోషకరమైనది. అయితే, ఇందులో ఉద్దేశాలలో తెలియజేస్తూ, రిక్షాపుల్లర్‌కు ఫస్టు ప్రయారిటీ, సహకార సంఘాలకు తరువాత, మూడవది — ఇతరులకు అని వుంది. ఆ ఇతరులు అనే దానిని లిమిట్ చేయాలని నేను మనవిచేస్తున్నాను పెట్టుబడి పెట్టగలిగినవాడు పది రిక్షాలు పెట్టుకుని, చెమటను పిండి, వారి రక్తమాంసాలను పిండి సంపాదించుకుంటున్నాడు. రిక్షా లాగుతున్నవాడి పరిస్థితి మాత్రం రోజురోజుకూ అధోగతిలోకి వెడుతున్నది. అందువలన, యీ బిల్లు చాలా సమంజసమైనది, అంగీకారమైనది ఇవాళ రిక్షా ఒక ముఖ్యమైన ప్రయాణసాధనంగా వున్నది చాలా దూరం వెళ్లడానికి ఇబ్బంది అవుతుంది కాబట్టి, ప్రతి పంచాయితీ, లేక ప్రతి సమితి ఏరియాలో — విత్‌న్ది రీచ్ ఆఫ్ 5 మైల్స్ — యిటువంటి సహకార సంఘాలను ఏర్పాటుచేస్తే, అక్కడ ఎంత పొటెన్సీ వుందో స్వయంగా అర్థమవుతుంది. ప్రభుత్వమే ఫినాన్షియల్ ఎసిస్టెన్స్ యిచ్చి, సహకార సంఘాలు ఏర్పాటుచేసి, ఆ రకంగా దీనిని ఎంకరేజ్ చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

జై హింద్.

శ్రీ పి. లక్ష్మణ్‌రావు (బందరు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ 12—50 p.m.
పెట్టిన యీ బిల్లును నేను సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. రిక్షా డ్రైవర్సు అందరికి లైసెన్సులు యివ్వాలని, వారిని ఆర్థికంగా ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు యీ బిల్లును ప్రవేశపెట్టారు. కాని ఇప్పుడు అది జరగడానికి అవకాశం లేని పరిస్థితి కనిపిస్తున్నది. ప్రతి ఏరియాకు ఇవ్వవలసిన రిక్షాల సంఖ్య ఆ ఏరియాలోని జనాభాను ఆధారం చేసుకొని యిస్తామని చెప్పారు. జనాభా ఆధారంగానే యిప్పుడు లైసెన్సులు యివ్వబడి వున్నాయి. వాటిని రద్దు చేయనిదే డ్రైవర్సుకు యివ్వడానికి అవకాశం ఉండదు. ఓనర్సుకు ఉన్న రిక్షా లైసెన్సులు కాన్సిలు చేసిన తరువాత మాత్రమే యిది అమలు చేయగలుగుతారు. అవి కాన్సిలు చేయకుండా క్రొత్తగా యివ్వడానికి అవకాశముండదని తెలియజేస్తున్నాను. ఒక రిక్షాకు యివ్వవలసిన డ్రైవరు లైసెన్సుల సంఖ్య కూడా నిర్ణయించారు. ఒక రిక్షాకు యిద్దరికి చొప్పున లైసెన్సులు ఇస్తున్నారు. ఒకరు పగలు, ఒకరు రాత్రి త్రొక్కుకుంటారు.

అందులో ఒకనికి సుస్తీ చేసినా, ఏ కారణం చేతనైనా వెళ్ళిపోయినా మూడవ వానికి కూడా లైసెన్సు ఉంటే ఆ రిక్షాను వాడుకోడానికి వీలుంటుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఒక రిక్షాకు ముగ్గురికి లైసెన్సులు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

రిక్షా డ్రైవర్సుకు లైసెన్సు యిచ్చే ముందు బ్యాంకువారు లోన్సు ఇచ్చే అవకాశమున్నది. కాని రిక్షా డ్రైవర్సు కూడా సెక్యూరిటీ చూపిస్తే కాని లోను తీసుకునే అవకాశంలేదు. అందువల్ల ప్రభుత్వంవారు ఆ రిస్క్ తీసుకొని బ్యాంకులకు సెక్యూరిటీ నిలబడి లోన్సు యిప్పించినట్లయితే పేదవారు ప్రతి ఒక్కరూ రిక్షా తీసుకోడానికి అవకాశం ఉంటుంది. ఇట్టి అవకాశం కలుగజేయవలసినదిగా ముఖ్యమంత్రిగారిని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. అప్పన్నదొర :—అధ్యక్షా, ఈ బిల్లును తెచ్చినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. ఈ సభలో వారు ఇచ్చిన హామీని పురస్కరించుకొని వారు యిప్పుడు యీ సవరణ తెచ్చారు. దళిత వర్గాలకు యిది ఎక్కువగా ఉపయోగపడ తుంది. కొంతమంది మిత్రులు చెప్పినట్లు యీ మార్చి నెలాఖరు లోపల లైసెన్సుల రెన్యూవల్స్ అయిపోతాయి. అట్లా అయిపోతే యీ బిల్లు వల్ల వస్తాయనుకున్న సత్ఫలితాలను వారు పొందే అవకాశంలేదు. మా విజయనగరానికి సంబంధించినంతవరకూ 600 రిక్షాలవరకూ ఉన్నాయి. వాటిలో సుమారు 100 రిక్షాలకు పైగా అక్రమంగా తిరిగినవి వున్నాయి. ఇవన్నీ రెన్యూవల్ అయిపోయిన తరువాత యీ బిల్లును అమలుచేస్తే దీని ఫలితం వారికి ఉండదు. అందువల్ల యిప్పుడు రెన్యూవల్స్ ఆపుచేసి ముందుగా యీ బిల్లును అమలుచేసి రిక్షాలు త్రొక్కుకునే వారికి లైసెన్సులు యిచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. ధనికులు రిక్షా డ్రైవర్సుచేత ప్రోనోటు వ్రాయించుకొని రిక్షా అద్దె వసూలు చేస్తూ వడ్డీ క్రింద జమ కట్టుకుంటున్నారు తప్ప సక్రమంగా దీని ఫలితం రిక్షాలవారికి ఉండడం లేదు. అందువల్ల కోఆపరేటివ్ సొసైటీలు ప్రోత్సహించి రిక్షా డ్రైవర్సులో 50 శాతం మంది, కొంతమంది నానఫిషియల్సును కూడా పెట్టి వాటిద్వారా యీ వ్యవహారం చేయించినట్లయితే వారు దీనివల్ల వచ్చే లాభం పొందగలుగుతారు. కోఆపరేటివ్ సొసైటీలవలన యింకొక విధమైన లాభం కూడా ఉంటుంది. స్పేర్ పార్ట్సు, టైరులు, ట్యూబులు—వీటి పంపకం సక్రమంగా జరుగుతుంది. బ్లాకు మార్కెట్టులోకి వెళ్లి కొనుక్కోవలసిన అవసరముండదు. ఒక్క కుటుంబంలోనే 12—15 రిక్షాలు ఉంటాయి. అట్లా ఎందుకు యిచ్చారని పోలీసువారిని ప్రశ్నిస్తే—ఒకసారి లైసెన్సులు యిచ్చిన తరువాత రెన్యువల్ చేయాలే తప్ప తీసేసే అధికారం లేదు అంటున్నారు ఇటువంటి మోనాపలీ కూడా లేకుండా చేయవలెనని కోరుతూ మరొకమారు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, యీ సవరణ బిల్లు తెచ్చినందుకు చాలా సంతోషం. ఇప్పుడే ఒక్కొక్క యజమాని దగ్గర 40—50 రిక్షాలు ఉన్నాయి. రిక్షాలు లాగేవారిపని ఎంత కష్టమైనదో మనం తెలుసుకోవాలి. పరదాలు వేసుకుని రిక్షాలో 4-5 మంది కూర్చుంటారు, అందువల్ల ఒక రిక్షాలో యిద్దరుకంటే ఎక్కువ కూర్చోకుండా రూల్సు చేయాలి. రిక్షాలకు లైసెన్సు నంబరులు కూడా ఉండాలి. ఒక మైలుకు యింత రేటు అని కూడా నిర్ణయించాలి. ఇతర రాష్ట్రాలలో యీ పద్ధతి ఉన్నది. రిక్షా లాగేవారంతా రైతు కూలీలే. వారికి దిక్కూ-మొక్కూ లేక ఇక్కడకు వచ్చి రిక్షాలాగడం నేర్చుకుని జీవనం గడుపుకుంటున్నారు. ఆ విషయం కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. హ్యూమన్ బీయింగ్స్ అయివుండి కూడా అందులో కూర్చున్న మనుష్యులను లాగుకుపోయే పరిస్థితి ఉన్నది. రిక్షా యజమానులను తీసేసి కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలి. వారికి రిక్షాలు యిచ్చి తరువాత వారినుంచి ఏ విధంగా రాబట్టుకోవాలో నిర్ణయించుకోవాలి. వందలాది రిక్షాలు లైసెన్సులు లేకుండా ఉన్నాయి; వాటికి లైసెన్సు యిప్పించాలి. ఆ తరువాతనే క్రొత్త వాటికి లైసెన్సులు యివ్వాలి. డబ్బు ఉన్నవారు 20-30 రిక్షాలు పెట్టుకోవడం జరుగుతున్నది. రిక్షా త్రొక్కేవారికే రిక్షా ఉండే విధంగా చేయాలి. బస్సుల సంఖ్య ఎక్కువ చేయాలి. ఫారిన్ కంట్రీస్‌లో రూట్సు కూడా యిస్తారు. ఇక్కడ కూడా అటువంటి సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను. రైతు కూలీలను జిల్లాకు పంపించి వారికి భూములిచ్చి వ్యవసాయం చేసుకొని బ్రతుకమంటారా లేక రిక్షాలో ముగ్గురు నలుగురిని కూర్చోపెట్టుకొని గుంజుకుంటూ వుండమంటారా ?

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, దీని ఒరిజినల్ యాక్టును నేను పుట్టిన ఒక సంవత్సరానికి ముందే బ్రిటీషువారు తెచ్చారు. అవి క్వీన్ విక్టోరియా కారొనేషన్ రోజులనుకుంటాను. వెంగళరావుగారు హోం మంత్రి అయినప్పుడు రిక్షా డ్రైవర్సుకు కొంత సౌకర్యం కలుగజేయాలనే ఉద్దేశంతో కొన్ని ప్రకటనలు చేశారు. దానికి ఈ పురాతన యాక్టు అడ్డం వస్తుంది. అందువల్ల దానిని యిప్పుడు సవరించడానికి పూనుకున్నారు. 4-5 సంవత్సరాల క్రితమే రిక్షా వర్కర్సు సంఘం పెట్టడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం రిక్షావారి కో ఆపరేటివ్ సంఘాలను పెట్టడాన్ని ప్రోత్సహిస్తున్నది. ఇది హర్షించదగిన విషయమే. ముఖ్యమంత్రిగారు హోం డిపార్టుమెంటుకూ, పోలీసు డిపార్టుమెంటుకూ మధ్య వచ్చిన లావాదేవీలను తగ్గించడానికి సవరణ తెచ్చారు. దీనిని నేను ఆహ్వానిస్తున్నాను. ఇంకా ఇందులో కొన్ని లావాదేవీలు వస్తున్నాయి. కారులు, స్కూటర్లు, సైకిలు—లైసెన్సులు తెచ్చుకోడానికి పరిమితి లేనేలేదు. ఇందులో ఓల్డు ఔట్ లుక్‌తో రిక్షాలు వుంటే ట్రాఫిక్‌కు అడ్డు అవుతుందని భవనాలలో, ఎయిర్ కండిషను రూములలో వుండేవారికీ—అధికారులకూ బాధ కలుగుతోంది. ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించవలసి వుంటుంది. రిక్షా డ్రైవరులయెడ ఉదారతతో వ్యవహరించి, వాటికి రిక్షా స్టాండులు ఏర్పాటు చేస్తే పోలీసు

నుంచి వారికి హరాస్‌మెంటు ఉండదు. పోలీసులకు సాధారణంగా దొరికేవాడు నోరులేనివాడు. రిక్షా స్టాండు మున్నగు సదుపాయాలన్నీ వారికి కలిగించవలసిన అవసరమున్నది. ఒక లక్ష మందికి పైగా దీనిపై జీవిస్తున్నారు. ఏ పట్టణంలో చూచినా ఏ గ్రామంలో
1-00 p.m. చూచినా ఇది సామాన్యుని వాహనంగా ఉంది, జబ్బు చేసిన మనిషికైనా విలాసానికి వెళ్ళే వానికైనా. లక్షమందికిపైగా బ్రతుకుతున్నారు. దీనికి సమగ్రమైన చట్టం తీసుకు రావలసివుంది. లైసెన్స్‌డ్ డ్రైవర్స్ విషయంలో ఒక రిక్షాకు ఇద్దరు డ్రైవర్స్ క్రింద నిర్ధారణ చేయవలసివుంటుంది. ఏదిక్కులేనివారు రిక్షా డ్రైవర్లు అవుతున్నారు. ఇప్పుడు ఎస్. ఎస్. ఎల్. సి. చదువుకున్నవారుకూడా ఇందులోవున్నారు. నాకు తెలుసు. నాతోటివాడు ఒక పరిస్థితులలో రిక్షా డ్రైవరు కావాలని చూడడం జరిగింది. ప్రభుత్వం చాలాచోట్ల ఉదారంగా సహకార సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. మంచి రివారం. ముఖ్యమంత్రిగారు హోం మంత్రిగా ఉన్నప్పుడు రిక్షా డ్రైవరు రిక్షా ఓనరు కావాలని మొట్టమొదట తీసుకువచ్చారు. ఇక్కడ అదర్స్ అని ఎందుకు పెట్టారో తెలియదు. ఎవరు పెట్టారో ఎందుకు పెట్టారో తెలియదు. అందువల్ల మిడిల్‌మెన్ వచ్చే అవకాశం వుంది. ఇప్పుడు ఏ దిక్కులేని మనిషి నాలుగైదు రిక్షాలు పెట్టుకొని బ్రతకడం జరుగుతోంది వేరే ఉపాధి కల్పించాలని పనికి మాలిన రిక్షాలకు లైసెన్సులు ఇస్తున్నారు. ఈబిల్లు ఏఉద్దేశంతో తీసుకువచ్చారో దానిని నేను హర్షిస్తున్నాను. దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి క్లియర్‌కట్ విధానం అవలంభించాలి. పోలీసులు హరాస్ చేస్తుంటారు, ఇటువంటివి ఉదారమైన దృక్పథంతో చూడాలి. దిక్కులేని రిక్షాప్రజలకు రక్షణ కల్పించడానికి త్వరితంగా అవసరమైన సవరణలు, నియమావళి తీసుకువస్తారని భావిస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అద్దెబండ్ల చట్టంలో కొంచెం మానవతా దృక్పథం లోపించినట్లుగావుంది. మనిషిని పశువుగా ఇంకా ఎన్ని సంవత్సరాలు కొనసాగించుకుంటామో తెలియదు. ప్రపంచంలో ఏదేశంలోను మానవుని ఈవిధంగా ఉపయోగించడం ఎరుగము. ఎంతోకష్టంమీద గుంజుకు తీసుకుపోతుంటారు. ఒక్కొక్కసారి చూస్తుంటాము. కొండలు, గుట్టలు ఎక్కినట్లుగా తీసుకుపోవడం. అందులో కూర్చునేవానికి కొంత మానవతాదృష్టి లోపించినదేమో అనుకుంటాను. ప్రభుత్వం దీనిని ఎంకరేజి చేయడం సబబైనది కాదు. డా. రామ్మనోహర్ లోహియాగారు బ్రిటిషు సామ్రాజ్యవాదులు తన్ను పట్టుకునే అవకాశం ఉన్నప్పటికి రిక్షాలో తప్పుకొనిపోయే అవకాశం దొరికినా ఆయన దానిని వినియోగించుకోలేదు. అటువంటి మానవతా వాదులున్న దేశంలో—

శ్రీమతి టి.ఎన్. అనసూయమ్మ :—ఇప్పుడు సైకిల్ రిక్షాలు వచ్చాయికదా. గుంజడంలేదుకదా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— దానికి దీనికి పెద్దభేదంలేదు. మద్రాసులోను ఆంధ్రప్రాంతంలోను బండిని లాగినట్లు లాగేవారు. ఇక్కడ పెడలింగ్ చేయడమే మొదటనుంచి అలవాటు. ఎంతోమంది రిక్షావాళ్లు క్షయ వ్యాధితో పోతున్నారు. ఇది ప్రభుత్వ బాధ్యత. ప్రతిపక్షంవారు ఎంకరేజి చేస్తున్నారు కనుక ఈబిల్లును ఒప్పుకుంటే ప్రతిసంవత్సరం కొన్ని వేలసంఖ్యలో రిక్షా డ్రైవర్లు బీమారికి గురియై, ముఖ్యంగా క్షయవ్యాధికి గురిఅయ్యే ప్రమాదంఉంది. వీటికి మెషిన్ పెట్టి సైకిల్ ఆటోలు మాదిరిగా ఏమైనాచేస్తే జాతిఆరోగ్యం బాగుంటుంది. మనది గాంధి పుట్టిన దేశమని చెప్పుకుంటూ ఇటువంటి బిల్లులను ఆమోదించడం సమంజసం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, ఈ బిల్లును చాలామంది బలపరిచారు. మానవతావాదియైన జనార్ధనరెడ్డిగారు తప్ప అందరూ బలపరిచారు. కొందరు మాటలలో మానవతావాదులు, మరికొందరు చేతలలో మానవతావాదులు. తిండిలేక చస్తుంటే సహాయం చేయకుండా నోటి మాటలు చెప్పడం మంచిది కాదు. ఇండియా గవర్నమెంటు రిక్షాల స్ట్రెంగ్త్ తగ్గించాలని మనిషిని మనిషి గుంజడం మంచిది కాదని అన్నారు. నిజమే. ప్రిన్సిపల్ బాగానే ఉంది. వారికి వేరే జీవనోపాధి చూపించలేనప్పుడు ఉపన్యాసాలవల్ల ప్రయోజనం ఏమిటి? మానవతా దృష్టితోనే ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. మానవతావాదియైన జనార్ధనరెడ్డి సరిగా అర్థం చేసుకోలేదు. పుల్లర్ ను మిడిల్మెన్ పీడించుకు తింటు న్నారు. వారికి లైసెన్సులు దొరకడం లేదు. పలుకుబడి కలవారు 40—50 రిక్షాలు పెట్టుకుని జమీందారులుగా తయారైనారు. పుల్లర్ కు లైసెన్స్ దొరకా లనే మంచి మానవతా దృష్టితో తెచ్చిన బిల్లు ఇది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఎట్లా దొరుకుతుంది ?

శ్రీ జె. వెంగళరావు :— ఈశ్వరీబాయి గారు సి. వి. కె. రావు గారు ఇద్దరూ మంచిదని బలపరిచిన బిల్లు శాసన సభ చరిత్రలో ఇది ఒక్కటే.

శ్రీ సి. వి. కె. రావు :— మేము ఎంత మంచి వారమో తెలుసుకున్నారు కదా.

శ్రీ జె. వెంగళరావు :— ఇది చాలా కాలంగా రావలసి ఉంది. జనాభా నిష్పత్తి బట్టి చేస్తున్నారు. అసలు గవర్నమెంటుకు పవరు ఇప్పుడు లేదు. నేను హోం మంత్రిగా ఉండగానే చేయాలి అనుకున్నాను. గవర్నమెంటు సైడ్ నుంచి పుల్లర్స్ కు సహకార సంఘాలు ఏర్పాటు చేసి లోన్స్ ఇప్పించి వారిని ఓనర్సుగా తయారుచేయాలనే మంచి ఉద్దేశంతో ప్రారంభించాను. కాని కంప్లీట్ చేసే అవకాశం దొరకలేదు. పేదవానికోసం మాటలతో కాకుండా చేతలతో చేయాలనే మంచి ఆశయంతో తెచ్చిన బిల్లు. పర్సంటేజి ఎక్కువ చేయాలి. గౌరవ సభ్యులు చేసిన సూచనలు మంచివే చేసారు. పేదవానికి లాభం కలుగ చేయాలనేదే ఉద్దేశం. ఈశ్వరీబాయి గారు హైదరాబాదు పట్టణం సంగతి చెప్పారు.

పోలీసు వారివల్ల హరాస్‌మెంట్ వుందని నేనూ ఒప్పుకుంటాను. పోలీసు వారు దేవతలని నేను అనడంలేదు. క్రొత్త వాటిని బ్లాక్ చేయడంవల్ల వారికి అవకాశం దొరికింది. హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణాలలో పాత లెక్కల ప్రకారం 11 వేలు ఉండాలి అంతకంటె మించడానికి అవకాశం లేదు ఆ విధంగా ఫిక్స్ చేసారు ఇప్పుడు 5 వేల వరకు అన్‌లైసెన్స్‌డ్ ఉన్నాయని లెక్క. ఐదు వేలో పది వేలో భగవంతునికి తెలియాలి అది కూడా నేను చెప్పలేను అటువంటప్పుడు హరాస్‌మెంట్‌కు కరప్షన్‌కు తప్పకుండా అవకాశం ఉంది. దీనిని తీసివేసి ముందు స్ట్రెంత్‌ను పెంచాలి. డైరక్షన్ ఇచ్చే అధికారం ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుంది. ఈ బిల్లును అందుకే తీసుకువచ్చాం, పేద వారి క్షేమం కోరి వారి అభ్యున్నతి కోసం మానవతా దృష్టితో తీసుకువచ్చిన బిల్లు అని మనవి చేస్తూ మానవతావాది యైన జనార్దనరెడ్డిగారు కూడా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

1-10 p.m. శ్రీమతి జె ఈశ్వరీబాయి — నేను అడిగిన దానిగురించి వారు చెప్పలేదు లైసెన్సులు లేని రిక్షాలు చాలా వున్నాయి. లైసెన్సులు యివ్వడానికి ఏదైనా లిమిట్ వుందా? ఎంతవరకు పెంచదలచుకున్నారు. అది చెప్పలేదు. ఒక మైలుకి యింత అని అతని ఖాకీ బట్టలపైననే వుండాలి, ఫలానా యింత రేటు మైలుకి యివ్వాలని. దాని గురించి చెప్పలేదు.

శ్రీ జె. వెంగళరావు :— ఆ ఆక్టులో అవకాశం వుంది. శ్రీమతి ఈశ్వరీబాయిగారు చేసిన మంచి సూచనలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుంది.

Mr. Speaker :—The question is: "That the Andhra Pradesh Hackney Carriage and the Public Conveyances (Amendment) Bill, 1974 be taken into consideration".

The Motion was adopted.

## CLAUSES

Mr. Speaker :—The question is: "That Clauses 2, 3 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

The Motion was adopted.

Clauses 2, 3 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri J. Vengal Rao :— Sir, I beg to move 'That the Andhra Pradesh Hackney Carriage and the Public Conveyances (Amendment) Bill, 1974 be passed".

Mr. Speaker :—Motion moved.

(Pause)

The question is: "that the Andhra Pradesh Hackney Carriage and the Public Conveyances (Amendment) Bill, 1974 be passed"

The Motion was adopted.

## STATEMENT BY THE MINISTER FOR POWER

### re: AGREEMENT BETWEEN ELECTRICITY EMPLOYEES UNION AND THE GOVERNMENT.

శ్రీ జి. రాజారాం :—అధ్యక్షా, తమకు గౌరవ సభ్యులకు ఒకవిషయం తెలిసిన విషయమే. గతంలో మూడు ఎంప్లాయీస్ యూనియన్స్ వర్క్ చార్జ్డ్ ఓ. యస్.యస్. సిబ్బందికి సంబంధించినటువంటివారు కొన్ని కోర్కెలను పెడుతూ 28 వ తేదీ మధ్యరాత్రినుంచి సమ్మెపై పోతామని నోటీసు యివ్వడం జరిగింది బోర్డువారికి. దానిపైన లేబరు డిపార్టుమెంటువారు యూనియన్ ప్రతినిధులను రాష్ట్రవిద్యుత్ సంస్థ అఫీసర్సును కన్‌సీలియేషన్ ప్రొసీడింగ్సుకు పిలవడం జరిగింది. కాని కన్‌సీలియేషన్ విఫలం అయిన సంగతి అందరికి తెలుసును అప్పుడు ప్రభుత్వం జోక్యం కలుగచేసుకుని రాష్ట్రవిద్యుత్ సంస్థ అధికారులతోను యూనియన్ యొక్క ప్రతినిధులతోను చర్చలు జరిపి చివరకు నిన్న రాత్రి పదిన్నర గంటలకు ఒక ఒప్పందానికి రావడం జరిగింది. దాని ఫలితంగా మధ్యరాత్రి నిన్న స్ట్రయికు జరిగేది ఆగిపోయింది. ఆ ఒప్పందం విషయంలో ఒక చిన్న స్టేటుమెంటు చేస్తున్నాను.

In response to the memorandum submitted to the Minister for Power by the Electricity Employees Union, (viz) 1. Andhra Provincial Electricity Employees Union (Regd. No. 1104, Visakhapatnam) 2. Andhra Pradesh State Electricity Board Workers' Union (Regd. No. 5 Hyderabad) 3. A.P. Electricity Workers' Union (Regd. No, 243 Ramagundam and Kothagudem) the Government had a prolonged negotiations with the representatives of both Workers and Electricity Board officials. As a result the following consensus and agreement have been arrived at :—

1. All the agreements and decisions taken at various levels previously will be implemented without further delay.

2. The Workers would be paid Rs. 16-80 Ps. per month from 1-10-1973 to 31-12-1973 as difference in variable D. A. For the months of January, February and March, 1974, there will be a further increase of Rs. 9/- in variable D. A.

3. All the N. M. Rs. Will be paid 0-50 Ps. more for each working day over the existing wages with effect from 1-10-1973.

4. As for the alleged discrepancies and disparities said to have crept in as a result of the second revision effected to Provincial Employees, a Committee consisting of Board representatives and the representatives of the Workers Union mentioned above, not exceeding three members from each Union, will go into the entire question. The Committee will also examine and decide the other demands mentioned in the strike notices. The unanimous recommendations of this Committee will be aceceptable to both A. P. S. E. B. and the Workers' Unions.

5. Another Committee consisting of Board representatives and three representatives of each recognised Union and one representative of each of the Registered Unions, excluding craft union and qualified Unions, will go into the revision of pay structure from 1-4-1974 based on the recommendations of the Guideline Committee.

6. The Workers Unions have agreed to withdraw the strike notices and other notices of hunger strike.

Sri A. Sriramulu :—The Power Minister deserves to be complemented. Otherwise there would have been a big crisis. At the same time you should not yeild to the guidance that is being given by the Electricity Board, i. e., the Management of the Electricity Board. This does not cover nearly 8,000 employees and I do not know what exactly is going to happen. There is practically no D. A. I request the Power Minister to maintain the unity of the workers and the office employees. Even an office employee is declared as workman. In order to promote good relations, let the negotiation be extended to the office employees also.

శ్రీ సి. వి. కె. రావు:— అధ్యక్షా, ఇప్పుడు యిటువంటి ముఖ్యమైన పత్రాన్ని చదివేముందు—యింతకుముందు తమను రిక్వెస్టుచేశాను—మంత్రులు యిక్కడ దానికి కాపీలు అందజేయడం మంచిది ఇంప్లికేషన్సు చాలా ఉంటాయి. సమ్మెఅనడం, అర్ధరాత్రినుంచి ప్రారంభించడానికి పూనుకోవాలని అంతకుముందు కూడా చాలా ఎంప్లాయిస్‌కు అధికారులకు చాలా చర్చలు జరిగి వారి సమస్యలు తీవ్రంగా ఉన్నటువంటి పరిస్థితిలో ఇప్పుడు అగ్రిమెంటు కుదిరినది. అందుకు నేను కూడా ప్రభుత్వాన్ని హర్షిస్తున్నాను అయితే ఇప్పుడు ఆఫీసు ఎంప్లాయీస్ విషయంలో మిత్రులు చెప్పారు, ఆఫీసు ఎంప్లాయీసు ఒక సమ్మె నోటీసు యివ్వాలా అప్పుడు గాని అగ్రిమెంటు చేసుకోరా ? కనుక వచ్చే సమావేశం లోగా ఆఫీసు ఎంప్లాయీస్ ప్రతినిధులతో చర్చించి వారి డిమాండ్సును పరిష్కరించడానికి పూనుకొంటే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఈవిషయంపైన ఒక పాజిటివ్ అస్యూరెన్సుకూడా యివ్వమని మంత్రిగారిని కోరుతున్నాను. దీని కాపీస్ మాకు అందచేయాలని కోరుతున్నాను. తమను యింతకుముందు కోరాను. స్ట్రయికింగ్ జూనియర్ డాక్టర్సుకు సంబంధించిన స్టేటుమెంటు కాపీలు ముట్టలేదు ఇస్తున్నామనిచెప్పారు. రెయిజ్ చేసినవారము మేము అన్నాము. ఇంప్లికేషన్స ఉన్నాయి. పత్రికలకుకూడా అందకుండా పోయింది. ఫుల్‌టెక్స్ట్ మాకు కావలసిఉంటుంది. ఈ విషయంలో మంత్రులు కొంచెం శ్రద్ధతీసుకుని మాకు ముందు అందజేస్తే మేముకూడా దానిని సమగ్రంగా పరిశీలించడానికి వీలుంటుందని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, మొన్న సాయంకాలం వరకు సెటిల్మెంటు జరగనందువల్ల నిన్న రాత్రి పవరు క్రయిసిస్ కన్‌స్యూమర్సు ఫేస్ చేయవలసి వస్తుందని అనుకోవడం జరిగింది, ఆఖరు నిమిషంలో ముఖ్యమంత్రి ఇంటర్‌వీన్ అయి బోర్డును కూడా కొంచెం అంగీకరించేటట్లు చేశారు. సంతోషం. చాలా యాంగ్జయిటీలో

ఉన్నాం. అయితే గౌరవసభ్యులు శ్రీరాములుగారు చెప్పినట్లు వన్‌యిండస్ట్రీ వన్ యూనియన్ దేశం మొత్తంమీద తేవాలని ప్రిన్సిపుల్ అమలుజరిపితే యిండస్ట్రీయలు పీస్ ఉంటుంది. ఇటువంటి అగ్రిమెంట్సు చేసుకున్నంతవరకు సంతోషిస్తున్నాం. కాని యూనిఫారం పాలసీ ఎంప్లాయీస్ యెడల అవలంభించే పద్ధతి ఉంటే యిలాంటి యిస్యూస్ సగము తగ్గుతాయి. ఒకరితో అగ్రిమెంటు చేసుకున్నప్పుడు తక్కినవారికి డిస్‌పారిటీస్ లేకుండా చూస్తే యిట్లాంటివి రావు. ఇదివరకు ఎలక్ట్రిసిటి యింప్లాయీస్‌ల ఒక ఎంప్లాయీ ఆత్మహత్య చేసుకుంటే అగ్రిమెంటు చేసుకున్నారు. అప్పుడు వీరిని కన్సిడర్ చేయలేదని వీరిలో డిస్‌కంటెంట్‌మెంట్ కలిగి సమ్మెవరకు వచ్చారు. ఇప్పుడు వీరికియిచ్చిన బెనిఫిట్స్ వారికికూడా ఇవ్వకపోతే యిరిటెంట్‌గా తయారయే పరిస్థితి ఉంటుంది. అదే యిస్యూమీద అప్లయిచేసి యూనిఫారం పద్ధతిలో ఎన్‌కరేజి చేయడం బోర్డుకు మంచిది. జరిగినదానికిచాల సంతోషము. అదికూడ కన్సిడర్‌చేయాలని చెబుతున్నాను

శ్రీ జి. రాజారాం :- అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డుకే గాని, గవర్నమెంటుకే గాని కార్మికులలో తగాదా పెట్టి విభజన చేసి కార్మిక ఉద్యమానికి నష్టము చేయాలనే ఉద్దేశ్యములేదు. దురదృష్టవశాన విద్యుత్ బోర్డులోని కార్మికులు చాల యూనియన్స్‌గా వారిలో వారు డివైడ్ అయి వున్నారు, ఏ సంస్థలోను ఇన్ని యూనియన్స్ లేవు. 1-4-1974 నుంచి మొత్తము పే స్ట్రక్చర్ రివైజ్ చేయడానికి రికగ్నయిజ్డు యూనియన్ ప్రతినిధులు, రిజిష్టర్డు యూనియన్ ప్రతినిధులు, బోర్డు అఫిషియల్స్ కూర్చొని, వారు సమావేశములో తుణ్ణముగా పరిశీలించి ఏ తీర్మానాలను చేస్తారో వాటిని రాష్ట్ర ప్రభుత్వము అమలులో పెట్టడానికి ప్రయత్నము చేస్తుందని మనవిచేస్తున్నాను. విద్యుత్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వము చేసే దశలో లేదు. దీనిలో 30 లక్షల రూ ల కమిట్‌మెంటు వుంది. గౌరవ సభ్యులు శ్రీకృష్ణగారు, శ్రీరాములుగారు, సి. వి. కె. రావుగారు ఈ ఒప్పందమును హర్షించినందుకు నా అభివందనలు తెల్పుతూ గౌరవ సభ్యులు సూచించిన సూచనలను కమిటీ పరిశీలించి తగు నిర్ణయాలను తీసుకోవాలని చెప్పడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. 1.20 p. m.

## (4) THE ANDHRA PRADESH CESS VALIDATION BILL, 1974

Sri J. Vengal Rao .-Sir, I beg to move;

"That the Andhra Pradesh Cess Validation Bill, 1974 be taken into consideration".*

అధ్యక్షా, హైకోర్టు తీర్పు దృష్ట్యా సెస్ కలెక్షను వాలిడేషనుకు తీసుకు వచ్చిన చిన్న సవరణ బిల్లు. ముందు వుండే సెస్‌ని ఎక్కువ చేశాము. ఇప్పుడు ఈ సవరణను తీసుకురాకపోతే రీఫండ్ చేయవలసిన ప్రమాదము వుంది. రూ. 1,30,00,000 లు రిఫండ్ యిచ్చే ప్రమాదము వుంది. ఇప్పటికే ఈ సెస్ తక్కువ అయినది. ఎక్కువ చేయాలనే ఉద్దేశ్యముతో ఈ చిన్న సవరణను తీసుకురావడం జరిగింది.

---

* Published in the Andhra Pradesh Gazette, Part IV-A Extraordinary, Dated. 26-3-1974.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఏ పర్పస్ కోసము ఈ సెస్‌ని వసూలు చేస్తున్నారు?

శ్రీ జె. వెంగళరావు :—ఇది లోకల్ సెస్. జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు, పంచాయతీలకు ఇస్తున్నాము, స్టేటు గవర్నమెంటు తీసుకొనే విషయము కాదు. పాతదే వాలిడేట్ చేస్తున్నాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈ సెస్‌ని పంచాయతీలకు జమ కట్టే విషయములో ఆలస్యమవుతున్నది. ప్రభుత్వము పరిశీలన చేసి తొందరగా అందే ప్రయత్నము చేయాలి.

శ్రీ జె వెంగళరావు :— ఇది గవర్నమెంటుకు రాదు. కలెక్టరు కలెక్టు చేయించి పంచాయతీలకు, సమితులకు, పరిషత్తులకు వారి వారి షేరు అడ్జస్టు చేస్తారు. ఆలస్యము లేకుండా తొందరగా చేయాలని చెబుతాను.

Mr. Speaker ;—The question is:

"That the Andhra Pradesh cess validation Bill, 1974 be taken into consideration."

The Motion was adopted.

CLAUSES

Mr. Speaker:—The question is :

"That clauses 2, 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted.

Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri J. Vengal Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Cess Validation Bill, 1974 be passed."

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is:

"That the Andhra Pradesh Cess Validation Bill, 1974 be passed"

The Motion was adopted.

THE ANDHRA PRADESH GRAM PANCHAYATS (AMENDMENT) BILL, 1974.

Sri J. Vengal Rao :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1974 be taken into consideration."*

---

*Published in the A. P. Gazette, Part IV – A Extraordinary, Dated 26-3-1974.

Mr. Speaker :—Motion moved.

శ్రీ జె. వెంగళరావు :—పంచాయతీ ఏరియాస్‌లో ఇండస్ట్రియల్ యూనిట్స్ వస్తున్నవి. పంచాయతి ఏరియాలో హెచ్.యమ్.టి. వుంది. వారి పైన పంచాయతి టాక్స్ వేస్తేవారు హైకోర్టుకు వెళ్లడము, హైకోర్టు దానిని స్ట్రయిక్ డౌన్ చేయడము వల్ల పంచాయతీలకు వారు టాక్స్ యివ్వకుండా ఎవేడ్ చేస్తున్నారు. ఫ్యాక్టరీస్ హౌస్ డెఫినిషన్ క్రిందకు రాదు, టాక్స్ వసూలు చేయడానికి వీలులేదు అని చెప్పడం వల్ల హౌస్ డెఫినిషన్ క్రిందకు తీసుకురావడానికి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇప్పుడు గం. 1.30 అయిపోయింది. ఇప్పుడు టైము లేదు కనుక వచ్చే సెషనులో పెట్టుకోండి.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :—దీనిలో రెండు ప్రొవిజన్స్‌వున్నవి. ఇప్పుడు చర్చించడము కష్టము. సాయంత్రము 4 గంటలకు వాయిదా వేయండి.

శ్రీ సి.వి.కె.రావు :—అధ్యక్షా, కేటిల్ షెడ్, పౌల్ట్రిషెడ్, డెయిరీషెడ్ కూడ తీసుకువచ్చారు. దీని ఇంప్లికేషన్సును మేము స్టడీ చేయవలసి వుంటుంది. I have got to study the thing. ఏదో 10 కోళ్లను పెట్టుకొని బ్రతుకుతూ వుంటే వారిపైన టాక్స్ వేసే పరిస్థితి ఏర్పడుతున్నది.

శ్రీ జె. వెంగళరావు :—టాక్స్ కలెక్ట్ చేయవద్దు అంటే నాకు అభ్యంతరము లేదు. సర్పంచెస్ మిస్ అప్రాప్రియేట్ చేస్తే కోర్టుకు వెళ్లవలసివచ్చేది. ఇప్పుడు రెవిన్యూ రికవరీ అక్టు క్రింద వసూలు చేసుకొనేదానికి అవకాశము వచ్చినది.

శ్రీ సి.వి.కె. రావు :—ఏదో 10 కోళ్లు పెట్టుకొని షెడ్ వేసుకొంటే టాక్స్ వసూలు చేస్తారు. అసలు దీనిలో వున్న ఇంప్లికేషన్సును స్టడీ చేయాలి కనుక సాయంకాలానికి వాయిదా వేయండి. వారికి బలము వుంది, పాస్ అవుతుంది. ప్రజా ప్రతినిధులుగా మా కర్తవ్యాన్ని మేము నిర్వహించడానికి అవకాశమును ఇవ్వండి అని మనవిచేస్తున్నాను. Is a cattle shed a house? A house for whom? It is not a house for a man. Even a poultry there is a house.

శ్రీ జె. వెంగళరావు :—పెద్ద పెద్ద పౌల్ట్రి ఫారమ్స్, డెయిరి ఫారమ్స్ ఔట్ సైడ్ ది సిటీ పెడుతున్నారు, వాటికి టాక్స్ ఇవ్వము అంటున్నారు. కనుక ఇది వుండకపోతే ఎట్లా ? 1.30 p. m.

Sri C. V. K. Rao :—If the big poultry farms are taxed we have no objection. But my point is, having come across....

శ్రీ జె. వెంగళరావు :—మీరు ఎగ్జెమ్ప్ట్ చేయమంటారా చెప్పండి.

Sri C. V. K. Rao :—I am expressing my doubt. Therefore, give some time for us to consider. We may take up in the evening.

Mr. Speaker ;—So, you want that this should be taken up in the evening after the discussion on Food.

శ్రీ జె. వెంగళరావు :—ఫుడ్ డిస్కషన్‌కు ముందు యిది పెట్టండి

శ్రీ సి. వి. కె. రావు :—ఫుడ్ డిస్కషన్ తరువాత యిది పెడతాము. లేకపోతే సభ్యులందరూ వెళ్లిపో........

శ్రీ జె. వెంగళరావు :—ఇది కౌన్సిల్‌కు కూడా వెళ్లాలి. కనుక యిది ముందే తీసుకోండి.

Sri A. Sreeramulu :—Sir, we can have this after the Food discussion.

శ్రీ జె. వెంగళరావు :—ముందు ఇది తీసుకుని తరువాత ఫుడ్ డిస్కషన్ తీసుకోండి. ఎందుకంటే యిది కౌన్సిల్‌కు వెళ్లవలసివుంది.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఇది అయితే సభలో ఎవరూ వుండరేమోనని మా భయం.

శ్రీ జె. వెంగళరావు :—మా పార్టీ మీటింగ్ వుంది. అంతా యిక్కడే వుంటాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కోరం వుండేట్లు చూడండి.

Mr. Speaker :—Now, the House stands adjournd till 5-30 p. m. to-day, for the Two hours discussion on Food, Before that we will discuss the Bill.

(The House adjourned at 1.32 p. m. and re assembled at 5.35 p. m.)

(Mr. Speaker in the Chair)

## THE ANDHRA PRADESH GRAM PANCHAYATS (AMENDMENT) BILL, 1974. (DISCUSSION-CONTINUED)

Sri Ch. Parasurama Naidu :—Mr. Speaker, Sir. In respect of Clause 2, I have a small objection. But in respect of the remaining portion of Clause 3 I have very serious objection. So far as Clause 2 is concerned, it seeks remedy and the Panchayats' authority was extended to a large extent. What is being lost by the Panchayat is sought to be recouped. But the difficulty in the matter of the definition lies to a great extent. It extends to Poultry shed or dairy shed.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, పౌల్ట్రీ షెడ్ గురించి యాక్టులో జనరల్ ప్రొవిజన్ వుంది. కేపిటల్ వ్యాల్యూ 500 దానికంటే తక్కువ వుంటే లేకపోతే ప్లింత్ ఏరియా 400 స్క్వేర్ యార్డ్సు వుంటే దానిపైన టాక్సు పడదు, అంతకంటే పై దానికి పడుతుంది. కామన్ మ్యాన్ ఎఫెక్ట్ కాదు.

Sri Ch. Parasurama Naidu ;— The explanation given by the hon. Chief Minister appears to be somewhat satisfactory so far as my abjection to Clause 2 is concerned. With regard to Clause 3, it has been a very serious and grave objection. It sought to supersede altogether the judicial process that is now obtaining. In the very statement of Objects and Reasons, I invite the attention of the Hon'ble Chief Minister to para, it is said :

"Section 150 of the Act envisages that the Sarpanch or the executive authority shall be liable for the loss, waste or misapplication of any money or other property owned by or vested in the Gram-Panchayat if such loss, waste or misapplication is a direct consequence of his neglect or misconduct ; and a suit for compensation may be instituted against him in any court of competent jurisdiction by the gram panchayat with the previous sanction of the Commissioner and that every such suit shall be commenced within three years after the date on which the cause of action arose ."

So, what is now existing is a decision by a judicial authority or allocations made by official inspection and now what is sought to be plaeed is an executive action. An officer is a quasi judicial authority and he has been conferred with arbitrary power not only arbitary power, but sometimes this power is exercised in a capricious way and I may refer to the Zilla Parishad and Gram Panchayats Act. I think it was in the Government of Mr. Brahmananda Reddy. The provision concerned under Section 34 of the Panchayt Samithis and Zilla Parishad Act is almost similar to this. "If, in the opinion of the Government a Sarpanch or President of a Samitithi commits wilfully and fails to carry out the orders of the Government that was the provision which was invoked. I would like to bring to the notice of the House Sec, 150 (1) ! "If, after giving the Sarpanch, Upa-sarpaneh or Executive Authority an opportunity of showing cause to the contrary, the Commissioner is satisfied that the loss. waste or missappropriation of any money or other property owned by or vested in Gram Panchayat is a direct consequence of the misconduct or gross neglect, on the part of such Sarpanch, or upa-Sarpanch Executive Authority, the Commissioner may by order in writing direct theSarpanch, Upa-sarpanch or ExecutiveAuthority topay to the Gram Panchayat before the date fixed by his the amount required to reimburse it for such loss, waste or misapplication unless the Sarpanch or upa-Sapanch ExecutiveAuthority proves that he had acted in good faith" The last sentence is a reverse of all law of evidence. In a court of Law that a person has not acted bonafide, that a person has acted malafide has to be proved. When a person is charged with neglect in all cases he has to be found fault with only when be acts malafide. The citizen has to prove that an officer has acted malafide. in the exercise of his duty. That is a burden of proof placed upon a citizen ; but here a non-official occupying the position of a Sarpanch, a responsible office he is asked to prove that he has acted bonafide So, the burden of proof is shifted. One of the most important features is with regard to administration. He is given an opportunity to show cause to the contrary. That means, he shall be asked an explanation,

5·40 p.m.

I am going to recover from you so much money. I am satisfied that you are guilty of negligence and that you have caused this loss.' This is a statament of the officer, This itself is a judicial decision. It has to be seen for what he has to be charged. Misappropriation is a criminal offence under the Indian Penal Code. It is a regular offence. If a man has to be charged with misappropriation, then that gentlemen will be put in the box. He has to be presumed innocent untill the contrary is proved and evidence produced, charge framed and then an opportunity has to be given to him. That man is now subject to the capricious, almost arbitrary will of the officer and he is to be awarded with heavy penalty. He has to be found guilty of clear misappropriation. He has to submit an explanation without any further opportunity of personal representation. No personal representation is permitted. The only remedy is by way of writ. In the case of writ what is being considered? The subjective satisfaction of the officer shall not be questioned in writ. That is the consideration that goes into weighment.

Whether there is sufficient evidence or not and unless the officer is absurd enough to say that male is female and female is male, otherwise his arbitrary opinion normally obtains and so in the matter of jurisdiction that opinion is not vetoed. It is this sort of arbitrary procedure, capricious procedure to which a Sarpanch is going to be subjected to for the purpose of putting on him heavy penalty. What is the charge against him? Gross neglect. Negligence is easily exaggerated into gross negligence and for neglecting, the man can be made to pay thousands of rupees and without appeal. The only appeal is to the Government. Appeal to the Government is no substitute to the appeal to Court. In the Co-operative Institutions an arbitrator is appointed for the purpose of deciding disputes between societies and individuals. between societies and loanees, societies and members. Before the arbitrator, the evidence has to be adduced, documents produced and almost like the court the whole enquiry goes and yet the appeal is to the district Munsif. That is not provided here. Absolutely nothing of the kind is provided. The appeal is to the Government. The Government, which is weighed with heavy business, several considerations and which is very often moved by political considerations, is not at all a suitable appellate authority, and that takes place in the case of an existing process, an existing right vested already by legislation in the citizen So, the citizen is at a very great disadvantage and risk. I can say that many of the Hon. Members sitting on either side of the House had occassion to preside over the Panchayats and if these persons are to be subjected to the whims and fancies of a capricious opinion disregarding the judicial process to which he is entitled to, then I think democracy is at a loss and this is one of the means by which democracy is being smothered and these are the examples. Although the office of the Sarpanch is a small one the samething is going to be applied to the office of the Panchayat Samithi President also. Thus, what is sought to be done is to smother democracy. Democracy is itself at the grass roots On the one side we say we want to strengthen domocracy at the grass roots,and on the

other side the arbitrary will and dictation of officialdom is being introduced. The Chief Minister and the hon. Minister for Finance have given wonderful certificates this morning stating that nobody shall say that all officials are corrupt. I don't think that anybody will dispute that proposition that all the world is so bad; but the whole thing is, the Government have been brought into disrepute by the various acts, misdeeds and other undesirable things that are taking place. In the debates and proceedings of this House several instances, hundreds and thousands of instances of corruption have been brought to the notice. This morning I was reading the paper. I read the nine officers have been proceeded aganist Nine IAS officers are being proceeded aganist. If nine of them were found out, how many are there that are not found out. So, it is not at all healthy in public life that from the top of our administration such sort of free services should be given. We have to face the inevitable fact that there is something wrong in the State of Denmark and there is something rotten and if this is not faced squarely and put down, then there is going to be a sort of chaos and intolerable affairs will come into being and we see everywhere disorder stalking and so, Sir, I strongly object to this The hon. Chief Minister has brought-forth Vengalrao's Committee Report. How soon it comes into being. The entire people are looking for it and are in expectancy. We are going to have elections in 1975 for the Panchayatraj institutions and it is hardly a year and it is not desirable that any legislation should be rushed just before elections and thereby again open it to severe criticism. Instead of that let time be taken by forelock. Let the people be given an opportunity and let there be discussion over it. Let there be public opinion brought to bear on it and necessary legislation may be brought into being, Thank you Sir.

శ్రీ పి. సాంబశివరాజు :—అధ్యక్షా, శ్రీ పరశురామనాయుడుగారు ఈ బిల్లు తాలూకు అంతర్యాన్ని చెప్పారు. ఈ బిల్లు లేకపోవడంవల్ల, ఈ హౌసు అన్నది డెఫినిషను సరిగా లేకపోవడంవల్ల ప్రత్యేకంగా మేము చాలా బాధ పడుతున్నాము. మాకు నెల్లిమర్ల పంచాయతీ వున్నది. ఆ పంచాయతీలో ఒక పెద్ద జూట్ ఫ్యాక్టరీ వున్నది. వారు కోర్టులో దావా వేశారు 2 సంవత్సరాలనుంచి స్టే ఆర్డర్ ఉంది ఆ ఆర్డరువల్ల ఆ ఫ్యాక్టరీకివచ్చే ఆదాయం అంతా ఈ పంచాయతీకి రాకపోవడం, పంచాయతీ కార్యక్రమాలు సక్రమంగా జరక్కపోవడం జరుగుతున్నది. ఈనాటికైనా యీ బిల్లుకు ఆమెండుమెంటు పెట్టారు. చాలా సంతోషం. మేము రెండు సంవత్సరాలనుంచి ప్రభుత్వంమీద ఒత్తిడి చేస్తున్నాము. అయితే రాష్ట్రపతి పాలన వుండడంవల్ల కొంత ఆలస్యం జరిగింది. ఇప్పుడు యిందులో రెట్రాస్పెక్టివ్ పెట్టారు. అందుచేత రెండు సంవత్సరాలకు రావలసిన బాకీలు రావడం జరుగుతుంది. అంతేగాకుండా సెక్షను 5 లో (2) If the amount is not so paid, the Commissioner shall cause it to be recoverred as arrears of land revenue and credited to the Gram Panchayat Fund. డెయిరీ షెడ్ కూడా అన్నారు. అలాగే హౌసు షెడ్‌కి ఎగ్జంప్షను యిస్తే బాగుంటుందని నా వుద్దేశం. దూరంగా పొలాలలో డెయిరీ షెడ్ కాని పౌల్ట్రీ షెడ్ కాని వుంటే వాటికి పన్ను వేయడం చాలా అసందర్భమే అవుతుంది. గ్రామ కంట్రోల్ 5-50 p. m.

లో ఎక్కడైనా అటువంటి షెడ్సు వేస్తే అడ్డు వుంటుంది. ఎక్కడో పొలాలలో వేస్తే వాటికి పన్నులు వేయడం కొంత అన్యాయంగా వుంటుందని మనవిచేస్తూ వాటిని కూడా అందులో చేర్చాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు Liability of Sarpanch, Upa Sarpanch, executive authority for loss, waste or misappropriation of property అన్నారు. దీనిలో నాకు ఒక అనుమానం వుంది 3 సంవత్సరాలు పంచాయతీసర్పంచి పన్నులు వసూలు చేయకపోతే అతనిని సర్‌చార్జిచేయాలసి వుంటుంది. వాటిని రెవిన్యూ రికవరీ యాక్టుక్రింద వసూలు చేస్తారా? లదిక్లారిఫైచేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ ఈ బిల్లు తెచ్చినందుకు వారికి ధన్యవాదాలుఅర్పిస్తూ సెలవు తీస కుంటున్నాను.

శ్రీ సి. వి. కె రావు :—అధ్యక్షా, ఈ బిల్లు అతుకుల బొంతగా వున్నది. ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ యాక్టు సవరించవలసిందే కాని ఇటువంటి అతుకుల బొంత వ్యవహారంలో చేయడం మంచిదికాదు గ్రామ పంచాయితీలకు ప్రజలయొక్క ప్రతినిధులుగా చేయవలసినటువంటి పనులు, బాధ్యతలు చాలా వున్నాయి. ఈ సందర్భ లో మన చీఫ్ మినిస్టరుగారు ఈ పంచాయతీరాజ్ పైన ఒక బ్రహ్మాండమైన రిపోర్టు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తీసుకొనివచ్చారు అందులో చాలా సంస్కరణలు వున్నాయి. అవి యిప్పుడు ఏమైనవి ? ఇప్పుడు పంచాయతీ సంస్థలలోకాని, స్థానిక లోకల్‌బోర్డ్సులోకాని ఉన్న ప్రతినిధుల బాధ్యతల విషయంలోను, వాటియొక్క ఆర్థిక స్థోమతు పెంచడం విషయంలోను చేయవలసిన విధులకు కావలసినటువంటి నిధులను సమకూర్చే విషయంలోను ఒక సమగ్రమైన బిల్లు తీసుకొనిరావడం మంచిది తొందర పడితీసుకొనివచ్చారా అని ప్రశ్నిస్తున్నాను. ఇది తొందరపడి తెస్తున్నారని నేను భావిస్తున్నాను. ఏదో ఒక సంస్కరణ తెచ్చామని కాదు దానికి తగిన పునాదిని ఏర్పాటు చేయవలసి వుంటుంది గ్రామ పంచాయతీల విషయంలో చట్టాన్ని సంస్కరించాలంటే, గ్రామ పంచాయతీలయొక్క స్వరూపం మార్చాలంటే గ్రామ పంచాయతీలలో సక్రమమైన మనుష్యులను వచ్చేట్లు చూడవలసి ఉంటుంది. అది పునాది. శాసనసభకుకాని పార్లమెంటుకుకాని గ్రామ పంచాయతీ పునాది. కాబట్టి దీని విషయంలో చాలా దూర దృష్టితో వ్యవహరించాలి. ప్రభుత్వము యీ విషయములో కమిటీలు వేయడము ఇష్టము వచ్చిన మనుష్యులను వేయడము జరుగుతున్నది వాటిలో సభ్యత్వాల కోసం తాపత్రయంపడడంలోనే ఉన్నాము. సమర్థవంత మైన ఎలిమెంటును తీసుకొనిరావాలి. పాతకాలపు వ్యవహారాలను అవగాహన చేసుకొని ఒకవిధమైన రిఫారమ్సు చేయడానికి తయారుకావాలి. అలాకాకుండా అతుకుల బొంతగా తయారుచేయడం వల్ల హాస్యాస్పదం అవుతామేమోనని భయం వేస్తున్నది. ఈ విషయంలో ప్రభుత్వం చాలా దూరదృష్టితో వ్యవహరించాలని చెబుతున్నాను. గ్రామ పంచాయతీలు సమర్థవంతంగా ఉంటే హుందాతనం కలిగిఉంటే శాసన సభకు రాణింపు ఉంటుంది. పంచాయితీలకు డబ్బులేదు కాబట్టి

ఇళ్ళమీద పన్ను కావాలి. ఇళ్ళ పన్ను ఎగవేయడానికి కోర్టులకు వెళుతున్నారు. ఇంటి యొక్క నిర్వచనం సరిగా చేస్తే పన్ను వసూలు చేస్తామని చెబుతున్నారు. నేను ఒక పురాతన మునిసిపాలిటీలో చైర్మన్ గా ఉన్నాను. ఏ పద్ధతులలో పన్నులు ఆపివేస్తున్నారో, ఏ పద్ధతులలో అసమర్థులు ఎన్నిక అవుతున్నారో నాకు తెలుసు వాటిని సవరించాలంటే సమగ్రముగా బిల్లు తీసుకొనిరావాలి కాని అతుకుల బొంతగా తీసుకొని రాకూడదు. శాసనం చేశామనే లిస్టులో లెక్క చెప్పుకొనడానికి మాత్రమే పనికి వస్తుంది. కాబట్టి సమగ్రంగా తీసుకొని వచ్చి అది సంఘానికి ఉపయోగపడేట్లు చూడాలి. ఫ్యాక్టరీ కూడా ఒక షాపే. ఒక లిస్టు పెట్టి పన్ను వేయమనడం మంచిది కాదు. హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పు నిర్బంధంగా ఉంది కనుక దానిని అతిక్రమించడానికి ఈ శాసనం తీసుకొని వచ్చామన్నప్పుడు Hotel-sheds, Poultry-sheds, and Cattle-sheds దాని తాత్పర్య మేమిటి? పేదవాళ్లు కొంతమంది ఉంటే, వాళ్లు కొన్ని కోళ్లు, పాకలను, పశువులను పెట్టుకొని బ్రతికేటప్పుడు వాళ్ళమీద పన్ను విధించేటటు వంటిది చేస్తున్నది. 6.00 p.m.

శ్రీ జె. వెంగళరావు :—ఇందాకా నేను దానిని క్లారిఫై చేశాను. క్యాపిటల్ వాల్యూ 500 రూపాయలు ఉన్నా, ప్లింత్ ఏరియా 400 స్క్వేయిర్ యార్డ్సు ఉన్నా, దానికి టాక్సు పడదండి. అందువల్ల పేదవాళ్ల సమస్య లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—అధికారములో ఉన్నవాళ్లు పేదవాళ్ల తరఫున వాదించేటట్లయితే అంతకంటే కావలసింది ఏమిటి. మినహాయింపులు చేస్తామన్నారు నాకు తెలుసు ఆ మినహాయింపులు ఏమిటో. నేను ఒక మునిసిపాలిటీలో ఛెయిర్మెన్‌గా ఉన్నాను. పేదవాడి కొంప మినహాయించమని అనడమేగాని పేదవాడి కొంపమీదే పన్ను పడేది, పెద్ద పెద్ద మేడ్సు పెద్ద పెద్ద గోడవున్సు, పెద్ద పెద్ద బిల్డింగ్సు మీద పన్ను తక్కువ ఉంటూ ఉండేది. ఎక్కడైతే పేదవాళ్లు ఉన్నారో వాళ్లమైన డిమాండు నోటీసు కూడ లేకుండా వసూలు చేసేవాళ్లు. లంచాలు కూడ వాళ్లే ఇచ్చేది. అందుచేత, పేదవాళ్లకు చేస్తామంటే నేను కాదనను పేదవాళ్లకు ఎట్లా మినహాయిస్తారు ? The entire structure, the entire mechanism అంతా కూడ పేదవాళ్ల నుంచి రాబట్టుకొనేటటువంటిది.

శ్రీ జె. వెంగళరావు :—రూల్సులో కూడ ఉన్నది. రావుగారికి పంచాయితీలలో అనుభవము లేదు వారు మునిసిపల్ ఛెయిర్మెన్ చేశారు, అందులో అనుభవము ఉండవచ్చు. కాని రూల్సులో క్లియర్ గా ఇదివరకే ఉన్నది.

శ్రీ సి. వి. కె. రావు :—రూల్సులో ఉన్నాయంటే, అంగటిలో అన్నీ ఉన్నాయి; ఇక ప్రభుత్వము నోటిలో మటుకు ఏమి ఉన్నదో నాకు తెలుసు. అందువల్ల శాసనములో తప్పు ఏమీ లేదు. శాసనము చాలా చక్కగా ఉంటూనే ఉన్నది. కనుక ఇది కొంచెము పరిశీలించమని కోరుతున్నాను. మీరు ఒకటి అనవచ్చును, అవన్నీ మా దృష్టికి తీసుకు రమ్మని. మేము ఎన్ని సంవత్సరాలు

ప్రభుత్వం మీ దృష్టికి తీసుకురావడానికి, 200 సంవత్సరాలు బ్రతకాలి. వాస్తవంగా ఏమి జరుగుతుందో తెలుసు. మీరు, మీ ఉద్యోగులు తెలివైన వాళ్లు మీరు కొంచెము ఒక కెథాలిక్ ఏజెన్సీ ఇస్తే, మీకు సరిగా చెప్పుతారు, లేకపోతే మీరు, మేము గుంజుకోవలసి యుంటుంది. కనుక ఈ సందర్భంలో ఈ రెజల్యూషన్ గురించి నాకు కొంచెము అనుమానంగా ఉన్నది అది క్లారిఫై చేయండి నేను కూడ ఆలోచిస్తాను ఇక సర్ పంచ్ ను ఉరితీయాలని చూస్తున్నారు. అసలు సర్ పంచ్ ఎటువంటివాడు వస్తున్నాడంటే, ఏదో ఎప్పుడైనా ఎం ఎల్. ఎ కావచ్చుగదా, నని ఈ సర్ పంచ్ క్రింద ప్రారంభిస్తారు గ్రామాలలో డబ్బులు ఉన్నవారు మంత్రి కావచ్చులేకపోతే చదువురానటువంటివాడు, వెనుకబడిన తరగతులలో ఉన్న అమాయకులు కనుక ఇటువంటి పరిస్థితులలో సర్ పంచ్ ను సరిగా ఉరి తీయలేక పోతున్నాముకాని బాగా ఉరి దీయడానికి చేస్తున్నారు. ఇది నాకేమీ నచ్చలేదు ఎందుచేతనంటే ఇపుడు మీరు చెప్పండి, నిజంగా వారు ద్రవ్యాన్ని దుర్వినియోగం. చేస్తున్నారంటే, మనము, మన ప్రభుత్వము చేయడం లేదా? కనుక సమర్థత లోపించి కొన్ని విధాలు ఉన్నాయి, సమర్థత బట్టి కొన్ని ఉన్నాయి. కాబట్టి సర్ పంచ్ విషయంలో, ఈ గ్రామాలలో ఈ పునాది విషయములో మీరు దానికి ఒక నిష్పాక్షికమైన కమిటీని వేసి, ఎందుచేత ఈ లోపాలు వస్తున్నాయి, అసలు ఉండేదే డబ్బు తక్కువ, ఎందుకు ఈ డబ్బు దుర్వినియోగము అవుతున్నది, బాధ్యుడిని ఎట్లా చెక్ చేయాలి, ఎట్లా అసమర్థుడు రాకుండా చేయాలి, అవినీతిపరుడు ఎట్లా రాకుండా చేయాలి, ఎట్లా మంచివాడిని గ్రామాలలో ఎన్నుకోనేటట్లు చేయాలి అనేది పరిశీలించాలి. ఇది పెద్ద పెద్ద పట్టణాలలో కష్టముగాని, గ్రామాలలో కష్టము కానే కాదు. గ్రామాలలో మంచివాడెవరో, దుర్మార్గుడెవరో తెలుస్తుంది. వాస్తవంగా సర్ పంచ్ గ్రామాలలో వచ్చాడు అంటే నిజంగా ఏదో ఒక ఉద్దేశంతో ఒక ప్రజాప్రాతినిధ్య సంస్థలో వచ్చాడన్నమాట. నా మనవి ఏమిటంటే, అటువంటి ఈ సర్ పంచ్ ను ఉరి దీయడానికి పూనుకోవద్దు. ఆంధ్రప్రదేశ గ్రామ పంచాయతీ యాక్టును సంపూర్ణంగా సవరణ చేయడానికి పూనుకోండి. నాకు ఉన్న విజ్ఞానము బట్టి, నాకు ఉన్నటువంటి కొంచెము స్వేచ్ఛను బట్టి ఇది మీ ముందు పెడుతున్నాను. స్వీకరిస్తే స్వీకరించండి, లేదా ఇంకొక మూడు సంవత్సరాలు అంటారా దానికి నేను ఏమీ చెప్పలేను.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా ! ఈ బిల్లుకు సమాధానము చెప్పేటప్పుడు డెఫినెట్ గా వెంగళరావుగారి కమిటీయొక్కగాని, లేక నరసింహం గారి కమిటీయొక్కగాని రెకమెండేషన్సును అనుసరించి, వచ్చే సంవత్సరం ఈ పంచాయితీస్ బిల్లును అమలుజరుపుతాము అని క్యాటగారికల్ గా హామీ ఇస్తే చాలా బాగుంటుందని నా అభిప్రాయం. మన ముఖ్యమంత్రిగారి అవగాహన మాత్రము డిఫినేట్ గా అమలుజరుపుతాము అని పత్రికా ప్రకటన ఒకటి వచ్చింది దానిని ఒకసారి చూడమని కోరుతున్నాను. పోతే ఈ పవర్సు ఇవ్వడం నా ఉద్దేశంలో

కరెక్టు అయితే అది దుర్వినియోగం చేయకూడదు అది దుర్వినియోగం చేయకుండా పకడ్ బందీగా చేయవలసిన అవసరం ఉన్నది అయితే ఉన్న రూల్సు ప్రకారం చూచినట్లయితే ఒకవేళ పెద్దవాళ్లమీద ఈ రూల్సు వినియోగించి మనం ఎక్కువపన్నువసూలుచేస్తామని అనుకొంటే మీ అడ్మినిస్ట్రేషన్ అలాచేయదు అంటే మీరెప్పుడూ నెగెటివ్ గా మాట్లాడుతారనిఅంటారేమోగాని ఒక ఉదాహరణ చెప్పుతున్నాను. అయ్యా మా గ్రామం 45 వేల జనాభాసంఖ్యగల తణుకు. అక్కడ ఇప్పటికీ యెనిమిదేళ్లనుంచి పంచాయితీ లేదు, పంచాయితీ ఎన్నికలు లేవు ఒక ఆఫీసరు పరిపాలనలో వున్నాడు. ప్రతి ఆఫీసరు మూడు సంవత్సరాలు పూర్తి కాకముందే రెండు సంవత్సరాలు అయిన తరువాత రాజీనామ పెట్టి వెళ్ళిపోయి హైదరాబాదులో ఒక పెద్ద హోటలు కట్టుకొంటారు దానికి సుమారు 15 లక్షలు, 20 లక్షలు ఆదాయము వస్తుంది కనుక అది పంచాయితీ కాదు, మునిసిపాలిటీ కాదు. మన పంచాయితీరాజ్ యొక్క ఎఫిషియన్సీకి చిహ్నం మనం తణుకు పంచాయితీ అన్నమాట. ఎందుచేతనంటే, అది మునిసిపాలిటీ చేస్తే అక్కడ వున్నటువంటి అక్కమాంబ టెక్స్టయిల్సు సత్యనారాయణ సూయింగ్ మిల్సు, ఆంధ్రా షుగర్సు ఈవిధంగా ఒక అర డజను ఫ్యాక్టరీసు ఉన్నాయి అక్కడ వాటిమీద పన్నుపడుతుంది కాఁట్టి దానిని మునిసిపాలిటీ అవనీకుండా, పంచాయితీ అవనీకుండా ఇండస్ట్రియలిస్టు దానికి అడ్డుపడుతున్నారన్న మాట ఆయనను మన ప్రభుత్వము ఏమీ చేయలేకపోతున్నది. ఇక ఎన్ని పవర్సు ఉంటే ఏమి లాభము? వున్న పవర్సు అన్నీ పేదవాళ్ళమీద వినియోగిస్తారు. ఇక లంచగొండితనం ఎంత వున్నదో చెప్పలేము. అందుకోసం ఇప్పుడు క్యాటిల్ షెడ్సు అన్నప్పుడు పౌల్ట్రీస్ అన్నప్పుడు మీరు కొంత లిమిట్ పెట్టారు కాని అసలు వున్న అవకాశాలు పోయినప్పుడు, పన్ను వేయడానికి వీలులేకుండా పంచాయితీలు రద్దుచేసేటటువంటి పద్ధతిలో వున్నప్పుడు వున్నవాళ్లకు లొంగిపోయే పద్ధతి వున్నప్పుడు యాక్టులో పవర్సు వున్నప్పటికి కూడ ప్రయోజనంలేదు. మరి వెంగళరావుగారి ప్రభుత్వము వచ్చిన తరువాత వారేమి చేస్తారో చూడాలి. కనుక భవిష్యత్తులో ఈ ఇచ్చే పవర్సు దుర్వినియోగము జరుగనీయకుండా చేయాలని, ఆవిధంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇప్పుడు ఈ సవరణలు చాలా చిన్నవి, ఉపన్యాసాలు చాలా పెద్దవి. దీనిలో సమగ్ర పంచాయితీ చట్టము గురించి చాలా మంది మాట్లాడారు. నేను ఇదివరకే చెప్పాను, రాబోయే ఎన్నికలు లోపల సమగ్రంగా ఈ చట్టాన్ని అమెండ్ మెంట్సు తీసుకొనివచ్చి ఫైనాన్షియల్ గా వాటిని స్ట్రెంగ్తన్ చేయడానికి అన్నివిధాలా సమగ్రంగా ఈ బిల్లు తీసుకురాబడుతుందని నేను చెప్పాను. అందువల్ల దానిని గురించి చర్చ అక్కరలేదు. ముందు, ఇప్పుడు ఈ అమెండ్ మెంటులో పెట్టబోయేది—1. ఇండస్ట్రియల్ గా డెవలప్ అవుతున్నప్పుడు, పంచాయితీ అవుట్ స్కర్ట్స్ లో పెద్దపెద్ద ఇండస్ట్రీసువచ్చి, వాళ్ళు హైకోర్టులో రిట్ కువెళ్ళి ఏ పంచాయితీకి టాక్సు కట్టడంలేదుఅనేదానికి యీ హౌస్ డెఫినిషన్ వాళ్ళుతప్పుఅర్థముచేసినందువల్ల ఇబ్బందివచ్చింది. దానిని సరిచేయడానికిచేస్తున్నాము.

సి. వి. కె. రావు లాంటి పెద్దలు ఏమి చెప్పారంటే, ఇది పేదవాళ్ళమీద, పౌల్ట్రీ ఫారమ్సుమీద, క్యాటల్ షెడ్సుమీద కొట్టాంలమీద పడుతుందని చెప్పారు. అది కాదు. ఇదివరకే మన ఎగ్జిస్టింగ్ పంచాయితీ యాక్టులోనే ఉన్నది, 400 చ. గజాలు ప్లింత్ ఏరియా వున్నటువంటి క్యాటల్ షెడ్‌గాని, పౌల్ట్రీ ఫారముకు గాని టాక్సు వుండదు. అదేవిధముగా క్యాపిటల్ వాల్యూ 500 రూపాయలకు తక్కువ వుంటే దానిమీద ఇదివరకే ఎగ్జంప్షన్ వున్నది. కనుక పేదవాళ్ళమీద పడుతుందనే భయములేదు. ఇది ముఖ్యంగా ఎందుకు పెట్టబడింది అనేటటువంటి విషయము చెప్పాను. ఇప్పుడు అనేక ప్రాంతాలలో పెద్ద పెద్ద ఇండస్ట్రీసు వస్తే వాళ్ళు 10 వేలు, 20 వేలు టాక్సు కట్టాలి న్యాయంగా. ఆ డబ్బు వస్తే పంచాయితీలు ఎంతో బాగుపడతాయి. అందువల్ల అది రాకుండా చేయడానికి వాళ్లు హైకోర్టుకు పోయి పంచాయితీసు మీద స్టే తీసుకువస్తున్నారని ఇప్పుడు వంకా సత్యనారాయణగారు తమకు గురించి చెప్పారు. హైకోర్టు ఈమధ్య స్టే వెకేట్ చేసింది. యాక్టులో ధనవంతుడు లేడు, పేదవాడు లేడు. అందరిమీద
6.10 p.m. యాక్షను తీసుకొంటాము. రెండవది, పంచాయితీ సర్‌పంచ్, సర్‌చార్జి విషయంలో ఒకడవుట్ చెప్పారు. ఇప్పుడు వున్నటువంటి వెనుక హైదరాబాదు గ్రామ పంచాయితీ యాక్టును ఒకసారి చదివితే దానిలో క్లియరు ప్రొవిజన్ వున్నది. ఈ పంచాయితీ సర్‌పంచ్ మీద సర్చార్జి విషయంలో కూడ ఒక డౌట్ తెల్పారు. ఇందుకు వెనకటి హైదరాబాద్ గ్రామ పంచాయితీ యాక్టు చదివితే దానిలో క్లియర్ ప్రొవిజన్ ఉంది. ఈ సమగ్ర చట్టం వచ్చిన తర్వాత ఆ యాక్టు ప్రొవిజన్ మార్చారు. జిల్లా పరిషత్ పంచాయితీసమితి యాక్టులోసెక్షన్ 66-ఎ ఒకసారి చదవండి. పరశురామనాయుడుగారు మాజీసమితి ప్రెసిడెంట్ కదా. సమితి ప్రెసిడెంట్ మీద గాని, జిల్లా పరిషత్ చైర్‌మన్ మీదగాని సర్చార్జి వచ్చినట్లయితే అతడి నుండి లాండ్ రెవిన్యూ రికవరి యాక్టు ప్రకారం కలెక్టు చెసే ప్రొవిజన్ ఆ సెక్షన్ 66-ఎ-లో ఉంది. కాబట్టి ఇది కొత్తది కాదు. ఓల్డ్ హైదరాబాద్ పంచాయితీ యాక్టు మీరు చదివితే తెలుస్తుంది. ఎందువల్ల ఇప్పుడు యీ అమెండ్‌మెంట్ తీసుకు వచ్చారని అడగవచ్చును. ఇందుకు ఒక కంబర్‌సమ్ ప్రొసీజర్ ఉంది. నిజంగా తప్పు చేసినవాడి నుండి, తినేసినవాడి నుండి రికవరీ చేయాలంటే ముందు ప్రాసిక్యూషన్ కోసం ఆ పంచాయితీ తీర్మానం పాస్ చేయాలి. అది కోర్టుకు వెళ్లాలి. అసలు పంచాయితీలో పంచాయితీ సర్‌పంచ్‌కు మెజారిటీ ఉంటే ప్రాసిక్యూషన్‌కు రానివ్వరు. అందువల్లరికవరి కావటంలేదు. ఆవిధంగా తప్పు చేసిన వారిదగ్గర డబ్బు వసూలుచేయటానికి లీగల్‌గా చాలా అబ్‌జక్షన్స్, కంబర్‌సమ్ ప్రొసీజర్ ఉండినది. అదితీసివేసి, సర్చార్జి సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత, దానిని లాండ్ రెవిన్యూ రికవరి యాక్టు క్రింద కలెక్ట్ చేయాలని యీ సవరణ తేబడింది. దీనివల్ల వారికి కొంత భయం ఉంటుంది. అది నిజంగా మిస్‌యూజ్ చేస్తే కొంతమంది ఇబ్బంది పడతారు. అనే మాట నేను ఒప్పుకొంటున్నాను. అయితే దాని మీద గవర్నమెంట్ దాకా ఆపీల్ చేసుకొనే అవకాశం వారికి ఉంది. వారినుండి వసూలు చేయటానికి కాస్తోకూస్తో స్పీడ్‌గా యాక్టు చేయటానికి అవకాశం ఉంటుంది.

Sri Ch. Parasurama Naidu :—Why not appeal to the District Munsiff ?

శ్రీ జె. వెంగళరావు :— మళ్లీ ఎందుకు? ఆ ఇబ్బంది ఉన్నదనే తీసివేశాము. వారు పంచాయితీ సమితి ప్రెసిడెంట్ కదా. పంచాయితీ సమితి జిల్లా పరిషత్ యాక్టులో 66-ఎ- చదవండి. వారు అనుభవం కలిగిన అడ్వొకేట్ జనరల్ లాంటివారు. గత 4, 5 సంవత్సరాల నుండి ఉన్న అనుభవం దృష్ట్యా, లోకల్ ఫండ్ ఆడిటర్స్ ఆడిట్ చేసి సర్చార్జి సర్టిఫికేట్ ఇచ్చిన తర్వాత వారినుండి ఎందుకు రికవరీ చేయరు— అని ఎందుకు యాక్షన్ తీసుకోరు—అని శ్రీకృష్ణగారు, వంకా సత్యనారాయణగారు అడుగుతూ ఉండేవారు. ఈ కంబర్‌సమ్ ప్రొసీజర్ వల్ల యాక్షన్ తీసుకోటానికి వీల్లేకుండా ఉండినది. అందువల్ల యీ అమెండ్‌మెంట్ తీసుకురాబడింది ఇందులో దురుద్దేశ్యం ఏమీ లేదు. స్పీడ్‌గా యాక్షన్ తీసుకొని మిస్ఎప్రోప్రియేషన్ చేసినవారి దగ్గరనుండి యీ డబ్బు వసూలు చేయటానికి గవర్నమెంటు అధికారం తీసుకొనటానికి ఇది తేబడింది. ఇపుడు ఉన్న పంచాయితీ యాక్టులో, జిల్లా పరిషత్ యాక్టులో తగిన సవరణలు తీసుకురావటానికి, మోడ్ అఫ్ ఎలక్షన్ మార్చటానికి రాబోతున్న సంవత్సరములో సమగ్రబిల్లు తీసుకువస్తామని చెబుతూ, ఇపుడు యీ చిన్న సవరణను ఆమోదించమని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1974 be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker : —The question is :

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 to 4; Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri J. Vengal Rao : —Sir, I move :

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1974 be passed."

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1974 be passed."

The motion was adopted.

## ANNOUNCEMENT

### re: POSTPONEMENT OF ELECTIONS TO LEGISLATURE COMMITTEES, BOARD OF INDUSTRIES, ETC.

Mr. Speaker :—Before going to the discussion on Food I am to announce to the House that a further request is made regarding the elections to the Public Accounts Committee, Estimates Committee, Post & Telegraphs Advisory Committees, Zonal Railway Users' Consultative Committees, State Library Committee, etc – that these elections be postponed to the next session.

Sri A. Sriramulu :—If elections are to be postponed, it is better fresh nominations are called for.

Mr. Speaker : I have no objection so that some adjustment can be made and a unanimous election may be possible.

Sri C. V. K. Rao :—Till then will the existing Committees continue ?

Mr. Speaker :—At least in respect of some of the Committees; previously it happend like that.

Sri Ch. Parasuram Naidu :—For the next session do these proceedings lapse ?

Mr. Speaker :—That is what Mr. Sriramulu has said. If the House accepts that position, I have no objection.

*Sri Syed Hasan :—These are statutory committees. Under what provision these are postponed? Before the financial year the elections should be conducted and immediately after that the committees should start functioning. Dates are being extended from one date to another date ; nominations were already given. Under what provision are these elections sought to be postponed?

Mr. Speaker :—There is no such clear provision ; but there is a precedent in this House; I know elections were postponed· Over and above that, whatever the House wants, we can do. That is the main reason why I have placed before the House. It is the supreme body.

Sri Ch. Parasuram Naidu:—If the rules do not permit there cannot be anything now to be decided. If nominations have been called for and nominations have been tendered, when they are on record a position has been reached where only poll has to take place. How can the entire proceedings be scrapped ? If there is a provision that elections could be postponed to the next session under certain contingencies, then the matter can be considered de novo; unless there is such an express provision, these nominations have to stand. Further proceedings will have to take place on the basis of nominations.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎలక్షన్స్ పోస్టుపోన్ చేయాలనుకొన్నప్పుడు ఇప్పుడు నామినేషన్స్ ఎందుకు అడగాలి ? ఇప్పుడు తీసుకొంటామని, తర్వాత మళ్లీ రేపు తీసుకొంటామని ఎందుకు అనాలి ?

శ్రీ జి. రాజారాం :—గతంలో అనేక సందర్భాలలో అవసరం వచ్చినపుడు యీ విధంగా చేయటం జరిగింది. అటువంటి ప్రిసిడెంట్స్ మనకు ఉన్నవి. నామినేషన్స్ కాల్‌ఫర్ చేసిన తర్వాతకూడ పోస్ట్‌పోన్ చేయటం జరిగింది. కాబట్టి హౌస్ యీ ఎలక్షన్స్ వాయిదాకు ఒప్పుకొంటే బాగుంటుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇపుడు పోస్టుపోన్ చేయటానికి వచ్చిన అవసరం ఏమిటి ?

శ్రీ జి. రాజారాం :—టైమ్ లేదు.

Sri Syed Hasan :—Rules clearly shows that the Committees would function.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, గతంలో యీ కమీటీస్ విషయం వచ్చినపుడు అపోజిషన్ పార్టీస్‌కు ఇన్ని సీట్స్ వస్తాయి, ఆ కేండిడేట్స్‌ను మీరు యునానిమస్‌గా సెలక్టుచేసుకొని ఇవ్వండి అని చెబితే వారు ఆ పేర్లు ఇస్తే–మొత్తం అంతా యునానిమస్‌గా ఆ కమిటీస్ ఏర్పాటు చేసుకోవటం జరుగుతున్నది. ఇప్పటివరకు వాటికి ఎలక్షన్స్ జరగలేదు అదే ప్రొసీజర్ ఇపుడు కూడ ఎడాప్ట్ చేసుకొనటానికి ఒక అండర్‌స్టాండింగ్‌కు రావటానికి పోస్ట్‌పోన్‌మెంట్ జరుగుతున్నది. ఇందులో వేరే మోటివ్ ఏమి లేదు. అపోజిషన్‌లో ఎవరెవరు యీ కమిటీస్‌లో ఉంటారో వారిలో వారు ఎడ్జస్ట్ చేసుకొంటే యీ రభసలేకుండా పోతుంది. ఇదివరకు మన హౌస్‌లో యీ ప్రిసిడెంట్ ఉంది. We have established very good precedent since 1967; we have never conducted elections. Why should we break that precedent ?

శ్రీ ఎ. శ్రీరాములు :—ఇది అపోజిషన్ పార్టీ, అపోజిషన్ గ్రూపుపైన బ్లేమ్ చేయవలసిన అవసరం లేదు. మేము యునానిమస్‌గా మా నేమ్స్ ఇచ్చాము. Only to facilitate the adjustments on the other side, we are suggesting this. Right from the morning they are finding it exteremly difficult.

శ్రీ సి. వి. కె. రావు :—ఆ కమిటీస్ ఎన్నికైనపుడు – అవి పార్టీ బేసిస్ మీద ఫంక్షన్ చేయవు.........

శ్రీ జె. వెంగళరావు :—ఎలక్షన్ పెడితే మీ అందరికి అవకాశం దొరకదనే మా బాధ. ఎలక్షన్ పెడితే మాకేమి అభ్యంతరం ఉండదు. ప్రపోర్షనల్ రిప్రజంటేషన్ ప్రకారం తీసుకుందాము రండి. న్యాయంగా మిమ్మల్ని అందరిని అడ్జస్ట్‌చేసి తీసుకువెడదామని. మాకు బలం ప్రకారం కావాలని అడగడంలేదు. అందరు ఉండాలి. బాగా ఫంక్షన్ చేయాలని కోరుతున్నాను. మీరు ఎలక్షన్ కావాలి అంటారా రెడీగా ఉన్నాము. 6.20 p.m.

Sri C. V. K. Rao :—Apart from Chief Ministership, he is the Leader of the House, Sir.

శ్రీ జె. వెంగళరావు :—అందరిని అడ్జస్ట్‌చేసి తీసుకువెళ్లాలని. మీకు రావలసిన దానికన్న ఒకటి రెండు ఎక్కువ యివ్వడానికి నాకు అభ్యంతరం లేదు. మీరు అడ్జస్ట్ కానప్పుడు ఎలక్షన్ అంటే నాకు అభ్యంతరం లేదు.

Mr. Speaker :—There is no clear provision in our rules to postpone this. But if the House unanimously wants it can do so because it is the Supreme Body. Now, I have placed the matter before the House. If you all want, I postpone this for the next session.

Sri C. V. K. Rao :—Nobody need question that. Well, a list has to come up. Therefore, no member on this side has any grouse about it. We are few fellows. You have got the voice. As far as functioning of the Speaker is concerned, we would not question him. If he wants to give a chance, we will not stand in the way.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మనకు ఒక సాంప్రదాయం యున్నది. అగ్రీడ్ పానల్ ఎలక్టు చేసుకుంటున్నాము. ఎలక్షన్స్ ఎప్పుడూ లేవు అది మంచి పద్ధతే. మెజారిటి 287 లో 230 వున్నారు. ఇంకా 40 వస్తున్నారు. అది స్టీమ్‌రోలింగ్ అవుతుంది. ఏమైనా అడ్జస్టబుల్‌గా రిప్రజంటేషన్ బాగా వుండేటట్లు చేయాలనుకొన్నాము. దీనికి ఒకరిమీద ఒకరు నెపం వేసుకోనక్కరలేదు. అపోజిషన్ అంటే అపోజిషన్ కాదని మీరు అనుకోనక్కరలేదు. ఇక్కడ ఏట్లా యున్నదో, కాంగ్రెస్‌వారి స్థితి కూడ వీరు యిటు వస్తున్నారు. అటు వస్తున్నారు. కాస్త గందరగోళంగా యున్నది. కనుక ఆలోచించుకోండి.

శ్రీ జె. వెంగళరావు :—మా సంగతి మేము చూసుకుంటాము. న్యాయంగా మిమ్మల్నందరిని అడ్జస్ట్ చేయాలని చూస్తున్నాము. ఎలిమినేట్ చేయాలని కాదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అడ్జస్ట్ చేయడానికి ఒకరిని ఒకరు నింద వేసుకోవలసిన అవసరం లేదు. కొల్యాడ్ స్టేజ్‌లో ఉన్నారు. వాయిదా వేస్తే అడ్జస్ట్ చేసుకోడానికి మంచిదని నా అభిప్రాయం. ఎలక్షన్ జరపమని, ప్రపోర్షనల్ బేసిస్ మీద చేయమని కాదు. అపోజిషన్‌లో కూడ తగినంత ప్రాతినిధ్యం యిచ్చే పద్ధతితో చేయడం మంచిది. ఆ ప్రావిజన్ వుంటే అగ్రిమెంటుమీద మనం వాయిదా వేసుకోవచ్చు. నెక్స్ట్ కమిటి ఏర్పడేదాకా ఇప్పుడు వుండే ఎస్టిమేట్స్ కమిటి, పబ్లిక్ అకౌంట్స కమిటి కంటిన్యు కావచ్చు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇప్పటిమటుకు మనదగ్గర మంచి ప్రీసిడెంట్ యున్నది. అపోజిషన్‌కు యిన్ని సీట్స్ అని యిస్తే ఎవరైతే మెజారిటీలో ఉంటుందో వారు అందరిని పిలిపించి మీటింగ్ పెట్టి చేసేవారు. దానిలో ఛేంజెస్ కూడ ఉండేవి. ఈ సంవత్సరం ఒకదానిలో వుంటే వచ్చే సంవత్సరం యింకో కమిటీలో వుండేవారు. ఇప్పుడు అపోజిషన్‌లో కోఆపరేషన్ లేదు. వాళ్లు ఏమి చేసుకుంటారో ఏమో నాకు తెలియదు య్యాద్ హాసన్ వున్నారు. ఆయన ఏ కమిటీలోకూడ లేడు. ఆయన నామినేషన్ పేపర్స్ యిచ్చారు. ఈవిధంగా కొంతమంది మెంబర్స్ సర్దుకోవాలి. ఒక మీటింగ్ కాల్‌ఫర్ చేయాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—లాస్టు టైమ్ ఈశ్వరీబాయిగారికి తెలుసు. మేము అందరము ఒకచోట మీట్ అయ్యాము తరువాత కొన్ని వస్తే వాటికి సరాసరి మాట్లాడి, వారికి చెప్పి నెక్స్ట్ టైమ్ ఎట్లా ప్రొవైడ్ చేస్తామో చెప్పి విత్‌డ్రా చేయించాము. ఇళ్లదగ్గర ఉన్నవారికి కూడ టెలిఫోన్‌లో చెప్పి విత్‌డ్రాయల్స్ తెప్పించి అడ్జస్టు చేయగలిగాము. దానిని గురించి అడగనక్కర లేదు. లాస్టు టైము చేశాము.

శ్రీ కె. రంగదాస్ :—ప్రతిపక్షంలో ఎవరో ఒకరిద్దరు నామినేషన్స్ విత్‌డ్రా చేసుకోలేదు. దాదాపు అందరు చేసుకొన్నారు. ఒక్కొక్క కమిటీలో నాలుగు స్థానాలు యిస్తే అపోజిషన్ లీడర్స్ కూర్చుని ఏ యిబ్బందులులేకుండా తమ పేర్లు యివ్వడం జరిగింది. ఈ పర్యాయం అట్లా జరగకుండా అపోజిషన్ వారిని కూడ కాంగ్రెస్ వారే లాస్ట్‌లో వేశారు. కొందరిని అసలు వేయలేదు. తరువాత సి. ఎమ్. గారికి రిప్రజంట్ చేయడం జరిగింది. వారు కొన్ని మార్పులు చేయమన్నారు. ఇన్ని జరిగిన తరువాత కూడ మేము విత్‌డ్రా చేసుకొన్నాము. అట్లా గ్రూప్స్‌గా ఉన్నవారు చాలమంది విత్‌డ్రా చేసుకొన్నారు. ఇండివిడ్యువల్స్ ఒకరిద్దరు చేసుకోలేదేమో తెలియదు ఆ రెస్పాన్సిబిలిటి పూర్తిగా కాంగ్రెస్ విప్ తీసుకొన్న కారణం చేత అట్లా జరిగింది. తప్ప మాలో అనైక్యత ఏర్పడి మేము ఏదో చేసుకొన్నామనేది అబద్ధం. మాకు ప్రతి కమిటీలో నాలుగు స్థానాలు యిచ్చినట్లయితే ప్రతి కమిటీకి నాలుగు పేర్లు ఏకగ్రీవంగా యివ్వడానికి సిద్ధంగా యున్నాము. ఈ నింద మాత్రం మా మీద వేయవద్దని ముఖ్యమంత్రి గారిని వారి పార్టీని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—మీకు ఎన్ని కావాలంటే అన్ని తీసుకొని అడ్జస్ట్ చేయండి మిమ్మల్ని కంప్లీట్‌గా ఎలిమినేట్ చేయాలని మాకేమీ లేదు.

*Sri Syed Hassan :—As far as I know, we are governed by the Constitution and also by Rules I do not think, we can, at any time change the procedure unless it is changed. by suitable amendments simply because it suits the occasion, it should not be changed. The rule as it stands to-day is very specific. There are certain conditions which had been laid down. Rule 273 is very clear which states: "that there shall be a fresh election before the end of the financial year for constituting the Committee for the ensuing financial year. And if, under any circumstances such an election is not held, the existing members of the Committee will continue to hold office until new members are elected". 'Under the special circumstances'–if the Assembly is not in Session or there are some other circumstances that do not permit us to hold elections, then only this situation arises and elections would be postponed. If election is postponed to some other day, the Committee has to function for one full financial year and this would not be applied when the elections are held in June or some time later. The Leader of the House tried that the members be nominated by concensus. This attempt failed. So, let us try to do it throught other democratic method than postponing it or changing

the rules. We are seeing that the future of democracy especially in our State is almost in a critical stage. Then, why we should further deteriorate in postponing these elections. Therefore, we should not see the end of democracy in such state of affairs. I request the Chief Minister to consider this point and let us have the election.

6.30 p.m. We know, by your majority you will win the elections. But democracy is such that sometimes you win and some times we win. So, I hope this matter would be considered from all its aspects and agreed to by the Chief Minister.

Mr. Speaker :—All right. Let the programme as drawn by gone through.

Now, the discussion on Food. There is no change in the programme which was already announced. Now, there are about 34 Members....

Sri A. Sreeramulu :—Sir, I would request you to kindly reconsider. The previous proposal has been very good. Because let us set up some healthy conventions I have told Mr. Hassan. After all, the membership of these Committees is not a big office. Some useful persons must be selected for the Committees so that they work effectively. I hope Mr Hassan also would agree with me that this can be postponed so that we can have good Committees. Mr. Hassan, kindly reconsider..

* Sri Syed Hassan :— Sir, as suggested by my colleague I do not insist now for the elections.

Mr. Speker :—Does the House permit Sri Hassan to withdraw his proposition?

(The House permitted Sri Hassan to withdraw his proposition).

Mr. Speaker :—And there will be fresh nominations.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఫ్లూయిడ్ స్టేజ్‌లో వుంది కాబట్టి, ఫ్రెష్ నామినేషన్స్ పెట్టమనండి.

శ్రీ జె. వెంగళరావు :—మాకు అభ్యంతరంలేదు. ఫ్రెష్ అంటే ఫ్రెష్‌గా వెయ్యవచ్చును. ఇప్పుడంటే యిప్పుడే.

Mr. Speaker :—So, the elections are postponed to the next Session and fresh schedule of dates will be announced when we meet next.

## DISCUSSION

### re. FOOD SITUATION IN THE STATE

Mr. Speaker :—Now, the Discussion on Food. There are now as many as 34 Members and there are as many as 9 parties categorising Independents also as one party. So, if I give even four minutes to each Member it will be over two hours. So, I would suggest that the time may be apportioned between the Congress Party and the Opposition equally leaving the time for the Minister to reply apart.

In such case, one from each of these parties will get an opportunity and about 8 or 9 Congress Members will be able to get the opportunity. I hope we will be able to adjust on that basis. So, I proceed on that basis. So, one Member from Opposition and one from Congress will be called. While so calling, I will take the leaders of the parties first and then if there is time it will be extended to other Members. Now, Sri V. Krishna.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, మీరు ఎలా నిర్ణయించినా ఆమోదిస్తాం, కాని లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు ఎక్కువ టైము యిస్తే తక్కినవారం మేము మానివేస్తాం. వారికికూడా యీక్వల్‌గా డిస్ట్రిబ్యూట్ చేయడం న్యాయం కాదు.

Mr. Speaker:—In that case, Sri Krishna can conclude so that he can get more time, before the reply of the Chief Minister or some other Minister.

Sri V. Sri Krishna:—If yon can give me some more time at the end, I will conclude, Sir.

Mr. Speaker:—Even at this rate we won't be able to conclude by Nine O'clock. Therefore, no one should exceed five minutes, at any rate six minutes. Now, Sri Sreeramulu.

Sri A. Sreeramulu:—Sir, I never wanted to make any speech to-day. I just wanted to read some extracts. That also does not seem to be possible.

Mr. Speaker, Sir, this note which has been circulated to us by the Chief Minister is a over simplification of a very grave situation that is obtaining in the country to-day. The Government does not seem to understand the critical stage at which the eonomy of our country finds itself. To-day, the economy is in doldrums. The production is increasing, prices are also increasing. The purchasing power of the people is going down. This is a paradoxical situation which the country did not witness during the past twenty five years. But, this note says that this is a national and international phenomenon. I take a serious objection to this assumption. Sir, Let us not jump to such unwarranted assumptions. It is strictly a notional phenomenon largely attributable to the wrong, deliberately mischievous, sometimes erroneous policies that have been pursued by the Government of India, over the past twenty or twenty five years.

There is black money and there is practically a parallel economy running in this country. Mr. Chavan might be thinking that he is the Union Minister for Finance and Mr. Ramachandra Reddy here might be thinking that he is the Finance Minister of the State. But, there are other persons whose names are not known and those people are running the parallel economy, with that black money. I shall read one or two sentences from a Report of a Committee headed by Mr. Justice Wanchoo;

"Black money is like a canserous growth in the country's economy, if not checked in time, is sure to lead to its ruination."

This is what the Committee has said. The Committee estimated this black money to be of the order of Rs. 1,400 crores and the money value of the deals involving the black money may therefore be not less than Rs, 7,000 crores for 1968-69 and I am sure it should have come to Rs. 10,000 crores.

6-40 p m. This Committtee was of the view that there was tax evasion to the tune of Rs. 4,700 crores during 1968-69; and the arrears of taxes to the tune of Rs. 840 crores It is sufficent to prove that a parallel economy has been running in the country and the Government in this country has absolutely no hold on this particular black money economy.

Secondly, too much of money has been supplied during the past two or three years. A sum of Rs, 1,203 crores has been pumped into the country. While taxes are being successfully evaded. additional money supplied is put, there is accumulation and the money is not getting into the hands of all the persons excepting few persons. A critical situation has been created, While a large scale evasion of derect taxes has been there, the Government of India is deliberately continuing to increase levy of indirect taxes, For example, Central Fxcise Duty. The percentage of indirect taxes to the total revenue receipts in the country is 80% while only 20% is there from other sources, direct taxes, etc. These indirect taxes have dilative effect. They have dangerous effect on price spiral and a survey conducted some time ago by Prof Narelwala reveals that almost all items of daily necessity were put to indirect levy of tax, This is according to the assessment of Prof, Narelwala, The tax element in the price of consumer goods is very significant....cloth by 55%, Sugar by 65%, cement by 65% Kerosene by 58%; matches 53%.This was the percentages of the tax element in the price of consumer goods during the year 1965-66 and additional levies that have been imposed during the past few years. I am sure this percentage must have been terribly increased. To add to this levy of indirect taxes, evasion of direct taxes is there. There is hoarding, black-marketing. In regard to hoarding, we must look into the report of the Reserve Bank of India. It is not my statement or statement of any body who is trying to criticize or condemn the policies of the Government. This is the statement contained in the report of the Reserve Bank on Currency and Finance. "The holding power of richer section of farm community has improved as a result of large incomes accruing to them against their marketed products during the past few years. Among all their imputs, like Fertilizers, Seeds, Electricity, Water, etc., are available at highly subsidised prices. They have derived some benefits from the existing price control also". This clearly shows that the capacity to hold up stocks, the capacity to hoard food grains and other essential commodities has greatly increased and curiously enough our Chief Minister's notes say that the procurment price has been increased because imputs have gone up while Reserve Bank says imputs are all subsidised i.e. like Fertilizers, Seeds, etc. and taking over all other facilities that the other Sections are having.

They are also being shared by these producers; and rich farmers and they have taken advantage of the situation and hence the hoarding as increased.

I shall read a sentence from "Economic Survey" presented by Government of India in regard to procurement, because procurement has been very important subject on which even our Government also has been taking credit. 'Economic Survey' presented by the Union Government says clearly in this matter that public policy faces dilemma. If procurement prices are not sufficiently remunerative, farmers will not sell their grains to public sector agencies. At the same time, the price goes too high and will inevitably reduce the effectiveness of the system of public distribution. This is the set up of the Government. It cannot do the things properly and it would not allow others to do it. It is something like co-existence of the Tiger and the Sheep. They want to give freedom to both the tiger and the sheep and that is how this Government is facing the dilemma. I think our Government can understand this well and I do not know whether there is a dilemma of this type as far as the Central Government is concerned. The Central Government today have come out. They have reserved the policy of wheat take-over. So, they are getting back to their policy of 1971.

(Mr. Deputy Speaker in the Chair)

According to the Finance Minister in his Budget speach. there is an estimate of 80 lakh tons of rice production. He expected that in the current year, the production of food-grains will touch a record level of over 80 lakh tonnes. Normally, 15% of the production must become available. But the target of procurment is only 6 lakh tonnes. There is something wrong somewhere. Because when there is a record production of 80 lakhs tonnes available, why should there be the target of procurement at 6 lakhs tonnes; which is fantastic Atleast 25% of 80 lakhs tonnes should be the target. Even in this 6 lakhs tones, which was fixed as a target, it is not going to be served in the State as a whole. Out of these 6 lakh tonnes, 3 lakh tonnes are meant for the Central Pool while only 3 lakh tonnes are reserved for public distribution system in our State. Our Chief Minister is very courageously promising that there is not going to be any difficulty in regard to rice in this State. I do not know how he is going to assure this and how he is going to fulfil his promise. I am sure that we need about 25 lakh tonnes of rice for distribution even if we supply at 10 k. g. per man in the State according to the population. I do not know as to how the foodgrains would be supplied to all the persons in the State including the rural population with the available 3 lakh tonnes.

Under these circumstances, the Fair Price Shops have become a rosy picture. I consider the establishment of these fair price shops as a sort of hypothetical treatment of the entire situation. Even after several years of our Independence, there is no change in the situation. The present days are very critical and especially, the imposition of indirect taxes, evasion of taxes, hoarding, blackmarketing, deficit financing, etc. changed the whole economy of our country. So, I am unable to agree with the views of the Chief

Minister expressed in this regard. Practically, in view of the rise in the prices and the economic position of the country and other things. the life of the common man has become so miserable.

In regard to wheat, it has become a scarce commodity. Not only in the City, even at my Eluru Constituency, there is much scarcity for wheat We are supplied only 10,000 tones of wheat. whereas our wheat consumers are more. When we are suppling 3 lakh tonnes of rice to the Central Government, why cannot you try for the increased quota for us as far as the wheat is concerned, especially when there are several wheat consumers in the State? Let Government of India supply suffiicent wheat to our State for that purpose, let our Government take suitable steps.

Secondly. unless statutory rationing is introduced in Visakhapatnam, Vijayawada and Hyderabad, etc., by June or July, I do not know what is going to happen. Kerosene oil has become a scarce commodity. Oils, pulses and several essential commodities have bec me scarce commodities and the Government must immediatly look in to the matter and statutory rationing should be introduced in Visakhapatnam, Vijayawada, Hyderabad and other places where it is necessary. Unless you have the statutory rationing, these fair price shops are not going to help or solve the problem to any extent, Keeping in view our ecodomic set up, the rise in prices of all essential commodities and other factors, I hope atleast by now, the Government wolud introduce statutory rationing in our State. Thank you, Sir.

6.50 p.m. శ్రీమతి బి. కళావతి (మాడుగుల):—అధ్యక్షా, ఈ నాడు దేశంలో ఆహార పరిస్థితి ఎంత కష్టంగా ఉందో ప్రభుత్వం ఎటువంటి సదుపాయాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారో మనకు తెలిసినదే. విశాఖపట్టణం జిల్లా గురించి కొన్ని మాటలు చెప్పదలచుకున్నాను విశాఖపట్టణం జిల్లా నాలుగు సంవత్సరాలుగా పంటలు నష్టపోతూ ఉంది. విశాఖపట్టణం జిల్లాలో ప్రజలకు సమయానికి పెట్టుబడి, నీరు, మంచి విత్తనాలు, ఎరువులు సప్లయి చేసినట్లయితే అక్కడ పండే పంట విశాఖపట్టణం జిల్లా ప్రజలకు కనీసం మూడు మాసాలు కూడా సరిపోదు. అందువల్లనే ఆ జిల్లా డెఫిసిట్ జిల్లాగా ఉండిపోయింది. వర్షాలు లేకపోవడంవల్ల సరైన సమయంలో సరైన క్వాంటిటీలో ఎరువులు సప్లయికాకపోవడంవల్ల అక్కడ పంటలు చాలా దెబ్బ తిన్నాయి. విశాఖపట్టణం జిల్లాలో 3.8 లక్షల ఎకరాల భూమి కల్టివేట్ చేసుకోడానికి సదుపాయం కలిగి ఉండగా వర్షాలు లేక 2.4 లక్షల ఎకరాలలో మాత్రమే ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. అందులో 1.2 లక్షల ఎకరాలలో పంటలు లేక నష్టపోవడం జరిగింది. మొత్తం 90 వేల ఎకరాలలోనే పంట రావడంవల్ల ఆహార పరిస్థితి మరింత అధ్వాన్నమైన పరిస్థితిలో ఉందని మనకు తెలుస్తూనే ఉంది. 25 శాతం కూడా బాగా పండలేదు. మాకు రిలీఫ్ వర్క్స క్రింద 10 లక్షల రూపాయలు, త్రాగే నీటి సరఫరా క్రింద 1.5 లక్షల రూపాయలు సప్లయి చేశారు. విశాఖపట్టణం జిల్లాలో 600 గ్రామాల వారికి త్రాగే నీరు లేకుండా బాధపడుతున్నారు కాబట్టి కనీసం 25 లక్షలనైనా మంజూరు చేయాలని కోరుతున్నాను. మాకు రెండు రిగ్గులు సప్లయి చేశారు. ఇంకా వర్క్ ప్రారంభం

కాలేదు. వర్క్ ప్రారంభమైనా ఇంతలోకే జూన్, జూలై మాసాలు రావడం, వర్షాలు పడ్డాయని వర్క్ ఆపుచేయడం, తరువాత సంవత్సరం కూడా అదే విధమైన పరిస్థితులు రావడం జరుగుతోంది. కనుక పూర్తి మొత్తం శాంక్షన్ చేసి వర్షాలు పడిన తరువాత కూడా వర్క్ కంటిన్యూ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు పంటలుపోవడం మూలంగా గ్రామాలలో లేబరుకు సరైన పనులు లేకపోవడంవల్ల వారి పర్చేజింగ్ కెపాసిటీ తగ్గిపోయింది. గ్రామాలలో వారికి సరైన పని కల్పించి పర్చేజింగ్ కెపాసిటీ పెంచి రోజుకు రు 3-4 లైనా దొరికేట్లు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మునిసిపాలిటీలలోను మేజరుపంచాయితీలలోను రేషనింగ్ ప్రవేశపెట్టి చిన్న గ్రామాలలో ఇన్‌ఫార్మల్ రేషనింగ్ ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. మార్చి నెలలో 2,500 టన్నులు మాత్రమే సప్లయి చేశారు. ఏప్రిలులో 3,500 టన్నులు సప్లయిచేస్తాం అన్నారు. రేషనింగ్ ఉన్న రోజులలో 200 చవక దుకాణాలు ఉండేవి. ఇప్పుడు 85-90 మాత్రమే ఉన్నాయి. అందుచేత ఈ చవక దుకాణాలు కనీసం 150 నుంచి 200 వరకైనా పెంచాలని కోరుతున్నాను. రెండు మూడు సంవత్సరాల క్రితం 6 వేల వరకు సప్లయి చేస్తున్నారు. ఇప్పుడు 3500 టన్నులు మాత్రమే సప్లయి చేస్తామనడంవల్ల ఏ మాత్రం సరిపోదు. విశాఖపట్టణం జనాభా దినదినం పెరుగుతోంది. అందువల్ల కనీసం 7 వేల నుంచి 8 వేలవరకు సప్లయి చేయాలని కోరుతున్నాను. విశాఖపట్టణానికి 3 వేల బస్తాల గోధుమ కావలసి ఉంది. 300 బస్తాలు మాత్రమే సప్లయి చేస్తున్నారు. కావలసిన అవసరాలలో 10 శాతం మాత్రమే సప్లయి చేస్తున్నారు. ఎక్కువగా సప్లయి చేయాలని కోరుతున్నాను. సరైన సమయంలో పనులు లేక లేబరు ఎక్కువగా గ్రామాలనుండి పట్టణాలకు మైగ్రేట్ కావడం మూలంగా అక్కడకూడా పనులు లేకపోవడంతో చాలా నిరాశకలిగి ఆందోళనలకు తయారు అవుతున్నారు. కనుక వారిలో నిరాశపోయి బ్రతకడానికి వీలుగా గ్రామాలలోనే వారికి పనులు కల్పించినట్లయితే పట్టణాలకు మైగ్రేషన్ కూడా తగ్గుతుంది. ప్రతి సంవత్సరం తాత్కాలిక చర్యలు తీసుకునే బదులు శాశ్వత నివారణోపాయాలు తీసుకునేట్లు చూడాలని అక్కడ ఉన్న నదులపై ఆనకట్టలు కట్టాలని అండర్ గ్రౌండ్ వాటర్ సర్వే చేయించి దాని ద్వారా వ్యవసాయం చేసుకోడానికి అవకాశం ఉంటుంది. కనుక ఆ సదుపాయం కలిగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా సమస్య పెద్దది, సమయం కొద్దిది. మాకు సర్క్యులేట్ చేసిన నోట్‌లో బేసిక్ పాలసీలలోనికి వెళ్ళకుండా ఉంటే బాగుండేది. బేసిక్ పాలసీలలోకి వెళ్ళి ఎటెన్షన్ డైవర్టు చేయడం జరిగింది. మేము మొదటినుంచి చెబుతున్నాం. ఈనాడు భారతదేశంలో ధరలు పెరగడం, ఆహార కొరత ఏర్పడడం అనేది దేశ వ్యాపితమైన, ప్రపంచ వ్యాపితమైన సమస్య అనేది అవాస్తవికమైన విషయం, ప్రపంచ దేశాలలో పెట్టుబడిదారీ ఆర్థిక విధానం కొనసాగుతున్న సందర్భంలో ఇది ఆ విధానంయొక్క సహజ లక్షణం. ప్రపంచ పెట్టుబడిదారీవిధాన అతి తీవ్రమైన సంక్షోభంలోపడి ఉండడం, దాని ఫలితంగా ధరల పెరుగుదల, ఆహార కొరత మనలను ఎదుర్కొంటున్నది. సామాన్య కార్మికులు జీతాలు ఎక్కువ కావాలి అంటున్నారు కనుక ఎక్కువ అవుతున్నది

అంటారు దానికి దీనికి సంబంధంలేదు నేను కొంచెం అంకెలు చెబుతాను ఖాద్యపు నూనెల పరిశ్రమలో కార్మికులకు రు. 404 లక్షలిస్తే ఎక్సైజ్ రు. 749 లక్షలు. పంచదార పరిశ్రమలో కార్మికులకు ఇచ్చేది 2339 లక్షలైతే ఎక్సైజు లెవీ క్రింద ప్రభుత్వం తీసుకునేది రు. 4972 లక్షలు పొగాకు పరిశ్రమలో కార్మికులకు రు. 1164 లక్షలు ఇస్తే ఎక్సైజు క్రింద రు. 18694 లక్షలు ఇస్తున్నారు. అగ్గిపెట్టెల పరిశ్రమలో కార్మికులకు ఇచ్చేది రు. 369 కోట్లు ఐతే ఎక్సైజు క్రింద రు. 1549 లక్షలు తీసుకుంటున్నారు సిమెంటు పరిశ్రమలో రు. 1773 లక్షలు కార్మికులకు ఇస్తున్నారు. ఎక్సైజు 3555 లక్షల రూపాయలు. ధరలు పెరగడానికి కారణం కార్మికుల జీతాలు పెంచడంకాదు, ప్రభుత్వం విస్తారంగా వినిమయ వస్తువులపై విధిస్తున్న పన్నులే కారణమని తెలుస్తుంది. ఇంకా నోట్ల సంగతి లేదు. అది మరీ అధ్వాన్నంగా ఉంది. 1970 లో డిపాజిట్లతో కలిపి రు 10066 కోట్లయితే 1972 లో రు 13362 కోట్లు ఈ రకంగా నోట్ల ముమ్మరం పెరుగుతోంది ఒక కమిటీ అంచనాప్రకారం బ్లాక్ మనీ 1970 నాటికే రు 2350 కోట్లు. ఇంకా దొంగనోట్లు చేర్చవలసి ఉంది. మన ఆర్థిక విధానం ప్లాన్డ్ కాదు, అన్‌ప్లాన్డ్, ఎనార్కిక్ విధానం

7.00 P.M. వాస్తవం చెప్పాలంటే యిప్పుడున్నటువంటి ఆర్థిక వ్యవస్థలో ఏ చిట్కా చేసినా ధరలు తగ్గుతాయనిగాని ఆహార సమస్య పరిష్కారం ఔతుందనిగాని నమ్మకం బొత్తిగా లేదు. ఈ వ్యవస్థ మారేవరకు అది సాధ్యం కానేకాదు దానికి తక్షణ చర్యలు నేను ప్రతిపాదించేవి ఏమంటే ప్రభుత్వం 6 లక్షల టన్నుల టార్గెటు పెట్టుకుని దాదాపుగా సేకరించారు అదనంగా సేకరించబోయే వాటితో కలిపి 8 లక్షల టన్నులు సేకరించి అందులో 3 లక్షల టన్నులు సెంటరుకు యిస్తే మన రాష్ట్రానికి 5 లక్షలు సరిపోతాయనుకుంటున్నారు. అది అవాస్తవమైన మాట, గట్టి ధాన్యాలు 15 లక్షల టన్నులు గవర్నమెంటు చేతిలో ఉంచుకుంటేగాని రానున్న రోజులలో జనానికి అందించే వీలు ఏర్పడదు. ఇప్పుడున్న రేషను షాప్సు 14,000 అంటున్నారు అవి చాలవు. 23,000 గ్రామాలకు 14,000 చాలవు సగానికి సగం పట్టణాలలో ఉన్నాయి ప్రతిగ్రామంలో చౌకడిపో తెరవాలి. ఇప్పుడు నిర్ణయించిన ధర ప్రకారం కొనడానికి ప్రజలలో కొనుగోలు శక్తి లేదు. గవర్నమెంటు సబ్సిడీ యిచ్చి కిలో రూపాయి చొప్పున బియ్యం, 75 పైసలకు జొన్నలు అమ్మించే ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. దీనితోపాటు ధాన్యం మొత్తం సేకరించాలి. ఈ లెవీ సిస్టం పూర్తిగా మారాలి. ఒక కారు పంట పండే తరి 15 ఎకరాలువరకు రెండు కార్లు తరి భూమి 10 ఎకరాలవరకు ఉన్నటువంటి ప్రతి రైతును వదిలి ఆ పైన ఉన్నవారినుంచి వ్యవసాయ ఖర్చులకు కుటుంబ ఖర్చులకు పోను మొత్తం ధాన్యాన్ని గవర్నమెంటు నిర్బంధంగా ప్రొక్యూరు చేయవలసినదిగా కోరుతున్నాను. తక్కినది మార్కెటులో తీసుకోవలసి ఉంటుంది. మొత్తం ధాన్యం వ్యాపారాన్ని గవర్నమెంటు స్వాధీనం చేసుకోవలసి ఉంటుంది ఈ రకంగా చేసుకుంటే నిలువలు చేతికివస్తాయి. ఏదయినా ధరలను కంట్రోలు చేయాలంటే ప్రభుత్వం చేతిలో సరుకు ఉన్నంత మాత్రాన సరిపోదు. ఉత్పత్తి

సాధనాలు కూడా ప్రభుత్వం చేతిలో లేకుండా సరుకును మార్కెట్టులోకి వదిలితే ప్రయివేటు వ్యక్తుల పోటీకి తట్టుకోవడం కంట్రోలు ధరలకు అమ్మించడం అసాధ్యం అయిపోతుంది. విదేశీ సామ్రాజ్య గుత్త పెట్టుబడారుల ఉత్పత్తి సాధనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూస్వామ్య విధానం రద్దు చేసినప్పుడే సాధ్యం అవుతుంది. అంతవరకు నేను చెప్పిన తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri A. Sriramulu :—Sir, there is not even one Minister here. The Treasury Benches are vacant.

Sri V. Srikrishna :—One must be present here.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇక్కడ ఒక్క మినిష్టరు కూడా లేకపోవడం శోచనీయం.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరలు ఆహారధాన్యాల ధరలు పెరుగుదల రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే. సామాన్య మానవుడు ఎంత నిజాయితీతో న్యాయమైన సంపాదనతో బ్రతకాలంటే అసాధ్యం. ఈ సమాజంలో ఉన్న ఆర్గనైజ్డు సెక్షన్సు ఏవైతే ఉన్నాయో అవి మాత్రం అనేక రూపాల ఆందోళనచేసి పోరాటాలుచేసి కాస్తయినా ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆదాయం సాధించుకుని యిబ్బందులు తొలగించుకోగలుగుతున్నారు. అధిక ధరలను ఆసరా తీసుకుని దళారులు విపరీతంగా లాభాలు సంపాదిస్తున్నారు. రోజు రోజుకు వారి దగ్గర డబ్బు పెరుగుతున్న సంగతి అందరికీ తెలుసును. కాని పల్లెటూర్లలో ఉన్నవారు, పట్టణాలలో అట్టడుగున ప్రజానీకం వ్యవసాయకూలీలు పేద రైతులు బ్రతకడం దుర్భరంగా తయారు ఔతున్నాయి. ఇది యిలాగే కంటిన్యూ అయితే కొద్ది రోజులలో ప్రజాస్వామ్యం మీదనే విశ్వాసం ఈ వర్గాలవారికి పోతుందనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు పొంచి ఉన్నవి. వాటికి అవకాశం యిచ్చినవారం అవుతామని హెచ్చరిస్తున్నాను. "It is not a phenomenan in Andhra Pradesh State, as part of the international and national problem, we cannot but share some difficulties here also." అని చెప్పడం జరిగింది. అది నేషనల్ ప్రాబ్లెం అన్నప్పుడు చీఫ్ మినిస్టర్స్ అందరూ కలసి సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఈ నేషనల్ ప్రాబ్లెముకు సాల్వ్ చేయవలసిన బాధ్యత మన ముఖ్యమంత్రిగారిమీద ఉంది. వారు సరియైన రోలు ప్లే చేస్తారని ఆశిస్తున్నాం. ఇంటర్ నేషనల్ ఫినామినా అని పదే పదే చెబుతున్నారు. అయితే భారత దేశం సోషలిస్టు సమాజ నిర్మాణానికి కంకణం కట్టుకున్నది కనుక సోషలిస్టు దేశాలవైపు చూడాలి. సోషలిస్టేతర ప్రపంచంలో జరుగుతున్న దానిని వరల్డ్ ఫినామిన్‌గా చెప్పడం న్యాయం కాదు. సోషలిస్టు దేశాలలో ధరలు స్థిరంగా ఉన్నాయి. నరసారెడ్డిగారు బల్గేరియా వెళ్ళివచ్చారు. నేను రెండు మూడు మాసాల క్రితం సోవియట్ యూనియన్ పోయే అవకాశం కలిగింది. ఐక్యరాజ్యసమితి రిపోర్టులు యిచ్చినవి. సోషలిస్టు దేశాలలో ధరల పెరుగుదల

ఏ మాత్రం లేదని స్పష్టంగా చెప్పడం జరిగింది. వాటినిచూసి అధ్యయనం చేసి అమలు పరచడానికి ప్రయత్నం జేయాలి ధరలు పెరుగడానికి బ్లాకుమార్కెటు దారులు, దొంగనిలవదారులు, బ్లాక్‌మనీ ఉన్నవారు కారకులు అని ప్రధానంగా మనవి చేస్తున్నాను. ఇతర కారణాలుండవచ్చును. కాని ఏరు ప్రధాన కారకులు. వీరంతా సరుకు దొరకకుండా చేసి లాభాలు సంపాదించారు. నాణ్యమైన సరుకులో నాసిరకం సరుకు చౌక సరుకు విషపూరిత సరుకు కల్తీచేసి ప్రజలకు అమ్మి అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. ఎంతవరకు బ్లాకుమార్కెట్టు దారులను కల్తీ వ్యాపారస్థులను దొంగనిలవదారులను అరికట్టలేమో అంతవరకు ఏ మాత్రం ముందుకు పోలేము. ఈ సందర్భంలో నిలవదారులను పట్టుకొనడానికి హెల్తు మినిస్టరు, ప్రభుత్వం తీసుకున్న చర్యలకు అభినందించుతూ అదేవిధముగా సంఘద్రోహులను కూడ పట్టుకోవాలి అని చెపుతున్నాను వీరిని ఉగాది సందర్భంలో విడిచిపెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? వారిమీద ఖచ్చితమైన చర్యలు తీసుకోవలసి ఉంది. సేకరణ, రవాణా, పంపిణీ పూర్తిగా ప్రభుత్వపరం చేసుకుంటేతప్ప సాధ్యం కాదు. దీనితోపాటు బ్లాక్ మనీని ద్రవ్యోల్బణాన్ని అరికట్టకుండా ఎంత ప్రయత్నం చేసినా గొంగళిలో తింటూ వెంట్రుకలు లెక్కపెట్టుకున్నట్లుంటుంది కాని సమస్య పరిష్కారం కాదు. ఈ మధ్య పత్రికలో వచ్చింది సెంట్రలు గవర్నమెంటు గోధుమల విషయంలో తీసుకున్న నిర్ణయం యింకా పరిస్థితులను విషమింప చేసేదిగా ఉంది ప్రొక్యూరుమెంటుకు 6 లక్షల టన్నులు టార్గెటు పెట్టుకుని 5న్నర లక్షల టన్నులు సేకరించారు మళ్లా ప్రొక్యూరుమెంటుకోసం ప్రొడ్యూసరులెవీకోసం రకరకాల డీలర్సును ఏర్పాటు చేస్తున్నారు. తగిన అజ్మాయిషీ లేకపోతే వారు వెనుకనిరి ధాన్యం అమ్ముకుని కమీషను పొందడం జరుగుతుంది ఇకముందు అట్లా జరగకుండా చూడాలి, ఖచ్చితమైన ఏర్పాట్లు చేయాలని ఒక ఎకరంనుంచి మూడు ఎకరాల వరకు విడిచిపెట్టాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె రంగదాసు — అధ్యక్షా, మన ప్రభుత్వం పేపర్లు కొన్ని టేబిలు మీద పెట్టింది దానిప్రకారం ఖరీఫ్‌లో వసూలుచేసిన ధాన్యం దానికి ఫిక్సు చేసిన రేట్సుకంటే యిప్పుడు దాదాపు క్వింటాలు ఒక్కంటికి 30 రూపాయలనుంచి 35 రూపాయలవరకు పెరిగిన సంగతి ప్రభుత్వ దృష్టికి వచ్చేఉంటుందనుకుంటాను కాని యిందులో 13 రూపాయలనుంచి 17 రూపాయల వరకు మాత్రమే పెరిగినట్లు వ్రాశారు ఏ మార్కెటుకువెళ్ళి చూసినా 100 నుంచి 115 రూపాయలుండేవి మార్కెట్టులో 30-35 రూపాయలు ధర పెరిగింది. ఇంకా కొన్ని రోజుల తరువాత 5-10 రూపాయలు పెరగడంలో సందేహం లేదు.

7.10 P.M. వసూలు చేసిన ధాన్యమును ఎలాంటిలోటు లేకుండా ప్రజలకు పంపిణీ చేయగలుగుతామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చుట చాల సంతోషించదగినదే తక్కువ పడినా మిగులు ప్రాంతాలనుంచి తెప్పించి ఇవ్వగలుగుతాము అనే ఉద్దేశ్యముతోనే వారు అట్లా చెప్పివుండవచ్చును. ముఖ్యమంత్రిగా వారు ఆ వాగ్దానము చేశారు. కాబట్టి బియ్యము విషయంలో తరుగుదల వుండదని ఆశించవచ్చును. ఉగాది

పండుగ రోజున పిండివంటలు చేసుకోడానికి గతములో పరిస్థితి ఎట్లా వున్నా గోధుమపిండి జంటనగరాలలో కూడా దొరకలేదు. పండుగకు పూర్వము కిలో నాలుగు రూపాయలు అయినా దొరికేది. పండుగకు సూపరుబజారులో గాని ఓపెన్ మార్కెటులోగాని లభించలేదు. సాంప్రదాయ ప్రకారము పండుగ చేసుకోనాలన్న రోజున కూడా గోధుమలు గాని, గోధుమపిండి గాని, యివ్వలేని స్థితిలో పడిపోయాము. చక్కెర ఫిబ్రవరి కోటా పూర్తిగా యిచ్చినట్లు మంత్రి గారు యిచ్చిన నోట్‌లో చూపించారు. 200 క్వింటాల్స్ చక్కెర ఇవ్వవలసిన తాలూకాకు 4, 5 రోజుల క్రితము 100 క్వింటాల్స్ పంపిణి జరిగినట్లు తహశీల్దారు చేసిన అలాట్ మెంటు ప్రకారము చెబుతున్నాము. కొల్హాపూర్ తాలూకాకు గత నెల 180 క్వింట్యాల్స్ యిస్తే ఈ నెల 100 క్వింటాల్స్ మాత్రమే యిచ్చారు. కేంద్ర ప్రభుత్వము 7000 టన్నుల యిస్తే దానికి మరొక 4000 టన్నుల చక్కెర కలిపి మొత్తము 11,000 టన్నుల చక్కెరను సక్రమముగా పంచిపెట్టామని ఈ నోట్‌లో చూపించారు. కాని అది ఎక్కడా చేరలేదు. హైదరాబాదులో కిలో చక్కెర రు. 4 లకు అమ్ముతున్నారు. పల్లెలలో రు. 5 లకు కొంటున్న విషయము అందరికి తెలుసు. బహుశా ప్రభుత్వ దృష్టికి వచ్చినా రానట్లుగా వుంటే చెప్పలేము. ఇక కిరసనాయిల్ డబ్బా ఖరీదు రు 30 లు వుంది. రు. 15, 16 లు వుండవలసిన డబ్బా రు. 30/- ల వరకు పెరిగింది. డీసెల్ ఆయిల్ లీటరు రు. 1·05 పైసలకు యివ్వవలసివుంటే ఈ రోజున ఏ పంప్ దగ్గరకు వెళ్లినా 50 లీటర్ల కంటె ఎక్కువ పోయరు. దానికి కూడా రు. 1.30 ల నుంచి 1,50 ల వరకు ధరవున్నది. 50 లీటర్ల డీసెల్ ఆయిల్‌తోపాటు 5 లీటర్ల మోబిల్ ఆయిల్ టిన్ ఇస్తారు. ఇది రు. 17 లు వుండేది రు. 27 లు తీసుకొనే వారు నెల క్రితము వరకు. కాని ఈ రోజున ఇందిరాగాంధీ ప్రభుత్వ ధర్మమా అని రు. 55 లు అయినది. ప్రపంచములో ఇంత హెచ్చుగా పన్నులు పెంచే దేశము వుందా అనేది ఆలోచించవలసిన విషయము. సామాన్య రైతాంగము ఉపయోగించే వస్తువులపైన ఇంత బ్రహ్మాండమైన పన్నులు వేసి బ్లాక్ మార్కెటు చేసే దానికి అవకాశము కల్పిస్తూ క్లీన్ అడ్మినిస్ట్రేషను నడిపిస్తాము, ప్రజలకు చక్కని పరిపాలనను ఇస్తాము అంటే ఏ పసిపిల్లలో నమ్మాలి తప్ప ఏమాత్రము పరిజ్ఞానము వున్నవారైనా నమ్మడానికి వీలు వుండదు. ఇక పల్సస్ విషయము మన చేతులలో లేదు. మేము విడిచిపెట్టాము అన్నారు. కేంద్రప్రభుత్వము కోటా ఇచ్చేది కాదని అన్నారు. దానిపైన మన కంట్రోల్ లేదు అన్నారు. ఈ ప్రభుత్వము యివ్వకపోయినా ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్ళినపుడు అయినా కేంద్రముతో విచారిస్తాము అనే మాట కూడా నోట్ లేదు. ప్రభుత్వము బాధ్యత తీసుకోకపోతే యింక ఎవ్వరు తీసుకోవాలి? ఎవరి నుంచి యిది సాధ్యమవుతుంది? అన్ని రంగాలలో సక్రమముగా పరిపాలన సాగిస్తాము, క్లీన్ అడ్మినిస్ట్రేషన్ నడిపిస్తాము అనే వారే బాధ్యత తీసుకొనకపోతే ఇంక ఎవరు తీసుకొంటారు? కూడు, నీరు విషయములోనే బాధ్యత తీసుకొనకపోతే ఇంక ఏమి బాధ్యత తీసుకొంటారు? ఎన్నికల టైములో ఓటర్లకు అది చేస్తాము, ఇది చేస్తాము అని మేము చెప్పినట్లుగా

బాధ్యత తీసుకొన్న ప్రభుత్వము చేస్తామని మాటలు చెబితే లాభములేదు. నిర్బంధముగా ప్రొక్యూర్ చేసి ధాన్యాన్ని నిలువ చేయగలుగుతామనే భావముతో రేట్సు నిర్ణయించారు తాబికి రబీ వడ్లకంటే 15, 16, 17 రూపాయలు తక్కువ నిర్ణయించారు కరెంటు యిస్తున్నారా అంటే అది కూడ లేక చేలు ఎండిపోతున్నవి ఇందిరాగాంధీ పుణ్యమా అంటూ ఆయిల్ దొరకడములేదు. ఎరువులు నామరూపాలు లేకుండా చేశారు. రైతులు 10 ఎకరాలకు ఒక ఎకరం కూడ పండించుకొనలేని పరిస్థితులలో తక్కువ ధర నిర్ణయిస్తే ప్రొక్యూర్ మెంట్ ఎట్లా యివ్వగలుగుతారు? ఈ రేట్ల విషయములో పునర్విమర్శ చేసి కనీసము రబీ రేట్లు అయినా యిస్తే న్యాయము చేసినట్లవుతుంది రగడా పెట్టుకొనకుండా ప్రొక్యూర్ చేయడానికి వీలుంటుంది ఏమి సోషలిజమ్ తీసుకువస్తారో కాని ప్రజలు అన్నమును కోరుతున్నారు సున్నమును కోరడం లేదు. వీలైనంత వరకు ఎక్కువకు ఎక్కువ అహారధాన్యములను ప్రభుత్వము ప్రోగుచేసి ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ప్రజలకు సప్లయిచేసి కాపాడాలి. లేకపోతే వచ్చే సమావేశము నాటికి మన పరిస్థితి ఏమిటో చెప్పలేము అందువల్ల దయచేసి సక్రమముగా ఆహార సమస్యను పరిష్కరిస్తారని విశ్వసిస్తూ శలవు తీసుకొంటున్నారు.

శ్రీ ఎ. భాస్కరరావు —అధ్యక్షా, అధిక ధరలనేది క్రానిక్ డిసీజ్ క్రింద తయారైనది. జాతి పరిస్థితులు, అంతర్జాతీయ పరిస్థితులు దోహదము చేస్తున్నవని సర్వత్రా వినిపిస్తున్నది కాని ఈ ధరల పెరుగుదలను అరికట్టడానికి కొన్ని చర్యలు స్థానికముగా తీసుకొంటే నివారించబడతాయి అని అభిప్రాయపడుతున్నాను. ప్రొక్యూర్ మెంటు మీద యిచ్చిన శ్రద్ధ డిస్ట్రిబ్యూషన్ మీద ఇవ్వనందున చాలా విచారముగా వున్నది మెట్ట ప్రాంతాలలో ధాన్యము పండనిమాట వాస్తవమే, తరుగు ప్రాంతాలు వున్నవి. అయితే ధాన్యము పండే చోట్ల కూడా ఈ రేటు ఎందుకు ఎక్కువగా పెరుగుతున్నది, పెరుగుతున్న దానిని ఎట్లా అదుపులో పెట్టాలనేది కొంచెము ఆలోచన ప్రభుత్వానికి వుండాలని మనవి చేస్తున్నాను ప్రొక్యూర్ చేసిన ధాన్యమును తరుగు ప్రాంతాలకు తరలించడము అవసరమే. అధికోత్పత్తి జరిగినపుడు మిల్లర్స్ నుంచి, ప్రొడ్యూసర్స్ నుంచి ఎక్కువ సేకరించడములో తప్పు లేదు. కాని పంట పండే ప్రాంతాలలో అందరూ రైతులే అన్నట్లు, అందరికి పొలాలు వున్నట్లు, అందరి దగ్గర ధాన్యము వున్నట్లు అభిప్రాయపడి వారికి సప్లయిచేయడములేదు. ప్రొక్యూర్ మెంటు యివ్వగా మిగిలిన ధాన్యము అంతో ఇంతో అది వుంటే అధికధరలకు దొరుకుతున్నది కాని మామూలు ధరలకు లభించదనేది నగ్న సత్యము. తరుగు ప్రాంతాలకు సరఫరా చేసే సందర్భములో ఎక్కడయితే ప్రొక్యూర్ చేస్తున్నారో అక్కడ కూడా రేటు
7-20 P.M. పెరగకుండా చూడమనేది ప్రధానము. ఈ విధంగా చూస్తే ఎక్కడ ఇరిగేషన్ సోర్సెస్ వున్నాయో అక్కడ కూడా ధాన్యం ధరలు పెరుగుతున్నాయంటే అది హాస్యాస్పదం. పంపిణీ విధానంలో ఒక పద్ధతి లేకపోవడంవల్ల ఇది జరుగుతున్నది తప్ప మరొక కారణం లేదని మనవి చేస్తున్నాను. ప్రొక్యూర్ మెంటు చేసే చోట. అక్కడ 5 వేల జనాభా వుండనివ్వండి, వెయ్యి జనాభా వుండనివ్వండి, అక్కడి రైతులను మినహాయించి, కొనుగోలుదార్లు ఎంతమంది వున్నారో లెక్క వేసి,

వారికి రోజు వారి అవసరం ఎంత వుంటుందో చూసి ఆ ప్రకారం సంవత్సరానికి అక్కడ ఎంత ధాన్యం అవసరం వుంటుందో లెక్కవేసి ప్రొక్యూర్ చేసిన దాని నుండి ఆ ధాన్యాన్ని మినహాయింపు చేసి, అక్కడే వుంచి ఆ ధాన్యాన్ని సహకార వ్యవస్థ ద్వారా కాని, డీలర్స్ ద్వారా కాని అక్కడే మిల్లింగ్ చేసి అమ్మితే ధరలు పెరగడానికి అవకాశం వుండదు. పంటలు పండే ప్రాంతంలో ఆ పద్ధతి అవలంబించాలి. దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. మొన్న ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతూ 6 లక్షల టన్నులే కదా మేము ప్రొక్యూర్ చేస్తున్నది. మిగిలినదంతా గ్రామాలకే వదిలివేస్తున్నాం. అక్కడ ఆహారధాన్యాలు దొరుకుతాయి కదా అన్నారు. ఆహారధాన్యాలు దొరికితే దొరకవచ్చు కాని ఏ రేటుకు దొరుకుతున్నాయనేది చూడాలి. తరుగు పండే ప్రాంతాలలో అధిక ధరలు యిచ్చి కొనే పరిస్థితి వేరు. పండే చోట కూడా అధిక ధర యిచ్చి కొనే పరిస్థితి వుంటున్నది. ఇక్కడ ధాన్యం అందించటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనక్కరలేదు. మల్టిపర్పస్ సొసైటీలు వున్నాయి. కేవలం క్రెడిట్ బిజినెస్ తప్ప వేరే బిజినెస్ లేదు. కార్యక్రమాలేమో అనంతంగా వున్నాయి. రైస్ పండే చోట రైస్, జొన్న పండేచోట జొన్న ఆగ్రామానికి అవసరమైనంత, ప్రొక్యూర్ చేసే దానిలో మినహాయించి ఆ సొసైటీకి యిచ్చి ఆ సొసైటీ దగ్గర వుండే రెండు, మూడు వేల రూపాయలతో ఈ వ్యాపారం రొటేట్ చేస్తూ వుంటే స్థానికంగా రేట్లు పెరగవు, అటువంటి ఏర్పాట్లుచేయాలి. అలా చేయకపోతే రాష్ట్రంలో ప్రమాద పరిస్థితులు వస్తాయని స్పష్టం చేస్తున్నాను. ట్రేడ్ నేషనలైజేషన్ అన్నారు. దానిని కేంద్రమే వదులుకొన్నట్లు నిన్న ఇవాళ పత్రికలలో వస్తున్నది. కేంద్రమే వదులుకుంటే రాష్ట్రాలు దాని జోలికి పోవు. కేంద్రం పట్టుపట్టినప్పుడే రాష్ట్రాలు దాని జోలికి పోయినప్పుడు కేంద్రం వదులుకున్న తరువాత రాష్ట్రాలు దాని వైపు అసలు పోనేపోవు. దానివల్ల పరిష్కారం అవుతుందా లేదనేది ఒకసారి యింప్లిమెంట్ చేసిన తరువాత తెలుస్తుంది. ఎక్కడ నివారణ చేయడానికి అవకాశం వున్నదో అక్కడ నివారణోపాయాలు వెతక్కుండా మీ అవస్థ మీరు పడండి. మీ కర్మ మీది అనుభవించండి అని చెప్పడం న్యాయం కాదు. పంపకం పద్ధతిలో మార్పులు తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం:—అధ్యక్షా, ధాన్యం పంపకం విధానం గురించి, సివిల్ సప్లయిస్ గురించి దానిని ఈ సెషన్ మొదలయినప్పటి నుండి ప్రతిసభ్యుడూ మాట్లాడుతూనే వున్నాడు. ఆర్థికమంత్రి గారి బడ్జెటు ప్రసంగంలో ప్రభుత్వం అధిక ధరలను అరికట్టడానికి నిస్సహాయస్థితిలో వుందని ఒప్పుకున్నారు. ఇప్పుడు తిరిగి చర్విత చరణం వల్ల పెద్ద ప్రయోజనం వుండదు. ఈ రోజు ఫ్రీ జోన్స్ చేశాము, బెల్ట్ ఎరియాస్ వున్నాయి. అక్కడ కొన్ని రిస్ట్రిక్షన్స్ పెట్టారు. అక్కడకు, ఇక్కడకు తేడా ఎక్కువగా వుంది. ఈ రోజున గోధుమలు కాని, మైదా కాని, అలా కాని మునిసిపాలిటీలలో, కార్పొరేషన్స్‌లో వుండే వారికి ఇన్‌ఫార్మల్ రేషనింగ్ పెట్టి కేజీయో, అరకేజీయో ఇస్తున్నారు. కాని పల్లెటూర్లలో ఒక రోగికి అవసరం వుంది, సప్లయి చేయండయ్యా అంటే ప్రభుత్వం నిస్సహాయత తెలియజేస్తున్నది. ఇప్పుడు బై ఎలక్షన్స్ రాబోతున్నాయి.

ప్రభుత్వం ఈనాడు ఏవస్తువు సక్రమంగా పంపిణీ చేయగలుగుతున్నది. బియ్యంకాని, కిరసనాయిల్ కాని, తిండి గింజలు కాని, పవర్ కాని, ఏమి సక్రమంగా ప్రజలకు అందివ్వగలుగుతున్నది. ఇటువంటి పరిస్థితులలో రేపు బై ఎలక్షన్స్‌కు ప్రజల ముందుకు వెళ్లి ఏమి సమాధానం చెప్పగలుగుతారు. మీ అదృష్ట వశాత్తూ ఈనాడు మిమ్మల్ని ఎదిరించే పార్టీ లేదు కనుక మీరు గెలిస్తే గెలవ వచ్చు. కాని ప్రజలు పడుతున్న బాధలను గురించికూడా మీరు ఆలోచించాలని కోరుతున్నాను. ప్రొక్యూర్‌మెంటు రేటు పెట్టారు. ఈనాడు మీరు పెట్టిన ప్రొక్యూర్ మెంటు రేటు ఏమిటి, కన్స్యూమర్‌కు మీరు ఇస్తున్న రేటు ఏమిటి ? ఓవర్ హెడ్ చార్జీలు ఎంత పెరుగుతున్నాయి ? వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో ఆలోచించాలి. అఫిషియల్స్ ఇంటర్‌వెన్షన్ ఎక్కువయింది. చౌక దుకాణాలు పెట్టారు. కాని అక్కడ గింజలు లేవు. వున్నవి సక్రమంగా పంపిణీ కావడంలేదు. దుకాణదారు ఒక కిలోకు 750 గ్రాములే తూచి ఇస్తున్నాడు అని చెబితే వినేవారు లేరు, చెక్ చేసేవారూ లేరు దొరికిందే చాలునని కన్స్యూమర్ తీసుకువెడుతున్నాడు. 1935 లో ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ పెట్టినప్పుడు అప్పటి ఆసామి స్టేటస్ ఏమిటి, ఇప్పడి ఆసామీ స్టేటస్ ఏమిటి అని చూస్తే ఈనాడు ఆసామి పూరర్ సెక్షన్ యొక్క బ్లడ్ త్రాగుతున్నాడు, మిల్లర్స్ ప్రొక్యూర్‌మెంటు 6 లక్షల టన్నులేకదా అంటున్నారు. మిగిలింది వారు ఓపెన్‌మార్కెట్‌లో ఏ రేటుకు అమ్ముతున్నారు హోల్‌సేలర్ తప్పుడు బిల్లులు వ్రాయించుకొని ట్రాన్స్‌పోర్ట్ చేయించుకొంటున్నాడు. తహశీల్దార్లకు ఒకపర్సెంటు ఇచ్చి ఎక్కువ రేటు ఫిక్స్ చేసుకొని రిటైల్ రేటుకు అమ్ముతున్నారు. చివరకు కన్స్యూమర్‌కు రెండు రెట్లు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారు. గోధుమ ప్రొక్యూర్ మెంటును మెన్ అండ్ మెషినరీ సక్రమంగా లేనందువల్ల సక్రమంగా జరగదు అని కేంద్ర ప్రభుత్వం వదులుకొంటున్నది. రాజగోపాలాచారిగారు కంట్రోల్స్ అవసరంలేదని, ఫ్రీ ట్రేడ్ వుండాలని, అది జరిగినప్పుడే ధరలు పెరగవు అని చెప్పారు మనం లింగ్విస్టిక్ బేసిస్‌తో ఇబ్బందులు పడుతున్నాము. ఇప్పటికైనా మన ప్రభుత్వం కేంద్రంతో సంప్రదించి ఈ దేశంలో ఫ్రీ ట్రేడ్ పెడితే ధరలు తగ్గడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. అలా ఫ్రీ ట్రేడ్ చేస్తే మనమంతా ఒకటేనన్న భావంకూడా మనలో కల్గుతుంది. ఈనాడు మైసూరు వెడుతున్నాయా, ఒరిస్సా వెడుతున్నాయా అనే బాధ లేకుండా. మనలో వుండే విభేదాలు పోగొట్టుకోడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి ఫ్రీ ట్రేడ్ చేయించాలని కోరుతున్నాను. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వున్నామని చెప్పడం కాకుండా సక్రమమైన విధానాలకు, పద్ధతులకు పూనుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

7-30 P.M. శ్రీ సి. హెచ్. కాశయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, ఈ ఆహార ధాన్యాల సమస్య మనలను మన రాష్ట్రాన్ని ఎంత జటిలంగా బాధిస్తున్నదో మనందరకు తెలును. ఈ సమస్యను పరిష్కారము చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము కూడా అధుర్దాగా వున్నట్లు మనకు కనబడుతూ వుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ము

రాష్ట్ర మంత్రివర్గము ఎంత ఆదుర్దాగా వున్నప్పటికి అంత ఆదుర్దా పట్టుదల యీ ప్రభుత్వ యంత్రాంగములో వుందా లేదా అనే సందేహం యీనాడు అందరిలో వుందని మనవి చేస్తున్నాను. కాబట్టి యీనాడు మనకు వున్నటువంటి ప్రభుత్వ వ్యవస్థలో ఎంతవరకు యీ సమస్యను పరిష్కారము చేయగలము అనేది ఆలోచించుకోవలసి వుంది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వాటితో బాటు కరువు భత్యం వేతనాలు పెరగాలని ఆందోళన పెరిగిపోతూ వుంది. ఇది ఒక విషవలయంగా తయారు అయిందని మనకు తెలుసు. అయితే దురదృష్టవశాత్తు యీనాడు ప్రజాస్వామిక విధానాలలో ప్రజలు ఆందోళన చేయకుండా, ప్రజలు మాకు వున్నటువంటి ఆలోచనలు గాని యిబ్బందులుగాని గట్టిగా ఒకసారి చెప్పే వరకు ప్రభుత్వము వాటి గురించి గట్టిగా పట్టించుకునే స్థితి లేదనే భావము దేశములో వుండే ప్రజలలో మేధావులలో కలగడము ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైన విషయమని గమనించాలి. ఈనాడు రాష్ట్రములో వున్నటువంటి పరిస్థితులు చూచినప్పుడు యింకా మన రాష్ట్రములో ప్రశాంతమైన వాతావరణం వుంది. ఎక్కడ కూడా ధరలకు వ్యతిరేకంగా చెప్పుకోదగిన ఆందోళన కనబడడము లేదు. అందువల్ల మనము గాని మన రాష్ట్ర ప్రభుత్వముగాని అధికారులు గాని యిది ఒక పెద్ద సమస్యగా భావిస్తున్నట్లు కనబడడము లేదు. అయితే ముందు ముందు పరిస్థితి ఎల్లా వుంటుందో నిజంగా ధరలు పెరిగితే ప్రజలు దానితో బాటు ధరలు తగ్గడము కొరకు ఆహారధాన్యాల సరఫరా కోసము అలాగే వారికి వున్నటువంటి సమస్యలు పరిష్కారము చేసుకోడానికి ప్రజలు కదులుతారో లేదో ముందు చూడవలసి వుంది. నిజంగా యీ ధరలు పెరగడమువల్ల ప్రజలు బాధపడే పరిస్థితి వస్తే యీ సామాన్య ప్రజలు యిది మనకర్మ అని కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకొని అదే విధంగా పడి వుంటారా లేక పేదవర్గాలనుండి వచ్చినటువంటి యువకులు ప్రజలు యీ ధరలను అదుపులో పెట్టడము కొరకు ప్రభుత్వము యింతో అంతో చేసినప్పటికి, ప్రభుత్వానికి మద్దతు కొరకు ప్రజా వుద్యమాలు తీసుకువచ్చి ప్రభుత్వం చేసే కార్యక్రమాలు సక్రమంగా అమలు పరచడము కొరకు ప్రజలు పూర్తిగా సహకారము యిస్తారేమో చూడవలసి వుంది. గత సంవత్సరములో ప్రతిపక్షాలు సి.పి.ఐ. సి.పి.ఐ (మార్కిస్టు) యింకా కొన్ని సోషల్ ఆర్గనైజేషన్స్ ధరలను అదుపులో పెట్టడము కొరకు ప్రశంసనీయమైన కృషి చేశాయని మనవి చేస్తున్నాను. వారి కృషి ఫలితంగానే గత సంవత్సరములో రైతులకు ఫర్టిలైజర్సు దొరకాయి. బ్లాకుమార్కెటు చేసేవారిని నడి బజార్లో నిలబెట్టి ప్రజలు పంచుకున్న ఘటనలు ఆంధ్ర దేశములో వున్నవి. బహుశ యీనాడు ప్రభుత్వానికి పూర్తి సహకారము అందజేయడము కొరకు ప్రతిపక్షాలు ఆ విధంగా సహకారాన్ని అందజేస్తాయని ఆశిస్తున్నాము. ముఖ్యంగా డిస్ట్రిబ్యూషన్ విషయములో జిల్లా స్థాయిలో అన్ని రాజకీయపార్టీలతో కూడుకున్న ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. కేవలము ఎం. ఎల్. ఎ. సమితి ప్రెసిడెంటు అన్నే గాకుండా ఆ జిల్లాలో వుండే రాజకీయ పార్టీలకు ప్రాధాన్యము యిచ్చి పూర్తి రక్షణ యివ్వాలి. బ్లాకు స్థాయిలో అలాగే అవకాశము యివ్వాలి. ఎక్కడైనా ఏ పార్టీకి సంబంధించిన అతను అయినా ఒక అధికారి మీద కంప్లైయింటు యిస్తే చిన్నచూపు చూడకుండా

వెనువెంటనే విచారణ జరిపి ఆ అధికారి మీద చర్య తీసుకొని పంపిణి విధానము చక్కబరచాలని ఆ విధంగా ప్రజలకు సదుపాయము కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఏ విధంగా చెప్పాలో నాకు అర్థము కావడంలేదు. అసెంబ్లీ మొదలు అయిన నాటినుండి యీ రోజువరకు రేపు కూడా ప్రొసెషన్ వస్తుంది యీ విషయములో— ఈ గ్రుడ్డి ప్రభుత్వానికి చెవిటి ప్రభుత్వానికి, తెలుగులో చెప్పినా అర్థము కావడములేదు, ఏ విధంగా చెబితే అర్థము అవుతుందో నాకు అర్థము కావడములేదు ప్రతిపక్ష స్వపక్ష సభ్యులు అందరు పదే పదే చెబుతున్నప్పటికి యీ ప్రభుత్వానికి అర్థము కావడము లేదు. మేము ఏమి రష్యాలో జర్మని భాషలో మాట్లాడడంలేదు, అచ్చమైన తెలుగు భాషలో మాట్లాడుతున్నాము ఆ భాషలో చెప్పినా అర్థము కాకుంటే ఏదో ఒక సామెత వుంది ఆ విధంగా చెబితే వింటారేమో, ఈ ప్రభుత్వము మంచి మాటలతో వినదు ప్రజలు యీనాడు ఏమి అడుగుతున్నారు, బువ్వ పొట్ట మరి బట్ట పొట్ట యివ్వని యీ ప్రభుత్వము ఎవరికి కావాలి ? ఎందుకు కావాలి ? అందుకే ప్రభుత్వానికి పదే పదే చెబుతున్నాను, పాట్నాలో గుజరాతులలో ఏమి జరిగింది ? అక్కడ ఎందుకు అట్లా జరిగింది ? ప్రభుత్వము ఏమి చేస్తుంది చేతకాని ప్రభుత్వము చేతకాని మినిస్టర్లు, ఎం పి లు వుండి కేంద్ర ప్రభుత్వముతో సరిగా మాట్లాడలేక పోట్లాడలేక ఏది తీసుకురాలేకపోతున్నారు మనకు యిన్ని టన్స్ రైస్, యిన్ని టన్స్ గోధుమలు కావాలని చెప్పలేరా ? అలాగే పంచదార. వెంకటేశంగారు చెప్పినట్లు కంట్రోలు తీసివేస్తే బాగుంటుంది అసలు తిండి గింజలు అన్నీ ఎక్కడ పోయినవి, కావలసినన్ని వున్నాయి, అయితే అన్నీ అండర్ గ్రౌండులోకి పోయినాయి. ప్రభుత్వానికి తెలుసు, బ్లాక మార్కెటు దారులు ఏమి చేస్తున్నారనేది అయినా మన ప్రభుత్వము బ్లాకుమార్కెటు దారులను తెలుగు సంవత్సరాదినాడు వదిలిపెట్టింది. పాపము చాలా కాలము బ్లాకుమార్కెటు చేశారు, దొంగ రవాణ చేశారు, వారిని అక్కడ వుంచడం బాగాలేని ఆనాడు అందరిని వదిలిపెట్టారు ప్రజలు విపరీతంగా బాధలు పడుతున్నారు, మన దేశానికి ఎవరు వచ్చినా యిదే విషయము అడుగుతారు, ఫారిన్ వెళ్ళినా దిగగానే యిదే అడుగుతారు, ఇది చేతకాని ప్రభుత్వము అని ఋజువు చేసుకున్నది మేము ఎంత చేయకూడదన్నా కొత్త సంవత్సరము నాడు వారిని వదిలిపెట్టడం జరిగింది మేము ఎంత వద్దు అన్నా ప్రభుత్వము గోధుమలను తన స్వాధీనము చేసుకున్నది దానితో బజార్లో మంచి గోధుమలు లేకుండా పోయాయి వాటిని పిండి పట్టించి అందులో ఏమి కలిపినాగాని రొట్టె చేసుకోడానికి వీలు లేకుండా వుంది. ప్రభుత్వ దృష్టిలో ప్రజలు యింత దిగజారిపోయారా ? ప్రజలను ఎంతకాలము మోసము చేస్తారు ? యు. పి. లో ఎలక్షన్స్ వున్నాయనే యిక్కడ వుండే షుగరు, బియ్యం, కిరోసిన్ అన్ని అక్కడ చల్లివేశారు, ప్రజలను ఎంతకాలము డార్కులో పెడుతారు ఎలక్షన్స్ వచ్చినప్పుడు మాత్రము బియ్యము యిస్తామంటారు గోధుమలకు ఫ్రీ మార్కెట్ చేయండి, కిరోసిన్

యీనాడు ఒక్క లీటరు కూడా దొరకడములేదు. ఈ చర్చ జరుగుతుంటే యీ హౌస్‌లో బాధ్యత గలిగిన మినిష్టర్లు వుండాలిగదా. ఉదుపు మంటతో యీ ప్రాబ్లం తెచ్చినప్పుడు మినిష్టర్లు వుండాలిగదా, సరైన సమాధానము చెప్పాలిగదా, చల్లగా చల్లా సుబ్బారాయుడుగారు ఏదో సమాధానము చెబుతారు, అట్లా జరిగితే ఎట్లా? ప్రజలు పడే కష్టాలు వారికి తెలియడంలేదు మా నియోజకవర్గాలకు పోయినప్పుడు ప్రజలకు మా ముఖాలు చూపించి మాట్లాడడానికి సిగ్గుగా వుంటున్నది, వారు అడుగుతున్నారు, మీరు అక్కడ ఏమి చేస్తున్నారని, ఊళ్ళలో రేషన్ షాప్స్ వుండవు. రేషన్ షాప్స్‌లో వుండే ధరలకు వస్తువులు దొరకవు, లారీ చార్జెస్ పెరిగిపోయాయి, ఆ ధరలకు అమ్మడానికి లేదని అంటారు అక్కడ దుకాణదారు. ఏది కావాలన్నా బ్లాక్ మార్కెటులో కొనాలి ఇంక వేరేచోట దొరకదు చక్కెర రేషను షాపులలో ఉండదు. వారం రోజులు తిరిగినప్పటికి లేదంటారు. 7-40 p.m.
మనకు కాఫీ, టీ అలవాటువలన తప్పనిసరిగా బ్లాక్ మార్కెటులో కొనాలి మేము పేదల గురించి చెబుతున్నామనేది ప్రభుత్వం గ్రహించాలి ప్రభుత్వానికి వార్నింగు ఇస్తున్నాను మీరు కనుక కె జి. బియ్యం ఒక రూపాయకు పేదలకు ఇవ్వకపోతే ప్రభుత్వం కుర్చీలమీద గద్దెలపయిన కూర్చోలేరు, కారులలో తిరగలేరు, ప్రజలు సహించరని చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా, నేను చెప్పిందే చెప్తాను కూడా రెండు విషయాలు మాత్రం మనవి చేస్తాను. ముఖ్యంగా గోదావరి జిల్లాలో రైస్ ప్రొడ్యూస్ చేసే ఏరియాలో 75 కె. జి. ల బస్తా కుప్పవద్ద రు 72 లకు కొంటున్నారు ఈ ప్రైస్ ఎంత హెచ్చుగా ఉందో దీనివలన తెలుస్తుంది. కోతల కాలంలోనే 72 రూ. లు ఉంటె స్టాకు సీజనులో ఇంకా ధర పెరుగుతుంది. ఈ పరిస్థితి కారణాలు ఏమంటే అమోనియా 80-90 రూపాయలు ఉండె బస్తా యీ నాడు 350 రూపాయలు ఉంది యూరియా బస్తా 90 రూపాయలు ఉండేది ఇప్పుడు 250 రూపాయలు ఉంది కోరమండల్ ఫెర్టిలైజర్సు 28 28, 98 రూపాయలు ఉండేది ఇప్పుడు 180 రూపాయలు ఉంది. దీనిబట్టి 400 రూపాయలు ఇన్‌వెస్ట్ చేసుకొనే రయితు యీ సంవత్సరం 1000 రూ. లు వరకూ ఇన్‌వెస్టు చేయవలసి వస్తోంది. ఎరువులు రేటు పెరగడం వలన ప్రయిసెస్ పెరిగాయి. యీ పరిస్థితులలో ప్రభుత్వం అమ్మపెట్టాపెట్టదు అడుక్కుతినా నివ్వదు అనే ధోరణిలో ఉంది. ఎరువులు రైతులకు సప్లయి చేయలేక పోతున్నది ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వంనుంచి కూడా ఎరువులు రావడంలేదు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం ఆల్టర్‌నేటివ్ చూడాలి. ఇతర రాష్ట్రాలనుంచి ఎవరైనా వ్యాపారస్థులు కాని మరెవరయినా ఎరువులు ఇక్కడకు తీసుకునివచ్చి రైతులకు సప్లయి చేస్తుంటే వారిమీద ఆంక్షలు ఉండకుండా చూడాలి. అప్పుడు మనకు సప్లయి అవడానికి వీలుంది. ఒరిస్సాలో కాని, మధ్యప్రదేశ్‌లో కాని మనకున్నంత ఎరువుల నీడ్ వారికిలేదు. రైతులకు కొంచెంలాభంతోటి వారుఅమ్మడానికివీలుంది. సేల్సుటాక్సు వారు చెక్‌పోస్టులలో వే బిల్లు లేదని ఆటంకాలు కలుగచేస్తున్నారు. అందుకని వారు

ఎవరూ ఒయిట రాష్ట్రాలనుంచి తేకూడదు లీగల్ ఇంప్లిమెన్సు ఉన్నప్పటికి ప్రభుత్వం ఇండైరక్టుగా ఎరువులు ఇతర రాష్ట్రాలనుంచి ఇక్కడకు వ్యాపారులు తెప్పుకుని అమ్మేట్లుగా చూడాలి. చెక్‌పోస్టులో ఉన్న చెక్‌పోస్టులకు ఎరువులు ఎవరైనా తీసుకుని వస్తే వారిని పేపర్లు అడగవద్దు అనే నిబంధన ఉంటే తప్ప యీ విషయంలో సక్సెసు కాలేము. ప్రొడక్షను దెబ్బతింటుంది మొన్న రబి పంటకు ఆకుమళ్లు కూడా పైకి రాలేదు. పందరూపాయలు పెట్టుబడి పెడితే హై యీల్డింగు వెరయిటీకి కూడా ప్రమాదం ఏర్పడిది పెస్ట్సు వస్తే పంటఅంతా నాశనమవుతుంది. బియ్యంకూడా సరిగా సప్లయి కావడంలేదు. కలక్టరు ప్రొడక్షను ఏరియాలలో ఉన్న అగ్రికల్చరల్ లేబరుకు బియ్యం చౌకడిపోలద్వారా సప్లయి చేయడంలేదు. కలక్టరును అడిగితే ప్రొడ్యూసింగు ఏరియాస్‌కు సప్లయిచేయడానికి పర్మిషను లేదంటారు. ఇలాగ కాకుండా ఏరియా అయినప్పటికి అగ్రికల్చరల్ లేబరు ఉన్న చోట్ల చౌకడిపోలు ఎక్కువగా ఓపెన్ చేసి సరమయినధరలకు నిత్యావసర వస్తువులు సరఫరాచేయాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి వి కె. రావు — అధ్యక్షా, ఆహార సమస్య చర్చ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని అనుకున్నాను. దేశం అంతా ఆందోళనగా ఉంది. ఇది మన శాసనసభకు సంబంధించిన చర్చకాదు. అభిప్రాయాలు వ్యక్తపరిచే చర్చ కూడా కాదు. దీనిమీద తీవ్రంగా కృషిచేసి వార్ ఫుటింగు పైన యీ సమస్య పరిష్కరించాలనే దృష్టి ప్రభుత్వానికి ఉంటే కాని లేకపోతే పెద్ద సంక్షోభం, ఆందోళన కలుగుతుంది. యీ రిపోర్టుకూడా అసంపూర్తిగా ఉంది. సక్రమంగా లేదు. ధరలుపెరిగాయి. ప్రభుత్వమే ధరలుపెంచారు. 12 రూపాయలు నుంచి 17 రూపాయలు క్వింటాలుకు పెంచారు. కనుకనే చెక్ పోస్టులు పెట్టాము. ధరలు తగ్గినాయి. ఇంకా యీ సిస్టము రివైజు చేస్తాము. చౌకడిపోలు తెరచాము ధరలు వాచ్ చేస్తున్నాము అంటున్నారు. ప్రభుత్వం చార్జీలు 20 శాతం పెంచారు. ఎలక్ట్రిసిటి వాడేవారికి కిరసనాయిలు అవసరంలేదనే విషయం రిపోర్టులో ఉంది. మనకు ఇప్పుడు సుబ్బారాయుడు గారు సమాధానం చెప్పేది. వారు సమాధానంకంటె ఇక్కడ నోరు నొక్కే పరిస్థితి తెచ్చారు ప్రభుత్వంవారు. ఎందుకు యీ ధరలుపెరుగుతున్నాయంటే డబ్బు విలువ ప్రభుత్వం పడగొట్టింది. కొంతమందివద్ద డబ్బుకేంద్రీకృతమయి ఉంది. డబ్బు విలువ

7-50 p. m. పడిపోయింది. పది రూపాయల ఆదాయం పెరిగినప్పటికి సరుకుల ధరలు కూడా అలాగే పెరగడంవలన ఆ ఆదాయం పెరుగుదల పెరుగుదలగా కనిపించడంలేదు. ఈ పరిస్థితులలో డబ్బు ఎందుకూ పనికిరాకుండా పోతున్నది. మాయదారీ ఆర్థిక విధానం అమలులో ఉంది. యీ పరిస్థితులు పరిష్కరించాలంటే ప్రజలకు ఆహార పదార్థాలు మా నోపలి కారాదు హోర్డర్సు నుంచి తప్పించాలి. హోర్డర్సు ఉన్నంత కాలం, బ్లాక్ మార్కెటీర్సు ఉన్నంతకాలం ఫెయిర్ ప్రైస్ షాపుల్లద్వారా సరుకులు సప్లయి అవడం కష్టం. ఫెయిర్ ప్రైస్ షాపు వరం అనుకొని సామాన్య ప్రజలకు పడుగాపులు పడే పరిస్థితి ఉన్నది. దానిలో ఫెయిర్ లేనే లేదు. దానిలో అక్రమం ఉన్నది. ఈ దుస్థితి అంతటికి ప్రభుత్వమే

కారణం. ప్రభుత్వానికి ఒక పాలసీ లేదు. ప్రభుత్వాని ఒక శక్తి లేదు. ప్రభుత్వం ప్రజల ఉద్యమాన్ని బలపరిచే పరిస్థితులలో కూడా లేదు. ప్రజల ఉద్యమన్ని బలపరిచే పరిస్థితులలో ప్రభుత్వం ఉంటే దేశంలో హోర్డర్సు బ్లాక్ మార్కెటీర్లు జైళ్ల లోకి వస్తారు. యంత్రాంగం అంతా- హోర్డర్సు, బ్లాక్ మార్కెటీర్స్, లాండు లార్డ్సు పెట్టుబడిదారీ చేతులలో కేంద్రీకృతమయింది 1947 లో బ్రిటిష్ వారు పరిపాలించేప్పుడు రూపాయికి 2.14 కిలోలు బియ్యం వచ్చేవి. 1962లో గాంధీగారి ప్రధమ శిష్యుడు నెహ్రూగారి కాలంలో రూపాయికి 1 07 కిలోల బియ్యం వచ్చేవి. లాల్ బహాదూర్ శాస్త్రిగారి కాలంలో అది 500 గ్రాములకు తగ్గిపోయింది. ఇందిరా గాంధీగారు వచ్చేప్పటికి 125 గ్రాములకు వచ్చింది. గుజరాత్‌లో జరుగుతున్న తీవ్ర సంక్షోభం కాని బీహారులో జరుగుతున్న సంక్షోభం కాని ఈ నాడు 200 గ్రాములకు తగ్గిపోయింది. రూపాయికి 100 గ్రాములు తగ్గయిందంటే 1 1/2 రెట్లు తగ్గిపోయింది. ఈ పరిస్థితులలో బియ్యం ఉన్నవి. ఇదే పరిస్థితులలో పంచదార, పప్పులు, నూనె ఉన్నవి. బ్రిటిష్ పరిపాలనలో ఒక ఆవు ఖరీదు 150 రు. లు ఉంటే నెహ్రూగారి కాలంలో 300 రు.లు అయింది. శాస్త్రిగారి కాలంలో 350 రు. లు అయింది. ఇందిరాగాంధీగారి కాలంలో 1200 రూ. లు అయింది. ఏ లెక్క తీసుకున్నా ఇంత దుస్థితి ఏర్పడింది. సహజంగా డబ్బు విలువ పోయింది. అందుచేత ఇతర బేధాలు లేకుండా ఈ సమస్యను పరిష్కరించాలి దానికి ఒక వార్ ఫుటింగు మీద చేయాలి. అప్పుడు సాగుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో సాగదని మనవి చేస్తున్నాను. ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు ఇది సాగుతుంది. ఈ మాయదారి విధానంలో సాగదు. ఎటు దారి చేస్తున్నారో మంత్రివర్యులు చెప్పాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. తులసీదాసు (సోంపేట) :-- అధ్యక్షా, ఆహార విధానం చర్చకు తీసుకున్నప్పుడు మొత్తం ప్రపంచంలోనే ఈ పరిస్థితి ఒక సంక్షోభంలోపడింది. అటువంటి పరిస్థితులలో జనాభా ఎక్కువ కలిగిన మన దేశం, దీదరికంతో చాలా బాధపడుతున్న మన దేశంలో ఆహారపరిస్థితికి మనం తీసుకోవలసిన చర్యలు గురించి నేను చెప్పనక్కరలేదు మనిషికి మొట్టమొదట కావలసినది ఆహారం. ప్రపంచంలో రెండు అగ్రదేశాలలోని రెండు మంచి విధానాలను మనం అవలంభించాము. అవి ప్రజాస్వామ్యం, సామ్యవాదం. సామ్యవాదంలో మనం ఇచ్చినటువంటి 5 అవసరాలలో ప్రధానమైన అవసరం ఆహారం. ప్రజాస్వామ్యంలో వాళ్లకు కావలసినటువంటి హక్కు ఇచ్చినప్పుడు దానిని ఎంత బాధ్యతగా నెరవేర్చాలో మనకు తెలుసు కాని మనం ఆచరించలేక పోతున్నాము. మొన్ననే మేము ముఖ్యమంత్రి గారిని అభ్యర్థించాము, వారు శ్రీకాకుళం జిల్లా వచ్చినప్పుడు 5 ఎకరాలు అంతకులోపు ఉన్నటువంటి రైతుల దగ్గరనుంచి లెవీ తీసుకోవద్దని చెప్పాము. ఎందుకంటె భారతదేశంలో పండించే వాడిమీద ఆధారపడే మనుష్యులు ఎక్కువ. అందుచేత 5 ఎకరాలలోపు ఉండే రైతులను లెవీ నుంచి మినహాయించాలని అలాచేస్తే వారిమీద ఆధారపడిన ఇతరుల పరిస్థితి కొంచెము బాగుండేదని చెప్పాము. కాని లేనివాళ్లకు మనం సరఫరా

చేయవచ్చని వారు చెప్పారు పండిన వాళ్లే ఇస్తారు అని అన్నారు. కాని ఏ ప్రాంతం ఎంత లెవీ ఇవ్వాలి అన్నది లేకుండా మొత్తం ఒక జి ఓ ఇస్యూ చేశారు. గోదావరి జిల్లాలోను అంతే ఇవ్వాలి, శ్రీకాకుళం జిల్లాలోను అంతే ఇవ్వాలి, అనంతపురం జిల్లాలోను అంతే ఇవ్వాలి గోదావరి జిల్లాలో 15 బస్తాలు పండితే శ్రీకాకుళం జిల్లాలో 5 బస్తాలు పండుతుంది అనంతపురంలో 3 బస్తాలు పండుతాయేమో. అందరూ ఒకే పద్ధతిలో ఇవ్వాలని అన్నారు. సరే ఇద్దాము అందులో తప్పేమీ లేదు. ఎందుకంటే వారు చాలా చక్కగా లేని వారికి సరఫరా చేస్తాము అంటున్నారు. ఫెయిర్ ప్రెయిస్ షాపు ఓపెన్ చేస్తాము అన్నారు కనుక వారిని అభినందించాలి. కేంద్ర ప్రభుత్వం వారు కోర్సు గ్రెయిన్ అంతా ఫ్రీ మువ్ మెంటు త్రూ అవుట్ ది కంట్రీ అని ఒక సర్క్యులర్ ఇస్యూ చేసినప్పుడు అతి ధైర్యంతో ప్రభుత్వం మాత్రం దానిని అంగీకరించలేదు. దానికి నేను వారిని అభినందిస్తున్నాను కోర్సు గ్రెయిన్‌ను ఫ్రీ మువ్ మెంటును అలా చేసి ఉంటే మన చుట్టుప్రక్కల ఉండే 5 రాష్ట్రాలకు ఈపాటికే ఎక్కువగా వెళ్లేది చాలా ధైర్యంగా అలా చేయలేను. శ్రీకాకుళం జిల్లాలో సోంపేట, టెక్కలి, ఇచ్ఛాపురం తాలూకాలు ఉన్నాయి ఇక్కడ ఒక ప్రక్కన కోస్టల్ ఏరియా ఉంది. ఇంకొక ప్రక్క గిరిజన ఏరియా ఉంది మధ్యన స్మాల్ స్ట్రిప్ ఆఫ్ బెల్టులో పంట పండు తున్నది ఆ పంట మీద రెండు ప్రక్కల ప్రాంతాలవాళ్లు ఆధారపడి ఉన్నారు. కాబట్టి కొంచెము జాగ్రత్తగా చూడమని చెప్పాము అప్పుడు ఇక్కడ ఫెయిర్ ప్రయిస్ షాపు పెడతామని ప్రామిస్ చేసారు. ఇంతకుముందు ప్రభుత్వం ఒక విధానం ఆలోచించింది ఈ ఫెయిర్ ప్రయిస్ షాపుకు బియ్యం సరఫరా చేసేప్పుడు-ఆఫీసర్ల మీద ఎన్నో ఎలిగేషన్సు వస్తున్నాయి. అవి వివరించి చెప్పనవసరం లేదు ఆ విషయాలు అందరికి తెలుసు. క్రింది స్థాయిలో ఉండేటటువంటి

8-00 p. m. ఉద్యోగస్థుల ప్రవర్తన అవండి వారుచేసే పనులు అనండి వారితోకలిసి చేస్తున్నటు వంటి వ్యాపారస్థులు అనండి-వారు వీరు ఏకీభవించి చేస్తున్నందువల్ల కాని ఇది సక్రమంగా జరగడంలేదు. అందుచేత ప్రభుత్వమే బాధ్యతవహించి డైరెక్టుగా డిపోలకు గింజలు తీసుకొనివెళ్ళి ఇచ్చేట్లు ఒక విధానం ఆలోచించాలి అందుచేత అదికూడ ఆలోచించి, అది అమలుపెట్టి, కావలసివస్తే దాని ట్రాన్స్‌పోర్టు ఛార్జస్ మనమే తీసుకొంటాము, డైరెక్టుగా డిపోకు ఇచ్చే బాధ్యత మనమే వహించి నట్లయితే ఈ ధరలు పెరగవలసిన అవసరంకూడా లేదన్న మాట అందుచేత ఈనాడు ఎక్కడికక్కడికి ఈ గింజలు ధరలు పెరుగుతున్నదాన్ని గురించి ఇప్పుడు విద్యార్థులలో ప్రాకింది, యువకులలో పాకింది, ఇతర కార్మిక వర్గాలలో ప్రాకింది, అగ్రికల్చర్ లేబర్ వర్గాలలో ప్రాకింది చిన్న చిన్న రైతులకు కూడ వారికి 3, 4 మాసాలకు మాత్రము గ్రాసము ఉంచి మిగతాది లెవీ తీసుకొంటు న్నాము. కనుక వారిలోకూడ ఈనాడు భయము ఏర్పడింది కనుక వీరందరిని మనము దృష్టిలోపెట్టుకొని తప్పకుండా ఈ ఫుడ్ పొజిషన్‌ను జాగ్రత్తగా కంట్రోల్‌లో పెట్టుకొని వ్యవహరించాలి. మొత్తము దేశము అంతటా కూడ ఈ ఫుడ్ పొజిషన్ మీద అరాచకంగా పరిస్థితులు రాకుండా మన ప్రభుత్వము మన విధానాలను సక్రమంగా రూపొందించుకోవాలని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ)۔ مسٹر اسپیکر سر۔ آج جس اہم مسئلہ پر ہم یہاں بحث کررہے ہیں اسکی دلچسپی کا اندازہ اس سے ہوتا ہے کہ ایوان میں کتنے ممبرس حاضر ہیں اور حکومت کو کتنی دلچسپی ہے۔ ایک بیچارے منسٹر بیٹھے ہوئے ہیں جو ہر طرف اپنی گردن گھما رہے ہیں لیکن وہ خود نہیں سمجھ سکتے کہ انہیں کیا کرنا چاہئیے۔ اس سے اندازہ ہونا ہے کہ آج ملک کن حالات سے دوچار ہے اور جو بیچینی پھیلی ہوئی ہے اس تعلق سے حکومت کو کتنی دلچسپی ہے اور کیا واقعات ملک میں ہورہے ہیں۔ گجرات میں ہوئے اور بہار میں ہوئے۔ یہ عجیب و غریب واقعہ دیکھنے میں آرہا ہے کہ کوئی پارٹی سامنے نہیں آئی بلکہ نوجوان طلباء آگے بڑھکر حکومت کا تختہ الٹنے کی کوشش کررہے ہیں۔ اسکے باوجود ہماری بے حسی کا یہ حال ہیکہ ایوان میں انکی تعداد کتنی ہے اور کتنے لوگ موجود ہیں۔ شائد اسی لئے فرانس کے ایک فلسفی وکٹر ہیگو نے کہا تھا کہ " آزادی کے بودے کیلئے ظلم کے پانی کیضرورت ہوتی ہے "، میں سمجھتا ہوں کہ ظلم کا پانی آپ فراہم کررہے ہیں۔ ہنگامے کھڑے ہورہے ہیں اور قیمتیں بڑھ چکی ہیں اور ان اثرات سے ہندوستان کا کوئی بھی صوبہ بچنے والا نہیں ہے۔ اسکو روکنے کیلئے کیا اقدام کئے جارہے ہیں وہ آج تک ہمارے سامنے نہیں آئے ہیں۔ صرف نعرہ بازی اور سلوگنس ( slogans ) دیئے جاتے ہیں۔ پنڈت جواہر لعل نہرو نے " آرام حرام ہے "، کا نعرہ دیا تھا۔ لیکن اسکا کیا نتیجہ نکلا۔ شاستری جی آئے تو انھوں نے " جئے جوان جئے کسان "، کا نعرہ لگایا اور اندرا گاندھی آئیں تو انہوں نے " غریبی ہٹاو "، کا نعرہ دیا۔ کم از کم ۱۹۷۱ع کی ہی غریبی باقی رہ جاتی۔ چنانچہ بعض لوگ اندرا گاندھی کے پاس گئے اور ان سے کہا کہ آپ غریبی مت ہٹائیے بلکہ ۱۹۷۱ع کی غریبی ہمیں لوٹا کردیدیجئیے۔ آپکی غریبی ہٹاو تو ایسی رہی کہ ۷۱ع کی غریبی واپس ملجائے تو ہم آپکا شکریہ ادا کرینگے۔ آپکی جتنی پالیسیاں بنی ہیں انکا کیا نتیجہ نکلا۔ بنک نیشنلائزیشن کا کیا نتیجہ نکلا۔ گیہوں کی تجارت آپ نے ہاتھ میں لی تو اسکا کیا نتیجہ نکلا۔ آج آپ خود اعلان کررہے ہیں کہ ہماری پالیسی فیل ہوچکی ہے اور گیہوں کی تجارت کو ہم نے جھوڑدیا ہے۔ کیا آپ عوام کی زندگی سے تجربے کرتے رہینگے۔ آپکو چاہئیے تھا کہ آپ پہلے غور کرتے اور جو پالیسی آپ نے اختیار کی اسپر قائم رہتے۔ ہر سال ایک نئی پالیسی اختیار کیجاتی ہے۔ آج گیہوں کی تجارت ہاتھ میں لی تھی وہ ختم ہوگئی۔ حتی کہ میں یہاں تک سنا ہوں کہ گیہوں کی تجارت ختم ہونے کی اصل وجہ یہ تھی کہ حیدرآباد کے مختلف حصوں کو جو غذائی اجناس دے رہے تھے اسمیں مختلف امراض پائے جاتے تھے اور ان میں سنگین مرض سر کا درد تھا۔ چنانچہ ایک شخص کے سر میں سخت درد تھا وہ مختلف ڈاکٹروں اور حکیموں کا علاج کروایا لیکن کوئی فائدہ نہیں ہوا۔ آخر وہ ایک بڈھے آدمی کے پاس گیا تو اسنے کہا کہ تو فوراً دہلی چلاجائے اور اندرا گاندھی کا ہاتھ اپنے سرپر رکھلے۔ وہ تعجب کرنے لگا اور اسنے بڈھے آدمی سے پوچھا کہ یہ کیسے ہوگا تو اسنے کہا نادان ذرا غور کر۔ گیہوں کو ہاتھ لگایا

تو وہ غائب ہوگیا۔ اگر تو اپنے درد پر انکا ہاتھ لگائیگا تو وہ بھی غائب ہوجائیگا۔ آپ اندازہ کیجئے کہ یہ کیا پالیسی ہے۔ آپ کسطرف ملک کو لے جانا چاہتے ہیں۔ ایک طرف تو اعلان کیاجاتا ہے کہ ہماری پیداوار بڑھ رہی ہے دوسری طرف کہاجاتا ہے کہ قیمتیں بڑھ رہی ہیں۔ کیا اسکو روکنے کی بھی کوئی تجویز ہے۔ آپ کہتے ہیں کہ قیمتیں بڑھ رہی ہیں تو ہم کہتے ہیں کہ آپ حیدرآباد اور دیگر شہروں میں قانونی راشننگ کیوں نافذ نہیں کرتے۔ شکر کی قیمت بڑھ جاتی ہے اور وہ بھی گورنمنٹ ہی بڑھاتی ہے۔ آپ کھلے بازار میں دیکھتے ہیں کہ اسکی قیمت کم ہے۔ ساری دنیا میں آپ قیمتوں کا تقابل کریں تو آپکے سامنے آئیگا کہ پانچ سے لیکر گیارہ فیصد تک قیمتوں میں اضافہ ہوا ہے اور وہ بھی کھانے پینے کی چیزوں پر نہیں بلکہ لکزریز پر اضافہ ہوا ہے۔ ہندوستان میں اسکے برخلاف سوفیصد بلکہ بعض چیزوں پر تین سوفیصد اضافہ ہوا ہے اور ہر مہینے تین فیصد کے لحاظ سے اضافہ ہوتاجارہا ہے۔ لیکن اسکی روک تھام کیلئے کچھ نہیں ہوتا۔ جب عوام گڑبڑ کرتے ہیں تو چند منسٹرس نکلتے ہیں۔ دکانوں پر جا کے دھاوے کرتے ہیں۔ لیکن وہ صرف ایک ڈرامہ ہوتا ہے کیونکہ ٹیکس میں اضافہ ہونے کی وجہ سے لوگ پکچرس نہیں دیکھ سکتے تو وہ یہ ڈرامہ دیکھتے ہیں۔ اخباروں میں بڑھکر خوش ہوتے ہیں کہ فلاں کو رنگے ہاتھوں پکڑا گیا۔ پھر اگادی کا موقع آتا ہے تو اسکو چھوڑ دیا جاتا ہے۔ آج یہ ڈرامہ چل رہا ہے۔ آج آزادی کے پچیس برس گزر چکے ہیں۔ دنیا میں انقلابات آتے ہیں اور اگر یہی حالت رہے تو زیادہ دن ان ٹھنڈے پنکھوں کے نیچے وہ نہیں بیٹھ سکینگے۔ آج ہندوستان کا وہ کونسا طبقہ ہے جو آپ سے بیزار نہیں ہوچکا ہے۔ ہرطبقہ اور ہر کاروبار کرنے والا آپ سے بیزار آچکا ہے۔ آپ بتائیے یو۔پی میں کیا ہوا۔ ۳۳ فیصد ووٹ لیکر آپ نے وہاں گورنمنٹ بنائی ہے۔ ذرا وقت کے تقاضوں کو سمجھئے۔ یقیناً ہم آج بھی آپ سے تعاون کرنے کیلئے تیار ہیں۔ ہر مہینہ آپ اپوزیشن کے پورے لوگوں کو بلائیے۔ بٹھائیے اور ان سے پوچھئے کہ کیا کرناچاہئے۔ منسٹرصاحب یہاں موجود ہیں۔ میں نے ان سے کہاکہ میری کانسٹیٹیونسی میں لائن سے دکانات لگی ہوئی ہیں منسٹرصاحب نے کہاکہ انکو برخاست کرکے ہر وارڈ میں لگائینگے۔ لیکن کیا وہ ایسا کرسکنے۔ یہ الکشن کے فوری بعدکی بات ہے لیکن آج تک کچھ نہیں ہوا۔ اڈوائزری کمیٹی میں ہم کچھ کہتے ہیں تو منڈی ہلائی جاتی ہے۔ جب نتیجہ سامنے آتا ہے تو پھر منڈی ہلائی جاتی ہے تو میری سمجھ میں نہیں آتا کہ آپ میں طاقت بھی ہے یا نہیں۔ اگر آپ میں طاقت نہیں ہے تو چھوڑ دیجئے۔ لیکن ہر چیز کیلئے منڈی ہلائیں تو کچھ ہونے والا نہیں ہے۔ آخر آپ ہمارے سروں پر کبتک بوجھ بنے رہینگے۔ ملک پیٹھ اور چنچل گوڑہ کی دکانات کے کارڈس سوپر بازار پر منتقل کئے گئے لیکن وہاں بھی چاول نہیں ہے۔ ہم اسکے لئے بھی کہتے ہیں تو کوئی سننے والا نہیں ہے۔ سالانہ عرس یا جاترا ہوتی ہے تو لوگ جمع ہوتے ہیں لیکن جاترا اور عرس میں پنڈت یا ملا

ہوتے ہیں جہاں یہ حالت ہے کہ تم بولتے جاو ہمیں جو کرنا ہے کئے جائینگے - یہ حالات دیکھکر طلباء اور نوجوان آگے بڑھ رہے ہیں اور یہ خطرناک اندیشہ ہورہا ہے کہ ہم ان حالات کو نہ بدل سکے تو ہمیں گلیوں میں آنا پڑیگا -

శ్రీ ఆర్. సీతారామయ్య (కమలాపురం) :—అధ్యక్షా, ఆహార పరిస్థితి గురించి మా కడప జిల్లా విషయం మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మా జిల్లాలో ప్రొక్యూర్ చేసే వడ్లు నెల్లూరు జిల్లాకు తీసుకుపోయి అక్కడ బియ్యంగా తయారుచేసి తిరిగి కడప జిల్లాకు తీసుకురావటం జరుగుతున్నది. అందువల్ల అనవసరమైన వ్యయము, అనవసరమైన శ్రమ కలుగుతున్నది. మా జిల్లాలో అనేక రైస్ మిల్స్ ఉన్నవి. ఒక రోజులో ఎన్నో వేల టన్నులు బియ్యం తయారుచేయటానికి కావలసిన మిల్లులు మా జిల్లాలో ఉన్నవి. అటువంటప్పుడు ప్రభుత్వం ఎందుకు యీ విధంగా మా జిల్లానుండి నెల్లూరు జిల్లాకు వడ్లు పట్టుకు పోయి అక్కడ బియ్యం చేసి, తిరిగి మా జిల్లాకు తీసుకువస్తున్నదో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను మా జిల్లా రాయలసీమకు సంబంధించిన జిల్లా అక్కడ ఒక సంవత్సరం పంటపండుతుంది రెండు సంవత్సరాలు కరువువస్తుంది. అక్కడకు సప్లయి చేసే ధాన్యం చాలా తక్కువగా ఉంది. ఒక నెలకు ఒక గ్రామానికి 2 బస్తాలు, 3 బస్తాలు, 4 బస్తాలు కంటె ఎక్కువ రైస్ ఇవ్వటంలేదు. అది ఒక పది మందికి కూడ ఒక నెలకు వచ్చే అవకాశం లేదు. కనీసం లేబర్ ఎక్కువగా ఉండే గ్రామాలలో ముఖ్యంగా మే, జూన్, జులై, ఆగస్టు మాసాలలో యీ గడ్డు కాలంలో—అక్కడి ప్రజలకు వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఒక కుటుంబానికి వారానికి కనీసం 10 కిలోల చొప్పునఅయినా బియ్యం ఇవ్వకపోతే ప్రయోజనంలేదు ఇచ్చిన బియ్యంకూడ సక్రమంగా గ్రామాలకు పోయి పంచే విధానం సరిగాలేదు దానిని అజ్మాయిషి చేయటానికి ఇపుడు ఉన్న విధానం పద్ధతి బాగాలేదు దానిని గురించి కంప్లెయింట్ చేస్తే ప్రభుత్వం నుండి సరైన జవాబులేదు. ఇటీవల మా జిల్లాకు చక్కెర కోటా తగ్గించారు. పోయిన సంవత్సరం ఇచ్చినదాంట్లో మూడవ భాగం తగ్గించారు ఒక్కొక్క గ్రామానికి రెండు నెలలకు ఒకసారి ఒక బస్తా చక్కెర కోటా వస్తుంది. కడప జిల్లా కరువు కాటకాలతో ఉండే జిల్లా కాబట్టి ప్రభుత్వం ఇతర జిల్లాలనుండి మా జిల్లాకు ధాన్యం దిగుమతిచేసి, గడ్డుకాలం అయిన మే, జూన్, జూలై, ఆగస్టు మాసాలలో ప్రజలకు బియ్యం అందించటానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రతి పంచాయితీ ఏరియాలో చౌకడిపోలు చాలా అవసరము. ఇపుడు చౌక డిపోలు కొన్ని గ్రామాలలో ఉన్నవి, కొన్ని గ్రామాలలో లేవు. ఒక పంచాయితీ ఏరియాలో ఒక గ్రామానికి ఒక గ్రామానికి మధ్య 3, 4 మైళ్ళ దూరం ఉంటే ఆ విధంగా దూరంగా ఉండే గ్రామాలకు సెపరేట్‌గా డిపోలు ఏర్పాటుచేసి సక్రమంగా బియ్యం పంపకం జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను. కిరసనాయిలు, డీసిల్ ధర విపరీతంగా పెరిగిపోయింది. రైతులు పైరు పండించాలంటే చాలా కష్టంగా ఉంది. డీసిల్ ఆయిల్, కిరసనాయిలు అసలు ఇవాళ బజారులో దొరకటం కష్టముగా ఉంది. కాబట్టి ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ప్రతి గ్రామానికి ఇచ్చి, రైతు పైరు పండించటానికి అవకాశం ఇవ్వాలి అని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను. 8-10p.m.

శ్రీ అయ్యప్ప (వనపర్తి) :—అధ్యక్షా, మిత్రులు ఇన్‌ఫ్లేషన్ గురించి చెప్పారు. వాస్తవమే. ధరలు పెరుగుతున్నాయి. అయితే ధరల పెరుగుదలను అరికట్టటం అనేది మన స్టేట్ గవర్నమెంట్ చేతిలో లేదు. అది సెంట్రల్ గవర్నమెంట్ చేతిలో ఉంది. ఇన్‌ఫ్లేషన్‌కు కారణం—డెఫిషిట్ బడ్జెట్, సర్క్యులేషన్ ఆఫ్ మోర్ మనీ, ప్రొడక్షన్ సరిగా లేకపోవటం. 1971-72 లో సర్క్యులేషన్ చేయబడిన డబ్బుకంటె 1972-73 లో 23 పర్సెంట్ ఎక్కువగా సర్క్యులేషన్ చేయబడింది. అది ఇన్‌ఫ్లేషన్‌కు కారణము ధరలను అరికట్టాలంటే ప్రొడక్షన్ ఎక్కువ కావాలి. ప్రొడక్షన్ ఎక్కువ కావాలంటే మనమంతా శ్రమపడాలి 1964-65 లో మనదేశంలో కరువుకాటకాలవల్ల ఎంతో విపత్తు సంభవించింది. 1966-67 లో 1.9 మిలియన్ హెక్టార్స్‌లో హై యీల్డింగ్ వెరైటీ వేసి బాగా ఉత్పత్తి సాధించారు. 1969-70 లో 11 మిలియన్ హెక్టార్స్‌లో హైయీల్డింగ్ వెరైటీ వేసి ఫుడ్ ప్రొడక్షన్ పెంచి సఫిషియన్సి సాధించారు. కాని, తర్వాత కరువుకాటకాలు ఏర్పడి 1971-72 లో ధాన్యం పండక ఇన్‌ఫ్లేషన్ ఏర్పడి ధరలు పెరిగాయి. ఆల్ ఇండియాలో యీల్డ్ గోధుమ 1966 లో 900 టన్నులు అయితే 1970-71లో 1200 టన్నులు పంజాబ్‌లో ఒక హెక్టారు లో 2,200 కె.జి. లు హై యీల్డింగ్ వెరైటీక్రింద పెంపొందించగలిగారు అయితే బియ్యం-హై యీల్డింగ్ వెరైటీ వేసినా, దాట్లో పెంపుదల సాధించలేక పోతున్నాము. ఇపుడు ఎరువుల ధర పెరిగింది మనకు పెట్రోలుధర పెరిగినందువల్ల క్రూడ్ఆయిల్ ఇబ్బందివల్ల, ఎరువుల ధరలుకూడ పెరిగాయి ఎరువుల ధరలు పెరగటంవల్ల మన ఎగ్రికల్చర్ ప్రొడ్యూస్ ధరలు పెరిగాయి. సుబ్రహ్మణ్యంగారు అగ్రికల్చర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు యీ విధంగా అన్నారు- In the long run, a remunerative price for foodgrains leads to self-sufficiency. యూరియా ధర, ఇతర ఫర్టిలైజర్ ధర విపరీతంగా పెరిగాయి. కాబట్టి ధాన్యం ధర పెంచితేతప్ప మనం పెట్టుకొన్న ప్రొక్యూర్‌మెంట్ టార్గెట్ పూర్తిచేసుకోలేమని మనవి చేస్తున్నాను 1973-74 లో షార్ట్‌వెరైటీ పెడితే ధర 85 రూపాయలు ఉంటే—దానికి రైస్ 112 రూపాయలకు ఫుడ్ కార్పొరేషన్ కొని, దానిద్వారా డిస్ట్రిబ్యూషన్ చేయించేటప్పటికి 160 రూపాయలు అవుతున్నది. కాబట్టి దానిని అరికట్టాలంటే, మనం నేరుగా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీనుండి రైస్ ఫెయిర్ ప్రెయిస్ షాప్స్‌కు పంపిస్తే మనం తక్కువ ధరకు రైస్ ప్రజలకు సప్లయి చేయగలుగుతామని మీ ద్వారా ముఖ్యమంత్రి
8-20 p.m. గారికి మనవి చేస్తున్నాను అది సాధ్యం అనికూడ మనవిచేస్తున్నాను. సెంట్రల్ పూల్‌కు 50 పర్సంట్, ఇస్తూ, 50 పర్సంట్ సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్స్, మిల్స్ ఎక్కడ ఉన్నాయో అక్కడనే స్టోర్ చేసి ఆ స్టోర్స్‌ద్వారా ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కు పంపితే 30 రూపాయలు ఎక్కువ ఉన్న ధరను తగ్గించగలుగుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి శ్రీరామమూర్తి (నాగరికటకం) :—అధ్యక్షా, మొత్తం దేశంలోనే అధిక ధరలకు అమాయిక ప్రజలు ఎంతో గురిఅవుతున్నారు. మన ఆంధ్రదేశంలో గత నాలుగు సంవత్సరాలుగా కరువుప్రాంతం అయినప్పటికి గత సంవత్సరం

దైవికంగా కొన్నిచోట్ల వర్షాలు బాగా కురిసినాయి. మనకు సరిపడినటువంటి ఆహార ధాన్యాలు మనం పండించుకోగలిగినాము. అయితే ఏ సంవత్సరం లేనటువంటి ధర మాత్రం ఈ సంవత్సరం తారస్థాయికి వెళ్ళిపోయింది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోనే ఏ నవంబరు నెలలోనో అమ్మేటప్పుడు ధాన్యం 75 కె.జి. ల బస్తా 65 రూపాయలకంటె ఎక్కువ చేసేదికాదు. ఇప్పుడు మార్చి నెలలోనే 77 కె.జి. ల బస్తా 80 రూపాయలకు అమ్మవలసివచ్చినది. ఏ పాలసీ వల్ల యిది వచ్చినదో అర్థం చేసుకోలేకపోతున్నాము గత రోజులలో మిల్లర్స్ ద్వారా లెవి జరిగేది. అధికంగా పండించిన రైతు ప్రభుత్వం నిర్ణయించిన రేట్ కు మిల్లరుకు లెవి యివ్వడం, ప్రభుత్వానికి లెవి సప్లయి చేయడం జరుగుతూ ఉండేది. కాని గ్రామాలలో రెవెన్యూ అధికారుల అజమాయిషి లేకుండా గ్రామాధికారుల లెక్కల ప్రాప్తిగా నిర్బంధంగా వసూలుచేసిన లెవి విధానంలో చాల గ్రామాలలో చాల కుటుంబాలకు అన్యాయం జరిగింది. పండిన పంటను లెక్క చూసుకోకుండా యింటిలో వున్న జనాభాను చూడకుండా యిన్ని ఎకరాలు నీకు యున్నది. ఇన్ని క్వింటాల్స్ నీవు సప్లయి చేయవలసిందని చేశారుగాని అధికారులు వారి పరిస్థితులు గుర్తించడంలేదు. ఈధాన్యంకూడ ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్ కు పంపించేటప్పుడు నూటికి 30 రూపాయలు తేడా కనిపిస్తున్నది. అదే రెండు మాసాలు పోయిన తరువాత అధికంగా యింకోనెల ఉంచితే ప్రతినెలకు ప్రతి బస్తాకు 1000 కి 10 రూపాయలు పెంచడం జరుగుతున్నది. మన ప్రభుత్వ విధానంలోనే నూటికి 30 రూపాయలు తేడా చూపిస్తున్నాము. సామాన్య ప్రజలకు చౌకధరలకు అమ్మించే పరిస్థితిలో లేకుండా పోతున్నాము మొత్తం దేశంలో కరువుకు గురిఅయినాము. ఆ విషయాన్ని ఎవరూ కాదనలేరు మన ముఖ్యమంత్రిగారు పదవిని స్వీకరించిన తరువాత ఉద్యోగులకు కోట్ల రూపాయల ధనము వెచ్చించి కొంతవరకు జీతాలు హెచ్చు చేయడం జరిగింది ఆ విధంగానే శాసన సభ్యులకు టూర్ అలవెన్స్, ఆనరోరియమ్ అని యింక్రీజ్ చేశారు. కాని సామాన్య కూలిప్రజలను, మిగతా కార్మికులనుకూడ దృష్టిలోపెట్టుకొని వారికి ఏవిధంగా చేయాలనో దయతో ఆలోచనచేసి ప్రతి కుటుంబ సభ్యులకు కె.జి రూపాయికి సబ్సిడి రేట్ తో అమ్మించాలని కోరుతున్నాను. ఇది చేసిననాడే ప్రజాస్వామ్యంపైన, ప్రభుత్వంపైన ప్రజలకు విశ్వాసం ఉంటుంది. ప్రభుత్వంకూడ పటిష్టంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎటువంటి అల్లకల్లోలం జరుగుతున్నదో తెలుసు. ఆంధ్ర రాష్ట్రంలోకూడ కొన్ని శక్తులు యిటువంటి కల్లోలాన్ని లేవదీసే పరిస్థితి వున్నది. మన ఆంధ్రరాష్ట్రంలో నక్సలైట్ల ప్రాబల్యంకూడ ఎక్కువ యున్నది అటువంటి అరాచకానికి పాలుపడనీయకుండా ప్రజలకు సదుపాయం చేసి కనీస అవసరాలు అయినా తీరే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఆసిస్తూ, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

కుమారి ఎమ్. కమలమ్మ (నెకెరెకల్) :—అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్న చర్చలో చాలమంది సభ్యులు మాట్లాడారు. అందరు కష్టంగా ఉన్నదని చెపుతూ ఉన్నారు. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే ఒకటిమాత్రం మరచిపోకూడదు. మన రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా, సెంట్రల్ ప్రభుత్వ పాలసిలోకూడ కొంత

మార్పు తేవాలి అని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ లో కూడ మార్పు తేవలసిన పరిస్థితి ఉంటుంది. ఎవరైతే ప్రొక్యూర్ చేస్తారో వారు రైతు దగ్గర 82 రూపాయలకు కొంటున్నారు. అక్కడ మంచి రైస్ మిల్లుకు రాగానే 132 రూపాయలు అవుతుంది. అక్కడ నుంచి ఫుడ్ కార్పొరేషన్ కు వచ్చేసరికి ఒకసారి 40 రూపాయలు పెరుగుతుంది. కన్స్యూమర్ క్వింటాల్ 200 రూపాయలు పెట్టికొనే పరిస్థితి ఏర్పడింది. సెంట్రల్ గవర్నమెంట్ లో ఏం పాలసీ ఉన్నదో గాని దీనిలో కొంతమంది ఉద్యోగస్థులే బాగు పడేపరిస్థితియున్నది । ఎవరైతే 75 పర్సెంట్ బీదవారు ఉన్నారో వారికి మాత్రం యిది సరైనది కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. జీరో మార్కెట్ అని జరుగుతోంది. మార్కెట్ కు రైతు ధాన్యం తీసుకొని వచ్చినప్పుడు అక్కడ కొనే వారు మార్కెట్ లో చూపించనీయకుండా బైటికి తీసుకువచ్చి బ్లాక్ మని పెట్టికొంటారు. దానిని వేరే చోటికి తీసుకువెళ్ళి అమ్ముతారు. ఈ జీరో మార్కెట్ ను జాగ్రత్తగా గమనించినట్లయితే యిక్కడ మనకు చాల రైస్ దొరుకుతుంది. దీనిని చాల జాగ్రత్తగా చూడాల్సి ఉంటుంది. ఒక ఎకరం ఉండే వారికి కూడ లెవి పెట్టాము అన్నారు. అట్లా కాకుండా రెండు నుంచి మూడు ఎకరాలు ఉండే వారి దగ్గర లెవి తీసుకోవాలి. మన ఏరియాలో ఒక కుటుంబానికి ఒక ఏరియాలో పండేది కొంచెమే. ఆ కొంచెం లెవి పెట్టినట్లయితే ఏమి దొరుకుతుంది. కాబట్టి చాల జాగ్రత్తగా చూడాల్సిందని కోరుతూ యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశంలో నేను ప్రారంభంలో మాట్లాడినప్పుడే దేశంలో మనం అవలంబించే పద్ధతివల్ల, విధానాలను యిలాగే కొనసాగించేటట్లయితే ఏ ప్రమాదాలువస్తాయో చెప్పి, కాంగ్రెస్ లోవుండే అభ్యుదయ కాముకులంతా పార్టీలోను, బైట సరైన వైఖరి తీసుకోవాలని, ఒక్క అపోజిషన్ వల్లనే సాధ్యంకాదని చెప్పాను. కాంగ్రెస్ తరఫున మాట్లాడిన సభ్యుల అంతా ఈనాడు ఉన్న వాస్తవాలు గుర్తించి పాలసీలో రావలసిన మార్పుల గురించి చెప్పడం చాల సంతోషదాయకము. ఈ ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రిగారు యిక్కడ లేరు. ఇక్కడ కూర్చున్న ఆహార మంత్రిగారు తాత్కాలిక మంత్రిగా నోట్ చేసుకుంటారు. అవన్నీ ఒక్కసారి చదువుకుంటే మేము చెప్పిన దానితో పాటు అవికూడ సహాయపడవచ్చు. చాల మంచి సూచనలు ఉన్నాయి. విధానాలకు సంబంధించిన మార్పుల గురించికూడ చాల విషయాలు చెప్పారు. వాగ్దానాలు చేసినవి మనం ఎట్లా అమలు పరుస్తామనేది దృష్టిలో పెట్టుకుంటే ఆ వాగ్దానాలకు అనుగుణ్యంగా పాలసీలు లేకపోవడం వల్ల ఎట్లా నష్టం వస్తున్నదో ఒక విషయం చెపుతాను. లాల్ బహదూర్ శాస్త్రిగారు తమ పదవీ స్వీకరణ సందర్భంలో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఒక విషయం చెప్పారు. Sastri said at his first meeting at the press on the day he was sworn in. He said that his main effort would be to hold the price line.

(Mr. Speaker in the Chair)

ఆయన యింకో దేశంతో యుద్ధం అయితే చేయగలిగాడు గాని దేశంలో దరిద్రంతో యుద్ధం చేయలేకపోయారు. ఆయన చెప్పినది 1964లో, ఇప్పుడు 1974లో ఉన్నాము. ఈ 10 ఏళ్ళలో ఈ పని కించిత్తు చేయగలిగామా అని ఆలోచించుకుంటే ఎందుకు చేయలేకపోయామో ఒకసారిఆత్మపరిశీలనచేసుకోవాలి. At three-tier price structure was devised with prices fixed at the level of the producer, the wholesaler and the retailer. In course of time statutory rationing and informal rationing of foodgrains, sugar and kerosine were resorted to limited manner. Government fair-price shops would be set up. ఇవన్నీ చెపుతూనే ఉన్నాము. స్టాట్యుటరీ రేషనింగ్ ముఖ్యమైన పట్టణాలలో పెడతారా? ఇన్‌ఫార్మల్ రేషనింగ్ మిగతా చోట్లతో పెడతారా అని అడిగితే యిప్పటికీ పెడతామని చెప్పడం లేదు. దీనివల్ల జరగబోయే పరిస్థితులు మన అందరికి తెలుసు. ఆ సంవత్సరమే మరొక ఉదహారణ చెపుతాను. The 21st meeting of the Standing Labour Committee held in Delhi during December, 1963. మాకు ఎట్లాగు చేతకాదు. ఇంకో సదుపాయం చూద్దాము అనుకొన్నారు. మూడు వందలమంది కార్మికుల కంటె పైన ఉన్న యజమాని తప్పనిసరి ఫెయిర్ ప్రెయిస్ షాప్ పెట్టాలి. 95 పర్సెంట్ పెట్టేట్లు చేస్తాము. If the stores were not set up by February 29th, 1964 the Government would consider enacting a legistation making a setting up of such stores as statutory requirement as in the case of canteens under the Factories Act. ఇది కూడా ఒక స్టాండింగ్ కమిటీ (లేబర్) లో చేసిన తీర్మానం, 25 వ సెషన్ ఆఫ్ ఆలిండియా లేబర్ కాన్ఫరెన్స్, బెంగళూరులో జులై 1964 లో జరిగింది. 8-30 p.m. అప్పుడు The Labour Minister announced that this has become inevitable. ఆ విధంగా వారు ఒక లెజిస్లేషన్ ఇన్‌విటబుల్ అన్నారు. ఇప్పటికి చేశారా? వారు దోపిడీ చేసుకొని, కోటానుకోట్లు ఆర్జించి, కుబేరులై, మొనాపొలీ పెరిగిపోతూవుంటే, ఆలాంటి వారిపై చర్య తీసుకోలేని పరిస్థితి వుంది. మేము దేశంలో దారిద్ర్యం పోగొడతాం అని చెప్పే మాటలలో ఎంత నిజాయతీ వుందో పరిశీలించాలి. 1964 లోనే, యీ శాసనసభలోనే చెప్పాము As Mr. Sriramulu just now quoted, Dr. Radhakrishnan, very rightly said, "The dividing line between hunger and anger is very thin." అది యిప్పుడు, దేశంలో కనబడుతున్నది. ఈ పరిస్థితులకు కారణమెవరు? వీటిని పరిష్కారం చేయడానికి మీరేమైనా చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నారా? మనం ముందుకు వెడుతున్నామా, వెనక్కు వెడుతున్నామా, ఎప్పుడైనా ఆలోచించారా? దేశంలో పెరిగిన అసంతృప్తిని ఎప్పుడైనా దృష్టిలోకి తీసుకున్నారా? నేను చెబుతున్నాను యు.పి. లోను, గుజరాత్‌లోను కొన్నిచోట్ల జరిగిన పరిస్థితులే దేశమంతటా వ్యాపించబోతున్నాయని నేను హెచ్చరిస్తున్నాను. ఇది ఎటువంటి పరిమాణాలకు దారితీస్తుందోకూడ ఆలోచించమని చెబుతున్నాను. ఇటీవల ఢిల్లీలో గుజరాత్‌లో జరిగిన ప్రదర్శనలలో ప్రోగ్రెసివ్ ఫోర్సెస్ ఆఫీసెస్‌నుకూడ కాపాడుకోవలసివచ్చింది. గవర్నమెంటు విఫలమైతే వారు మునగడమేగాక, యితరులను కూడ ముంచుతారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి అని నేను ప్రత్యేకంగా మనవిజేస్తున్నాను. పర్ కాపిటా ఇన్‌కం పడిపోతున్నది. ధరలు విపరీతంగా

పెరిగిపోతున్నవి దీనివలన మనం దేశాన్ని ముందుకు తీసుకువెడుతున్నామా? పర్ కాపిటా ఇన్‌కం ఒకవైపు పడిపోతూవుంటే, మరొకవైపున ధరలు పెరుగుతూవుంటే, మేము దేశాన్ని ముందుకు తీసుకవెడుతున్నాము, దారిద్ర్యాన్ని పారద్రోలుతున్నాము అని మంత్రిగారు చెబుతూవుంటే మాకు నవ్వువస్తున్నది. మీరు యింకా ఎందుకు యిటువంటి మాటలు చెబుతున్నారు? ఢిల్లీ కన్‌స్యూమర్ ప్రైస్ ఇండెక్సు ఒకసారి చూడండి, '39 బేస్‌గా తీసుకుంటే ఎంత పడిపోయిందో రూపాయి విలువ ఒకసారి చూడండి, ఎందుకు యింకా ఒకవైపున పర్ కాపిటా ఇన్‌కం పడిపోతూ, మరొకవైపు ధరలు పెరుగుతూవుంటే యిటువంటి మాటలు చెబుతున్నారు. బంపర్ క్రాప్ వచ్చిన సంవత్సరాలలో ధరలు పెరగడం, పంట వచ్చే తరుణంలో ధరలు పెరగడం సర్వసామాన్యంగా మన దేశంలో జరుగుతున్నది. ఫిబ్రవరి, మార్చి నెలలో ధరలు పెరుగుతున్నవి; పంటలేని తరుణంలో, పంట సరిపోని తరుణంలో ధరలు పెరగడంకాదు, పంటలు వచ్చేటప్పుడు, బంపర్ క్రాప్ వచ్చిన సంవత్సరాలలోకూడా ధరలు పెరుగుతున్నవి. ఈ నెలలలోనే పరిస్థితి యీ విధంగా ఉన్నప్పుడు యింక అక్టోబరు, నవంబర్ నెలల్లో పరిస్థితి ఏవిధంగా వుంటుందో ఒక్కసారి ఆలోచించండి, దీనిని సరిజేయవలసిన అవసరమున్నది; దీనికి సంబంధించి ఒక ఖచ్చితమైన విధానం ప్రభుత్వానికి వుండాలని మనవి జేస్తున్నాను సరిపోయినంత సప్లయ్ చేయడం, రీజనబుల్ ప్రైస్‌కు యివ్వడం ఒక్కమాటలో చెప్పాలంటే సర్టినిటీ ఆఫ్ సప్లయ్స్, అండ్ రీజనబుల్ ప్రైసెస్ యీ రెంటినీ ప్రభుత్వ విధానంగా పెట్టుకొని చేయవలసి వుంటుంది. మంత్రిగారు యిచ్చిన నోట్ చూస్తే చాలా ఆశ్చర్యం కలుగుతున్నది. నెలకు 17 వేల టన్నులు యిస్తాము అంటున్నారు. నేను మొన్న లెక్క చెప్పాను. ఒక్క ట్విన్ సిటీస్‌కి 12 వేల టన్నులు కావాలి; వైజాగ్‌కు 5 వేల టన్నులు కావాలి. 18 వేల టన్నులు వీటికే సరిపోతే, మొత్తం రాష్ట్రానికి 17 వేల టన్నులు అంటే ఏమి సరిపోతుంది? దీనినిబట్టి చూస్తుంటే, అసలు ప్రజలను ఏమాత్రం దృష్టిలోనికి తీసుకొని యీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా లేదు. ఇంక ఎటువంటి సరుకు రిలీజ్ చేస్తున్నారు? అవి మనుషులు తినడానికి పనికొచ్చేవేనా? గుంటూరు డిపోలోని కలెక్టరుకు తీసుకెళ్లి చూపించాము. ఆ స్టాకు ఏమైనా మనుషులు తినడానికి పనికివచ్చేదేనా? వరస్ట్ క్వాలిటీ యిస్తున్నారు. ఊహించడానికికూడా వీలులేనంతగా ప్రైసెస్, దీనికి కారణం మన సెంట్రల్ గవర్నమెంటు విధానం, సర్వేలో ఏమి తేలింది? In the economic survey, it was stated that it cannot be denied that sustained increase in money supply far in excess of the rate of growth of real output in IV Plan has exerted a strong upward pressure on prices. దీనినేమైనా దృష్టిలోకి తీసుకుని పరిస్థితిని సరిజేయడానికి ఆలోచిస్తున్నారా? మన నేషనల్ ఫుడ్ పాలసీ ఏవిధంగా వుంది? ఎంత ఇంపోర్ట్సు క్రింద ఖర్చుపెడుతున్నారు? 650 కోట్లు ఇంపోర్ట్సు క్రింద ఖర్చు పెడితే అది రేపు నేషనల్ ఎకానమీమీద, డెఫిసిట్ ఫైనాన్సింగ్ మీద దాని ప్రభావం ఏ విధంగా వుంటుందో గమనిస్తున్నారా? కేంద్ర ప్రభుత్వం యీ విధంగా చేస్తున్నది, దానికి మేమేమి చేయగలం అంటున్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాలు జరుగుతున్నవి. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని మన ముఖ్యమంత్రిగారు కూడా అందులో ముఖ్యమైనపాత్ర నిర్వహించాలని మనవి జేస్తున్నాను.

ఈ సమస్యలను పరిష్కరించడానికి, తగినవిధంగా వారు ఈ సమావేశాలలో ప్రముఖపాత్ర వహించాలని మనవిజేస్తున్నాను. వారు ఉపన్యాసాలు చెప్పడం వలన ప్రయోజనంలేదు, నైహూగారన్నారు-యాంటి సోషల్ ఎలమెంట్స్ ఈ ఫుడ్‌కు సంబంధించి, యితరత్రా ప్రవర్తించినవారిని గుంజలకు కట్టేసి కాల్చేస్తామన్నారు. కాని, ఆవిధంగా చేయబడినవారెవరూ కనబడలేదే. అందువలన మాటలుచెప్పి ప్రయోజనంలేదు, కేకలువేస్తే ప్రయోజనంలేదు. మహాత్మాగాంధీని ఎవరుచంపారు? ఏమైనా అర్థం చేసుకున్నారా? ఆయన అంతకాలం ప్రయత్నించినా బిర్లా కుటుంబంలోని ఎవరిమనసునైనా మార్చగలిగారా? వాళ్లు బెదిరిస్తే, ఇందిరాగాంధీకూడా లొంగి చేయవలసి వస్తున్నదా, లేదా? అందువలన హృదయ పరివర్తన సిద్ధాంతం మాటలు చెప్పడం వలన ప్రయోజనంలేదు. ఇవాళ శ్రీకాకుళం జిల్లాలో తిరగబడి కొంతమంది చేస్తున్నారంటే వాళ్లు యాంటి సోషల్ ఎలమెంట్స్‌కాదు, మిస్ గైడెడ్ యూత్. యాంటిసోషల్ ఎలమెంట్స్ వేరు. లక్షలకొలది జనాన్ని చంపుతూ దొంగవ్యాపారాలు చేస్తున్నవారిని ఏమిచేస్తున్నారు? వారిపైన చర్యలు తీసుకోలేని బలహీనత మీకెందుకు వున్నది? వీటిని సరిజేసుకోవలసిన అవసరంలేదా అని అడుగుతున్నాను. ఇదంతా కేంద్రం విధానం మేము ఏమీచేయలేమని కూర్చోవడం వలన ఉపయోగంలేదు. నేషనల్ ఫుడ్ పాలసీగాని, కాంప్రెహెన్సివ్ డిస్ట్రిబూషన్ పాలసీగానిలేదు. కాని అందుకు అన్నివిధాలుగాను ప్రయత్నించవలసిన అవసరమున్నది. ప్రొక్యూర్‌మెంట్ విధానం ఏమీ బాగాలేదు, సప్లయ్స్ పద్ధతి చాలా ఘోరంగావుంది. నేను ఇందాక ఈ విషయాన్నిగురించి చెప్పాను. ఇది సరిజేసుకోవలసిన అవసరం వున్నదని మనవిజేస్తున్నాను.

లేవీ షుగర్ విషయం అన్‌స్టెరెన్‌గా ఉన్నది. 11 వేల టన్నులు ఎలాటు 8-40 p.m.
చేశారు, 7 వేల టన్నులు యిచ్చారు. నాలుగువేల టన్నుల పంచదారవిషయం మరచిపోయి-ఫుడ్ కార్పొరేషనునుంచి బఫర్ స్టాక్సులోవున్న 4 వేలు ఖర్చు చేశాము, ఇంక ఏమీలేదు అంటున్నారు. మనకు కావలసిన పంచదార యు. పి. నుంచి తెచ్చుకొని రాజస్థానుకు మననుంచి పంపిస్తారట. ఇవన్నీ తుగ్లక్ పనులుకదా. వేగనుల సప్లయిలేక ధరలు ఎక్కువ అయిపోయాయి అన్నారు. వేగనుల సప్లయి లేకపోతే రోడ్డుమీద పంపిద్దామంటే డిసిల్ లారీలు దొరకడంలేదు. ఈ రిపోర్టు మొత్తం చదువుకుంటే నగ్నంగా ఇదిమాత్రమే ఇందులో కనిపిస్తుంది. ఇది గవర్నమెంటు రిపోర్టు. దీనిని ఆధారంచేసుకొని సమస్యను పరిష్కారంచేస్తామని-అదే ధైర్యం, సాహసం అని కబుర్లు చెబుతుంటే దానివల్ల దేశంలో దారిద్ర్యం తీరుతుందనుకుంటే పొరపాటు. ఈ కారణాలవల్ల ఈ గవర్నమెంటు పడిపోయిందా, ఉందా అనే ఆదుర్దాకాదు. వారిగవర్నమెంటు పడిపోతే ఆస్థానంలోకి మేము వెళ్లాలనే ఆదుర్దా అంతకంటె కాదు. ఈవేళ దేశంలో ఫాసిస్టు ధోరణులు కాచుకు కూర్చున్నాయి. దేశాన్ని అభ్యుదయ నిరోధక మార్గంలో తీసుకుపోవడానికి ప్రయత్నంచేసే శక్తులున్నప్పుడు ఈ ప్రభుత్వమూ, వీరి పాలసీలూ వారి ఏజంట్స్‌కే ఉపకరిస్తున్నాయి. గౌరవ సభ్యులలో ఇప్పటికైనా కొంత ఆలోచన కలిగినందుకు సంతోషం. వారు

ఇంకా విస్తృతంగా దేశంలో వుండే యితర డెమొక్రాటిక్ ఫోర్సెస్‌తో కలిపి పనిచేయాలి. ఎక్కువలేదు కాబట్టి సప్లయిలు తగ్గిద్దాము, అంటే వారికి ఎవరు యివ్వాలి ? కాంగ్రెసు సభ్యులకు-ప్రభుత్వానికీ చేతకాకపోతే మేము దొంగ మార్కెటుదారులను బజారులో నిలబెడతాము, లూటీ కేసులలో-ఒక్కరినీ కొట్టము, ఒంటిమీద దెబ్బపడనీయము, ఆస్తిని పోనివ్వము, ఉన్నసరుకును అందరికీ పంచుతాము, దీనికి పోలీసు అక్కరలేదు. లూటీ, ఆర్సన్, డెకాయిటీ కేసులు పెట్టకుండా, దేశంలో అల్లరి లేకుండా ప్రశాంతంగా వుండేపని మేముచేస్తాము....

శ్రీ జె. వెంగళరావు :—దానితో పరిష్కారం అయిపోతుందా ? ఇప్పుడు దొరికేవికూడా దొరకకుండా పోతాయి...

శ్రీ వి. శ్రీకృష్ణ :—మేము పంచి యివ్వడంమొదలు పెట్టినతరువాత డెకాయిటీ కేసులని పెట్టి—జైల్సులో పెట్టితే అప్పుడు ప్రభుత్వమునకు సంబంధించిన మనుషులు దొంగమార్కెటులో స్వేచ్ఛగా అమ్ముకున్నారు ఉదాహరణలు కావాలంటే చెబుతాను.

శ్రీ జె వెంగళరావు :—కేరళలో ఎట్లావుందో చెబుతారా ? వారు చెప్పిన సిద్ధాంతాలు, వారి గవర్నమెంటు అక్కడ ఏమిచేస్తున్నది ? ఆంధ్ర దేశం కంటే అక్కడ ఏమి బెటర్‌గా వున్నదో చెప్పమనండి. . .

శ్రీ వి శ్రీకృష్ణ :—వారు 42 లక్షల టన్నుల ధాన్యం పండించే రోజులలో 6 లక్షలు మిగిలేవి. మనం యిక్కడ 80 లక్షల టన్నుల ధాన్యం పండిస్తున్నాము.

శ్రీ జె వెంగళరావు —అంతోఇంతో మనమే బెటర్ అనిచెబుతున్నాను. ఈ మధ్య వారు కేరళ వెళ్లిచూచి వచ్చారుకదా, మావారూ చూచి వచ్చారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కేరళలో వారికి పండేపంట ఆ ప్రజలకు చాలదు. 80 లక్షల టన్నులు పండించే మనం యితర రాష్ట్రాలకు యివ్వాలనేది మరచి పోయి దొంగ మార్కెటు చేస్తున్నాము. కేరళ రాష్ట్రం భారతదేశానికి ఎంత ఫారిన్ ఎక్స్‌చేంజి సంపాదించి యిస్తున్నదో గమనించారా ? వారు ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తి మనకుయివ్వాలి వారు. వారిదగ్గర పండే పంట ఆ ప్రజలకు చాలదు. ఐనప్పటికి వారు డిపోలు పెట్టి సప్లయి చేయగలుగుతున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— వారు నెలకు ఎన్నికిలోల బియ్యం యిస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆ రాష్ట్ర ప్రజలకు ఆ రాష్ట్రంలో పండేది తెలుసు. అక్కడ ఆహారమంత్రి మాకు కావలసినదాంట్లో సగమే పండుతున్నది. మిగతా యివ్వమని అడిగితే

శ్రీ జె. వెంగళరావు :—మనదగ్గర వారికంటే పది రెట్లు ఎక్కువ యిస్తున్నాము.

Sri Sriraulu :—What is the dialogue? Is Kerala such an exemplary State? The Chief Minister is going on compasing with other States?

శ్రీ వి. శ్రీకృష్ణ :— కేరళలో వారికి కావలసిన దానిలో 50 శాతం మాత్రమే పండుతుంది. సెంట్రల్ పూల్ నుంచి వారికి యివ్వాలని, యిచ్చేది సరిపడా యివ్వడం లేదని కాంగ్రెసువారితోసహా అందరూ ఆందోళన చేస్తున్నారు. అక్కడ ఆహార మంత్రి మాట సెంటరు వినడం లేదు. మనకు గతములో యివ్వనట్టే యిప్పుడు వారికి యివ్వడం లేదు. రాయలసీమలో ప్రొక్యూర్ మెంటు చేయాలనీ, విశాఖపట్టణం జిల్లాలో ప్రొక్యూర్ మెంటు చేయాలనీ చెప్పినట్లున్నది. కరువు ప్రాంతాలను యీక్వేట్ చేసే పద్ధతి యిది. కేరళలో వారికి వున్న భూమి సహజంగా ధాన్యం పండించడానికి వీలులేనిది, కొబ్బరి, వక్కలు బాగా ఉత్పత్తి చేస్తున్నారు, 30 పర్సంట్ ఉన్నదానిని 50 శాతానికి పెంచుకున్నారు. వారి నైసర్గిక పరిస్థితి వేరు. ఈ పరిస్థితి నుంచి మనకు సొల్యూషను ఏమంటే—300 కు పైగా వర్కర్సు వున్న పరిశ్రమల అన్నిటిలోనూ ఫెయిర్ ప్రైస్ షాపులు తప్పకుండా పెట్టాలని శాశించి పెట్టించాలి. మేము 64 లో చెప్పాము గవర్న మెంటు స్వాధీనం చేసుకోవాలని. ప్రొక్యూరుమెంటుకు లెక్క యిచ్చారు. రెండున్నర ఎకరాలకంటే తక్కువ నుంచి 5 ఎకరాలవరకూ ఒక క్వింటాలు అని చెప్పారు. మార్కెటబుల్-ఎవైలబుల్ సర్ప్లస్ ఎవరికి వుంటుంది? రెండెకరాల వారికి 5 మంది వున్న కుటుంబం ఉంటే ఉంటుంది? 20 ఎకరాల వారికి కూడా తినేది 5 మంది వున్న కుటుంబమే కదా. తక్కువ భూమి వున్నవారు చాకిరీ చేస్తే ఎక్కువ తింటారు, ఎక్కువ భూమి వున్నవారు తక్కువ తింటారు. 20 ఎకరాలుంటే ఎక్కువ యిచ్చే పద్ధతి కంటే మినిమం మూడున్నర ఎకరాలు తీసేసి మార్కెటబుల్ సర్ప్లస్ వున్నచోటనుంచి మాక్జిమం తీసుకోడానికి ప్రయత్నం చేయాలి. మార్కెటబుల్ సర్ప్లస్ తీసుకుంటే దానిద్వారా 20 లక్షలో 15 లక్షలో టన్నులు ప్రొక్యూర్ చేయడానికి అవకాశం ఉంటుంది. పది ఎకరాల పైన 1 క్వింటాలు, ఆ పైన 3 క్వింటాలు, 4 క్వింటాలు అని ఒక లెక్క చెప్పారు. కానీ మార్కెటబుల్ సర్ప్లస్ తీసుకోడానికి ప్రయత్నం చేయడం లేదు. స్టేటులో సెంటర్ ఫుడ్ కార్పొరేషను కాకుండా స్టేటు ఫుడ్ కార్పొషను ఒకటి పెట్టి మంచి ఆఫీసరును వేసి డిపోలు పెట్టి అమ్మించాలి. పెద్ద నగరాలలో స్టాట్యూటరీ రేషనింగు, మిగతాచోట్ల యిన్ఫార్మల్ రేషనింగు పెట్టాలి. పంచాయితీలలో రేషను దుకాణాలు పెట్టాలి. చాలామంది ఎకనామిస్టులు—సి.హెచ్. హనుమంతరావు, ప్రొఫెసర్ కె.ఎస్. రాజ్ మున్నగువారు—మిల్లర్సు లెవీ అనే పద్ధతి కాదు. దేశాన్ని ఒక పద్ధతిలో పెట్టాలంటే మార్కెటబుల్ సర్ప్లస్ను మార్కెటులోకి తీసుకువచ్చి, కొని, స్టాకు చేతిలో పెట్టుకొని సరైన డిస్ట్రిబ్యూషన్ మెకానిజం పెట్టుకుంటే యిది సాధ్యమవుతుంది అని చెబుతున్నారు. కాంగ్రెసు సభ్యులు కూడా యీ రెండు విషయాలూ చాలా స్ట్రెస్ చేసి చెప్పారు. అందువల్ల మన ప్రభుత్వం కాంప్లసెంటుగా వుంటే ప్రమాదం. ఇటువంటి ప్రమాదం కేరళకు రాకుండా చేయాలంటే 80 లక్షలు టన్నులు పండి తెగబలిసి వున్న మన రాష్ట్రం

ఆదుకోవాలి అట్లా ఆదుకుంటే దేశం బాగుపడుతుంది కాబట్టి ఆ విధంగా చేయాలని నా మనవి. అందువల్ల ప్రొక్యూర్‌మెంటు పద్ధతిలో మార్పులు తేవాలని మనవి 8-50 p. m. చేస్తున్నాను. ప్రకృతి సిద్ధంగా ఉండే వాటి విషయం అట్లా ఉండగా వారు చేసేది చెప్పాలంటే చాలా ఉంది. అన్‌ఎంప్లాయిమెంటు గ్రాడ్యుయిటీ వచ్చేట్లు ఆర్డినెన్స్ పెట్టారు. ఆహారపదార్థాల విషయం కార్పొరేషన్‌కు అప్పగించి తీసుకున్నారు. రేషనింగ్ పెట్టి ఉన్నది సక్రమంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. మిగతా వాటికికూడా తంటాలు పడుతున్నారు. హౌసింగ్ ప్రోగ్రాం అనుకున్న టార్గెట్ ప్రకారం చేశారు. వారి మాదిరిగా మనం చేస్తే తప్పకుండా బాగుపడుతాము. అక్కడ కూడా మేము పూర్తిగా చేయాలి అనుకున్నది చేయడానికి లేదు. అక్కడ ప్రభుత్వములో అనేక పార్టీలున్నాయి. వారితో వేగాలి కొంతమందికి ముల్లుకర్ర కావలసి ఉంటుంది. తోక కరిచేవి ఉంటాయి. వారందరిని జాగ్రతగా తీసుకురావలసిన అవసరం ఉంది. అక్కడ చేస్తే పనికి బైటనుంచికూడా సహాయం ఉంటే చాలా చేయడానికి అవకాశం ఉంది. భూసంస్కరణల బిల్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని పంపితే 7 సంవత్సరాలు కేంద్రప్రభుత్వం అంగీకరించకపోతే ఏమిచేస్తారు? ఐనా ఆహార సమస్యకు సంబంధించి ఎట్లా చేసారో చెబుతాను. పేదవానికి భూమి ఇస్తే వానికి మనం ఆహారం సప్లయి చేయనక్కరలేదు. కన్నన్‌దేవిపేటలో స్వాదీనం చేసుకుని భూమిని పంచిపెట్టారు. చల్లపల్లిరాజా నుండి మనం ఏమైనా తీసుకోగలిగామా? రెండు వేల ఎకరాలున్న వాడు సేద్యం చేయకుండా ఉంటే దానిని డి. ఐ. అర్. ఉపయోగించి స్వాధీనం చేసుకుని పంట పండించి దానికి కౌలు రేటు వానికి ఇవ్వాలి అన్నారు. డి. ఐ. ఆర్. మనం ఎక్కడ ఉపయోగించాము? పేదల తరపున ఎవరైనా ఏమైనాచేస్తే వారిపై ఉపయోగిస్తున్నాం. వారు భూస్వాముల మీద ఉపయోగించారు. ప్రకృతి సిద్ధమైన ఇబ్బందులున్నప్పటికి వారు చేయగలిగారు. ఆ విధంగా చేస్తే మనం కూడా బాగుపడతాం. నేను చెప్పిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ రోజున మన రాష్ట్రంలో ఉండే ఆహార పరిస్థితిని గురించి ధరల పెరుగుదల గురించి చౌక దుకాణాలు గురించి చాలా విషయాలు చెప్పారు. చాలా సలహాలు ఇచ్చారు. ప్రధానంగా ధరలను అరికట్టలేకపోయామని చాలా మంది సభ్యులు విమర్శించారు. వారు చాలా ఆందోళనతో మనవి చేసారు. వాస్తవమే. మానవునికి ఆహారం ప్రధానమైనది. శ్రీరాములుగారు చెప్పినా, శ్రీకృష్ణగారు చెప్పినా, ఒక దశ పోయినట్లయితే ఆహారమా, ఆవేశామా అనే తేడా పోతుంది. నిజమే అది. ఒకటి మాత్రం గౌరవ సభ్యులకు మనవి చేయదలచుకున్నాను. మన దేశంలో ఉండే పరిస్థితిని బట్టి పంటను బట్టి జనాభాలను బట్టి కేంద్ర ప్రభుత్వ ఆహార విధానాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఎంతవరకు చేయడానికి అవకాశం ఉందనేది గౌరవ సభ్యులు దృష్టిలో పెట్టుకొని ఆచరణయోగ్యమైన, అమలు పరచగలిగిన సలహాలు ఇస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. డిమాండ్ అండ్ సప్లయి, ప్రొడక్షన్ అండ్ రిక్వైర్మెంట్స్ అనేవి ప్రధానమైనవి.

ఆ పరిస్థితులలో చాలినంత ప్రొడక్షన్ లేనప్పుడు ఉన్న ప్రొడక్షన్‌ను అయినా ఏ విధంగా పంపిణీ చేయాలనేది రెండవ సమస్య. వ్యవసాయానికి ఉపయోగించే భూమి మనకు గల జనాభాతో పోల్చినప్పుడు రష్యాతో పోల్చిచూచుకుంటే అక్కడ ఎక్కువ భూమి లభ్యంగా ఉందన్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. శ్రీకృష్ణగారికి తెలుసు. కలెక్టివ్ ఫార్మింగ్ చేస్తున్నారు కదా రష్యాలో. రష్యా కాని చైనా కాని ప్రపంచ మార్కెటులో ఆహార పదార్థాలను కొంటున్నారు. కాకపోతే ఆర్థికస్థోమతు ఉంది కనుక సబ్సిడైజ్ చేసి ధరలను స్టాబిలైజ్ చేసి అందరికి అందుబాటులో ఉంచుతున్నారనే సంగతి ఒప్పు కుంటున్నాను.

శ్రీ ఎమ్ ఓంకార్ :—రష్యా కాని చైనా కాని ఇతర దేశాలనుండి ఆహార పదార్థాలను కొంటున్నారంటే అది మన లాంటి వెనుకబడిన వారికి సప్లయి చేయడానికి తప్ప తమ ప్రజలకు సప్లయి చేయడానికి కాదు.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—ఓంకార్ గారికి తెలియకపోవచ్చు ఆ దేశాలు ప్రపంచ మార్కెటులో కొంటున్నారు. వారు పెట్టే ధర ప్రపంచ మార్కెటులో ఏ దేశం కూడా పెట్టలేకపోతున్నది. ఇది నిర్వివాదమైన విషయం. నేను ఋజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. వారు ఏ ధరకు కొన్నా వారి ప్రజలకు అందుబాటులో ఉండేట్లు చేస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మీ ఆలిండియా లీడర్సు చేప్పే మాటలను కాంట్రడిక్ట్ చేయకండి ఎక్కువ ధరలు పెట్టి కొన్నారు. అందువల్ల మార్కెటు పెరిగిందని.

శ్రీ ఎమ్. ఓంకార్ :—వారి దేశానికే కాదు. ఇతర దేశాలకు సప్లయి చేయడానికి కూడా వారికి ఉన్నాయి.

శ్రీ జె. వెంగళరావు:—ఓంకార్ గారికి రష్యాగురించి ఏమి తెలుసు.చైనా గురించి చెప్పవచ్చు. రష్యా గురించి శ్రీకృష్ణగారు చెప్పాలి.

శ్రీ ఎమ్. ఓంకార్ :—చైనా సంగతి తెలుసు. రష్యా సంగతి తెలుసు. వియత్నాం గురించి ఇంకా బాగా తెలుసు.

శ్రీ కె. రంగదాసు :—సుబ్బారాయుడు గారు అంతా చెప్పి చివరకు ఏమీ లేదని చెబుతారు. చెప్పేది ఎదో ముఖ్య మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—వారు తాపీగా చెబుతారు, వినండి.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—పండే పంటలో ధరలు అదుపులో పెట్టా లంటే ఏ ఏజెన్సీ ఐనా ఎఫ్. సి. ఐ. ఐనా ప్రభుత్వమైన సేకరించడం ఒకటి, పరిమిత మైన నిర్ణీతమైన ధరకు ప్రజలకు అందచేయడం మరొకటి. ఫ్రీ మార్కెటుకు వదలిపెట్టి రేట్లు ఫిక్స్ చేయడం మరొక విధానం. మూడవది—ఫ్రీ మార్కెటు ఉండగా ప్రొక్యూర్మెంటు ద్వారా కాని మరొక విధంగా కాని బఫర్ స్టాక్స్ పెట్టుకొని ధరలు పెరిగినప్పుడు ఆయా ప్రాంతాలలో స్టాక్స్ రిలీజ్ చేస్తే ఎప్పటి

కప్పుడు ధరలు కాస్త అదుపులో పెట్టుకోడానికి వీలవుతుంది. ఈ మూడు పద్ధ
తులు తప్ప ఉండే పంటలో సేకరించి ధరలను అదుపులో పెట్టాలంటే మరొక
మార్గం లేదు. ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకుని సప్లిమెంట్ చేయడం అనేది
రెండవ విధానం కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు అమలు పరుచు విధానం
బట్టి ప్రొక్యూర్ మెంట్ చేస్తూ వచ్చాం. ప్రొడ్యూసర్ లెవీ కావచ్చు,
ఇతర లెవీ కావచ్చు. గోధుమ వ్యాపారం టేకోవర్ చేసారు. అందుకు
కావలసిన ఇన్ ఫ్రాస్ట్రక్చర్, డిస్ట్రిబ్యూషన్ కుసంబంధించి మిగతా వాటికిసంబంధించి
ఏర్పాట్లు ఉంటే తప్ప దానినుంచి ఆశించిన సత్ఫలితాలు వచ్చే అవకాశం లేదు.
గోధుమకు సంబంధించి ఆ విధంగా ఉన్నప్పుడు బియ్యానికి సంబంధించినంత వరకు
ప్రొసెస్ చేయవలసి ఉంది కనుక దాని నుంచి ఇంకా ఎక్కువ కష్టాలున్నాయి.
మన రాష్ట్ర ప్రజలు బియ్యం తినేవారు. సమీపంలో ఉన్న రాష్ట్రాలు కూడా
బియ్యం తినే రాష్ట్రాలే. వాటిలో కొరత రాష్ట్రాలు ఉన్నాయి, వాటి ప్రభావం
కూడా మన మీద ఉంటుంది. ఇంతకు ముందే కష్టమైనప్పటికి ఖరీఫ్ పంటకు
సంబంధించి ఐదున్నర లక్షల టన్నులు సేకరించాము. రాబీ పంటలో రెండు మూడు
లక్షల టన్నులు సేకరించడానికి అవకాశాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆహార
విధానాన్ని బట్టి ఇప్పుడున్న విధానం మిల్ లెవీఐనా ప్రొడ్యూసర్ లెవీ ఐనా
ఎట్లాగైనా సెంట్రల్ పూల్ కు ఇచ్చి చవక దుకాణాల ద్వారా అందుబాటు చేసి,
ఎంతవరకు అవకాశం ఉంటే అంతవరకు ధరలు అరికట్టే విధానం తప్ప మరొక
మార్గంలేదు. శ్రీకృష్ణాగారుచెప్పారు. మిగతవారు చెప్పారు కంప్లీటుగా ఎందుకు
హోల్ సేల్ ట్రేడు టేక్ ఓవర్ చేయకూడదని చెప్పారు. టేక్ ఓవర్
9-00 p.m. చేయడానికి యిన్ ఫ్రాస్ట్రక్చరు ఉండాలి. ఉంటే ధరలను అదుపులో పెట్టడానికి
చాలా అవకాశాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం గోధుమకు ఎక్స్ పెరిమెంటు
చేశారు. దాని సాధకబాధకాలనుబట్టి యిప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా తిరిగి
సడలించుకొని హోల్ సేల్ లెవీ సిస్టం నిన్న నిర్ణయంచేశారు. ధరలను పెరగ
డానికి ఇన్ ప్లేషను కావచ్చు, బ్లాక్ మార్కెట్ కావచ్చు............

Sri A. Sriramulu :—There is no understanding of the price situation in the country. He says there are only three methods. By these three methods the prices can be stabilised. It is really amusing. There are many greater economic factors. Kindly treat this problem as a local question and tell us.

శ్రీ జె. వెంగళరావు :—వారు పార్లమెంటులో చెప్పే ఉపన్యాసములు యిక్కడ చెబితే జవాబుఏమి వస్తుంది?

శ్రీ ఎ. శ్రీరాములు :—పార్లమెంటులో చెప్పే ఉపన్యాసంకాదు. చాలా విషయాలు మనవిచేశాను. చివరకు ఏమిచేయవలసినది కూడా చెప్పాను. ఆయన చైనావిషయం రష్యావిషయం చెప్పడం మొదలు పెట్టారు. కాశ్మీరులో 42 పైసలకు కిలో బియ్యంగానీ గోధుమలుగానీ యిస్తున్నారు. ప్రతి అడల్ట్ కి 10 కిలోలు ఇస్తున్నారు. ఈ దేశంలోనే కాశ్మీరుకి ఒక స్టాండర్డు, కేరళకు ఒక

స్టాండర్డు, ఆంధ్రప్రదేశ్‌కు ఒకస్టాండర్డు సెంట్రలు గవర్నమెంటు అవలంభిస్తున్నది. It is your duty to correct the Central Government. Otherwise we need not have the State Government and we need not have the Assembly at all.

శ్రీ వి. శ్రీకృష్ణ :- రాష్ట్రం సంగతి చెప్పాను వాటికి కూడా అన్సరు చెప్పలేదు. తీసుకున్న ప్రొక్యూర్మెంటులో 17 వేలటన్నులు యిస్తామని చెబుతున్నారు. నిన్న చెప్పారు. స్టేటుమెంటు చేశారు. 16 వేల షాప్స్‌కి 17 వేల టన్నులు బియ్యం ఇస్తామన్నారు. నేను చెప్పింది ట్విన్ సిటీస్‌కి వైజాగ్‌కి పూర్తి సప్లయి చేస్తే 18 వేలటన్నులు కావాలనిచెప్పాను. అది గవర్నమెంటు ఎస్టిమేట్స్ ప్రకారమే కావాలి. దానికి జవాబు చెప్పలేదు. రెండవది యిన్‌ఫ్రాస్ట్రక్చరు లేదన్నారు. రేషనింగ్‌కి హోల్ సేల్ ట్రేడ్ తీసుకోవాలంటే యిన్‌ఫ్రాస్ట్రక్చరు లేదన్నారు. సంవత్సరంన్నర క్రిందట ప్రిపరేషను జరిగిందన్నారు. సివిలుసప్లయిస్ శాఖకు చెందిన రివిన్యూ బోర్డు ఆఫీసరు విశాఖపట్నంలో ఉపన్యాసంచేస్తూ రైస్ హోల్‌సేల్ ట్రేడ్ టేక్ ఓవర్‌చేయడంకోసం యిన్‌ఫ్రాస్ట్రక్చరు మెకానిజం చేస్తున్నామని స్టేటుమెంటు చేశారు గవర్నమెంటు తరఫున. ఇప్పుడు మంత్రిగారు లేదంటున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—అది చేయకపోబట్టే ఇప్పుడు బియ్యం దొరుకుతున్నాయి అనుకోండి. ఆ పొరపాటు చేయలేదు కనుకనే బియ్యం దొరుకుతున్నాయి. సిద్ధాంతాలు మాట్లాడకుండా ఉన్న పరిస్థితులతో ఏమి చేయగలమో చెప్పకుండా చాలామంది సభ్యులు డిఫిసిట్ ఫైనాన్సు, ఇన్‌ఫ్లేషను, బ్లాకుమనీ గురించి చెబితే మనం ఒక్కరమే జవాబు చెప్పేదికాదు. మీరు చెప్పినట్లుగా ఏదయినా నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిలులో ఈ అభిప్రాయాలు చెప్పవచ్చు సెంట్రలు గవర్నమెంటుకు తెలియపరచవలసి ఉన్నది, తెలియపరుస్తాము. ఇప్పుడున్న పరిస్థితులలో స్టాకు వ్యవహారాన్ని బట్టి ప్రయిసెస్‌ను ఎట్లా అదుపులో పెట్టాలి అనే విషయం మాత్రం మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:— టైం విల్ జడ్జ్. మళ్ళా రివ్యూ చేసుకుందాం.

శ్రీ జె. వెంగళరావు:—మన రాష్ట్రంలోఉన్న పరిస్థితులలో మన పరిధిలో ఎట్లా చేయాలనేది మాటాడితే బాగుంటుంది. సిద్ధాంతాలు వారు మాట్లాడితే నేను కూడా సిద్ధాంతాలు మాట్లాడితేకాదు. కాలాన్ని వృధాచేయడమే ఔతుంది. గౌరవ సభ్యులు ఈ డిస్కషనులో ప్రాక్టికలు సజెషన్సు యిస్తారనుకున్నాను. ఉన్న డిఫికల్టీస్ గురించి చెప్పడంలో అధికార పార్టీ అపోజిషన్ అనేటటువంటిది లేదు. మా పక్షం నిజం చెప్పారంటే నేనుకూడా నిజం ఒప్పుకుంటాను. నాకేమీ యిబ్బంది లేదు. ఉన్న పరిస్థితులు చెప్పారు. మన దగ్గర ఉన్న వ్యవహారములో అదృష్టవశాత్తు అన్ని రాష్ట్రాలకంటె ఫుడ్ సైడులో మనం బాగాఉన్నాం. అందుకోసం మనదగ్గర ప్రొక్యూర్‌మెంటు ఉంది. సెంట్రల్‌పూల్‌కి పోగా ఏపరిస్థితులో నయినా అదుపులో పెట్టి ఎదుర్కొనడానికి తయారుగా ఉన్నాం. ఇప్పుడు మీరు 14 వేల పైచిల్లర రేషన్‌షాప్స్‌కి 17,000 చాలవు అంటే ఎన్ని అవసరం అయితే అన్ని పెట్టి ధరను అదుపులో పెట్టే శక్తి ఉంది ఆహారపదార్థాల వరకు అని మనవి

చేస్తున్నాను. ఎందుచేతనంటే ప్రాజెక్ట్సులోగాని ఇండస్ట్రియల్ ఏరియాస్‌లోగాని అవసరమైతే మానేజిమెంటు అక్కడ ఉన్న లేబరుకు సరిపడా షాప్స్ నడపదలచు కుంటే దానికి రైస్ యిచ్చి ప్రయిస్ కంట్రోలు పెడతాము. చాలామందికి అపోహాలు ఉండవచ్చు. 80 లక్షల టన్నుల వరకు పండించినప్పుడు కొంతవరకే తీసుకుని మిగతాది ఎందుకు వదలిపెట్టారు అంటే కంప్లీటుగా వసూలుచేస్తే కంప్లీటుగా డిస్ట్రిబ్యూషను చేసే బాధ్యత కూడా మనం తీసుకోవాలి. అందువల్ల శ్రీకృష్ణగారు చెప్పినది సిద్ధాంతరీత్యా బాగానే ఉంది. ఫుడ్ కార్పొరేషన్‌కు ఓవర్ హెడ్ చార్జెస్ ఎక్కువగా ఉంటాయి. మాకు యిదివరకు స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ అనుభవం ఉంది, శ్రీకృష్ణగారికి తెలియకపోవచ్చును. హైదరాబాదు రాష్ట్రంలో ఫుడ్ కమర్షియల్ కార్పొరేషను పెట్టాం. గవర్నమెంటు నడిపింది. దాని లాసెస్ 10 కోట్ల రూపాయలు యింకా సెటిల్ కాకుండాఉంది. ఇప్పుడు నిజంగా పెట్టలేదు కనుక సరిపోయింది గాని ఎంతో విమర్శకు గురిఅయ్యే వాళ్ళం. దానికి మెషినరీ కావాలి. గోడౌన్ కెపాసిటీ కావాలి. బాగా సమర్థించే కెపాసిటీ ఉన్నటువంటి మెషినరీ లేకపోతే ఫుడ్ కార్పొరేషనుకు పట్టిన గతే దానికి కూడా పడుతుంది. అటువంటి గతి పట్టకూడదనే ఉద్దేశంతోనే చేపట్ట లేదు మిల్లర్స్ దగ్గర తీసుకుంటాం. మిల్లర్సుకు ఏమి చెప్పామంటే మేము తీసుకున్న 50% లేక 60% పోను తక్కిన 40% కూడా ఈ రాష్ట్రములోనే ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకునివెళ్ళి అమ్ముకోవచ్చు. రాష్ట్రాన్ని దాటి బయటకు వెళ్ళడానికి వీలులేదని చెప్పాం. వెళ్ళనీయమన్నాం. ఈనాడు ప్రొక్యూర్ మెంటు తీసుకోవడంవల్ల అక్కడక్కడ ధరలు ఎక్కువగా పెట్టి కొంటున్నమాట నిజం. ఒకసారి చెక్‌పోస్టులు తీసివేసి మళ్ళా కంట్రోలు పెట్టారన్నారు. చెక్‌పోస్టును తీసివేసిన వెంటనే కొన్ని సర్‌ప్లస్ డిస్ట్రిక్టులో నుంచి బాగా ధాన్యం మూవ్‌మెంటు మొదలుపెటారు. ప్యాడీ మూవ్‌మెంటుకి కంట్రోలు పెట్టాం. సామాన్యుడి మీద కంట్రోలు పెట్టలేదు. మిల్లర్స్ ప్రొక్యూర్‌మెంటు పే చేయనిదే కదలడానికి వీలులేదన్నాం. లేకపోతే స్మగులింగుకి పోవచ్చుననో లేక రేటు పెరిగిపోతుందనే ఉద్దేశ్యంతో వారిమీద తిరిగి కంట్రోలు పెట్టి చేయడం జరిగింది. ఈనాటివరకు మన రాష్ట్రంలో ధరలను కంట్రోలు చేయడానికి శక్తి మనకు ఉంది. క్రితంసారి చెప్పాను కూడా, వైజాగులోగాని, కడపలోగాని, చిత్తూరులోగాని అనంతపురంలోగాని ధరలు పెరుగుతున్న మాట నిజం. అక్కడ సఫియంట్ రైసును మార్కెట్టులోకి పెడితే 10 పైసలకంటె ఎక్కువ మార్కెట్టుపోకుండా చేయవచ్చు. అవకాశం ఉంది. క్రితంసారి రెండు మూడు నెలల నుంచి హార్వెస్టు తరువాత ఫెయిర్ ప్రెయిసు షాప్స్‌లో స్టాకు లేనిమాట — ఏప్రిలు 1 వ తేదీ నుంచి ప్రతి జిల్లాకు 500 టన్నులు, విశాఖపట్నం 3,300 టన్నులు, హైదరాబాదుకి 7,800 టన్నులు ఫెయిర్ ప్రయిస్ షాపుస్, సూపర్ బజార్సులో రైస్ కనుక ఉంటే కామన్ మాన్‌కు సరిపోతుంది. ఓపెన్ మార్కెట్‌లో పేదవారు కొనడంలో ఎక్కువ తేడా ఉండకూడదనే దృష్టితో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రైసు వరకు కంట్రోల్ చేయగలుగుతాం. అవసరం అయితే రాష్ట్రం అన్ని ప్రాంతాలకు సప్లయి చేయగల శక్తి ఉంది. ఆందోళన పడవలసిన అవసరం లేదు.

శ్రీకృష్ణగారు చెప్పినట్లు కొంతమంది ఏదయినా ఆహారపదార్థాల అల్లకల్లోలంలో చాన్సు తీసుకుని ఇతర రాష్ట్రాలలో మాదిరిగా గల్లంతు చేసే వారి విషయం ప్రభుత్వం అప్రమత్తతతో ఉంది. ఈ సందర్భంలో అటువంటి దుర్దశ ఈ రాష్ట్రానికి రాదు. అటువంటి అపశృతులతో పీడకలలు కంటే పొరపాటు చేసిన వారవుతారు. అందువల్ల రైస్ విషయంలో ప్రాజెక్టు ఏరియాస్‌లోగాని ఇండస్ట్రియల్ 9-10 p. m. సెక్టార్సులో గాని ఎంప్లాయీస్ ఎన్. జి. జి. ఓస్. సొసైటీలకు గాని కంప్లీటుగా సప్లయి చేయగలిగితే మార్కెటును కంట్రోలు చేసే అవకాశం ఉంది, తప్పకుండా చేస్తాను. అదృష్టవశాత్తు సెకండ్ క్రాప్ కూడా చాలా జిల్లాలలో బాగా ఉంది. అది మన గొప్పతనం కాదు. భగవంతుని దయ, ప్రకృతి దయ ఉంచింది. కనుక ఫస్టు క్రాపు, సెకండ్ క్రాపు బాగా ఉంది, సెకండ్ క్రాపులో సఫిషియెంటుగా ప్రొక్యూర్‌మెంటు వస్తుంది. జిల్లాలు బాగా ఉన్నాయి. పెద్ద పాకెట్సు ఉన్నాయి. ప్రొక్యూర్‌మెంటు గురించి చాలమంది చెప్పారు. రైతుల నుంచి ప్రొక్యూర్ చేస్తున్నాము. వారు బాగా సహకరించారు. వెనుకపడిన ప్రాంతాలలోను, కరువు ప్రాంతాలలోను ప్రొక్యూర్‌మెంటు బలవంతంగా తీసుకొంటున్నారనే వాదన సరియైనది కాదు. పండిన చోట్ల ఇవ్వాలని కోరడము జరిగింది. పండనిచోట ప్రొక్యూర్‌మెంటు తీసుకొనలేదు. ఓపెన్ మార్కెటు రేటు కొంత ఎక్కువఉంది. ప్రొక్యూర్ రేటు కొంత తక్కువ ఉన్నా రైతులు బాగా సహకరించారు. సర్‌ప్లస్ జిల్లాలలో మిల్లర్స్ బాగా ఇచ్చారు. నిర్ణయించిన ప్రకారము మిల్లర్స్ ప్రభుత్వానికి ఇవ్వగా మిగిలిన ధాన్యానికి మిల్లర్స్‌కి పెర్మిట్స్ ఇవ్వడం జరుగుతున్నది. సెకండ్ క్రాపు వచ్చినది. ఇది తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలో ఎక్కడయితే పండినదో అక్కడ స్థానిక ప్రజలు ఆ ధాన్యమును వాడరు. దాని రేటు కొంత తక్కువగా ఉంటుంది కనుక మనము కంట్రోల్ చేయడానికి అవకాశము ఉంటుంది. మిగితా ధాన్యమును కేరళకు ఎగుమతి అవుతుంది. చక్కెర గురించి, గోధుమ గురించి చెప్పారు. మనకు వున్న ఇబ్బందులను గూర్చి మనవి చేశాను. మన చేతుల్లో లేనిది మనము చేస్తామని చెప్పలేను. ఎంతవరకు అయితే మనకు ఉత్తర రాష్ట్రములనుండి మనకు సరఫరా రాదో అంతవరకు ఈపరిస్థితే ఉంటుంది. ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా దేశము మొత్తము మీద ఉన్న ప్రభావము మన మీద పడుతుంది. కోయెర్స్ గ్రెయిన్స్ మైయిజ్, జవార్, బజ్రాలకు ఫ్రీ ట్రేడ్ మూవ్‌మెంటుకి అంగీకరించిన తరువాత 110 రూపాయలు అమ్మే మెయిజ్ రు. 130 లకు పెరిగింది. నిజామాబాదు, ఆదిలాబాదులో జవార్ ధర పెరిగింది. బజ్రా ధర పెరిగింది. ఫ్రీ మూవ్‌మెంటు ప్రభావము మనమీద పడింది. గ్రౌండ్ నట్, పల్సస్ పెరుగుదల రేట్ల ప్రభావము మన పైన పడుతున్నది. పెట్రోల్, డీసెల్ ఆయిల్ ధరలు పెరగడంవల్ల ఫ్రైట్ చార్జీలు పెరిగినవి. విజయవాడ నుంచి హైదరాబాదుకు లారీ ఫ్రైట్‌చార్జీలు 3 మాసాల క్రితము ఉండే దానికన్న ఇప్పుడు మూడు రెట్లు పెరిగినవి. దాని ప్రభావం దీనిపైన పడుతోంది అనేది మరచిపోవద్దు. మన చేతుల్లో లేవు. ఆయిల్ ధర పెరిగింది. టైర్లు దొరకడము లేదు. ఫ్రైట్ చార్జెస్ పెరిగినవి. వాటన్నింటి ప్రభావము మన పైన

పడుతున్నది. చక్కెరకు 2, 3 మాసాల క్రితము కొంత యిబ్బందిగా వున్నా ఇప్పుడు క్రషింగ్ సీజన్ వచ్చినది. ఇచ్చిన చక్కెర పంపిణీలో కూడా ఇబ్బంది వుంది. అంతా బాగానే వుంది. బ్రహ్మాండముగానే జరుగుతున్నది అని చెప్పడం లేదు. గవర్నమెంటు ప్రయత్నం చేస్తున్నది. ఆహార పదార్థముల విషయములో అన్ని రాష్ట్రములకంటె మనం బాగానే వున్నాం. రు 1.50 పైసలకు కిలో బియ్యం దొరికే రాష్ట్రమును ఒక్కటి చూపించండి ఈనాడు వరంగల్లులో బియ్యం ధర విజయవాడకన్నా తక్కువగా వుంది. కరీంనగర్ లో తక్కువగా వుంది. యదార్థమును మరచిపోవద్దు. మద్రాసుతోగాని, కేరళతోగాని, మహారాష్ట్రతోగాని, గుజరాత్ తోగాని అక్కడ వున్న ధరను మన దగ్గర వున్న ధరను పోల్చి చూడండి. మిగతా రాష్ట్రములన్నింటికన్న మనం బాగానే వున్నాము. క్రితం సంవత్సరంకన్నా ఈ సంవత్సరం ధర ఎక్కువ వున్నమాట నిజము. కాదని అనడంలేదు. సిద్ధాంతాలు చెబితే జరగదు. కొన్ని పరిమితులున్నవి. దాని ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది. ప్రజలను ఆదుకొనడానికి ఏ కార్యక్రమం చేయాలన్నా ప్రభుత్వం చేస్తుంది. సానుభూతితో పనిచేస్తుంది. విమర్శ కోసం విమర్శ చేయడం కాకుండా మన రాష్ట్రం ఎట్లా వుందనేది కన్ స్ట్రక్టివ్ గా ఆలోచించి చెప్పండి. సభ్యులు చెప్పిన మంచి సూచనలను అమలుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరంలేదు. ప్రతిపక్షం, అధికారపక్షం అనే తేడా లేదు. మనందరం కూర్చుని మంచి అనుకున్నది చేసుకోవచ్చు. అందువల్ల సభ్యులు చెప్పిన సూచనలను ప్రభుత్వం పాటిస్తుందని మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ యం ఓంకార్ :—మనకు వున్న అధికార పరిమితి, ధనిక వర్గాల ఉత్పత్తి సంబంధాల పరిమితిలో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మనం యింతకంటె ఏమీ చేయలేము. ధరలను అరికట్టలేము. ప్రస్తుతం అమలులో వున్న ఉత్పత్తి సంబంధాలను సమూలంగా మార్చబడనిదే ప్రజలకు కావలసిన సదుపాయాలను చేయలేము అని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—ఎంతవరకు సాధ్యమైతే అంతవరకు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము.

Mr. Speaker :—The House now stands adjourned to meet again at 8-30 a. m. tomorrow.

The House then adjourned at 9-16 p. m.

——